


మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక





ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 112: మంగళవారం 07 డిసెంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

# వ్యవస్థలను దెబ్బతీసిన వైకాపా పాలన

## ఐదేళ్ల జగన్ పాలనలో సర్వనాశనం



కొన్ని కంపెనీలు రాష్ట్రాని వీడాయి

ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ పూర్తిగా దెబ్బతింది

ఒక్కో రంగాన్ని గాడిన పెడుతూ వస్తున్నాం

ఆర్థిక నివేదికను విడుదల చేసిన సీఎం చంద్రబాబు

**అమరావతి :** వైకాపా ఐదేళ్ల పాలనలోఅభివృద్ధి ఆగిపోవడమే గాకుండా ఎపి బ్రాండ్ పూర్తిగా దెబ్బతిందని, ఆదాయం తగ్గిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని రంగాలు పూర్తిగా ధ్వసం అయ్యాయని, వ్యవస్థలు దెబ్బతిన్నాయని అన్నారు. వైకాపా పాలన దెబ్బకు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బతిన్నది. ఆ పార్టీ చేసిన దారుణాల వల్ల కొన్ని కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. ఇప్పుడు అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ అభివృద్ధి కొనసాగిస్తున్నాం


మిగతా 2 లో

### మరోమారు దావోస్‌కు చంద్రబాబు

2


### తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు

ఆవిష్కరణలకు వేదిక కావాలని ఆకాంక్ష




# దేశ స్వాతంత్ర్యానికి వందేమాతరం ప్రేరణ

## మాతృభూమి ఔన్నత్యాన్ని చాటేలా వందేమాతరం



వేదకాలం నుంచి మాతను కొలవడం ఆదర్శం

అదే స్ఫూర్తితో వందేమాతర గీతం రచన

ఈ గీతమే జనప్రవాహాన్ని కదలించింది

బ్రిటిష్ వారితో పోరాటంలో ముందు నిలిచింది

కానీ..నెహ్రూ ఈ గీతాన్ని అవమానించాడు

వందేమాతరం 150 ఏళ్ల ప్రస్తానంపై లోక్‌సభలో మోడీ ప్రసంగం

దేశ స్వాతంత్ర్యానికి వదేమాతర గీతం ప్రేరణ అని ప్రధాని మోడీ అన్నారు. కోట్లాది మంది భారతీయులు ఈ గీతానికి ఉత్తేజితులై స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని అన్నారు. ఇది దేశానికి ప్రేరణ ఇచ్చిన గీతమని, స్వాంతంత్ర్య సముపార్జనకు నాందిగా మారిందని అన్నారు. లోక్‌సభలో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవంపై జరిగిన చర్చలో ప్రధాని మోడీ పాల్గొన్నారు.

3

# రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ ఎవరికీ తలవంచలేదు



- పవన్ రాజకీయాల్లో నిబద్ధత గల వ్యక్తి
- హర్షకుమార్ ఇంటికి విచ్చేసిన సినీనటి జయసుధ
- పాస్టర్లకు నూతన వస్త్రాలు సమర్పణ

4

# మావోయిస్టులకు మరో దెబ్బ

## కీలక నేత రాంధెర్‌తో పాటు పలువురు లొంగుబాటు



**రాయ్‌పూర్ :** మావోయిస్టులకు మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. సోమవారం ఛత్తీస్‌గఢ్‌లో 11 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో కీలక నాయకుడు, మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు రాంధెర్ కూడా ఉన్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్

మిగతా 3 లో

# నిర్వహణా లోపమే ఇండిగో సంక్షోభానికి కారణం



భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా చర్యలు

మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించే యత్నం

రాజ్యసభలో పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ :** ఇండిగో నిర్వహణ వైఫల్యమే ప్రస్తుత పరిస్థితులకు దారితీసిందని పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అన్నారు.'ఇండిగో సంక్షోభం' నేపథ్యంలో రామ్మోహన్ నాయుడు సోమవారం పార్లమెం ట్‌లో ఓ ప్రకటన చేశారు. భవిష్యత్తులో ఇతర

మిగతా 3 లో

# పెట్టుబడులు అంటూ ఊదరగొట్టిన బాబు



సీఎం అయిన నాటి నుంచీ ఇదే వరస

పెట్టుబలు పేరుతో ప్రజలకు కుచ్చుటోపి

సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఎద్దేవా

**విశాఖపట్నం :** రాష్ట్రం పారిశ్రామికంగా శ-రవేగంగా ముందుకెళ్లిపోతుందని రూ.లక్షల కోట్లు పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలంటూ చంద్రబాబు ప్రభుత్వం కబుర్లు ఎక్కువగా చెప్పి అందుకు తగ్గట్టు కార్యాచరణ లేకుండా వ్యవహరిస్తుందని సిపిఎం పొలిట్ బ్యూరోసభ్యులు బివిరాఘవులు ఎద్దేవా చేశారు. ఈ కబుర్లు ఈనాటివి కావని సిఐఐ సమ్మిట్లతో రూ.లక్షల కోట్లు వచ్చి పడిపోతున్నాయని

మిగతా 2 లో

## వందేమాతరంపై ఇప్పుడే ఎందుకు చర్చ?

లోక్‌సభలో వందేమాతరంపై ప్రియాంక ప్రసంగం

3

## ఇండిగో వ్యవహారంలో సమర్థంగా రామ్మోహన్ పనితీరు

ఎప్పటికప్పుడు ప్రధాని కార్యాలయానికి సమాచారం చేరవేత

పరిస్థితిని సమర్ధంగా నిర్వహించారన్న ప్రధాని మోడీ అభినందన

# వ్యక్తిగత హక్కులకు భంగం

## ఢిల్లీ హైకోర్టులో ఎన్టీఆర్ పిటిషన్



**న్యూఢిల్లీ :** ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ తన వ్యక్తిగత హక్కులకు రక్షణ కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కామర్స్ సైట్స్, సోషల్ మీడియా వేదికల్లో కంటెంట్.. ఎన్టీఆర్ వ్యక్తిగత హక్కులను ఉల్లంఘించేలా ఉందని న్యాయవాది సాయి దీపక్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరా

మిగతా 3 లో

# స్క్రబ్ టైఫస్ వల్ల వెంటనే ఎవరు మరణించరు

## దీనిపై ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు

## వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్ వెల్లడి



**అమరావతి :** స్క్రబ్ టైఫస్ వల్ల వెంటనే ఎవరు మరణించరని.. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్

మిగతా 2 లో

## కాంగ్రెస్ పార్టీ నుంచి నవజోత్ కౌర్ బహిష్కరణ

500 కోట్ల ఆరోపణలపై కాంగ్రెస్ చర్యలు

3

## అఖండ2 మూవీని వీక్షించిన మోహన్ భగవత్


చిత్రం బాగుందని ప్రశంసలు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఐదేళ్ల జగన్ పాలనలో సర్వనాశనం

మొదటి పేజీ తరువాయి

అని వివరించారు. విధ్వంసమైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ అనేక విజయాలను చవిచూసిందని.. కానీ 2024 విజయం.. నమ్మకం, విశ్వాసం మీద వచ్చిందని తెలిపారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. పరీక్ష రాసినప్పుడు పిల్లలు ఎంత టెన్షన్‌గా ఉంటారో తాము అంతే టెన్షన్‌గా ఉంటామని చెప్పుకొచ్చారు. జీఎస్డీపీ విషయంలో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటున్నామని తెలిపారు. ఈ రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టగలుగుతారా? అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయని.. అయితే ప్రస్తుత పరిస్థితి చూసి పారిపోమని ప్రజలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కేంద్ర పథకాల్లో అవకతవకలకు పాల్పడిందని, కేంద్ర నిధులను ఇతర పథకాలకు మళ్లించిందని అన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం గతంలో రూ.9వేల కోట్లు ఖర్చు చేశారు. ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే విద్యుత్ రంగాన్ని సమర్థంగా నిలబెడుతున్నాం అని అన్నారు. వచ్చే ఏడాది కూడా విద్యుత్ రంగంలో సమర్థత పెంచుకుంటాం. సాగు నీటి పంట గుంటలు తవ్వడంతోపాటు, చెక్ డ్యామ్‌లు కట్టాం. ఇంగ్లీష్ మీడియం పేరుతో విద్యా వ్యవస్థలో కూడా గతంలో డ్రామాలు చేశారు. విద్యా వ్యవస్థలోని బిల్లులు అన్నీ పెండింగ్‌లో పెట్టారు. వైకాపా ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లిందని చంద్రబాబు దుయ్యబట్టారు. ప్రతి త్రైమాసిక, ఆర్థిక ఏడాది రాష్ట్ర స్థూల ఉత్పత్తి పర్యవేక్షిస్తున్నాం. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకొని అభివృద్ధి చేస్తాం. ఆస్తులు, భవిష్యత్ ఆదాయాన్ని తాకట్టు పెట్టి గతంలో అప్పులు తెచ్చారు. మూలధన వ్యయం చేయకపోవడంతో గతంలో ప్రాజెక్టులు ముందుకెళ్లలేదు. కూటమి అధికారంలోకి వచ్చాకే స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూలధన వ్యయం పెంచి ప్రాజెక్టులు చేపట్టాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతుల్లోకి పాలన తీసుకెళ్లాం. వైకాపా హయాంలో పీపీఏల రద్దుతో విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు వ్యయం చేశారు. కక్షపూరిత రాజకీయాలతో గత పాలకు ప్రజాధనాన్ని వృథా చేశారు. 2014-19 మధ్య 13.5 శాతంగా వృద్ధిరేటు ఉండేది. 2019-24 మధ్య కాలంలో అది 10.32 శాతానికి పడిపోయింది. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తెచ్చాం. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. నాడు సూపర్ సిక్స్ తీసుకువచ్చామని... అయితే అభివృద్ధికి నిధులు లేవన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ బాగా తగ్గి అభివృద్ధి లేకుండా పోయిందని వెల్లడించారు. తరువాత అన్ని వ్యవస్థలను గాడిన పెట్టామన్నారు. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌ను బాగా పెంచామని.. సుపరిపాలనకు టెక్నాలజీని అభివృద్ధి చేశామని అన్నారు. ఆగిపోయిన స్కీంలు అన్నింటినీ తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో చేపట్టామన్నారు. 18 నెలలుగా ప్రతి గంట, ప్రతి క్షణం కష్టపడ్డామన్నారు. 93 స్కీంలను మరలా రివైవ్ చేసినట్లు తెలిపారు. రూ.9000 కోట్ల సోలార్ విండ్ రెన్యూవబుల్ ఎనర్జీ కింద నాటి ప్రభుత్వం డబ్బులు పెంచేసిందని విమర్శించారు. కరెంటు ఛార్జీలు పెంచకుండా వ్యవస్థను నిలబెట్టామన్నారు. కరెంటు ఛార్జీలు ఈ ఏడాది కూడా పెంచమని... వచ్చే ఏడాది పెంచుకుంటామని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో చాలా చోట్ల గ్రౌండ్ వాటర్ పెంచగలిగామన్నారు. ఏపీ బ్రాండ్ రాష్ట్రంలో పూర్తిగా దెబ్బతిన్నదని.. పరిశ్రమలను వెళ్లగొట్టారని మండిపడ్డారు. విద్యా వ్యవస్థలో ఆంగ్ల మీడియం అని చెప్పి డ్రాపవుట్లను పెంచారన్నారు. ఆలిండియా లెవల్‌లో టాప్ ÷వ్ ఉన్న ఎడ్యూకేషన్ సిస్టంను టాప్ త్రీ లేదా వన్‌కు తీసుకువస్తామని స్పష్టం చేశారు. భూగర్భ జలాలను పెంచడం కూడా చేశామన్నారు. ఇటీవల జరిగిన ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పెట్టుబడుల గురించి అందరికీ తెలిసిందన్నారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయం ఎలా పెరిగిందో చూస్తే రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతోందని అర్థమవుతోందన్నారు. ప్రజలకు ఈ విషయాలన్నీ తెలియాలనే ఉద్దేశంతో అన్నీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన తరువాత టీడీపీ అయిదేళ్లు అధికారంలో ఉందన్నారు. ఇక్కడ సరాసరి జీఎస్టీ 13.5 శాతం సాధించామని... కేంద్ర జీఎస్డీపీ కన్నా ఎక్కువ సాధించామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక 12.02 శాతం వృద్ధి సాధించామని.... ఆల్ ఇండియా లెవల్‌లో 9.8 శాతంగా ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాగా.. 2025-26 తొలి అర్ధ సంవత్సరం అలాగే 2వ త్రైమాసికం ఫలితాలను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. స్థిర ధరల వద్ద నమోదైన ఆర్థిక వృద్ధి, రాష్ట్ర స్థూల ఉత్పత్తి, గ్రాస్ వాల్యూ అడిషన్, వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలు నమోదు చేసిన వృద్ధి గణాంకాలను విడుదల చేశారు. విభజన వల్ల రాష్ట్రానికి వ్యవస్థీకృతమైన నష్టం జరిగిందని ఈ సందర్భంగా సీఎం అన్నారు. 2019-24 పాలన వల్ల వ్యవస్థలు డీఫంక్ట్ అయ్యాయని... రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోయిందని తెలిపారు. గత పాలకుల విధ్వంస పాలన వల్ల గ్రోత్ రేట్ తగ్గి రూ.7లక్షల కోట్ల జీఎస్డీపీ కోల్పోయామని వెల్లడించారు. గ్రోత్ రేట్ లేకపోవటం వల్ల రూ. 76,195 కోట్ల ఆదాయం కోల్పోయా మన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కువ వడ్డీలకు అప్పులు తేవటం వల్ల ప్రజాధనానికి నష్టం కలుగుతోందని చెప్పారు. రుణాల రీ-షెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బ్రాండ్ తగ్గినప్పుడు వడ్డీ రేటు పెరిగిపోతుందని... తద్వారా రెవెన్యూ జీఎస్డీపీలో రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చారు. 25 ఏళ్ల క్రితం చేసిన ఐటీ పాలసీ వల్ల తెలుగు వాళ్ల తలసరి ఆదాయం గరిష్టస్థాయిలో ఉందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు ఎలా పెంచాలన్నదే ఎప్పుడూ తన ఆలోచన అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.



## మరోమారు దావోస్‌కు చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. వచ్చే ఏడాది జనవరి 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దావోస్‌లో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. దావోస్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరు కానున్నారు. చంద్రబాబు బృందంలో మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ ఉన్నారు. ఈ మేరకు సీఎం దావోస్ పర్యటన షెడ్యూల్‌ను అధికార వర్గాలు ఖరారు చేశారు. సోమవారం దావోస్ పర్యటనకు సంబంధించిన ప్రకటన విడుదల చేశారు. అయితే దావోస్ పర్యటనలో పలువురు పారిశ్రామికవేత్తలను కూడా సీఎం కలిసే అవకాశాలు ఉన్నాయి. ఏపీకి కావాల్సిన పెట్టుబడులపై పారిశ్రామిక వేత్తలతో చంద్రబాబు చర్చించే ఛాన్స్ ఉంది. ఏపీ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ఇప్పటికే అమెరికాలోని డల్లాస్‌లో లోకేశ్ పర్యటిస్తున్న విషయం తెలిసిందే.

## తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు

### ఆవిష్కరణలకు వేదిక కావాలని ఆకాంక్ష

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఎపి సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సమ్మిట్ దృష్ట్యా ట్విట్టర్ వేదికగా సీఎం చంద్రబాబు పోస్టు పెట్టారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సదస్సు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, పురోగతికి, ఆవిష్కరణలకు వేదిక కావాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం నుంచి రెండు రోజులపాటు అత్యంత వైభవంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్వహిస్తోంది. అయితే, గత మూడు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అమరావతి నివాసంలో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసిన విషయం తెలిసిందే. సందర్భంగా గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. తాను తప్పకుండా వస్తానని సీఎం చంద్రబాబు చెప్పారని కోమటిరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు హాజరు కావాల్సిఉన్నా, ముందస్తు షెడ్యూల్ కారణంగా రాలేక పోయారు. హైదరాబాద్ ఫ్యూచర్‌సిటీ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండు రోజుల పాటు ఘనంగా జరగనుంది. ఇందుకోసం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సమ్మిట్‌కు 44 దేశాల నుంచి 154 మంది అతిథులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆహ్వానించింది. గ్లోబల్ సమ్మిట్‌లో వివిధ అంశాలపై 27 సెషన్లలో చర్చలు జరగనున్నాయి. గ్లోబల్ సమ్మిట్‌కు ఆరు వేలమంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఓఆర్ఆర్ ఎగ్జిట్ గేటు నుంచి సమ్మిట్ వేదిక వరకు పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు చేస్తున్నారు. అతిథుల భద్రత దృష్ట్యా పోలీసులు ప్రత్యేక భద్రత చర్యలు చేపట్టారు. ఈ సమ్మిట్ ద్వారా తెలంగాణకు ఎంతో విలువైన పెట్టుబడులు వస్తాయని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది.

# పెట్టుబడులు అంటూ ఊదరగొట్టిన బాబు

మొదటి పేజీ తరువాయి



చంద్రబాబు ముఖ్యమంత్రిగా తొలినుంచీ ఇవే చెబుతున్నారన్నారు. విశాఖలోని జగదాంబ సిఐటియూ కార్యాలయంలో సోమవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె లోకనాథం, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు సంయుక్త ఆధ్వర్యాన నిర్వహించిన మీడియా సమావేశంలో రాఘవులు మాట్లాడారు. గతంలో వేల ఎకరాల భూములను రైతుల నుంచి తీసుకున్న కార్పొరేట్ల వల్ల ఏం ఒరిగిందని ఆ భూముల్లో గడ్డి తుప్పలు మాత్రమే మొలిచాయని ఏ పరిశ్రమా రాలేదని వ్యాఖ్యానించారు. భూముల కోసం తప్ప పెట్టుబడి ఆసక్తి కనిపించడం లేదన్నారు. పైగా దేశంలోనే విదేశీ పెట్టుబడులు గడచిన 2 ఏళ్లలో రాష్ట్రానికి వచ్చిందేమీ లేదన్నారు. ఐటి మంత్రి లోకేష్ కూడా గడచిన 17 నెలల్లో రూ.20లక్షల కోట్లు పెట్టుబడులను ఆకర్షించామనడం ఈ డబ్బంతా ఎక్కడికి వెళ్లిపోయిందో చెప్పాలని నికరమైన కార్యాచరణ బదులు ఊదరగొట్టడం బాబు, పవన్, లోకేష్‌కు అలవాటుగా మారిందని రాఘవులు వ్యాఖ్యానించారు. 2014-2024 మధ్యకాలంలో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చింది 1.2 బిలియన్ డార్లేనన్నారు. రాగల 5ఏళ్లలో అంటే 2024-2029నాటికి 500 బిలియన్‌లు వస్తాయన్న ప్రచారం 'హెచ్చులు'గా కొట్టిపారేశారు. భూములు

తీసుకోడానికి ఊదరగొట్టడం తప్ప ఇంకేమీ కాదన్నారు. 20ఏళ్ల క్రితం రైతుల నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో ఆదానీ కోసం 2800 ఎకరాలు, కాకినాడలో సెజ్‌ల కోసం 10వేల ఎకరాలు, అనంతపురంలో 8వేల ఎకరాలు లేపాక్షి కోసం, ప్రకాశం జిల్లా వినుకొండలో 30వేల ఎకరాలు ఇచ్చిన సంగతిని ఉటంకిస్తూ ఈ భూములన్నీ పెట్టుబడిదారుల స్పెక్యులేషన్ వ్యాపారానికి వాడుకున్నారు తప్ప ఈ ప్రాంతాల్లో ఏ పరిశ్రమ వచ్చిందని, భూములిచ్చిన రైతులకు ఏం పరిహారం ఇచ్చారంటూ ప్రశ్నించారు. డేటా సెంటర్లు అవసరమే కాని అందులో వచ్చే ఉద్యోగాలు 300 కంటే మించవని, గూగుల్‌కి చౌకగా నీరు, విద్యుత్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు పేరుతో గాలి, నీరు వారి ప్రయోజనం కోసం తప్ప ఉపాధి కల్పించేవి కాదన్నారు. ఆదానీ కోసమో టాటా కోసమో కాదని, రాష్ట్రం కోసం నిజంగా ఉపాధి కల్పించాలనుకుంటే ప్రపంచంలో ఉపాధి సృష్టించగల ఫుట్‌వేర్, గార్మెంట్, టెక్స్‌టైల్ ఇండిస్టీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు పెట్టాలని రాఘవులు డిమాండ్ చేశారు. కాబట్టి ఇప్పటికే సేకరించిన భూములపై పరిశ్రమలు పెట్టేందుకు కేంద్రీకరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఎం సలహాఇస్తుందన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం భూములు ఇవ్వాలే తప్ప అది ఆ భూములిచ్చే రైతులకూ ఉపయోగపడాలన్నారు. చంద్రబాబు పాలనలో ఏపి అభివృద్ధి సాధిస్తుందన కబుర్లు నిజం కావని, తెలంగాణ విడిపోయిన తర్వాత ఆ రాష్ట్రం కూడా అభివృద్ధి అయ్యిందేమీ లేదన్నారు. మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, గుజరాత్, యూపి దేశంలో ముందుకెళ్తున్నాయి కానీ ఎక్కువ కాలం చంద్రబాబు సిఎంగా ఉండి ఇంకా కబుర్లు చెప్పడం సరైంది కాదన్నారు. విశాఖ స్టీల్‌ఎ÷-లాంట్‌ను ఇంకా దిగజార్చి, కార్మికుల జీతాల్లో కోత పెట్టడానికే యాజమాన్యం ఉత్పత్తితో లింకు పెట్టి ఉద్యోగాలను కార్మికులు అంతిమంగా వదులుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్యం చేస్తున్నాయని మండిడ్డారు. ప్రభుత్వ రంగంలో ఉంటుందని చెబుతూనే ఎ÷-లాంట్‌కి అన్ని నాశిరకం ముడిపదార్థాలే సరఫరా చేస్తుందని సున్నపురాయయి, ఇనుపు ఖనిజం, పె÷-లలెట్స్ అన్నీ నాశిరకమేనన్నారు. నాణ్యత ఉక్కు ఉత్పత్తి చేయలేకపోతున్నారంటూ నింద మోపడం సరికాదన్నారు. ఉద్యోగులను నైతికంగా దెబ్బతీసే కుట్రలను యాజమాన్యం కొనసాగిస్తుందని నాలుగునెలల జీతాలు రూ.400కోట్లు బకాయి పెట్టిందన్నారు. ఇలా పొగపెట్టి పొమ్మనేలాగ చేస్తుంటే అనివార్యంగా ఉద్యోగులు బయటకు పోతున్న స్థితి నెలకొందన్నారు. నిర్వాసితుల భూమిని ఎ÷-లాంట్ కోసం ఇచ్చారని దీంట్లో వేల ఎకరాలు ఉపయోగంలో లేదని, 8వేల మందికి ఇంకా ఉపాధి కూడా ఇవ్వలేదని భూమైనా ఇవ్వండి, ఉపాధైనా కల్పించండని నిర్వాసితుల డిమాండ్ న్యాయ-ంమైనదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిర్వాసితుల సమస్యను పరిష్కరించడానికి చర్చలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాఘవులు డిమాండ్ చేశారు. కీలక రంగాల్లో ప్రభుత్వ నియంత్రణలో ఉండాలి: విమానయాన సంక్షోభంపై రాఘవులు

÷శంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తున్నామన్నారు. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమని రాఘవులు ఎద్దేవా చేశారు. కేంద్రం 2 ఏళ్ల క్రితమే పైలట్‌లు ఎలా ఉండాలో నిబంధనలు జారీచేసిందని ఇండిగో వాటిని అమలు చేయలేదన్నారు. అయినా కేంద్రం తగిన రీతిలో స్పందించకపోవడం వెనుక ప్రైవేట్ విమాన యాన సంస్థతో కుమ్మక్కయిందా? అని ప్రశ్నించారు. ఇదే అదునుగా మరో ఎయిర్‌లైన్స్ టాటా ఎయిర్ ఇండియా ప్రస్తుతం రూ.10వేలున్న టికెట్‌ను లక్ష చేసి వ్యాపారం చేసుకోవడం చూస్తే ప్రైవేట్ ఆధిపత్యం ఎంత ప్రమాదమో స్పష్టమవుతుందన్నారు.

# స్క్రబ్ టైఫస్ వల్ల వెంటనే ఎవరు మరణించరు

మొదటి పేజీ తరువాయి

స్పష్టం చేశారు. ఈ స్క్రబ్ టైఫస్‌పై ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ ఏడాది 1,566 స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు వచ్చాయని చెప్పారు. గతేడాది 1,613 కేసులు వచ్చాయని వివరించారు. ఈ స్క్రబ్ టైఫస్ ఈ ఏడాది వచ్చినట్లుగా భావించవద్దని ప్రజలకు ఆయన సూచించారు. సోమవారం అమరావతిలో కమిషనర్ వీరపాండ్యన్ మాట్లాడుతూ.. ఈ వ్యాధి ఎవరికి తెలియనిది కాదన్నారు. మలేరియా, డెంగీలాగా స్క్రబ్ టైఫస్ వస్తుందన్నారు. ప్రతీ ఏడాది 1,300 స్క్రబ్ టైఫస్ కేసులు వస్తున్నాయంటూ ఆయన గణాంకాలతో సహా సోదాహరణగా వివరించారు. ఇప్పటి వరకూ ఈ స్క్రబ్ టైఫస్ వల్ల 9 మంది మరణించినట్లు గుర్తించామని చెప్పారు. దీనిపై ఎక్స్‌పర్ట్ జార్జితో సైతం ఇప్పటికే మాట్లాడామన్నారు. దీనిని అజిత్రోమైసిన్, డాక్సిసైక్లిన్‌లతో తగ్గించుకో వచ్చని సూచించారు. ఇప్పటి వరకూ నమోదైన మరణాలు స్క్రబ్ టైఫస్ వల్ల మాత్రమే కాదని.. ఆల్రెడీ వ్యాధి ఉండి, ఇది వచ్చాక మరణించిన కేసులు ఇవన్నీ అని కమిషనర్ వీరపాండ్యన్ వివరించారు. కర్ణాటకలో గత ఏడాది 1,689 స్క్రబ్ టైఫస్ కేసులు.. ఈ ఏడాది 1,870 కేసులు వచ్చాయన్నారు. అలాగే తమిళనాడులో గతేడాది 6,925 స్క్రబ్ టైఫస్ కేసులు.. ఈ ఏడాది 7,380 కేసులు వచ్చాయని తెలిపారు. తెలంగాణలో గతేడాది 309.. ఈ ఏడాది 183 కేసులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వాసుత్రుల్లో స్క్రబ్ టైఫస్‌కు ట్రీట్‌మెంట్ ఉందని స్పష్టం చేశారు. జ్వరం వచ్చిన 5వ రోజు నుంచీ 20వ రోజు మధ్యలో స్క్రబ్ టైఫస్ బయట పడుతోందన్నారు. గుంటూరు, విజయవాడలలో జినోమ్ ల్యాబ్‌లను యాక్టివేట్ చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే వ్యవసాయ, గ్రామీణ విభాగాలను సైతం అప్రమత్తం చేశామని చెప్పారు. ఇక ప్రతీ జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీం ఉంటుందన్నారు. దీనిపై ప్రతీ వారం సమావేశం నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను ఇప్పటికే ఆదేశించామని చెప్పారు. పోర్టల్‌లో ప్రతీ కేసు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని వారికి స్పష్టం చేశామన్నారు. పారిశుద్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చామని ఆయన చెప్పారు. స్క్రబ్ టైఫస్ వార్డులో ఉన్న 12 మందిలో ఆరుగురు ఐసీయూలో ఉన్నారని గుంటూరు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ వివరించారు. అయితే గతంలో వ్యాధులు ఉన్నా వారు ఆలస్యంగా ఆసుపత్రికి వస్తున్నారని తెలిపారు. ఒక యువతికి డైరెక్ట్‌గా బ్రెయిన్‌కు వచ్చింది డాక్టర్ రమణ వివరించారు.

# ఎమ్మెల్యే ప్రివిలేజ్ వ్యవహారం

### ఎమ్మెల్యేల పట్ల అగౌరవం తగదని కమిటీ హెచ్చరిక

**అమరావతి :** అసెంబ్లీ కమిటీ హాల్‌లో ప్రివిలేజ్ కమిటీ సోమవారం భేటీ అయ్యింది. ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ పితాని సత్యనారాయణ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి విషయంలో ప్రోటోకాల్ పాటించడంలో నిర్లక్ష్యంపై కమిటీ విచారించింది. రిమ్స్‌లో క్యాథ్లాబ్ ప్రారంభోత్సవ శిలా ఫలకంలో ఎమ్మెల్యే పేరు లేకపోవడంపై చర్చ జరిగింది. ఈ వ్యవహారానికి సంబంధించి అప్పటి మెడికల్ సూపరింటెండెంట్, డీఆర్వోను కమిటీ ప్రశ్నించింది. గత వాయిదాకు ఇరువురు హాజరుకాకపోవటంపై తీవ్రంగా మందలించింది. ప్రభుత్వం మారిందనే స్పృహ లేకుండా పనిచేస్తున్నారా అని కమిటీ మండిపడింది. తీరు మారకుండా ఎమ్మెల్యేల పట్ల అగౌరవంగా ఉంటున్నారని కమిటీకి మాధవీ రెడ్డి ఫిర్యాదు చేశారు. జరిగిన తప్పును అంగీకరించి కమిటీకి నాటి సూపరింటెండెంట్ క్షమాపణలు చెప్పారు. తప్పు పునరావృతం కాకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. అయితే ఈ వ్యవహారంపై పొంతన లేని సమాధానాలు చెప్పిన నాటి డీఆర్వోపై కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మరోసారి విచారణకు రావాలని ఇరువురునీ ఆదేశించింది. అలాగే 2019-24 మధ్య ఎమ్మెల్యేగా తనకు జరిగిన ప్రోటోకాల్ ఉల్లంఘనలపై జోగేశ్వరరావు ఇచ్చిన ఐదు ఫిర్యాదులపైనా కమిటీ చర్చించింది. ఐదు ఫిర్యాదులపై నాటి అసెంబ్లీ సిబ్బంది నోటీసులు కూడా పంపకపోవటంపై కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది.


# ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### రెండు లారీలు ఢీకొని ఒకరు దుర్మరణం

**ఒంగోలు :** ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బెస్తవారిపేట మండలం పెంచికలపాడు వద్ద రెండు లారీలు ఢీకొడనంతో డ్రైవర్ సజీవ దహనమయ్యాడు. టమాటా లోడ్‌తో వస్తున్న మినీ లారీ, ఆయిల్ ట్యాంకర్ ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. రెండు లారీలు ఢీకొనడంతో ఆయిల్ ట్యాంకర్‌లో మంటలు చెలరేగాయి. దీంతో అందులోని డ్రైవర్ మంటల్లో కాలి మరణించాడు. ధర్మవరానికి చెందిన కుంపటి శేషయ్య అనే వ్యక్తి.. టమాటా లోడ్‌తో లారీలో అనంతపురం నుంచి రాజమండ్రికి వెళ్తున్నాడు. బేస్తవారిపేట మండలం పెంచికలపాడు వద్దకు రాగానే ఆయన ప్రయాణిస్తున్న లారీ టైరు పేలిపోవడంతో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్ లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ బోల్తా పడగా.. ట్యాంకర్ లారీ ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ఆయిల్ ట్యాంకర్ లారీ డ్రైవర్ పైడికొండల దుర్గారావు(40) అందులోనే ఇరుక్కుపోయాడు.అతను బయటకు వచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ.. లారీలో మంటలు వ్యాపించి సజీవదహనమయ్యాడు. మృతుడి స్వగ్రామం పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి. దుర్గారావు సోమవారం విశాఖ సమీపంలోని పరవాడ వద్ద చమురును లోడ్ చేసుకుని తాడిపత్రిలోని ఓ సిమెంటు పరిశ్రమలో అన్‌లోడ్ చేసేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న గిద్దలూరు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు.

# దేశ స్వాతంత్ర్యానికి వందేమాతరం ప్రేరణ

- వేదకాలం నుంచి మాతను కొలవడం ఆదర్శం
- అదే స్ఫూర్తితో వందేమాతర గీతం రచన
- దేశ స్వాతంత్ర్యానికి వందేమాతరం ప్రేరణ
- ఈ గీతమే జనప్రవాహాన్ని కదిలించింది
- బ్రిటీష్ వారితో పోరాటంలో ముందు నిలిచింది
- కానీ.. నెహ్రూ ఈ గీతాన్ని అవమానించాడు
- జిన్నా ఉద్యమానికి తలొగ్గిన నెహ్రూ
- వందేమాత్రం 150 ఏళ్ల ప్రస్తానంపై లోక్‌సభలో మోడీ ప్రసంగం



**న్యూఢిల్లీ :** దేశ స్వాతంత్ర్యానికి వదేమాతర గీతం ప్రేరణ అని ప్రధాని మోడీ అన్నారు. కోట్లాది మం ది భారతీయులు ఈ గీతానికి ఉత్తేజితులై స్వాతంత్ర్య సం గ్రామంలో పాల్గొన్నారని అన్నారు. ఇది దేశానికి ప్రేరణ ఇచ్చిన గీతమని, స్వాంతంత్ర్య సముపార్జనకు నాందిగా మారిందని అన్నారు. లోక్‌సభలో వందేమాతర గీతం 150వ వార్షికోత్సవంపై జరిగిన చర్చలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ చర్చ సందర్భంగా ప్రధాని మోడీ మా ట్లాడుతూ.. బకించంద్ర ఛటోపాధ్యాయ రాసిన వందేమాతర గీతం బెంగాల్‌లో బాగా ప్రాచుర్యం అయినట్లు మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా వార పత్రిక 'ఇండియన్ ఒపినియన్'లో డిఎంబర్ 2, 1905న రాశారు. బెంగాల్ స్వదేశీ ఉద్య మ సమయంలో బకించంద్ర రాసిన పాటను పాడటానికి లక్షలాది మంది ప్రజలు గుమిగూడి భారీ ర్యాలీలు నిర్వ హించారు. ఈ పాట ఎంతగా ప్రాచుర్యం పొందింది అం టే.. ఈ గీతమే మన జాతీయ గీతంగా మారింది. ఈ పాట భావాలు గొప్పవి. ఇది ఇతర దేశాల పాటల కంటే తియ్యగా ఉంటుంది. దేశభక్తిని మేల్కొల్పడం దీని ఏకైక లక్ష్యం. ఇది భారతదేశాన్ని తల్లిగా చూస్తుంది' అని అన్నా రు. రుగ్వేదంలోని శ్లోకాన్ని, రామాయణంలో రాముడు పలికిన వాక్యాలను ఈ సందర్భంగా ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రస్తావించారు. దేశమంటే మన మాతృభూమిగా కొలవడం అనాదిగా వస్తోందని, వందేమితర గీతానికి ఇవే ప్రేరణలని అన్నారు. లోక్‌సభలో వందేమాతరంపై జరుగుతున్న ప్రత్యేక చర్చ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై, భారత తొలి ప్రధాని నెహ్రూపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాం గ్రెస్ గతంలో జాతీయ గీతాన్ని 'తుక్డే తుక్డే' చేసినట్టు ఆరోపించారు. అలాగే, వందేమాతరంతో ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ఉందని నెహ్రూ పేర్కొన్నాడని చెప్పారు. సభలో 'షేమ్ షేమ్' నినాదాలు వినిపించినప్పటికీ, మోడీ వ్యాఖ్యానిస్తూ.. గత శతాబ్దంలో కొన్ని శక్తులు జాతీయ గీతానికి సర్వనాశనం చేశాయని పేర్కొన్నారు. ఆ చరిత్రను వచ్చే తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనదేనని మోడీ అన్నారు. 1937లో మహమ్మద్ అలీ జిన్నా నేతృ త్వంలోని ముస్లిం లీగ్ వందేమాతరానికి వ్యతిరేకంగా ఉ ద్యమం ప్రారంభించిందని ప్రధాని మోడీ గుర్తు చేశారు. అయితే, కాంగ్రెస్, నెహ్రూలు ఆ పోరాటాన్ని ఎదిరించ కుండా, వందేమాతరంపై విచారణకు ఆదేశాలు జారీ చే శారని విమర్శించారు. జిన్నా ఆందోళన తరువాత సుభాష్ చంద్ర బోస్‌కు నెహ్రూ రాసిన లేఖలో- వందేమాతరం మొత్తం చదివిన తరువాత అది ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని భావిస్తున్నానని ఆయన వెల్లడించారు. అలాగే, అత్యవసర పరిస్థితి కాలాన్ని గుర్తు చేసుకుంటూ.. వందే మాతరం 50 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి దేశం మొత్తం బ్రిటిష్ వారి పాలనలో ఉండగా.. 100 ఏ ళ్లు పూర్తి అయ్యే సమయానికి దేశంలో అత్యవసర పరి స్థితి దేశాన్ని కబలించిందన్నారు. స్వాతంత్య్ర సమరయోధులను జైలులో పెట్టిన ఆ కాలం భారత చరిత్రలో బ్లాక్ డేస్ గుర్తించబడిందని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. అయితే, వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆ గీతానికి గౌరవం తిరిగి తీసుకురావాల్సిన సమయం ఇదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. 1875లో బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ రచించిన ఈ గీతం భారత స్వాతంత్య్ర ఉద్యమానికి ఊపిరిగా నిలిచిందని ప్రశంసించారు. వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభల్లో 10 గంటల ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసింది.

# వందేమాతరంపై ఇప్పుడే ఎందుకు చర్చ?

**ఎందుకంటే..బెంగాల్ ఎన్నికలు మాత్రమే**

**అలాగే సమస్యల నుంచి దృష్టి మళ్లించడం కూడా**

**నెహ్రూ విజన్‌తోనే నేటి సాంకేతకి ప్రగతి సాగింది**

**లోక్‌సభలో వందేమాతరంపై ప్రియాంక ప్రసంగం**



**న్యూఢిల్లీ :** దేశానికి స్వాతంత్యం వచ్చి 79 ఏళ్లు అవుతున్నదని, ఇప్పుడు వందేమాతరంపై చర్చ దేనికని కాంగ్రెస్ పార్టీ వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ ప్రశ్నించారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్రం లోకసభ లో ఈ గేయంపై చర్చ చేపట్టింది. ఈ చర్చలో పాల్గొన్న ప్రియాంకాగాంధీ ప్రభుత్వాన్ని పైవిధంగా ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు వందేమాతరంపై చర్చ చేపట్టడానికి రెండే రెండు కారణాలు ఉన్నాయని ప్రియాంకాగాంధీ చెప్పారు. అందులో మొదటిది వచ్చే ఏడాది జరగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు కాగా, రెండోది దేశ ప్రజల దృష్టిని భవిష్యత్తు వైపు మళ్లకుండా గతంపైనే నిలిపి ఉంచడం కోసమని ఆమె వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ మంచి ప్రసంగం చేశారు కానీ, నిజాలు చెప్పడంలో ఆయన బలహీనంగా కనిపించారని అన్నారు. అంతేగాక 'మీరు ఎన్నికల కోసం పనిచేస్తుంటే మేం దేశ ప్రజల కోసం పనిచేస్తున్నాం' అని బీజేపీని ఉద్దేశించి ప్రియాంకాగాంధీ అన్నారు. మేం ఎన్ని ఎన్నికలు ఓడిపోయామనేది విషయం కాదని, మేం ప్రజల కోసం మీతో, మీ సిద్ధాంతాలతో పోరాడుతూనే ఉంటామని చెప్పారు. దేశం కోసం మా పోరాటం కొనసాగుతుందని, మా పోరాటాన్ని మీరు అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు. భారతదేశంలోని ప్రతి అణువులో వందేమాతరం ఉందని, మరి దాని గురించి చర్చించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కారణంగా కేంద్ర ప్రభుత్వం వందేమాతరం గురించి చర్చిస్తోందని ఆమె ఆరోపించారు. వాస్తవానికి వందేమాతరం ప్రస్తావన వచ్చినప్పుడు, మనకు చరిత్ర గుర్తుకు వస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒకప్పటి ప్రధానిగా కనిపించడం లేదు. ఆయన మంచి ప్రసంగాలు చేస్తారు, కానీ వాస్తవాలను అర్థం చేసుకోరు. మోడీ ప్రజలకు వాస్తవాలను అందించే విధానం ఆయన నైపుణ్యానికి నిదర్శనం. కానీ నేను ప్రజా ప్రతినిధిని ? కళాకారుడిని కాదు' అని ప్రియాంక గాంధీ అన్నారు. వందేమాతరం గురించి ప్రస్తావించినప్పుడు, మనకు మొత్తం చరిత్ర గుర్తుకు వస్తుందని, అది స్వాతంత్య పోరాట చరిత్ర, స్వేచ్ఛ కోసం పోరాటం, నైతికత, బ్రిటిష్ సామ్రాజ్య పతనం గుర్తుకు వస్తుందన్నారు. వందేమాతరం భారతదేశ ప్రజలను రాజకీయ, నైతిక ఆకాంక్షతో అనుసంధా నించిందని అన్నారు. వందేమాతరం నిద్రపోతున్న భారతదేశాన్ని మేల్కొలిపిందని, దానిపై ఈ రోజు చర్చ వింతగా అనిపిస్తుందని చెప్పారు. ఇంతకీ ఈ రోజు ఈ చర్చ అవసరం ఏమిటి, దీని ఉ ద్దేశ్యం ఏమిటి? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం భవిష్యత్తు వైపు చూడాలని అనుకోకుండా, మనల్ని గతంలోకి లాగడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. నిజం ఏమిటంటే నేడు ఉన్న ప్రధాన మంత్రి మోడీ ఒకప్పటి ప్రధానిగా లేరని, ప్రస్తుత ఆయన విధానాలు దేశాన్ని బలహీనపరుస్తున్నాయని అన్నారు. నేడు దేశ ప్రజలు సంతోషంగా లేరని, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిత్యం ప్రజలు అనేక సమస్యలతో పోరాడుతున్నారని, ప్రభుత్వం వాటికి పరిష్కారాలను కనుగొనడం లేదని అన్నారు. కొందరి కారణంగా దేశానికి హాని జరుగుతోందని అన్నారు. అందుకే ఈ రోజు వందేమాతరం గురించి చర్చిస్తున్నామని, వాస్తవానికి దేశంలోని ప్రతి అణువులో వందేమాతరం సజీవంగా ఉందని, దాని గురించి చర్చించకూడదని స్పష్టం చేశారు. ప్రజాసమస్యలపై ఒత్తిడి తేకుండా దేశం దృష్టిని మళ్లించాలని ఈ ప్రభుత్వం వందేమాతరం పై చర్చ పెట్టి కోరుకుంటోందని ప్రియాంక గాంధీ అన్నారు. వందేమాతరం స్వభావాన్ని ప్రశ్నించడం దానికి సంబంధించి నిర్ణయాలు తీసుకున్న గొప్ప వ్యక్తులను అవమానించడమే ఈ చర్చ ఉద్దేశమని విమర్శించారు. నెహ్రూ ఇస్రోను సృష్టించకపోతే, మీరు ఈరోజు చంద్రుడిని చేరుకునేవారు కాదు. ఆయన గెయిల్, బిహెచ్ఇఎల్, సెయిల్‌లను సృష్టించకపోతే భారతదేశం ఎలా ఉండేది? పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ దేశం కోసమే జీవించారని ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు.

# అఖండ2 మూవీని వీక్షించిన మోహన్ భగవత్

**న్యూఢిల్లీ :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ-2 సినిమాను ప్రత్యేకంగా వీక్షించారు. ఇందుకోసం ఢిల్లీలోని ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో ప్రత్యేక షో ఏర్పాటుచేశారు. మోహన్ భగవత్‌తో పాటు అఖండ-2 డైరెక్టర్ బోయపాటి శ్రీను, ఆ చిత్ర నిర్మాతలు కూడా ఈ సినిమాను చూశారు. సినిమా వీక్షణ అనంతరం.. అఖండ-2 మూవీపై ఆర్ఎస్ఎస్ చీఫ్ ప్రశంసలు కురిపించారు. సినిమా చాలా బావుందని చెప్పిన ఆయన.. అందులో కథానాయకులు అద్భుతంగా నటించారని కితాబిచ్చారు. బోయపాటి శ్రీను దర్శకత్వం వహించిన అఖండ-2.. తొలుత సెప్టెంబర్ 25న రిలీజ్ కావాల్సి ఉండగా.. అనివార్య కారణాలతో వాయిదా పడి డిసెంబర్ 5కు వాయిదా పడింది. కానీ, విడుదలకు ముందు కొన్ని సమస్యలు తలెత్తడంతో మరోసారి అర్ధంతరంగా పోస్ట్‌పోన్ అయింది. అయి-ంతే.. ఈ సినిమాను ఈనెల 25న రిలీజ్‌కు సిద్ధం చేసినట్టు సమాచారం. ఈ మూవీ కోసం ఇప్పటికే థియేటర్ల వద్ద కట్టిన బ్యానర్లను, కటౌట్స్‌ను తీయొద్దని థియేటర్ యాజమాన్యాలకు మూవీ టీమ్ సూచించినట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్ పార్టీ నుంచి నవజోత్ కౌర్ బహిష్కరణ

**చండీగఢ్ :** పంజాబ్‌లో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నవజోత్ సింగ్ సిద్ధూ సతీమణి నవజోత్ కౌర్ సిద్ధూ ను ఆ పార్టీ సస్పెండ్ చేసింది. ఆమె ప్రాథమిక సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ముఖ్యమంత్రి పీఠం కోసం రూ.500 కోట్లు ఇవ్వాల్సి ఉంటుందంటూ ఇటీవల ఆమె సంచలన ఆరోపణలు చేసిన నేపథ్యంలో పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు అమరీందర్ సింగ్ రాజా తాజాగా ఆమెపై చర్యలు తీసుకున్నారు. తన భర్త నవజోత్ సింగ్ సిద్ధూ క్రియాశీలక రాజకీయాల్లోకి రావడానికి సిద్ధంగా ఉ న్నారని కౌర్ శనివారం విలేకరులతో వ్యాఖ్యానించారు. కానీ, బేషరతుగా ఆయన్ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని కోరారు. తామెప్పుడూ పంజాబ్ ప్రయోజనాల కోసమే పోరాడతామన్నారు. కానీ, సీఎం సీటులో కూర్చోవడానికి ఇవ్వాల్సిన రూ.500 కోట్లు తమ వద్ద లేవంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేశారా? అని విలేకరులు ప్రశ్నించగా.. 'అదేం లేదని' బదులిచ్చారు. కానీ, రూ.500 కోట్లు ఇచ్చినవాళ్లే సీఎం అవుతారంటూ మళ్లీ అనడంతో పార్టీలో తీవ్ర వివాదం చెలరేగింది. ఈ వివాదం ముదరటంతో తన వ్యాఖ్యల్ని వక్రీకరించారని కౌర్ వివరణ ఇచ్చారు. దీంతో కాంగ్రెస్ చర్యలకు ఉపక్రమించి, ఆమెను పార్టీ నుంచి బహిష్కరించింది.

# సిద్దరామయ్య ఎన్నికపై సవాల్

**నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ :** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది . 2023లో వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె శంకర అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌కు సమాధానం ఇవ్వాలని సిద్ధరామయ్యను ఆదేశిస్తూ కోర్టు ఇవాళ నోటీసులు జారీచేసింది.కాగా 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధన ప్రకారం సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషనర్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు ఇవాళ సిద్ధరామయ్యకు నోటీసులు జారీచేసింది.ఒకవైపు కర్ణాటకలో సీఎం మార్పుపై ఊహాగానాలు తీవ్ర స్థాయిలో చక్కర్లు కొడుతున్న వేళ సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశమైంది. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో డీకే శివకుమార్‌కు ఆర్థిక నేరాల విభాగం నోటీసులు జారీచేసింది. ఆర్థిక విషయాలు, లావాదేవీలపై శివకుమార్ వివరణ కోరుతూ ఇక్షచి నోటీసులు ఇచ్చింది.

# నిర్వహణా లోపమే ఇండిగో సంక్షోభానికి కారణం

మొదటి పేజీ తరువాయి

ఎయిర్‌లైన్స్ నుంచి ఇలాంటివి పునరావృతం కాకుండా మా చర్యలు ఉండనున్నాయి. భారతదేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణం. పోటీ సంస్థలు ఏర్పాటయ్యేలా చర్చలు జరపనున్నాం అని మంత్రి రాజ్యసభలో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఇండిగో సంక్షోభంపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందించి ప్రకటన చేశారు.

విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులకు సంబంధించిన నిబంధనలను ఇండిగో సరిగా అమలుచేయకపోవడమే సర్వీసుల రద్దుకు దారితీసిందని వెల్లడించారు. ఏవియేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్ ఈ అంతరాయాలకు కారణం కాదని తెలిపారు. సిబ్బందికి సంబంధించిన రోస్టరింగ్ విధానాన్ని సరిగా అమలుచేయలేదు.ఈ వైఫల్యానికి ఏఎంఎస్ఎస్ సిస్టమ్ కారణం కాదు. డిసెంబర్ ఒకటిన రోస్టరింగ్ నిబంధనలకు సంబంధించి ఇండిగోతో సమావేశం నిర్వహించాం. ఆ సంస్థ ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలపై మేం స్పష్టత ఇచ్చాం. అప్పుడు వారు ఎలాంటి సమస్యలను ప్రస్తావించలేదు. ఇక సమస్యను పరిష్కరించేందుకు ఎయిర్‌లైన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతు న్నాం కొన్ని రోజులుగా ప్రయాణికులు ఎదుర్కొం టున్న తీవ్ర అంతరాయానికి చింతిస్తున్నాను. ఈ సమస్యను మేం తేలిగ్గా తీసుకోలేదు. ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించాం. ఇదిలాఉంటే.. ఇండిగో వ్యవహారంపై కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. కొద్దిరోజులుగా సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మొత్తం నలుగురు సభ్యులతో కూడిన కమిటీని పౌర విమానయాన శాఖ ఏర్పాటుచేసింది. ఈ కమిటీలో డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ సంజయ్ కె.బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాన్‌గ్లిక్, ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ రాంపాల్ ఉ న్నారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా కొన్ని సిఫార్సులు కూడా చేయనున్నారు.

**ఇండిగో వ్యవహారంలో**

**సమర్థంగా రామ్మోహన్ పనితీరు**

**పరిస్థితిన సమర్థంగా నిర్వహించారన్న**

**ప్రధాని మోడీ అభినందన**


ఇండిగో వ్యవహారంలో ప్రయాణికులకు మేలు జరిగేలా చర్యలు తీసుకున్నారని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుకు ప్రధాని మోదీ కితాబిచ్చారు. శాఖాపరంగా సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకున్నారని ప్రశంసించారు. విమర్శలు పట్టించుకోకుండా ముందుకెళ్లాలని సూచించారు. ఇండిగో వ్యవహారంపై మంత్రి రామ్మోహన్‌నా యుడు.. ఎప్పటికప్పుడు ప్రధాని కార్యాలయానికి సమాచారం పంపినట్లు తెలిసింది.ఎఫ్‌డీటీఎల్ నిబంధనలను నవంబర్ 1 నుంచి అమలు చేస్తున్నట్లు డీజీసీఏకు, పౌరవిమానయాన శాఖకు ఇండిగో సమాచారం ఇచ్చినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 1 వరకు కార్యకలాపాలన్నీ సజావుగానే ఉన్నాయని, డిసెంబర్ 3 నుంచి సమస్యలు వచ్చాయని అన్నారు. ఇది పూర్తిగా



యాజమాన్య తప్పిదమేనని, కచ్చితంగా ఆ సంస్థపై చర్యలు ఉంటాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి. ఇండిగో వద్ద 2260 మంది పైలట్లు ఉన్నారని అధికారులు చెబుతున్నారు. షోకాజ్ నోటీసుకు సమాధానం ఇచ్చేందుకు ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ గడువు కోరారని, ఆయన నుంచి సమాధానం వచ్చాక తదుపరి చర్యలు మొదలవుతాయని అధికారులు అంటున్నారు. ఇండిగో విమానాల వ్యవహారంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు సోమవారం రాజ్యసభలో వివరణ ఇచ్చారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలు ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఇండిగో వ్యవహారంలో రాజ్యసభలో రామ్మోహన్ నాయుడు ఇచ్చిన సమాధానంపై ప్రధాని మోదీ సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇండిగో అంశంలో ప్రయాణికులకు మేలు జరిగేలా.. సమయస్ఫూర్తితో చర్యలు తీసుకున్నారంటూ మంత్రి రామ్మోహన్ నాయుడిపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. ఈ వ్యవహారం లో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వైపు నుంచి ఎలాంటి లోటు పాట్లు లేకుండా.. సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకున్నారని మంత్రి రామోహ్మన్ నాయుడితో ప్రధాని మోదీ పేర్కొన్నట్లు సమాచారం. ఇది పూర్తిగా ఇండిగో యాజమాన్య వైఫల్యమని.. కానీ కొంత మంది తెలిసీ తెలియక చేస్తున్న విమర్శలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అలాగే హోంమంత్రి అమిత్ షా సైతం ఫోన్ చేసి పరిస్థితి ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఒకేసారి విమాన కార్యకలాపాల్లో సమస్య వచ్చిందని... ఇది పూర్తిగా యాజమాన్య తప్పిదమని నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. అదీకాక ఈ సమస్య ఉత్పన్నమైనప్పుడు ఇండిగో యాజమాన్యంలోని పలువురు కీలక వ్యక్తులు విదేశాల్లో ఉన్నారని అధికార వర్గాలు ఈ సందర్భంగా స్పష్టం చేశాయి. ప్రయాణీకులకు చుక్కలు చూపించిన ఇండిగోపై తప్పకుండా చర్యలు ఉంటాయని.. అయితే అంతకుముందు తీసుకోవాల్సిన అంశాలపై పరిశీలిస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 2వ తేదీ అర్ధరాత్రి వరకు సాధారణంగానే ఉన్న వ్యవస్థ... ఒక్కసారిగా కుప్పకూలడానికి గల కారణాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు వివరించాయి. ఇండిగో సంస్థలోనే అత్యధికంగా 2,260 మంది పైలెట్లు ఉన్నారని చెప్పాయి. దేశంలో పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకోవడానికి ఇండిగో ఎయిర్ బస్ నుంచి 100 విమానాలు కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చిందని అధికార వర్గాలు వివరించాయి. ఎయిర్ ఇండియా 500, ఆకాశ 100, స్పైస్ జెట్ 50 విమానాలు కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చాయని తెలిపాయి.

# వ్యక్తిగత హక్కులకు భంగం

మొదటి పేజీ తరువాయి



కీలక ఆదేశాలు జారీ చేశారు. జూనియర్ ఎన్టీఆర్ పిటిషన్‌ను ఐటీ నిబంధనలు -2021 కింద ఈ-కామర్స్ వేదికలు, సోషల్ మీడియా కంపెనీలు ఫిర్యాదుగా పరిగణించాలని పేర్కొన్నారు. మూడు రోజులలోపు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి విచారణను డిసెంబర్ 22కు వాయిదా వేశారు. గతంలో ప్రముఖ నటులు నాగార్జున, బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్, ఐశ్వర్యరాయ్ తదితరులు కూడా ఇదే విధమైన రక్షణను కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తమ ఫొటోలు, పేర్లు, వీడియోలను అనుమతి లేకుండా ఇతరులు వినియోగించరాదని కోర్టు ద్వారా ఆదేశాలు పొందారు. తాజాగా జూనియర్ ఎన్టీఆర్ కూడా ఇదే తరహా రక్షణ కోరుతూ కోర్టును ఆశ్రయించారు. వాణిజ్య అంశాల్లో కూడా తన వ్యక్తిగత హక్కులను ఉల్లంఘించరాదని పిటిషన్‌ను దాఖలు చేశారు. సోషల్ మీడియా వినియోగం విస్తృతమైన నేటి జమానాలో పెడ పోకడలు మితిమీరిన విషయం తెలిసిందే. సెలబ్రిటీలపై ట్రోలింగ్ విపరీతంగా పెరిగిపోయింది. ప్రముఖుల ఫొటోలు, ప్లేరు, ఇతర వివరాలతో కొందరు సోషల్ మీడియాలో ఇష్టారీతిన పోస్టులు పెడుతున్నారు. ఏఐని వినియోగిస్తూ కొత్త సమస్యలను సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో సెలబ్రిటీలు న్యాయపరమైన రక్షణలు కోరుతూ కోర్టులను ఆశ్రయిస్తున్నారు.వ్యక్తిగత హక్కులకు భంగం కలిగేలా ఉన్న అభ్యంతరకర పోస్టులు తొలగించాలని ముందుగా సోషల్‌మీడియా వేదికలను సంప్రదించాలని జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ ఈ సందర్భంగా సూచించారు. ఆ తర్వాతే న్యాయస్థానం వద్దకు రావాలని అన్నారు.

# మావోయిస్టులకు మరో దెబ్బ

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రాలను కలిపిన ఎంఎంసీ జోన్‌లో రాంధేర్ కీలకంగా పని చేస్తున్నారు. మావోయిస్టు అగ్రనేత శీఘ్రనేత మిళింద్ తెల్టుంబే మరణించిన తర్వాత ఎంఎంసీ బాధ్యతలన్నీ రాంధేర్ చూసినట్లు పోలీసులు వెల్లడించారు. తాజాగా లొంగిపోయిన రాంధేర్‌పై రూ.3 కోట్ల రివార్డు ఉందని పోలీసులు ప్రకటించారు. రాంధేర్ లొంగుబాటుతో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నక్సల్ క్రియాశీలతను గణనీయంగా తగ్గిస్తుందని భద్రతా వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవలి నెలల్లో వివిధ రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోతుండటం గమనార్హం. మావోయిస్టు నాయకత్వంలో అంతర్గత విభేదాలు, భద్రతాదళాల ఆపరేషన్ల కఠినతరం, ప్రభుత్వ పునరావాస పథకాలు వంటి పరిణామాలు పెద్ద సంఖ్యలో మావోయిస్టుల లొంగుబాటుకు కారణమైనట్లు అధికారులు అభిప్రాయపడ్డారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




సంపాదకీయం

# ఇండిగో సంక్షోభం వెనక కుట్ర ఉందా?

ఇండిగో విమానయాన సంక్షోభం మనకు ఓ గుణపాఠం కావాలి. దేశీయ విమానయాన రంగాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలి. అలాగే 140కోట్లమంది ఉన్న మనదేశంలో రవాణారంగం అంతగా అభివృద్ధి చెందలేదు. విమానయానరంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కోవడానికి ప్రభుత్వ విధానాలు. ఇంధన ధరలే కారణం. ఎంతోమందికి ఉపాధి కల్పించే ఈ రంగం పట్ల గత దశాబ్దాలంగా పెద్దగా విస్తరణ ప్రయత్నాలు సాగడం లేదు. ప్రైవేట్ విమానరంగాలను ఇప్పటి నుంచయినా ప్రోత్సహించాల్సి ఉంది. ఎంతగా అంటే చౌకవిమానాలు అందుబాటులోకి వచ్చేందగా చూడాలి. ఇకపోతే ఇండిగో సంక్షోభం వెనక ఏదైనా కుట్ర దాగివుందా అన్న కోణంలో దర్యాప్తు చేయాలి. ఎందుకంటే దేశీయంగా విమానయాన సంస్థలు తక్కువగా ఉన్న సమయంలో ఇండిగో ఎందుకిలా చేసిందన్న అనుమానాలు వస్తున్నాయి. కింగ్‌ఫిషర్ తదితర సంస్థలు మూతపడ్డ తరవాత పైలెట్లు, విమానరంగ సిబ్బంది అనేకమంది ఉద్యోగాల కోసం చూస్తున్నారు. ఉద్యోగుల కొరత లేదు. అలాగే ప్రయాణికుల కొరత లేదు. అయితే ఇండిగో మోనోపలీ కొనసాగుతున్నా..ఎందుకు సంక్షోభంలోకి నెట్టిందన్న అనుమానాలు వస్తున్నాయి. విమానాలకు బాంబు బెదరింపులు, ఇండిగో సంక్షోభం వంటివన్నీ వరుసగా సాగుతున్న తీరు అనుమానాలను బలపడేలా చేస్తున్నాయి. దీనివెనక ఏదైనా విదేశీ హస్తం ఉందా అన్నది కూడా చూడాలి. వరుస ఘటనలు అనుమానాలు కలిగిస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ తరవాత ఘటనలు చూస్తుంటే అనేక అనుమానాలు వస్తున్నాయి. దీనిపై కేంద్రం ఈ కోణంలో దర్యాప్తును చేపట్టాలి. అలాగే తక్షణం సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. పెద్ద ఎత్తున ఈ రంగంలో శిక్షణ సంస్థలను ప్రారంభించి పదుల సంఖలో విమానయాన సంస్థలను ప్రోత్సహించాలి. దేశీయంగా విమాన రంగాన్ని బలోపేతం చేయాలి. లేకుంటే ఇప్పుడునట్లుగానే సాగితే ఇంతకుమించి రేపు సంక్షోభం రావచ్చు. ప్రజలు ఇప్పుడు విమాన ప్రయాణపై పెద్ద ఎత్తున ఆధారపడు తున్నారు. దేశంలో ప్రయాణానికి, విదేవాలకు వెళ్లడానికి పెద్ద ఎత్తున విమానాలపై ఆధారపడుతున్నారు. ఈ క్రమంలో ఒక్క ఇండిగో సంక్షోభంతోనే ఎంతమంది వెతలు పడ్డారో చూస్తున్నాం. ఎయిర్ ఇండియా టాటాల చేతికి వెళ్లినా పూర్తిస్తాయిలో తన ఆధిపత్యం కొనసాగించడం లేదు. యూరప్ దేశాలతో పోల్చుకుంటే మనదేశంలో విమానాశ్రయాలు, విమానాల సంఖ్య చాలా తక్కువ. బుల్లెట్, ట్రైన్లు, వందేభారత్‌లు ఎన్ని వచ్చినా మన జనాభాకు పెద్ద ఎత్తున విమానాలు రావాల్సిందే. దీశీయంగా విమానాల రాకపోకలకు చాలా డిమాండ్ ఉంది. అలాగే విమానాశ్రయాల విస్తరణ కూడా జరగాల్సి ఉంది. హైదరాబాదం శంషాబాద్ విమనాశ్రయం తీసుకుంటే ఎప్పుడూ కిటకిటలాడుతోంది. బేగంపేట విమానాశ్రయాన్ని కూడా తిరిగి సామాన్య విమానాలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. శంషాబాద్‌పై ఒత్తిడి తగ్గించాలంటే లోకల్ విమానాలకు అనగుణంగా బేగంపేటను పునరుద్ధరించాల్సి ఉంది. గత కొద్దిరోజుల నుంచి దేశ విమాన ప్రయాణీకులను ఇండిగో సంక్షోభం కలవర పెడుతోంది. నిత్యం వందల సంఖ్యలో ఇండిగో విమాన సర్వీసులు రద్దవుతున్నాయి. ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు అన్ని విమాన సంస్థలు టికెట్ ధరల్ని భారీగా పెంచేస్తున్నాయి. టికెట్ ధరలు ప్రయాణీకుల పాలిట శాపంగా మారిపోయాయి. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లడానికి ఏకంగా 40 వేల రూపాలయు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఇండిగో సంక్షోభంపై విచారణ జరపటానికి భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేంద్రం ప్రస్తుతం సంక్షోభ నివరణకు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఇపస్పుడ విచారణ అవసరం లేదని తెలిపింది. ఇండిగో సంక్షోభంపై కేంద్రం సరైన దిశలోనే చర్యలు చేపడుతోందని తెలిపింది. ప్రస్తుతం తాము ఎలాంటి చర్యలు తీసుకోదల చుకోలేదని స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తీవ్రమైన సమస్యే కానీ కేంద్రం చర్యలు సరైన దిశలోనే ఉన్నాయని అంది. అయితే ఆదివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా ఏకంగా 650 ఇండిగో విమాన సర్వీసులు రద్దయ్యాయి. అందులో శంషాబాద్ నుంచి 115 సర్వీసులు, బెంగళూరు నుంచి 150, ఢిల్లీ నుంచి 108 సర్వీసులు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఇండిగో ఓ కీలక ప్రకటన చేసింది. బుధవారం నాటికి దాదాపు అన్ని సర్వీసులను పునరుద్ధ రిస్తామని ప్రకటించింది. రద్దయిన ఇండిగో విమాన సర్వీసులకు సంబంధించిన రీఫండ్‌ను ఎప్పటికప్పుడు సంస్థ చెల్లిస్తోంది. ఆదివారం ఉదయానికల్లా 610 కోట్ల రూపాయలు రీఫండ్ చేసినట్లు ఇండిగో సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తున్నది. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమని లెఫ్ట్ నేతలు విమర్శిస్తున్నారు. కేంద్రం 2 ఏళ్ల క్రితమే పైలట్‌లు ఎలా ఉండాలో నిబంధనలు జారీచేసింది. అయితే ఇండిగో వాటిని అమలు చేయడంలేదు. అయినా ఇండిగో తగిన రీతిలో స్పందించక పోవడం వెనుక ఈ విమానయాన సంస్థ ఎవరితో అయినా కుమ్మక్కయిందా అన్న అనుమానాలు ఉన్నాయి. ఇదే అదునుగా మరో ఎయిర్‌లైన్స్ టాటా ఎయిర్ ఇండియా ప్రస్తుతం రూ.10వేలున్న టికెట్‌ను రూ.లక్ష చేసి వ్యాపారం చేసుకోవడం చూస్తే ప్రైవేట్ ఆధిపత్యం ఎంత ప్రమాదమో స్పష్టమౌతుఏందన్నారు. అందువల్ల దీనిని కేంద్రం సవాల్‌గా తీసుకోవాలి. మరిన్ని ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించాలి. అలాగే ఆయా సంస్థలకు రాయితీలు ప్రకటించాలి. విమాన ఇంధన ధరలను తగ్గించాలి. ఇలా చేయడం వల్ల ప్రజలకు ఉపయోగ పడడమే గాకుండా పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్య తీరగలదు. లేకుంటే మరిన్న సంక్షోభాలను చవిచూడాల్సి ఉంటుంది. అవికూడా తట్టుకోలేనంతగా ఉండవచ్చు. ప్రభుత్వరంగం కూడా బలోపేతం కావాలి. లేకుంటే ప్రైవేట్ సంస్థలు కుమ్మక్కు అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు.



కంచర్ల అచ్యుత్ రావు
ఎడిటర్

# రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ ఎవరికీ తలవంచలేదు

- పవన్ రాజకీయాల్లో నిబద్ధత గల వ్యక్తి
- హర్షకుమార్ ఇంటికి విచ్చేసిన సినీనటి జయసుధ
- పాస్టర్లకు నూతన వస్త్రాలు సమర్పణ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 8:**

ఉభయ గోదావరి జిల్లాలో క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన డానికి రాజమహేంద్రవరం నగరానికి విచ్చేసిన ప్రముఖ సినీనటి జయసుధ సోమవారం ఉదయం మాజీ ఎంపీ హర్షకుమార్ స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె పాస్టర్లకు జయసుధ చేతులమీదుగా నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో నిబద్ధతతో ఉన్నారని సినీ సహజ నటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ తెలిపారు. పవన్ కళ్యాణ్ లో ఎటువంటి మార్పూ తాను గమనించలేదని, చలన చిత్రం రంగంలో ఎలా ఉన్నారో రాజకీయాల్లో సైతం పవన్ కళ్యాణ్ ఎవరికి తలవంచలేదని, పడిన కష్టం, చిత్తశుద్ధి పవన్ ను ఈ స్థాయికి తీసుకువచ్చినందుకు మనం అభినందించాలన్నారు. తాను ఏ ప్రాంతానికీ చెందిన దానిని కాదన్న జయసుధ, కోస్తాలో ఎక్కువగా ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందన్నారు. సినిమాలు అయినా రాజకీయాలు అయినా తాను ఎప్పుడూ ఎవ్వరినీ ఏదీ అడగలేదని, రాజకీయాల్లో రావడానికి యుక్త వయస్సు సరైనదన్నారు. రాజమండ్రి తనకు రెండవ ఇల్లు అని, 70, 80 దశకంలో రోజులే వేరని, ప్రేమ, ఆప్యాయత, గౌరవం ఉండేదన్నారు. తెలుగు, తమిళంలోనే కాకుండా 25 సంవత్సరాలు తరువాత మలయాళం చిత్రంలో నటిస్తున్నానని, రాజకీయ పరంగా తాను ఏ పార్టీలో లేను అన్నారు. క్రైస్తవ మార్గంలో నడవాలంటే తత్వాన్ని అలవర్చుకోవాలని, తత్వం సరిగ్గా ఉంటే ఏ మార్గం అయినా సులువుగా ఉంటుందన్నరు. ఆమెను హర్షకుమార్ తనయులు, సతీమణి శాలువా కప్పి సత్కరించారు. పాత్రికేయుల సమావేశంలో హర్షకుమార్ సతీమణి, తనయులు జీవీ శ్రీరాజ్, సుందర్ జీవీ దంపతులు పాల్గొన్నారు.



# మన హస్తకళా వైభవం.. సాంస్కృతిక సౌరభం

**హస్తకళలు, కళాకారులను ప్రోత్సహించేందుకు వినూత్న కార్యక్రమాలు**

**ఈ నెల 8 నుంచి 14వ తేదీ వరకు జాతీయ హస్తకళా వారోత్సవాలు**

**కళాకారులకు సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం కృషి**

**రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్**



**విజయవాడ:** మన హస్తకళా వైభవం.. సాంస్కృతిక సౌరభాలకు నెలవని.. హస్తకళలు, కళాకారులను ప్రోత్సహించేందుకు, సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలతో కృషిచేస్తోందని, ఇందులో భాగంగా ఈ నెల 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జాతీయ హస్తకళా వారోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ (ఏపీహెచ్‌డీసీ) చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ సోమవారం నగరంలోని గాంధీనగర్ లేపాక్షి ఎంపోరియంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. జాతీయ హస్తకళా వారోత్సవాల్లో భాగంగా ఏపీహెచ్‌డీసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 10న వైఎస్ఆర్ కడప జిల్లా, వోనిపెంటలో గురుశిష్య హస్త్‌శిల్ప్ ప్రశిక్షణ్ ప్రోగ్రామ్ (జీఎస్‌హెచ్‌పీపీ) ద్వారా 30 మంది ఇత్తడి, కంచులోహపు హస్తకళాకారులకు శిక్షణ ప్రారంభమవుతుందన్నారు. ఈ నెల 12న పల్నాడు జిల్లా, దుర్గిలో 30 మంది కళాకారులకు డిజైన్ అభివృద్ధి వర్క్‌షాప్, 13న తిరుపతి జిల్లా, మాధవమాల, శ్రీకాళహస్తిలో కలప చెక్క కళాకారులకు టూల్ కిట్ల పంపిణీ, 14న అనకాపల్లి జిల్లా, కె.డి.పేటలో 50 మంది కళాకారులకు టూల్‌కిట్ల పంపిణీ, డిసెంబర్ 15-21లో రాజమహేంద్రవరంలో 40 మంది కళాకారులతో ఏడు రోజుల గాంధీ శిల్ప్ బజార్, 17న నంద్యాల జిల్లా, ఆల్లగడ్డలో 50 మంది శిలా శిల్పకళాకారులకు టూల్‌కిట్ల పంపిణీ ఉంటుందన్నారు. భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2023, 2024 సంవత్సరాలకు సంబంధించి హస్తకళా అవార్డుల ప్రదానోత్సవం డిసెంబర్ 9న న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో జరగనుందని, మన రాష్ట్రం నుంచి ముగ్గురు కళాకారులు అవార్డులు అందుకోనుండటం మనకు గర్వకారణమన్నారు. డి.శివమ్మ (తోలుబొమ్మలాట, శిల్పగురు అవార్డు), గోర్స సంతోష్ (ఏటికొప్పాక బొమ్మలు, జాతీయ అవార్డు 2024, పి.విజయలక్ష్మి (కలంకారి హ్యాండ్ పెయింటింగ్, జాతీయ హస్తకళా అవార్డు 2023)లు రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నట్లు వివరించారు. ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు మంత్రి ఎస్.సవిత, చేనేత, హస్తకళల గౌరవ సలహాదారు సుచిత్రా ఎల్లా, అధికారులు రాష్ట్రంలో హస్తకళల అభివృద్ధికి, హస్తకళాకారుల సంక్షేమానికి విశేష కృషిచేస్తున్నారని, ఇందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కళాకారులకు అవసరమైన చెక్కను అందుబాటులో ఉంచేందుకు ఉడ్ బ్యాంక్‌లను అందుబాటులోకి తేవడం జరుగుతోందని డా. పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. సమావేశంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ వీసీ అండ్ ఎండీ ఎం.విశ్వ, లేపాక్షి ఓఎస్‌డీ ఐవీ లక్ష్మీనాథ్, ఎంపోరియం మేనేజర్ ఎం.సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.




# ఢిల్లీ విమానాశ్రయంలో భారీగా గంజాయి పట్టివేత

**అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.15 కోట్ల విలువ**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 8:** దేశ రాజధాని ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు సోమవారం భారీగా విదేశీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి ఢిల్లీకి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల లగేజీ బ్యాగుల్లో దాచిపెట్టి గంజాయిని తరలించే ప్రయత్నం చేస్తుండగా కస్టమ్స్ సిబ్బంది గుర్తించారు. అధికారులకు స్కానింగ్ సమయంలో అనుమానం రావడంతో ఆ ఇద్దరి బ్యాగులను సోదా చేయగా అందులో పెద్ద మొత్తంలో గంజాయి బయటపడింది. అధికారులు స్వాధీనం చేసుకున్న విదేశీ గంజాయికి అంతర్జాతీయ మార్కెట్‌లో దాదాపుగా రూ.15 కోట్లు విలువ ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గంజాయిని స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నించిన కేటుగాళ్లను అధికారులు అక్కడికక్కడే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. విదేశీ మార్గాల ద్వారా డ్రగ్స్ రవాణా పెరుగుతున్న నేపథ్యంలో ఎయిర్‌పోర్ట్‌లో తనిఖీలను మరింత కఠినతరం చేసినట్లు కస్టమ్స్ వర్గాలు వెల్లడించాయి.



# 16 నుంచి తిరుప్పావై ప్రవచనాలు

**తిరుమల, డిసెంబర్ 8:** పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఈనెల 16 నుంచి జనవరి 14వ తేదీ వరకు దేశవ్యాప్తంగా 233 కేంద్రాల్లో టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రముఖ పండితులు తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. ఇందులో భాగంగా తిరుపతితో పాటు ఆంధ్రప్రదేశ్‌లో 76, తెలంగాణలో 57, తమిళనాడులో 73, కర్ణాటకలో 21, పాండిచ్చేరిలో 4, న్యూఢిల్లీ, ఒడిశాలో ఒకొక్క కేంద్రంలో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించనున్నామని ప్రాజెక్టు అధికారులు వివరించారు. సంప్రదాయం ప్రకారం దేశవ్యాప్తంగా గల అన్ని వైష్ణవ దేవాలయాలలో తిరుప్పావై శాత్తుమొర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని వెల్లడించారు.

# విశాఖ ఉక్కు నిర్వాసితులు కు న్యాయం జరిగే వరకు పోరాటా లు ఉద్యతం

## - అఖిల పక్షాలు నిరసన ధర్నా



**గాజువాక(మనసులోమాట) డిసెంబర్ 8..** నియోజకవర్గంలో స్టీల్ ప్లాంట్ మెయిన్ గేట్ వద్ద జరుగుతున్న నిరసన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై నిర్వాసితులు ఆవేదనను వ్యక్తపరిచారు. విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్వాసితులు,అందరూ తమ హక్కుల కోసం చిరకాలంగా పోరాడుతున్నా ప్రభుత్వం మాత్రం కనీస స్పందన చూపడం లేద ని ప్రజల భూములు తీసుకుని సరైన పరిహారం ఇవ్వకపోవడం కుటుంబాల జీవనోపాధి దెబ్బతినే పరిస్థితి సృష్టించడం సంపూర్ణంగా అన్యాయం. నిర్వాసితులు జీవనోపాధి కోల్పోతే చూస్తూ మౌనంగా ఉండదు అని నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. భూములు పోయిన నిర్వశితులకు ఎకరా భూమి 25లక్షలు రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు. స్టీల్ ప్లాంట్ నిర్వాసితులతో కలిసి ఉద్యమంలో పాల్గొన్న వై యస్ ఆర్ సి పి గాజువాక నియోజవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవ న్ రెడ్డి, అఖిల పక్ష నాయకులు డి. ఆదినారాయణ,యన్. రామారావు, మంత్రి రాజశేఖర్, పరదేశీ, పలు వార్డు ల కార్పొరేటర్ లు, అఖిల పక్ష సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఈనెల 10వతేదీ నుంచి 21వతేదీ వరకు

# టెట్ పరీక్ష

### హాజరుకానున్న 13,985 మంది ఉపాధ్యాయులు

### : జిల్లా రెవెన్యూ అధికారి మురళి

విజయనగరం: (మనసులో మాట): డిసెంబర్ 8::ఈనెల 10వతేదీ నుంచి 21వతేదీ వరకు టెట్ (ఏపీ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్) పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం పక్కాగా ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మురళి ఆదేశించారు. ఈ పరీక్షలకు జిల్లాలో సుమారు 13,985 మంది ఉపాధ్యాయులు హాజరు కానున్నారని తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ భవనంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం పై నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం ఏపీ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ పై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా డిఆర్వో మురళి మాట్లాడుతూ ఏపీ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ – అక్టోబర్ 2025ను ఈనెల 10వతేదీ నుంచి 21వతేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం జిల్లాలో 5 పరీక్షా కేంద్రాలను ఎంపికచేయడం జరిగిందన్నారు. టెట్ పరీక్ష ప్రతిరోజు రెండు సెషన్లలో నిర్వహించడం జరుగుతుందని, సెషన్ వన్ ఉదయం 9:30 గంటల నుంచి 12 గంటల వరకు, సెషన్ 2 మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్, మెడికల్, ఇంజనీరింగ్, ఏపీ ఎస్పీడీసీఎల్, ఏపీఎస్ఆర్టీసీ, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పోలీస్ బందోబస్తు నిర్వహించాలని, అభ్యర్థుల కోసం ఆర్టీసీ వారు సరిపడే బస్సులు ఏర్పాటు చేయాలని, కేంద్రాలలో మెడికల్ అండ్ హెల్త్ వారు ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టి టెట్ పరీక్షలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొత్తకోట లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



**రావికమతం డిసెంబర్ 8 (మనసులో మాట) :** మండలంలో కొత్తకోట ప్రాథమిక సహకార సంఘంలో మంగళవారం ధాన్యం కొనుగోలు చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ప్రారంభించనున్నారని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు సోమవారం తెలిపారు. రైతులు ఈ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకురావాలని ఆయన కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లిస్తారని చెప్పారు. రబీలో సాగు కు అవసరమైన మినుములు, పెసలు, వేరుశనగ విత్తనాలు రైతు సేవా కేంద్రాల్లో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు మంగళవారం నుంచి ప్రభుత్వం నిర్ణయించిన ధర కు రైతు సేవ కేంద్రం లో విక్రయిస్తారని తెలిపారు.

## అనకాపల్లి లో నిర్వహించిన

# ప్రజా దర్బార్ కు విశేష స్పందన

### అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కు వివిధ సమస్యలు పై వినతులు




**అనకాపల్లి, డిసెంబర్ 8 (మనసు లో మాట):** అనకాపల్లి గుండాల జంక్షన్ సమీపం లోని ఎస్ ఆర్ శంకరన్ కార్యాలయం లో సోమవారం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్ ) కు విశేష స్పందన లభించింది. మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రభుత్వ అధికారులతో కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పట్టణానికి చెందిన జీవీఎంసీ 80,81,82,83,84 వార్డు ల ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే రామకృష్ణ కు విన్నవించారు. వెంటనే స్పందించి అధికారుల తో మాట్లాడి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేర అనకాపల్లి లో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో ఆదికారుల విషయం గురించి అర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు. దీంతో 138 మంది ప్రత్యక్షంగా, మరికొన్ని ప్రభుత్వ విధానాల పైన మరికొన్ని అర్జీలు వచ్చాయని అన్నారు. వీటిలో ఎక్కువగా గత ప్రభుత్వంలో ఎదుర్కొన్నటువంటి సమస్యలు ఉన్నాయని, ఇళ్ళ స్థలాలు మంజూరు చేస్తామని ఎక్కువ మొత్తంలో డబ్బును కట్టించుకొని పరిష్కారం లేకుండా ఆపేశారని ఇల్లు మంజూరు చేసి కూడా క్యాన్సిల్ చేసి వేరే వాళ్ళకి ఇవ్వడం జరిగిందని, ఎక్కువగా టిట్కో హౌసింగ్ లోనే ఇటువంటివి సమస్యలు ఉన్నాయని, హుధూత్ హౌసింగ్ లో కూడా బిల్డింగ్ పూర్తయినప్పటికీ ఇప్పటివరకు అంద చేయలేదని అన్నారు. అలాగే కొత్త పెన్షన్ల, వితంతు పెన్షన్ల, ఇండ్ల స్థలాల గురించి ఎక్కువగా అర్జీలు రావడం జరిగిందన్నారు. వీటి గురించి పరిశీలించి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, కొత్త పెన్షన్లు మంజూరు చేయడం ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం అవసరం ఉందని ప్రభుత్వం ప్రకటించిన వెంటనే వీళ్ళందరికీ ఆన్లైన్ ద్వారా పెన్షన్లు, ఇల్లులు స్థలాలు మంజూరు చేస్తామని, వీటి గురించి ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి లకు తెలియజేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాలకు 2 సెంట్లు, పట్టణ ప్రాంతానికి 3 సెంట్లు ఇవ్వాలని ప్రతిపాదనతో ఉన్నారన్నారు.

అనకాపల్లి పట్టణంలో ప్రధాన సమస్యగా విజయరామరాజుపేట ఎఎంసి కాలనీలో జిం2 గా నిర్మాణం జరిగిందని, వాళ్లకి ఇంటి పన్ను గాని ఇంటి రిజిస్ట్రేషన్ లేవని, అలాగే మరో ప్రధాన సమస్యగా గాంధీనగర్ అంజయ్య కాలనీ 50 సంవత్సరాల కిందట మంజూరైన కోలనీగా వాటికి కూడా రిజిస్ట్రేషన్, ఇంటి పన్నులు లేవని అర్జీలు పెట్టుకోవడం జరిగిందన్నారు. దీన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. అలాగే వివిధ ప్రాంతాల్లో డ్రైనేజీలు, రోడ్ల కోసం అర్జీలు పెట్టడం జరిగిందని, ఇప్పటివరకు 40 కోట్ల రూపాయలతో అనకాపల్లి పరిధిలో అభివృద్ధి జరిగిందని, అలాగే రావుగోపాలరావు కలాక్షేత్రం 3.5 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం కూడా 2 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయన్నారు. మూడు మాసాల్లో పూర్తిగా అందుబాటులోకి వస్తున్నాయన్నారు. అనకాపల్లికి మంచి పార్క్ అవసరమని, పార్కులన్నీ అభివృద్ధి చేసే విధంగా 1 కోటి రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని, అలాగే కొత్తూరులో 4.5 కోట్ల రూపాయలతో అతిపెద్ద పార్కు నిర్మిస్తున్నామని, అనకాపల్లి మెయిన్ జంక్షన్లు ను అభివృద్ధి చేసే విధంగా చర్యలు సాగుతున్నాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో ప్రతి నెలకోకసారి తను పాల్గొంటానన్నారు. మండలాల వారీగా ఒక్కొక్క సమయం కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జోనల్ కమిషనర్ చక్రవర్తి, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుపై నిరసన గళం



**విజయనగరం (మనసులో మాట) డిసెంబర్ 8:** చీపురుపల్లి నియోజకవర్గం లో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుపై ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా సోమవారం విజయనగరంలో కలక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ఆందోళనకు రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఈ మేరకు సోమవారం చీపురుపల్లి నియోజకవర్గ రైతులు తమ ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ విజయనగరంలో నిర్వహించిన ర్యాలీకి రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసరపు శేఖర్ యాదవ్ మద్దతిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షించుకోవడంలో తంటాలు పడుతున్న కూటమి ప్రభుత్వం విజయనగరం జిల్లా గుర్ల మండలంలో పచ్చని పొలాలను పాడుచేస్తూ ఇక్కడ స్టీల్ ప్లాంట్ నిర్మించడానికి పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, తమ సంపూర్ణ మద్దతు ఇక్కడ రైతులకు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఉద్యమానికి మద్దతుగా భారత చైతన్య యువజన పార్టీ నేత బోడే రామచంద్ర యాదవ్‌ని తీసుకువచ్చి ఆందోళన చేపడతామని తెలిపారు. చీపురుపల్లి నియోజకవర్గం ప్రజలకు, రైతులకు ఎటువంటి సమాచారం లేకుండా స్టీల్ ప్లాంట్ నిర్మించడానికి ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని దీన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ని రైతుల తరఫున ఆశ్రయించి ఉద్యమానికి పిలిచి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళన లో అధిక సంఖ్యలో రైతు కూలీ సంఘం అధ్యక్షులు రాంబాబు, వైసిపి నేత సూర్యనారాయణ రాజు స్థానికులు రైతులు, యువత పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల పర్యవేక్షించిన జిల్లా ఎసిజిఎ అధికారి శ్రీధర్ రెడ్డి



**ఎలమంచిలి డిసెంబర్ 8 మనసులో మాట..** అనకాపల్లి జిల్లాకు చెందిన అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ ఏ శ్రీధర్ రెడ్డి ఎలమంచిలి మండలంలో ఉన్న నాలుగు పరీక్షా కేంద్రాలను జడ్.పి.హెచ్.ఎస్ కొత్తపేట, జడ్.పి.హెచ్.ఎస్ ఆఫ్ గర్ల్స్, శ్రీ చైతన్య స్కూల్, సెయింట్ మేరీస్ స్కూల్ కొత్తపేట లను పరీక్షా కేంద్రాలను సందర్శించి, రాబోయే 2026 మార్చ్‌లో జరిగే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భనలో భాగంగా ఆయన ప్రధానంగా పరీక్షల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతుల పూర్తిస్థాయిలో ఉన్నాయా లేదా, తాగునీరు అందుబాటు, పరిసరాలు పరిశుభ్రత, విద్యుత్ సరఫరా, బ్యాకప్ సౌకర్యాలు, విద్యార్థుల కోసం తగిన సీటింగ్ అమరికలు, ప్రశాంతంగా, నకిలీలు లేకుండా న్యాయంగా పరీక్షలు జరిగే పరిస్థితుల కల్పన, పరీక్షల రోజున రాకపోకలు, భద్రత, పర్యవేక్షణ చర్యలు, ప్రశ్నాపత్రాల రక్షణ, భద్రతా విధానాలు ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. తర్వాత పరీక్షల విధానములో వచ్చిన కొత్త వినూత్న చర్య గురించి వివరించారు. రాబోయే 2026 పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వం విద్యార్థుల హాల్‌టికెట్లలో క్యూఆర్ కోడ్ ముద్రించనుంది. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే విద్యార్థి తన పరీక్షా కేంద్రాన్ని గూగుల్ మ్యాప్స్ ద్వారా సులభంగా గుర్తించుకునే అవకాశం లభిస్తుంది. పరీక్షల చరిత్రలో ఇది ఒక కొత్త సాంకేతిక ఆవిష్కరణ అని ఆయన పేర్కొన్నారు. ఈ సమీక్షలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేస్తూ, ఇంకా మెరుగుపరచాల్సిన అంశాలపై సూచనలు అందించారు. ఈ సందర్భనం రాబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను సాఫీగా, పారదర్శకంగా, అత్యుత్తమ ప్రమాణాలతో నిర్వహించేందుకు మరింత బలం చేకూర్చనుంది. ఈ సందర్భనలో మండల విద్యాశాఖ అధికారి ఎస్ సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.



## మంచి పరివర్తనలే దేశ రక్షణకు

# పట్టుకొమ్మలు

### ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచార ప్రముఖ్ : భయ్యా వాసు

**కె.కోటపాడు, డిసెంబర్ 8 (మనసులో మాట):** దేశ అభివృద్ధి కోసం భావితరాల మనుగడ కోసం ఆర్ఎస్ఎస్ ప్రబోధించిన పంచ పరివర్తనలు ఆచరించాలని శుభమస్తు షాపింగ్ మాల్స్ అధినేత, ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచార ప్రముఖ్ భయ్యా వాసు కోరారు. ఆదివారం కే.కోటపాడు మండల కేంద్రంలోని శివాలయం ఆవరణలో హిందూ సమ్మేళనం జరిగింది. జిల్లాలో ప్రముఖ ఆధ్యాత్మిక గురువు ఆంజనేయ స్వామి మాలధారుల గురుస్వామి రొంగలి పరశురాం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో భయ్యా వాసు మాట్లాడారు. ప్రభుత్వం మీద ఆధారపడకుండా మన గ్రామాల సర్వాంగీన వికాసం కోసం స్వదేశీ వస్తువులు వినియోగం, దేశవాళీ ఆవుల సంరక్షణ గో ఆధారిత సేంద్రియ వ్యవసాయ విధానాలలో రైతులకు ప్రబోధం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. హిందూ సమాజంలోని అన్ని కులాల వారిని అంట అంటరానితనం కుల భేద భావాలను నివారించాలని హిందూ హిందువుల్లోని అన్ని కులాల వారికి ఒకే విధంగా దైవదర్శనం, మంచినీరు, స్మశానాల్లో స్థానం కల్పించు కోవాలన్నారు. రాబోయే తరం కోసం నీటిని, సహజ వనరులను పొదుపుగా వాడాలని సూచించారు. నేను నుండి మనం వైపు పయనించాలని అందరూ వారంలో ఒకసారైనా కలసి మెలసి మాట్లాడుకోవాలని, కలసి భోజనం చేయాలని సూచించారు. స్వదేశీ జీవనశైలని ప్రతి వ్యక్తి తన కుటుంబ స్థాయిలోను కూడా అవలంబించాలని అప్పుడే దేశం ఆత్మ నిర్భర భారత్ అవుతుందని తెలిపారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పాటు చేసుకున్న నియమ నిబంధనలు, చట్టం, అను శాసనం పాటించి ప్రభుత్వానికి మనం చెల్లించాల్సిన పన్నులు సేవా రుసుములను చెల్లించి దేశాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఇందుకోసం సజ్జనులందరూ కలసి రోజుకో గంట ఏదో ఒక చోట కలుసుకొని సంఘ పద్ధతిలో జీవించాలని సూచించారు. ఎస్ కోట మండలం సీతంపేట, కే. కోటపాడు గ్రామాలకు చెందిన మహిళా కోలాటం, కే కోటపాడుకు చెందిన కాంగో వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సభ ప్రాంగణంలో అలంకరించిన కాషాయ జండాలు, బ్యానర్లు అందరిలో ఆధ్యాత్మిక భావనను కలగజేసాయి. ఆర్ఎస్ఎస్ విశాఖ విభాగ్ కార్యవాహ ప్రసాదనాయుడు, స్థానిక సర్పంచ్ ఎర్రంశెట్టి భవాని, చౌడువాడ, గొండుపాలెం, కే కోటపాడు పైడంపేట తదితర గ్రామాలకు చెందిన హిందువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నక్కపల్లి నూతన రెవిన్యూ డివిజన్

# మేము వ్యతిరేకం కాదు

### మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలి

### మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్




**మునగపాక, డిసెంబర్ 8, మనసులో మాట..** మునగపాక మండలం ఉద్యమాలకు పోరాటగడ్డ గా పేరుగాంచిన మునగపాక లో మునగపాక మండలాన్ని యధాతథంగా అనకాపల్లి రెవిన్యూ డివిజన్లో కొనసాగించాలని పోరుబాట మొదలైంది. రెవెన్యూ డివిజన్ పై ఉద్యమం పోరాటం రిలే నిరాహారదీక్ష లకు సంఘీభావం తెలిపిన మాజీ మంత్రివర్యులు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు చోడవరం నియోజకవర్గం సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ మునగపాక మండలం అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో అతి సమీపంలోనే ఉండి ప్రజలంతా ఎంతో సుఖశాంతులతో పనులునిర్వహించుకుంటున్నారని, కానీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడి నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక పిఎసిఎస్ఎదురుగావైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధరశ్రీ ఆధ్వర్యంలో మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ సారధ్యంలోమునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలి పోరుబాట సాగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా రిలే నిరాహారదీక్షల్లో మొదటిరోజు పాల్గొన్న యలమంచిలి నియోజకవర్గం నాలుగు మండలాల ,ప్రజా ప్రతినిధులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు,ఎంపీటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,వివిధ హోదాలో ఉన్న మండలం పార్టీ అధ్యక్షులు,రైతు సంఘాలు,పార్టీ కార్యకర్తలు అభిమానులు, పార్టీలకు అతీతంగా తదితరులు,పెద్ద ఎత్తున హాజరై రిలే నిరాహారదీక్షలు సంఘీభావం తెలిపారు.




## జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా

# ఐవి రామిరెడ్డి - కే పరదేశి

**చీడికాడ, డిసెంబర్ 8, (మనసులో మాట)..** విశాఖ జిల్లా పద్మనాభం మండలం రెడ్డిపల్లి లో జరిగిన ఉమ్మడి జిల్లా కౌన్సిల్ సమావేశంలో ,అనకాపల్లి జిల్లా ఎస్టీయూ నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా డాక్టర్ ఐ.వి.రామిరెడ్డి ప్రధాన కార్యదర్శిగా ,కె .పరదేశి రాష్ట్ర కౌన్సిలర్ గా పి. వి. జి .ఎన్ .గంగాధర్ గౌరవ అధ్యక్షులుగా ఆచంట రవి మహిళా కన్వీనర్ గా సిహెచ్. సునీత ట్రెజరర్గా జి. అచ్యుతరావు ఉపాధ్యక్షులుగాకె.ఉదయ భాస్కర్ టి.రాజు అసోసియేట్ అధ్యక్షులుగా తేటకల్లి భాస్కర్ డి భీమరాజు డి ప్రేమ కుమారులు కార్యదర్శులుగా జామి రమేష్ కే సూర్య ప్రకాష్ కే వరహాల దొర, ఎస్,సూర్యనారాయణ, ఎస్ . సత్యారావు,సురేష్ కుమార్లు ఎన్నిక కావడం జరిగింది . ఈ ఎన్నికలలో పరిశీలకులుగా వై అప్పారావు ఎస్టీయూ ప్రెసిడెంట్ విజయనగరం వారు వ్యవహరించారు ఈ సమావేశంలో 120 మంది ఉమ్మడి విశాఖ జిల్లా ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్టీయూ ప్రెసిడెంట్గా ఎన్నికైన డాక్టర్ ఐ.వి.రామిరెడ్డి మాట్లాడుతూ వెంటనే 12వ పి.ఆర్.సి కమిషనర్ ను నియమించి 30% మధ్యంతర భృతి ప్రకటించాలని పెండింగ్ డిఏలను మంజూరు చేయాలని ఉపాధ్యాయులకు యాపుల బాధ తగ్గించాలని అన్ని ఉన్నత పాఠశాలలకు కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులను మంజూరు చేయాలని విద్యార్థులు పరీక్షలను స్టూడెంట్ అసెస్మెంట్ బుక్స్ లో రాసే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు అనకాపల్లి జిల్లా ఎస్టియు ప్రధాన కార్యదర్శి కే పరదేశి గారు మాట్లాడుతూ 2010తరువాత నియామకం జరిగిన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని సిపిఎస్ రద్దు చేయాలని పాత పిఆర్సి డిఎ పిఎఫ్ లోన్స్ సరెండర్ లీవు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# నవాహ్నిక దీక్షతో శివ పంచాయతన పూర్వక శత చండీ యాగ పూర్ణాహుతి



**అనకాపల్లి రూరల్ డిసెంబర్ 8 మనసులో మాట..** లోక కళ్యాణార్థమై నవాహ్నిక దీక్షతో శివ పంచాయతన పూర్వక శత చండీయాగ మహోత్సవ పూర్ణాహుతి కార్యక్రమం రేజేటి శ్రీరామాచార్యుల దంపతులచే వేద పండితులు భక్తులు సమక్షంలో అత్యంత భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. కార్యక్రమం రేజేటి చక్రవర్తి,కన్నబాబు, మారుతి ఆధ్వర్యం లో జరిగింది. సాయంత్రం కళ్యాణి భాగవతారని చే హరికథ కాలక్షేపం జరిగింది. అనంతరం ఆ చండీ మాత కృప కటాక్ష వీక్షణలతో అత్యంత దిగ్విజయంగా జరిగిన నిర్వహణ అనంతరం శ్రీ గౌరీ పరమేశ్వరుల కళ్యాణం యాగ ప్రాంగణమే కాకుండా పురవీధులలో వేద పండితుల మంత్రోచ్ఛటనలు నాలుగు దిక్కుల మారు మ్రోగాయి. చండి ఉపాసకులు, వేద పండితులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలపై ఐసీడీఎస్ కార్యాలయం వద్ద వినతి




**నర్సీపట్నం ,డిసెంబర్ 8 (మనసులో మాట)..** అంగన్వాడీలు తమ సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో నర్సీపట్నం ఐసీడీఎస్ కార్యాలయం వద్ద వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నాయకులు మాట్లాడుతూ కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని, పెండింగ్ మినీలు ప్రమోషన్లు, హెల్పర్స్ ప్రమోషన్స్ గైడెన్స్ ఇవ్వాలని, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, గౌరవ వేతనం పొందుతున్న అంగన్వాడీలకు ప్రభుత్వ ఉద్యోగులు అనే దానిని తొలగించాలని కోరారు. అలాగే ఐసిడిఎస్ కు సరిపడా మెనూ చార్జీలు ఇవ్వాలని, గ్యాస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఈ నెల 12న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు డి.మహాలక్ష్మీ, ఆర్.రమణమ్మ, కృష్ణవేణి, నాగమణి, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# యేసు 'నీతి సూర్యుడు' వలె ప్రపంచానికి వెలుగు

### క్రిస్మస్ సందేశాన్ని అందిస్తున్న మాట్లాడుతున్న అంజూరి పిలిప్ తిమోతి




**హుకుంపేట డిసెంబర్ 8 (మనసులో మాట)..** మండలం లోని పటిమమిడి గ్రామంలో ఘనంగా మండల ఫెలోషిప్ ఐక్య క్రిస్మస్ సోమవారం నిర్వహించారు. సభ అధ్యక్షులు పాస్టర్ వి మోజెస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా క్రీస్తు యేసు జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి క్యాండిల్ సర్వీస్ నిర్వహించి జన్మదిన పురస్కరించుకొని ప్రత్యేకంగా గీతాలను ఆలపించారు.హుకుంపేట మండల ఫెలోషిప్ ఐక్య క్రిస్మస్ వేడుకలలో ముఖ్య అతిథిగా అప్ హెూల్డ్ స్వచ్ఛంద సేవ సంస్థ ఫౌండర్ అంజూరి. పిలిప్ తిమోతి,హౌస్ అఫ్ హెూఫ్ వెల్ఫేర్ మినిస్ట్రీస్ డైరెక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి అంజూరి పిలిప్ తిమోతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరుపుకునే క్రిస్మస్ పండుగకు ఎంతో మహత్తరమైన ఆధ్యాత్మిక అర్థం ఉంది. రెండువేల ఏళ్ల క్రితం బెత్లెహేములో జన్మించిన ఏసుక్రీస్తు ఈ లోకానికి సాధారణ శిశు వు కాకుండా, సర్వ మానవాళికి రక్షకుడిగా అవతరించారు. మనుషుల పట్ల అపారమైన ప్రేమతో, పాపాల నుండి విమోచనం కలిగించడానికి ఆయన ఈ భూమిపై జన్మించారు అన్నారు.అంతేకాకుండా క్రీస్తు ఇచ్చిన ప్రేమ, క్షమ, దయ, సేవ వంటి మహోన్నత గుణాలను ఈ రోజున మనం ఆచరించాలి. క్రిస్మస్ అనేది కేవలం పండుగ వేడుక కాదని ప్రతి మనిషి హృదయంలో వెలుగు వెలగాలి, ఒకరి కోసం మరొకరు ప్రేమతో నిలబడాలి అనే సందేశం. యేసు 'నీతి సూర్యుడు' వలె ప్రపంచానికి వెలుగు పంచడానికి వచ్చారన్నారు. ఆయన చూపిన మార్గం సత్యం, ప్రేమ, శాంతికి ప్రతీక అని పేర్కొన్నారు.

యు సి వై ఎ వ్యవస్థాపకులు రీమాలి జాన్ మాట్లాడుతూ ఈ క్రిస్మస్ సందర్భంగా మనమందరం మన మనసుల్లోని ద్వేషాన్ని తొలగించి ప్రేమ, క్షమ, దయ గుణాలను పెంపొందించాలి. సమాజంలో బలహీన వర్గాలను ఆదుకోవడం, ఒకరిని మరొకరు గౌరవించడం, ఏకత్వంతో జీవించడం క్రీస్తు చెప్పిన నిజమైన ఆచరణ"అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ అధ్యక్షులు కే ప్రేమ్ కుమార్, కార్యదర్శి సుధాకర్, నియోజకవర్గం ఫెలోషిప్ కార్యదర్శులు జేమ్స్, ఫెలోషిప్ పెద్దలు యోహాను, డేవిడ్, జాన్ బాబు, డానియల్, రాజారావు, అధిక సంఖ్యలో దైవ సేవకులు పాల్గొన్నారు.

# రైతులు, మహిళల భద్రతే లక్ష్యం

### - తంపరమూల చేలకు వీధిదీపాలు ఏర్పాటు చేసిన కర్రి సాయికృష్ణ




**మునగపాక, డిసెంబర్ 8, మనసులో మాట..** యలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం, మునగపాక పరిధిలో రైతులు, మహిళలు రాత్రివేళ చేలకు వెళ్లి తిరిగే సమయంలో ఎదుర్కొంటున్న భద్రతా, చీకటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ కీలక ముందడుగు వేశారు. గత నెల రైతు సంఘ సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు, సొంత నిధులతో 12 మూల సంఘాల పరిధిలో వీధిదీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, ఇప్పటికే ములబందగోడి, పేటకట్టు, ముసిలితల్లి మూల సంఘాల చేల్లో విద్యుత్ దీపాల ఏర్పాటు పూర్తి చేశారు. ఈ ప్రాంతాల్లో వెలుగు విరజిమ్మడంతో రైతులు, మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ సాయికృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా తంపరమూల సంఘం మరియు పల్లపు కాలువ సంఘాల పరిధిలో కూడా చేల్లో వీధిదీపాల ఏర్పాటు పనులు చేపట్టారు. ఉదయం ప్రారంభమైన పనులను సాయికృష్ణ స్వయంగా పర్యవేక్షిస్తూ, అతి పెద్ద పరిధి కావడంతో రెండు రోజులు సమయం పట్టినా, ప్రతి స్థంభంపై లైట్లు అమర్చేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం రైతుల సమక్షంలో స్విచ్ ఆన్ చేసి విద్యుత్ వెలుగులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు, మహిళలు మాట్లాడుతూ – ఇప్పటివరకు చీకటి కారణంగా ఎదుర్కొన్న అనేక ఇబ్బందులకు ఈ లైట్లు శాశ్వత పరిష్కారం అయ్యాయని, ఇకపై భయం లేకుండా చేలకు వెళ్లి తిరిగి రావచ్చని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ, మునగపాక పరిధిలో మిగిలిన 8 మూల సంఘాల చేలకు కూడా త్వరలోనే వీధిదీపాల ఏర్పాటు పూర్తిచేస్తామని స్పష్టం చేశారు. తంపర మూల సంఘం కమిటీ సభ్యులు, రైతులు సాయికృష్ణ ను సాలువాతో సన్మానించారు. టిడిపి మండల అధ్యక్షులు పెంటకోట విజయ్, పిఎసిఎస్ అధ్యక్షులు విల్లూరి నరసింగ రావు, తంపరమూల సంఘం అధ్యక్షులు శరగడం జగన్, మాజీ సర్పంచ్ టెక్కలి రమణ బాబు, కాండ్రేగుల భాగ్యరాజ్, క్రాంతి తో పాటు తంపరమూల సంఘం కమిటీ సభ్యులు,రైతులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ జిల్లా నూతన కార్యవర్గం




**హుకుంపేట, డిసెంబర్ 8 (మనసులో మాట)..** అల్లూరి సీతారామరాజు జిల్లా హ్యూమన్ రైట్స్ మరియు యాంటీ కరప్షన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింద ని రాష్ట్ర అధ్యక్షులు తర్మంగి మత్య రాజు తెలిపారు. గుంటూరు లో బయ్యరునేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఏ ఎస్ ఆర్ నూతన కార్యవర్గ ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులుగా కె గణపతి ఎన్నిక కాగా వి. ఈశ్వరరావు జనరల్ సెక్రెటరీగా ఎన్నికయ్యారు. అలాగే అరకు నియోజకవర్గం అధ్యక్షులుగా కీముడు గణేశ్వరరావు ఎన్నిక కాగా ఆరుకు నియోజకవర్గ జనరల్ సెక్రెటరీగావి, వెంకటరమణ ఎన్నికయ్యారు. పాడేరు నియోజకవర్గం చైర్మెన్ గా,ఎల్.రామకృష్ణ , ముంచంగిపుట్టు మండల అధ్యక్షులుగాకె. నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కె, చంద్రబాబు,హుకుంపేట మండల అధ్యక్షులుగా టి, సురేష్,జి, మాడుగుల మండల అధ్యక్షులుగా జి, పెద్దబ్బాయి, అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కులు అంటే పుస్తకంలో వాడే మాటలు కాదని ప్రతి పేదవాడు కన్నీళ్లు లొదాగి ఉన్న న్యాయం కోసం పొరాడె తపన అని వారికోసం నిరంతరం చేయూతను అందిస్తూ వెన్నుదన్నుగా ఉండే హ్యూమన్ రైట్స్ ను ఆదరించి న్యాయం పొందాలని కోరారు. మానవ హక్కులను కాపాడుట కోసం జిల్లా ఎన్నిక నూతన కార్యవర్గ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ద్వారా ప్రజలు తమ హక్కులు కు భంగం కలిగినట్లయితే తప్పక సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇన్ రామకృష్ణ, రాష్ట్ర జనరల్ సెక్రటరీ చల్లంగి సూర్యనారాయణ, తరలు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ జిల్లా నూతన కార్యవర్గం




**దుంబ్రిగుడ, డిసెంబర్ 8, (మనసులో మాట) :** క్రీడలతోనే మానసిక ఉల్లాసమని గసభ సర్పంచ్ పాంగి. సునీత అన్నారు. మండలంలోని గసభ పంచాయితీ మొర్రిగూడ గ్రామంలో శ్రీ గంగమ్మ తల్లి గ్రామ దేవత పండగను పురస్కరించుకొని సోమవారం వాలీబాల్ టోర్నమెంట్ ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా నైపుణ్యం పెంపొందించు కోవాలన్నారు. నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో గసభ పంచాయతీ పరిధిలోని గల క్రీడాకారులు పాల్గొని వారి ప్రతిభను చక్కగా ప్రదర్శించి గెలుపొందిన జట్లకు మంగళవారం బహుమతులు ఇవ్వడం జరుగుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో గసభ పంచాయితీ మాజీ సర్పంచ్ పాంగి సురేష్ కుమార్, వార్డు మెంబర్స్ సత్యనారాయణ, రాజ్ కుమార్, ఆనంద్ రావు, పీసా అధ్యక్ష, కార్యదర్శులు భాస్కరరావు, రామేజీరావు, మొర్రిగూడ పాఠశాల చైర్మన్ రంజిత్ కుమార్, గ్రామ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఏబీఎం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ముగింపు ప్రత్యేక సేవా శిబిరం




**నర్సీపట్నం, డిసెంబర్ 8 (మనసులో మాట)..** నర్సీపట్నం ఏబిఎం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రత్యేక సేవా శిబిరం ముగింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-1 నీలంపేట గ్రామంలో, ఎన్ఎస్ఎస్ యూనిట్-2 అయ్యన్నకాలనీలో ముగింపు కార్యక్రమంను సర్పంచ్ పెట్ల సత్యవతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నీలంపేట, అయ్యన్న కాలనీలో డ్రగ్స్ వాడకం, తద్వారా ఏర్పడే ఆరోగ్య సమస్యలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. భోజన అనంతరం విద్యార్థులకు సేవా శిబిరం ముగింపు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో సర్పంచ్ పెట్ల సత్యవతి, కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాడెంట్ ఎ.గిరిబాబు, ప్రోగ్రాం ఆఫీసర్లు పి.సత్యనారాయణ, ఎ.కుమార్, అధ్యాపకులు ఎన్.రామకృష్ణ, పి.ఈశ్వర్, ఆర్. నానాజీ, 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



# స్మశానవాటికకు స్థలం మంజూరు చేయండి

**పాయకరావుపేట డిసెంబర్ 8 మనసులో మాట..** స్మశానవాటికకు స్థలం లేక ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించాల్సిందిగా పాయకరావుపేట మండలం నామవరం గ్రామం నకు చెందిన ముస్లిం సోదరులు సోమవారం తహసీల్దార్ కు వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేసారు.నామవరం గ్రామంలో 45 ముస్లిం కుటుంబాలుగా 150 మంది సభ్యులు ఉన్నట్లు తెలిపారు. పూర్వీకుల నుంచి నామవరం గ్రామం లోనే నివసిస్తున్నామన్నారు.కాని మాకు సరైన కబర్ స్థలం (స్మశాన వాటిక) లేక చాలా ఇబ్బందుల ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. చనిపోయిన వారిని తీసుకుని వెళ్ళేందుకు సరైన మార్గం లేదన్నారు.దహన పరచడానికి స్థలం లేక తీసిన దానిలోనే మరల దహన పరిచే ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయన్నారు.వర్షం పడితే అసలు వెళ్ళడానికి మార్గము లేదని. చాలా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. తాము ఎదుర్కొంటున్న పరిస్థితులు గుర్తించి మాకు సరైన కబర్ స్థలం (స్మశాన వాటిక) ఇప్పించవలసిందిగా మా ముస్లిం సభ్యులు అలాగే కమిటీ సభ్యులు కోరుచున్నట్లు తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా చాలా ఇబ్బందులు పడుతున్నామని మా కష్టాలు మా అవేదన అర్థం చేసుకుని మాకు అందుబాటులో గల స్థలం ఇప్పించవలసినదిగా కోరుచున్నట్లు ముస్లిం సభ్యులు తాసిల్దార్ కు ఇచ్చిన వినతిపత్రం లో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మసీద్ ఏ మదీనా కమిటీ సభ్యులు షేక్ వెంకా సాహెబ్( ప్రెసిడెంట్), షేక్ నాగూర్( సెక్రటరీ), షేక్ షాజహాన్ భాయ్( ట్రెజరర్),షేక్ సత్తార్,షేక్ ఇస్మాయిల్,షేక్ సుభాన్,షేక్ మీరా,షేక్ ఉమర్ అలీషా తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ సీఎం రమేష్ తల్లి రత్నమ్మకు మునగపాక టిడిపి నేతలు సంతాపం



**మునగపాక , డిసెంబర్ 8, మనసులో మాట..** అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తల్లి చింతకుంట రత్నమ్మ ఇటీవల పరమపదించారు. ఆమె మృతికి మునగపాక మండల టిడిపి నేతలు నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, రాష్ట్ర తెలుగు మహిళ ఆర్గనైజింగ్ కార్యదర్శి అనురాధ, రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఆడారి జానకి ,మునగపాక పిఎసిఎస్ అధ్యక్షుడు విల్లూరు నూకనరసింగరావు, టిడిపి నేతలు ఎం వి ఆర్ నాయుడు, దాడి శ్రీనివాసరావు, ఉల్లెంగల గోవిందా, చదరం భాస్కరరావు, కాండ్రేగుల రమణబాబు, దొడ్డి సాంబశివరావు పలువురు నేతల పాల్గొన్నారు.

# నీటి తీరివాను రైతులు చెల్లించాలి

### - 2 కోట్ల 13 లక్షలు నీటి తీరు వా వసూలు కానున్నది




**వి మాడుగుల డిసెంబర్ 8 (మనసులో మాట)..** పంట భూములకు సంబంధించిన ( వాటర్ టాక్స్ ) నీటి తీరువాను రైతులు సంబంధిత సచివాలయంలో చెల్లించాలని మాడుగుల తహసిల్దార్ రమాదేవి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ మాడుగుల మండలానికి సంబంధించి ఇప్పటివరకు 2 కోట్ల 13 లక్షల రూపాయలు వసూళ్ళు కావాల్సి ఉందని అయితే ఇప్పటివరకు 11 లక్షల 95 వేల రూపాయలు మాత్రమే వసూలు అయిందన్నారు. రైతులు వెంటనే అశ్రద్ధ చేయకుండా తమ పంట భూములకు సంబంధించి వాటర్ టాక్స్ ను చెల్లించాలన్నారు. అలాగే మండలంలోని సత్యవరం జంపిన ఎంకోడూరు గ్రామాల వద్ద ఉన్న వంతెన వద్ద నుండి భారీగా ఇసుకను తరలిస్తుండడంతో ఈ వంతెనలు ప్రమాదస్థితికి చేరుకున్నాయని ఇక్కడ ఇసుక తవ్వకాలు నిషేధించడానికి సంబంధించిన గ్రామాల %ఖీజ% సర్పంచులు వీఆర్వోలతో కలిపి పోలీసుల సహకారంతో ఇసుక అక్రమ తవ్వకాలను నిషేధించడానికి చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ తెలిపారు.

## సీఎం రమేష్ తల్లి రత్నమ్మకు నివాళులర్పిస్తున్న అనకాపల్లి టిడిపి జిల్లా నేతలు



**మునగపాక, డిసెంబర్ 8, మనసులో మాట..** అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తల్లి ఇటీవల పరమపదించిన విషయం, అయితే అనకాపల్లి జిల్లా టిడిపి నేతలు సీఎం రమేష్ సొంత ఊరు పొద్దుటూరు కి వెళ్లి రత్నమ్మ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం రమేష్ తల్లి పరమపదించడం ఆ కుటుంబానికి తీరని లోటని అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారు మంజు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు పోతల రమణమ్మ, రెడ్డి నారాయణరావు, నారాయణమ్మ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు



### రైతు భరోసా పిఎం కిసాన్ రావట్లేదు అంటూ

# స్పందనలో కలెక్టర్ కు ఫిర్యాదు

**పాయకరావుపేట డిసెంబర్ 8 మనసులో మాట..** ప్రభుత్వం నుంచి అందాల్సిన రైతు భరోసా పిఎం కిసాన్ రావట్లేదు అంటూ పాయకరావుపేట పట్టణానికి చెందిన విసరపు దుర్గా భవాని శంకర్ స్పందనలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.అరట్లకోట గ్రామంలో 2.50 సెంట్లు పంట భూమి తనకి ఉందని,అయితే ప్రభుత్వం నుంచి అందాల్సిన రైతు భరోసా,పిఎం కిసాన్ అందకపోవడంతో అనేకమార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఎవరో పట్టించుకోవడంలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఆన్లైన్లో తమ పేరు చూపిస్తున్నప్పటికీ వ్యవసాయ శాఖ ఎ.ఓ.కి తెలియజేసిన ఇదిగో అదిగో అంటూ స్పందించడం లేదని తెలిపారు.అన్ని అర్హతలు ఉన్న తనకి రైతు భరోసా పిఎం కిసాన్ అందే విధంగా సహాయం చేసి పంట భూమి పైన జీవనం సాగిస్తున్న తమ కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా ఫిర్యాదు పత్రంలో కోరారు.

### శ్రీ భోగలింగేశ్వరస్వామి ని దర్శించుకున్న

# కొణతాల రఘునాథ్



**అనకాపల్లి, డిసెంబర్ 8 (మనసు లో మాట):** అనకాపల్లి గవరపాలెం లోని శ్రీ భోగలింగేశ్వర స్వామి ని సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కొణతాల రఘునాథ్ దంపతులు దర్శించు కున్నారు.ముందుగా దేవస్థాన కమిటీ ఛైర్మెన్ కాండ్రేగుల సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు రఘునాథ్ దంపతులకు స్వాగతం పలికి, అర్చకులు చే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందించారు. అనంతరం రఘునాథ్ దంపతులకు శాలువాతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం దేవస్థానం మండపంలో రఘునాథ దంపతులకు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి పనులు చేపట్టినట్లయితే తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో దేవస్థాన చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, ధర్మకర్తలు మద్దాల నారాయణరావు, పెంటకోట అనూష గణేష్, బుద్ధ భాస్కరరావు, కొణతాల బాల, బుద్ధ శ్రీనివాసరావు, అర్చకులు పేరూరి చిన్ని స్వామి, పేరూరి నారాయణరావు, దినేష్ వేణు స్వామి, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

### అనకాపల్లి పట్టణ యాదవ సంఘ అధ్యక్షులు గా కె. కన్నా యాదవ్

# ఏకగ్రీవ ఎన్నిక



**అనకాపల్లి, డిసెంబర్ 8 (మనసులో మాట):** అనకాపల్లి పట్టణ యాదవ్ సంఘ అధ్యక్షులు గా కె. కన్నా యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనకాపల్లి మండలం శంకరం లోని బొజ్జన్నకొండ ప్రాంగణంలో సోమవారం అనకాపల్లి నియోజకవర్గం యాదవ సంఘం విస్తృత స్థాయి సమావేశం పంచధార్ల సూరిబాబు యాదవ్ అధ్యక్షతన జరిగింది. అనంతరం జరిగిన ఎన్నికలలో అనకాపల్లి పట్టణ అధ్యక్షులు గా కె. కన్నా యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కొన ఉమా, ఉపాధ్యక్షులుగా మొల్లి శ్రీను, కార్యదర్శిగా గజ్జి సుకేష్, ఎన్నికయ్యారు. తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు భరణికాన సాయినాథ్ రావు( బాబురావు) యాదవ్, హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయుకులు కరక సోము నాయుడు,భరణికాన నరసింహమూర్తి, కొండల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ చెక్కిన బొమ్మకు ఆదరణ



**విజయనగరం (మనసులో మాట) డిసెంబర్ 8:** కావ్యేషు నాటకం రమ్యం..అన్నారు. కరుణ రసాత్మకంగా సాగిన వివిధ సామాజిక వివక్షల సంఘర్షణలతో..నూతన కధాంశాన్ని తీసుకుని కంటతడి పెట్టించిన నాటిక "అమ్మ చెక్కిన బొమ్మ. ఒక కొడుకు...తల్లి...మేనమామ ఇలా చాలా తక్కువ పాత్రలతో ఒక జీవితాన్ని గంట నిడిమిలో హృద్యంగా మలిచి ప్రేక్షకులు చినుకుల చప్పట్ల మధ్య నాటిక గుండెలను తడిమింది. కొడుకును ఒక హీరోలా అంటే ఉన్నతమైన వ్యక్తిగా తయారుచేయాలని ప్రేమతో పెంచుకున్న తండ్రి తన కొడుకులో వస్తున్న హార్మోన్ల మారుశ్ఛను గమనించలేక పోతాడు. అయితే..తల్లి ముద్దుగా పెంచుతుండటంతో ప్రతి విషయం తల్లి దగ్గర కొడుకు చెబుతుంటాడు. తనకు ఆడపిల్లలా అలంకరించుకోవాలని..చీర తొడుక్కోవాలని ఇలా తన శరీరంలో వస్తున్న మార్పుల వల్ల మనసులో ఉన్న కోరికలను బయటపెడతాడు. తల్లికి ఏం చేయాలో తెలియదు. చిన్నప్పుడు సరదాగా తండ్రిని ఏడిపించడానికి ఆడపిల్ల వేషం వేయిస్తుంది. కానీ...ఆ పిల్లడే ఇలా మారిపోతున్నాడని తెలియక తికమక పడుతుంది. దాంతో భార్యాభర్తల మధ్య వైషమ్యాలు వస్తాయి. దేముడు రాసిన తలరాతని మార్చలేమని చివరికి అవి తండ్రి చీదరించుకుని వెళ్ళిపోయేదాకా దారితీస్తాయి. అయినా ఆ తల్లి ఆ విధి చేసిన వింతని కొడుకుకి తగ్గట్టుగా మారుస్తుంది. తన కొడుకు విషయం వైద్యులతో సంప్రదిస్తుంది. ఆ మార్పులు ట్రాన్స్జెండర్ లక్షణంగా నిర్ధారిస్తారు. దాంతో కుప్పకూలిన తల్లి...పిల్లాడిలో మార్పులకు తగ్గట్టుగానే పెంచుతుంది. సమాజంలో చదువుకోవడం ఎంత కష్టమో తనని హేళి చేస్తున్న వారిని ఎదిరించలేక ఆ పిల్లాడు కూడా మదన పడిన ఇక చదవనని మొరాఇస్తాడు. అయితే తల్లి చదువు ప్రాముఖ్యత చెప్పి తాను పచ్చళ్ళు అఅమ్మ చదివిస్తానని తన మాట కాదద్దని ఒప్పించి చివరకు ట్రాన్స్ జండర్కు చికిత్స చేయించి ఆడపిల్లగానే ఆ ట్రాన్నస జండర్ను పెంచుతుంది. వెన్నెలగా పేరుపెట్టి ఐఎఎస్ చదివిస్తుంది. ఇక స్థూలంగా కథాంశం. నలీనటులు చూపిన హావభావాలు ప్రేక్షకులని విస్మయులను చేసింది. ఎప్పుడూ చూస్తున్న ట్రాన్జండర్ లోని ఆవేదన... సంఘర్షణ.... చూపిస్తూ వివిధ సన్నివేశాలో... ప్రతీ సన్నివేశానికి చివర వచ్చే సంభాషణ ఒక్కసారి ట్విస్ట్లా ఉంటుంది. ఒక ఉచ్ఛరణ, ఉద్వేగాలు.. సమపాళ్ళలో రంగరించి సామాజిక ఇతివృత్తాన్ని చక్కగా చెప్పారు.రచయిత్రి. దర్శకత్వం కూడా మరీ మితిమీరిపోయిన నాటకీకరణ లేకుండా సహజసిద్ధంగా మాడ్యులేషన్కు ప్రాధాన్యత ఇచ్చారు. వేలాదిమంది ప్రేక్షకులను ఆద్యాంతం కట్టిపడేసిన ఈ నాటిక అమ్మచెక్కిన బొమ్మ నాటికను అదుతేంగా ఆదరించారు. డాక్టర్ పివిజీ రాజు కళావేధిక, మరియూ హెల్పింగ్ హ్యాండ్స్ ఇజ్రాస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి గురజాడ కళాభారతి ఓపెన్ ఆడిటోరియం లో ప్రదర్శించారు. సామాజిక అంశాన్ని ఇతివృత్తంగా చేసుకొని రచన చేసిన జ్యోతిరాజ్, దర్శకుడు గోవాడ వెంకట్ చేసిన ఈ ప్రయోగాత్మక నాటికకు హైదరాబాద్, (తెలంగాణా)నుండి ప్రత్యేక ప్రదర్శన కోసం కళాకారులు వచ్చి ప్రదర్శన ఇచ్చారు. కళాశాల యువతీ యువత పెద్ద సంఖ్యలో విచ్చేసారు. ఒక్కసారి వందలాదిమంది యువతీయువకులు క్యూలో వచ్చి వేదికముందు కూర్చోవడం ప్రపధమంగా జిల్లా కళారంగంలో చారిత్రక విషయం. ఇందులో డాక్టర్ వెంకట్ గోవాడ, (దర్శకులు), జ్యోతిరాజ్(రచయిత్రి), హర్షిణి మేకల, భానుప్రకాష్ అమాస, ధన్విన్, ఉదదయ్ సంతోష్ కిరణ్ నటించగా.ఇది గోవాడ క్రియేషన్స్ హైదరాబాద్ ప్రదర్శన.సంగీత నేపథ్యాన్ని నాగరాజు అందించారు.



# మధ్యాహ్నంభోజన' నిర్వాహకులపై రాజకీయం తగదు



**మునగపాక, డిసెంబర్ 8, మనసులో మాట..** మండలంలోని వాడ్రాపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకంపై కొందరు నాయకులు రాజకీయం చేయడం సరి కాదని కొందరు గ్రామ పెద్దలు పేర్కొన్నారు . కొంత మంది నాయకులు పనిగట్టుకొని మరీ మధ్యాహ్న భోజన పథకంపై తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని ఆరోపించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం లో కొంతమంది కుట్రపన్ని అక్కడ విధులలో ఉన్న వారిని తొలగించి తమకు చెందిన వారికి ఆ ఉద్యోగాలను అమ్ముకోవడానికి చూస్తున్నారని ఇది రాజకీయాలు చేసే ప్రదేశం కాదు అని రాజకీయ నాయకులు ఇలాంటి చవకబారు పనులకు దూరంగా ఉండాలి అని కొంతమంది గ్రామ పెద్దలు పేర్కొన్నారు .
దీనికి దీటుగా స్కూలులో పిల్లలు అందరూ భోజనాలు చాలా బాగున్నాయి అని చెప్పడం చాలా ఆనందంగా వుందని ఆ ఉద్యోగులు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

### మునగపాక మండలాన్ని

# అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో నే కొనసాగించాలి

### తిమ్మరాజుపేట, ఒంపోలు గ్రామస్తులు రిలే నిరాహార దీక్షలు ఆరంభం వదిలేయ్




**మునగపాక, డిసెంబర్ 8, మనసులో మాట..** మునగపాక మండలాన్ని యధాతధంగా అనకాపల్లి రెవిన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో మండల కేంద్రం మునగపాక లో రిలే నిరాహార దీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ దీక్షలకు వైఎస్ఆర్సిపి నేతలు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎలమంచిలి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ సంఘీభావం ప్రకటించారు. ఈ రిలే నిరాహార దీక్షలో ఒంపోలు గ్రామానికి చెందిన బొద్దపు శ్రీరామ్ మూర్తి, నరాలశెట్టి సూర్యనారాయణ, ద్వారం జానకిరామ్, దొడ్డి వీరభద్రరావు, ఆళ్ల రామకృష్ణ, నరాల శెట్టి గురువుల నాయుడు, పసగడుగుల అర్జున, పుర్రె నాగేశ్వరరావు, నరాల శెట్టి రమణ, రాజాన నాగేష్, బొద్దపు గణేష్, బొద్ద అప్పారావు, మారిశెట్టి గంగాధర్ రావు, తిమ్మరాజుపేట నుండి తిమ్మరాజుపేట ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్, మాజీ సర్పంచ్ సరగడం జగన్నాథరావు, మునగపాక నుండి ఆడారి కాశి బాబు మద్దతు ప్రకటించారు.

### సమస్యలు పరిష్కరించాలని గంగవరం పోర్ట్ నిర్వసిత మత్స్యకారుల ఆందోళన

# గంగవరం పోర్ట్ వద్ద ఉద్రిక్తత



**గాజువాక (మనసులో మాట ) డిసెంబర్ 8..** గంగవరం పోర్ట్ నిర్మాణం లో భూములు, ఉపాధి కోల్పోయిన మత్స్య కార నిర్వశితులకు న్యాయం చెయ్యాలని కోరుతూ సోమవారం గంగవరం పోర్ట్ గేట్ ను ముట్టడించారు.ఆదాని పోర్ట్ యాజమాన్యం యాడ ది కిందట వన్ టైం సెటిల్ మెంట్ కింద ఒక్కొక్కరికి 27లక్షలరూపాయెలు ఇస్తామని హామీ ఇచ్చి సుమారు 500మందికి పైగా ఉద్యోగాలను తొలగించారు అని అన్నారు. ఐతే ఇప్పటి వరకు 23లక్షలు మాత్రమే ఇచ్చారాని మిగిలిన మొత్తం, పీఎఫ్ మొత్తం తో కలిపి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. ఇప్పటికే ఉపాధి పోయింది, చేపల వేట లేక తీవ్ర మైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే మిగిలిన మొత్తలను చెల్లించాలి నినాదాలు చేస్తూ పోర్ట్ గేటు లోపలి పోయందుకు దూసుకు పోయారు. పోలీస్ లేతోనూ వివాడానికి దిగారు.ఆదాయపు పన్ను సాకుతో మిగిలిన మొత్తం చెల్లించ కుండా రద్దు చేస్తామని యాజమాన్యం ప్రకటించడం అన్యాయం అని నిరసన తెలిపారు. మత్య కార సంఘాలతో చర్చలు జరిపి న్యాయం చేస్తామని యాజమాన్యం హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఒక్కసారిగా మత్యాకా ర నిరవశితులు దూసుకు రావడంతో పోర్ట్ వద్ద తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. పోలీస్ లు సామాన్యయం తో పరిస్థితి చక్క దిద్దారు.



# గబ్బాడ హై స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**నర్సీపట్నం, డిసెంబర్ 8 (మనసులో మాట)..** నర్సీపట్నం మండలం గబ్బాడ హైస్కూల్ లో సోమవారం సంకల్పం, అవేర్నెస్ ఆన్ వీల్స్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ డిఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు విద్యార్థులకు అవేర్నెస్ ఆన్ వీల్స్ వాహనం ద్వారా గంజాయి, ఇతర మత్తు పదార్థాల వాడకపు ప్రమాదాలు వీడియోల రూపంలో చూపిస్తూ వాటి దుష్ప్రభావాలను వివరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, గంజాయి లేదా ఇతర డ్రగ్స్కు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసిన వెంటనే 112, 1972 నెంబర్లకు కాల్ చేసి తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా , ట్రాఫిక్ నియమాలు మరియు వాటి అనుసరణ ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులను క్రమశిక్షణతో, ఉన్నత విలువలతో ఎదగాలని, బాధ్యతగల పౌరులుగా మెలగాలని కూడా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడంలో, చట్టాలపై అవగాహన పెంచడంలో ముఖ్యపాత్ర వహించింది. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజారావు తదితరులు పాల్గొన్నారు.



# నక్కపల్లి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై హర్షం

**కోటవురట్ల (మనసులో మాట) డిసెంబర్ 8..** నక్కపల్లి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం పట్ల మండల టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.సోమవారం కోటవురట్ల మండలం జల్లూరులో పార్టీ టీడీపీ అధ్యక్షుడు లింగన్నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ వేచలపు జనార్ధన్,పీఏసీఏస్ డైరెక్టర్ సుంకర బాజ్జి, రాజుపేట సర్పంచ్ బొడ్డేడి వెంకటరమణ, ఎంపీటీసీ ఎలమంచిలి ప్రకాష్ మీడియాతో మాట్లాడారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటులో హెూం మంత్రి వంగలపూడి అనిత కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు.అలాగే రెవిన్యూ డివిజన్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రెవిన్యూ మంత్రి సత్యప్రసాద్, హెూంమంత్రి వంగలపూడి అనితకు కృతజ్ఞతలు తెలిపారు.

### సహకార సంఘాల ఉద్యోగులకు

# 36 జీవోను అమలు చేయాలి



**వి మాడుగుల డిసెంబర్ 8 (మనసులో మాట)** మాడుగుల హెడ్ క్వార్టర్ లో వ్యవసాయ కోపరేటివ్ సహకార సంఘాల ఉద్యోగులకు 36 జీవో ప్రకారం జీతభత్యాలను వెంటనే చెల్లించాలని సహకార సంఘాల సిబ్బంది డిమాండ్ చేశారు మండల కేంద్రమైన మాడుగుల కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ వద్ద వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగులు తమ డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరుతూ నిరసన తెలియజేశారు. ఉద్యోగులకు ఐదు సంవత్సరాలకు వేతన సవరణ చేయవలసి ఉండగా ఎప్పటి వరకు చేయలేదన్నారు ఐదు లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య భీమాను కల్పించాలన్నారు, 62 సంవత్సరాలు రిటైర్మెంట్ వయసు అమలు చేయాలని ఉద్యోగుకు ఐదు లక్షలు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా అందించాలి అలాగే 20 లక్షలు ఇన్సూరెన్స్ పాలసీ చేయాలని కుటుంబాలకు భరోసా కల్పించాలని ఉద్యోగులకు చెల్లించే గ్రాడ్యుటి సీలింగ్ 2 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారు గ్రాడ్యుటి చట్టాన్ని అమలుపరిచి చట్ట ప్రకారం గ్రాడ్యుటి చెల్లింపులు చేయాలని ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని అన్ని వ్యవసాయ కోపరేటివ్లకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# అప్పలస్వామికి ఘన నివాళి

### - కుటుంబ సభ్యులను పరామర్శించిన సివేరి హబ్రహం



**హుకుంపేట నవంబర్ 08 (మనుసులో మాట)..** మండలం రంగశిల పంచాయతీ సిమిలిగూడ గ్రామంలో స్వర్గీయ చోంపి అప్పలస్వామి పెద్దకర్మ కార్యక్రమంలో మాజీ ఎస్టీ సెల్ కమిషన్ సభ్యుడు సివేరి హబ్రహం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అప్పలస్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి దుఃఖంలో తాము కూడా భాగస్వాములమని ఓదార్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన హబ్రహం మాట్లాడుతూ టిడిపి పార్టీ కార్యకర్తగా అప్పలస్వామి ఎంతో నిబద్ధతతో పనిచేశారు. కష్టసుఖాల్లో అందరికీ తోడుగా నిలిచి, ప్రజలతో అన్నదమ్ములా మెలుగుతూ, పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారు. అలాంటి మంచి వ్యక్తి మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, బాలురు సర్పంచ్ వెంకటరమణ రాజు, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, పెదబయలు వైస్ ఎంపీపీ పాంగి సోనే అలాగే టిడిపి నాయకులు సిరగం సూర్యకాంతం, పాల్టాసింగి కామేష్, సోమెలి లక్ష్మయ్య, అశోక్, బాబూరావు, రాజారావు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడను పంచాయతీ గా చేయాలి



**చీడికాడ, డిసెంబర్ 8, (మనసులో మాట)..** కోణం పంచాయతీలో ఉన్న గుడివాడ గ్రామాన్ని పంచాయతీ గా చేయాలని గిరిజన నాయకులు గాలి దయరావు దుప్పి దాసు జన్ని దారకొండ చలుగు దేముడు లంకెల సోమరాజు అధికారులను కోరారు గుడివాడను పంచాయతీగా చేయాలని వారు సోమవారం జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ అనుకొని జాజులపాలెం గుడివాడ వాకపల్లి పనస గడ్డ చెరుకుపల్లి మల్లిపాడు గొడుగుమామిడి రెల్లలపాలెం గ్రామాలు ఉన్నాయన్నారు గుడివాడని పంచాయతీ చేసి పాడేరు జిల్లాలో కలపాలని వారు కోరారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
మంగళవారం 9 డిసెంబర్ 2025




# ఆ పుస్తకం చదివాకే ఆర్ఎస్ఎస్ కు దూరమయ్యా

## మొన్న ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు
## నేడు ఉండవల్లి సంచలన వాఖ్యలు

- ▸▸ గురూజీ గోల్వాల్కర్ 'బంచ్ ఆఫ్ థాట్'.. చదివాక నా అభిప్రాయం మారింది
- ▸▸ ఆర్ఎస్ఎస్ నుండి బయటికొచ్చేశా
- ▸▸ రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 8:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) స్థాపించి నూరేళ్ళు అయిన సందర్భంగా సంఘ్ పరివార్ శతాబ్ది ఉత్సవాలు మొన్ననే అంగరంగ వైభవంగా సంఘ్ పరివార్ నిర్వహించుకున్నారు. ఆ సంబరాలను గూర్చి సంఘ్ కుటుంబ సభ్యులు ఒకరికొకరు పంచుకుని ఆనందిస్తున్న వేళ.. రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ఆర్ఎస్ఎస్ పై సంచలన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. వివాదాస్పదంగానూ మారాయి. రాజమండ్రి ఎంపీగా దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఉన్నారు. వీరిద్దరూ ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారు. ఆర్ఎస్ఎస్ తో తప్పని సరిగా వీరికి ఎంతో కొంత పరిచయం, అవగాహనా ఉంటుంది. మరి మాజీ ఎంపీ ఉండవల్లి ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలపైన, బీజేపీ పైన తన అభిప్రాయమంటూ మీడియా సమావేశంలో విమర్శలు చేస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు, ఖండించడం లేదనేదే ఆర్ఎస్ఎస్, బీజేపీ శ్రేణుల ప్రశ్న. ఉండవల్లి ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను వ్యతిరేకించడం ఇప్పుడేమీ కొత్త కాదు. ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ప్రతి సందర్భంలో ఎక్కడో అక్కడ మోదీని, బీజేపీని, ఆర్ఎస్ఎస్ పైనా తన వ్యతిరేకతను వ్యక్తం చేస్తూనే ఉంటారు. కాంగ్రెస్ మాజీ నేత కాబట్టి ప్రతిపక్ష బీజేపీని విమర్శించారంటే ఒక అర్థం ఉంటుంది. మరి ఆర్ఎస్ఎస్ ను ఎందుకు విమర్శిస్తున్నారు. గత మూడు నెలల క్రిందట ఒకసారి, నిన్నగాక మొన్న ఒకసారి ఆర్ఎస్ఎస్ అంశాన్ని ప్రస్తావిస్తూ తనకున్న సందేహాలను, అనుమానాలను వ్యక్తం చేశారు. అంతే కాదు..తీవ్రంగా ఖండించారు. తన 18వ ఏట వరకూ ఆర్ఎస్ఎస్ సమావేశాలకు, శిక్షా వర్గ్ లకు వెళ్ళానని, ముందు వరుసలో నిలబడ్డ తన చేతనే ' నమస్తే సదా వత్సలే మాతృభూమే..త్వయా హిందు భూమే సుఖం వర్ధితోహమ్' శ్లోకం (ప్రార్థన) చెప్పించే వారని చెబుతుంటారు. అయితే.. ఆర్ఎస్ఎస్ నుంచి తాను దూరం కావడానికి 'ఆ పుస్తకమే' కారణమని ఉండవల్లి చెబుతున్నారు.

ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు హెడ్గేవార్ తరువాత రెండవ ప్రముఖుడిగా వ్యవహరించిన సంఘ్ వ్యవస్థాపక సభ్యుడు గురూజీ మాధవ సదాశివ గోళ్వల్కర్ ఆంగ్లంలో రచించిన 'బంచ్ ఆఫ్ థాట్స్' గ్రంథం. దీని తెలుగులో 'పాంచ జన్యం' పేరిట కొత్తపల్లి ఘనశ్యామల ప్రసాదరావు అనువదించారు. గోళ్వల్కర్ ఆలోచనలు, అభిప్రాయాల సముచ్ఛయం 'బంచ్ ఆఫ్ థాట్'. ఇందులో నాలుగు భాగాలున్నాయి. మన ధ్యేయం, రాష్ట్రం–సమస్యలు, వైభవానికి రాచబాట, వ్యక్తి నిర్మాణం అన్న శీర్షికల కింద గురూజీ గోళ్వల్కర్ ఆలోచనలకు అక్షర రూపమిచ్చారు. ఈ గ్రంథం ఆర్ఎస్ఎస్ పరివార్ కు ఖురాన్, బైబిల్, భగవద్గీత.. అంతటి పవిత్ర గ్రంథంగా భావిస్తారు. అయితే..ముస్లింలు, క్రైస్తవులు, సామ్యవాదులు భారతదేశానికి ఏర్పడిన అంతర్గత ప్రమాదాలని గురూజీ ఈ గ్రంథంలో హెచ్చరిస్తారు.

ఇక్కడే..ఉండవల్లి అరుణ్ కుమార్ కు ఇబ్బంది కలిగింది. మనసు చివుక్కుమంది. ఇదే విషయాన్ని ఉండవల్లి మీడియాతో చెబుతూ ఎంతో క్రమశిక్షణ, కొన్ని సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే ఆర్ఎస్ఎస్ అంటే తనకు గౌరవం ఉండేదని, ఎప్పుడైతే 'బంచ్ ఆఫ్ థాట్స్' పుస్తకంలో కొన్ని పేజీలు చదివిన తరువాత ఎక్కడో తేడా కొడుతోందని గ్రహించి సంఘ్ కు దూరమయ్యానని చెప్పారు. ఈ దేశంలో క్రైస్తవులైనా, ముస్లింలు అయినా వారి తాత ముత్తాతలు హిందువులే అని, వారిలో హిందూ జీన్స్ ఎక్కడికి పోతాయని ఉండవల్లి ప్రశ్నిస్తున్నారు. వారికి ఇష్టమైన మతం స్వీకరిస్తే హిందువులకు శతృవు అయిపోతాడా, దేశం వదలిపోవాలా ఇదేమి అభిప్రాయమని ఉండవల్లి సూటిగా ఆర్ఎస్ఎస్ నిర్వాహకులని ప్రశ్నిస్తున్నారు. తాను ఆర్ఎస్ఎస్ నుంచి బయటకు వచ్చేయడానికి గురూజీ గోళ్వల్కర్ రచించిన బంచ్ ఆఫ్ థాట్స్ గ్రంథం చదివిన తరువాత అనేక అనుమానాలు, అసంతృప్తి, అభిప్రాయ భేదం వల్లనే అని చెబుతారు. సనాతన ధర్మాన్ని బీజేపీ నాశనం చేస్తోందని విమర్శించారు. హిందుత్వం అనేది ఒక మతం కాదని..ఒక సంస్కృతి అనేది మరిచిపోయి మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఆర్ఎస్ఎస్, బీజేపీ వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. సనాతన ధర్మం ఎప్పటికీ నిలిచి ఉంటుందన్నారు. బీజేపీ సనాతన ధర్మాన్ని రక్షించాల్సిన అవసరం లేదని, ఇతరులకు నష్టం జరగకుండా సనాతన ధర్మాన్ని ఆచరిస్తే చాలన్నారు. నెహ్రూను, గాంధీలను విమర్శించే వారికి చరిత్ర తెలియదని, అటువంటి వారు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని పరోక్షంగా మోదీని ఉద్దేశించి ఉండవల్లి వ్యాఖ్యానించారు.

**పుస్తకంపైనే చర్చకు సిద్ధం..**

ఆర్ఎస్ఎస్ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఉండవల్లితో చర్చకు గతంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు వస్తానని చెప్పారు. దానిని ఉండవల్లి స్వాగతించారు. సమయం, స్థలం నాలుగు రోజులు ముందు చెబితే.. తప్పకుండా వస్తానని ఉండవల్లి తెలిపారు. ఇది నాలుగైదు నెలల క్రిందటి మాట. ఎమ్మెల్సీ సోము తొలుత అక్టోబర్ 2 గాంధీ జయంతి వెళ్ళాక తప్పక కూర్చుంటామని తెలిపారు. ఆ తరువాత మరోసారి ఎమ్మెల్సీ సోమును మీడియా ప్రశ్నిస్తే..తప్పకుండా కూర్చుంటాం..కాస్త సద్దుకున్నాక అన్నారు. అయినా లేదు. మాజీ ఎంపీ ఉండవల్లి తాజాగా మొన్న అంటే డిసెంబరు 6న (అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చిన రోజున) మీడియా సమావేశం నిర్వహించి దేశ, లరాష్ట్ర రాజకీయాలను ప్రస్తావిస్తూ..మరోసారి ఆర్ఎస్ఎస్ గురూజీ గోళ్వల్కర్ రచించిన 'బంచ్ ఆఫ్ థాట్స్' గ్రంథంలో పలు అంశాలను చదివి వాటిని ఖండించారు. ఈ పుస్తకం చదివాకే ఆర్ఎస్ఎస్ కు దూరమయ్యానని స్పష్టం చేశారు. ఈ అంశంపై చర్చకు ఎమ్మెల్సీ సోము వీర్రాజు వస్తున్నట్లు ఒక వీడియో ద్వారా చూసి తెలుసుకున్నానన్నారు. ఎవరు వచ్చినా చర్చకు తాను సిద్ధమేనని, ఇది కేవలం పుస్తకంలో ఉన్న అంశాలపైనే చర్చకు సిద్ధమని ఉండవల్లి అరుణ్ కుమార్ స్పష్టం చేశారు.

**బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఎందుకు స్పందించడం లేదు?!..**

ఉండవల్లి చర్చకు తాను సిద్ధమేనని చెబుతున్నా బీజేపీ నేతలు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఎందుకు సిద్ధపడటం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు.. వీరిద్దరూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుగా పనిచేసిన వారే. ఆర్ఎస్ఎస్ పై పూర్తి అవగాహన ఉన్న వారే. అలాగే నగరంలో ఆర్ఎస్ఎస్ ప్రముఖులు, కార్యకర్యలు చాలామందే ఉన్నారు. వీరంతా ఎందుకు వెనకడుగు వేస్తున్నారు. ఇది ఒక వ్యక్తి అభిప్రాయమో, సందేహమో కాదు.. ఆర్ఎస్ఎస్ గురించి కాస్తో కూస్తో అభిమానం, అలాగే సంఘ్ గురించి ఎంతో తెలుసుకోవాలనుకునే వారికి కూడా కలుగుతున్న సందేహాలు. వాటిని నివృత్తి చేయాల్సిన అవసరం సంఘ్ ముఖ్యులకు, బీజేపీ అగ్రశ్రేణి నేతలపై ఉంది. మరి ఈ విషయంలో ఎలా స్పందిస్తారో చూడాలి.



# గోదావరి తీరం పర్యాటక సౌరభం..
## – సినీ నటుడు ఎల్ బీ శ్రీరామ్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 8:** గోదావరి తీరం సహజ సిద్ధమైన ప్రకృతి ప్రసాదించిన పర్యాటక సౌరభమని ప్రముఖ సినీ రచయిత, నటుడు ఎల్బీ శ్రీరామ్ అన్నారు. గోదావరి తీరంలో నిర్మిస్తున్న ఒక టెలీ ఫిలిమ్ షూటింగ్ సోమవారం ధవళేశ్వరం రామపాదాల రేవు సమీపంలో గోదావరి ఒడ్డున జరిగింది. ఇందులో ఎల్బీ శ్రీరామ్ ప్రధాన కథకులుగా నటిస్తున్నారు. తిరుపతి వేంకట కవుల్లో ఒకరైన చెళ్లపిళ్ల వేంకట శాస్త్రి సాహిత్యం పై ఎల్బీ శ్రీరామ్ విస్తృత పఠనం చేశారు. గతంలో ఎల్బీ కడియం "చెళ్లపిళ్ల సమితి" నుంచి స్మారక పురస్కారం కూడా అందుకున్నారు. ఈ మేరకు..ఈ నెల 15 న కడియంలో నిర్వహించబోయే జంట కవుల రాష్ట్ర స్థాయి సాహిత్య కార్యక్రమానికి కడియం ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, చెళ్లపిళ్ల కమిటీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్రీనివాసరావు ఆయన్ని కలిసి ఆహ్వానించారు. జంట కవులతో పాటు, ఆదికవి నన్నయ, శ్రీపాద, చిలకమర్తి కందుకూరి, బాపు రమణ లకు సాహితీ ప్రజ్వలనానికి గోదావరి తీరమే నాంది అన్నారు. గోదావరి నది తెలుగు సాహిత్యాన్ని ఎంతో ఉరకలు వేయించిందని ఈ సందర్భంగా ఎల్బీ అన్నారు. సినీ వెండి తెరపై గోదావరి అందాలు గుబాళింపులు తెలుగు ప్రేక్షకులు ఎప్పటికీ మరువలేరన్నారు. సుందర దృశ్యాలు కొలువుగా ఉండే గోదావరి తీరం కేవలం జీవ ఝరే కాదు, పర్యాటక తేజం కూడా అన్నారు. డైరెక్టర్ ఉదయ భాస్కర్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# ఫిర్యాదులు అందుతున్నాయి..
## తీరుమారకుంటే యాక్షన్ తీసుకుంటాం

- సిబ్బంది మాట వినకపోతే మా దృష్టికి తీసుకురండి
- మెనూ బోర్డు తప్పనిసరిగా పెట్టాలి
- ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచన
- చదువుకునే పిల్లలు ఆనందంగా ఉండాలి..కడుపు నిండా తి ఓనాలి
- ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 8:** "విధి నిర్వహణ పట్ల ఎందుకింత నిర్లక్ష్యం..మీ పనితీరుపై ఫిర్యాదులు అందుతున్నాయి.. తీరు మార్చుకోండి..లేదంటే చర్యలు తీసుకుంటాం".. హాస్టల్ సిబ్బందిపై సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఒకింత అసహనాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు కల్పించే సౌకర్యాల విషయంలో ఏమైనా తేడాలు చేసినా... భోజనాలు సమయానికి పెట్టకపోయినా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల పక్కన ఉన్న నెంబర్–1 ఎస్సీ వసతి గృహాన్ని ఎమ్మెల్యే వాసు.. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, బీసీ నాయకుడు బుడ్డిగ రవి తదితరులతో కలిసి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 10 గంటలకు టిఫిన్.. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత భోజనం పెడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సదరు వసతి గృహాన్ని తనిఖీ చేసి సమయానికి భోజనం ఎందుకు పెట్టట్లేదంటూ వార్డెన్ ని నిలదీశారు. తీరు మారకపోతే చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. అదనంగా 2 ప్లస్ 2 స్టాఫ్‌ను ఇచ్చినప్పుడు విద్యార్థులకు సమయానికి టిఫిన్, భోజనాలు పెట్టడానికి ఎందుకు ఆలస్యం అవుతోందంటూ ప్రశ్నించారు. కాగా స్టాఫ్ ఎవరూ లేకపోతే తానే దగ్గరుండి విద్యార్థులకు భోజనాలు వడ్డించడం జరుగుతోందని వార్డెన్ వివరణ ఇచ్చారు. కొంత మంది స్టాఫ్ మాటవినడం లేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు దృష్టికి వార్డెన్ తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ మాట వినని స్టాఫ్ ఎవరైనా ఉంటే వారి వివరాలు తన దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా ఎవరూ ప్రవర్తించినా ఉపేక్షించేది లేదన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే ఎమ్మెల్యే వాసు సదరు వసతి గృహంలోని విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనంలో ఎగ్ వేయడం లేదని, రోజూ టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం డిన్నర్ సమయపాలన లేకుండా పెడుతున్నారని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. భోజనం కూడా రుచి ఉండట్లేదని విద్యార్థులు వాపోయారు. విద్యార్థుల ఫిర్యాదులకు తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్యే వాసు తమ పార్టీ నాయకులు నిత్యం వసతి గృహాన్ని పర్యవేక్షిస్తుంటారని, ఎలాంటి సమస్య ఉన్నా వారికి తెలియజేయమని సూచించారు. నగరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన బాలురు, బాలికల వసతి గృహాలు ఉన్నాయని, ఆయా వసతి గృహాల్లో మెనూ ప్రకారం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు పెట్టకపోయినా వెంటనే తమ దృష్టిలో పెట్టాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఆనందంగా ఉండాలి... కడుపు నిండా తినాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆకాంక్షించారు.



# అందరూ మాతృ భాషలోనే మాట్లాడటం అలవరచుకోవాలి

- ▸▸ ముందు మాతృ భాష, తర్వాత సోదర భాష, ఆ తర్వాతే పరభాష
- ▸▸ అమ్మ అనే పిలుపులో మాధుర్యం మమ్మీలో ఉండదు
- ▸▸ దేశంలో ఉన్నత స్థానాల్లో ఉన్నవారంతా మాతృ భాషలో చదివినవారే
- ▸▸ పూర్వ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు
- ▸▸ నన్నయ విశ్వ విద్యాలయంలో 'భారతీయ భాషలలో ఏకరూప శాస్త్రీయ సాంకేతిక పదజాలం' రెండు రోజుల కార్యశాల ప్రారంభం







**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 8:** మాతృ భాషలో మాట్లాడడం అందరూ అలవరచుకోవాలని పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. ప్రధాని మోడీ గుజరాతీ భాషలోనే చదువుకున్నారని, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాతృభాష ఒరియా లోనే చదివారని, సుప్రీం కోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ మాతృభాషలోనే చదువున్నారని, అలాగే తాను కూడా మాతృభాషలోనే చదివి ఉపరాష్ట్రపతి అయ్యానని వివరించారు దేశంలో ఉన్నత స్థానాల్లో ఉన్నవారంతా మాతృభాషలోనే చదువుకున్నారని ఆయన స్పష్టం చేశారు. 'భారతీయ భాషలలో ఏకరూప శాస్త్రీయ సాంకేతిక పదజాలం' అనే అంశంపై రెండు రోజుల జాతీయ కార్యశాల సోమవారం ఉదయం ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ప్రారంభమైంది. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం, భారతీయ భాషా సమితి (న్యూ ఢిల్లీ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యశాలకు ముఖ్య అతిథిగా వెంకయ్యనాయుడు హాజరయ్యారు. వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వెంకయ్య నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ కార్యశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా మాతృభాష నేర్చుకోవాలని, ఆ తర్వాత సోదర భాషలైన హిందీ, తమిళం, మలయాళం వంటి భాషలు నేర్చుకోవాలని ఆ తర్వాతే పరభాషలు ఎన్నైనా నేర్చుకోవాలని సూచించారు. మమ్మీ, డాడీ అనే పిలుపు మంచిది కాదని.. అమ్మ అనే పిలుపులో ఉన్న మాధుర్యం మమ్మీలో ఉండదని వెంకయ్య నాయుడు అన్నారు. మమ్మీ అనేది పెదవుల నుంచి వస్తుందని, అమ్మ అనే పిలుపు అంతరాళం నుంచి వస్తుందని కావాలంటే ఇంటికి వెళ్ళాక పరిశీలించుకోవాలని ఆయన సోదాహరణంగా చెప్పారు. ఇంగ్లీషు వారి పాలనలో బలవంతంగా ఇంగ్లీషు రుద్దడమే కాకుండా ఇంగ్లీషులోనే మాట్లాడితే ఉద్యోగం ఇస్తామని చెప్పడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఇంగ్లీషు నేర్చుకోవాల్సి వచ్చిందని, బ్రిటిషు వాళ్ళు మన దేశం విడిచివెళ్లిపోయినా ఆ వాసనలు పోలేదన్నారు. ఫలితంగా మన దేశంపై దండయాత్రలు చేసిన వాళ్ళను కీర్తించడం సరికాదన్నారు. రాబర్ట్ క్లైవ్, అలెగ్జాండర్ లను గొప్పవాళ్ళు గా చిత్రించే చరిత్ర చదువుకున్నామని ఆయన అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం కస్తూరి రంగన్ నేతృత్వంలో కమిటీ వేసి, నూతన విద్యా విధానాన్ని తీసుకొస్తోందని వెంకయ్య నాయుడు అన్నారు. మనం కూడా మాతృభాషలో చదివితేనే ఉద్యోగం అనే విధంగా ఉండాలని వెంకయ్య నాయుడు అన్నారు. కోర్టులో వాద ప్రతి వాదాలు, తీర్పులు కూడా తెలుగులోనే ఉండాలని, పాలనా వ్యవహారాలు తెలుగులోనే ఉండాలని ఆయన అన్నారు. మాతృభాష, మాతృ భూమి, మాతృమూర్తి చాలా ముఖ్యమని ఆయన అన్నారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు మన తెలుగు భాషలో ఎన్నో యాసలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. తిట్టు కూడా తెలుగులో ఎంతో బావుటుంటుందని అన్నారు. మన భాష, మన యాస, మన పాట, మన ఆట, మన గోస కాపాడుకోవాలన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూర్యరాయాంధ్ర నిఘంటువును పునర్ముద్రణ చేస్తామని ప్రకటించడం అభినందనీయమని వెంకయ్య నాయుడు అన్నారు. మనం కూడా నిత్యం మాట్లాడుకునే భాషలో ఆంగ్ల పదాలు లేకుండా చూసుకోవాలన్నారు. రైస్ అనడం కాకుండా అన్నం అనాలని ఆయన చెబుతూ లేకుంటే మన తెలుగుదనం కోల్పోతామన్నారు. వంట గది అంటే అదేదో తెలియని పదం అని వంట మనిషి కూడా అనుకునే పరిస్థితిలో ఉన్నామని, కిచెన్ అంటేనే అర్థం అవుతోందని ఆయన ఉదహరించారు. వాట్సాప్ ల్లో గుడ్ మార్నింగ్, గుడ్ ఆఫ్టర్ నూన్, గుడ్ ఈవెనింగ్, గుడ్ నైట్ అని కాకుండా నమస్తే అని తెలుగులో అంటే అన్ని వేళలకు సరిపోతుందని ఆయన సోదాహరణంగా చెప్పారు. ఆంటీ, అంకుల్ కాకుండా బాబాయ్ పిన్ని, అన్నా, బావ అనే పదాలు అలవాటు చేసుకోవాలన్నారు.తెలుగులో కొత్త కొత్త పదాలను కనిపెట్టాలని వెంకయ్య నాయుడు సూచించారు. ఆంగ్ల పదాలను తొలగించి భారతీయ భాషల్లోని ఏకరూప శాస్త్రీయ పదాల గురించి రెండు రోజుల జాతీయ కార్యశాల విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యశాలలోని అంశాలను ఒక పుస్తక రూపకంగా తీసుకు రావాలని ఆయన సూచించారు. వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ భాష ఒక నిత్యప్రవాహిని, ఒక జీవనది, తరాలతో పాటుగా కాలానుగుణంగా అవసరాలకు తగినట్లుగా మారుతూ ముందుకు సాగుతూనే ఉంటుందన్నారు. ఒక భాష ఆయా కాలాల్లో ఆ సమాజంలో అప్పటి సంస్కృతి, సంప్రదాయాల్ని, జీవన విధానాల్ని, భావజాలాలని ప్రతిఫలించటం సహజమన్నారు. అయితే సమాజం భాష కన్నా వేగంగా మారుతుందని, ఇతర సంస్కృతలతో కాలక్రమాన ఏర్పడే సంపర్కం వల్లనో శాస్త్ర విజ్ఞానంలో కలిగే అభివృద్ధి వల్లనో సమాజం నూతన సంస్కృతిని, నూతన జీవనశైలిని అలవర్చుకుంటుం దన్నారు. నూతన సాంకేతిక సౌకర్యాలు, నూతన శాస్త్ర భావనలు ఏర్పడతాయన్నారు. తత్ఫలితంగా భాషలోనూ మార్పులు అనివార్యమవుతాయని చెప్పారు. ఈ మార్పులు కేవలం పదజాలంలో మాత్రమే కాక ఉచ్చారణలోను, వాక్య నిర్మాణంలోనూ, సంభాషణ శైలిలోనూ ఇలా అనేక రకాలుగా జరగవచ్చునన్నారు. ఇలాంటి మార్పులు కొంతవరకు స్వయంచాలితంగా జరిగినా, కొన్ని మార్పుల విషయంలో మాత్రం ఒక వ్యవస్థాపూర్వకమైన ప్రయత్నం అవసరమవుతుందని తెలిపారు. అందుకే భాషను విభిన్న శాస్త్ర సాంకేతిక రంగాల్లో వాడకానికి అనువుగా మలుచుకోవడానికి నూతన పదజాల సృష్టికి ఒక ప్రణాళికను తయారు చేసుకోవడం శ్రేయోదాయకమన్నారు. అటువంటి శ్రేయస్సుకు ఈ కార్యశాల ఎంతగానో ఉపయోగపడుతుందని, కార్యశాలను నన్నయ విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేయడానికి సహకరించిన భారతీయ భాషా సమితి వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలుగు దనానికి నిలువెత్తు నిదర్శనమైన వెంకయ్యనాయుడు ఈ జాతీయ కార్యశాలకు హాజరు కావడం హర్షనీయమన్నారు.

**మూడు పుస్తకాల ఆవిష్కరణ ..**

ఈ సందర్భంగా సైకాలజిస్ట్, రిటైర్డ్ డీఎస్పీ డాక్టర్ నామగిరి బాబ్జీ రచించిన 'హేండ్ బుక్ ఆఫ్ డ్రగ్ ఎడిక్షన్ అండ్ ది రోల్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ ' పుస్తకాన్ని, డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ డాక్టర్ మల్లిభాస్కర్ రచించిన 'మస్తాన్ బాబు జీవన చిత్రం' 'శిఖరాగ్రి మల్లి' పుస్తకాన్ని, నర్సరీ రైతు పుల్లా చిన సత్యనారాయణ రచించిన 'ధరణి పుత్రులు' పుస్తకాన్ని వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. అధ్యక్షత వహించిన నన్నయ విశ్వ విద్యాలయ వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ చేతుల మీదుగా వెంకయ్య నాయుడుని సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. తెలుగు– సంస్కృత అకాడమి అధ్యక్షుడు ఆర్డీ విల్సన్ (శరత్ చంద్ర), తానా పూర్వాధ్యక్షుడు డాక్టర్ తోటకూర ప్రసాద్, భారతీయ భాషా సమితి అకడమిక్స్ కోఆర్డినేటర్ డాక్టర్ కే గిరిధరరావు వేదికపై ఉన్నారు. కార్యశాల ప్రారంభంలో డాక్టర్ కేవీఎన్డీ వరప్రసాద్ స్వాగతం పలికారు. జాతీయ కార్యశాల కోఆర్డినేటర్ డాక్టర్ తలారి వాసు కార్యశాల ఉద్దేశం వివరించారు.

## జగనన్న కాలనీ వద్ద ప్రభుత్వ భూమిలో

# అక్రమంగా షాపుల నిర్మాణం

### - చోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికారులు -





**జగ్గంపేట(మనసులోమాట) డిసెంబరు 8..** ధనార్జనే ధ్యేయంగా రాజకీయ నాయకుల అండదండలతో కాకినాడ జిల్లా జగ్గంపేటలో జగనన్న కాలనీ వద్ద ప్రభుత్వ భూములో అక్రమంగా 15 షాపులు నిర్మాణం చేపడుతున్నారని, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు తెలిపారు. ఈ విషయాన్ని గత వారం రోజులు క్రితం జగ్గంపేట తహసిల్దార్ కు వినతి పత్రం అందించడం జరిగింది. ఈరోజు వరకు అక్రమ నిర్మాణాలు ఆపివేయడం జరిగింది కానీ నిన్నటి రోజున మళ్లీ అక్రమ దారులు రాజకీయ నాయకుల అండదండలతో నిర్మాణాలు ప్రారంభించడం జరుగుతుంది. ప్రధానంగా భూమిలేని నిరుపేదలు చిన్న పూరి గుడిసె వేసుకుంటే అది తొలగిస్తున్న అధికారులు ఇంత అక్రమంగా 15 షాపులు నిర్మిస్తుంటే ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ఈ షాపులు నిర్మాణం అడ్డుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేయపడతానని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# హత్య కేసులలో నిందితుడు అరెస్ట్

### పాత కక్షలతోనే హత్య చేసానన్న నిందుతుడు - హత్య కేసు వివరాలు మీడియా కు వివరించిన డి.ఎస్.పి శ్రీ హరి రాజు



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 8..** జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, కిర్లంపూడి పి. ఎస్ క్రైమ్ నం. 209/2025 కు సంబంధించి,5.12.2025 రాత్రి భూపాలపట్నం గ్రామంలోని అంబేద్కర్ బొమ్మ వద్ద జరిగిన హత్య లో ప్రధాన నిందితుడు కుళ్ల రాజా బాబు (46) ను ఈ రోజు (8.12.2025) ఉదయం 6.00 గంటలకు వచ్చిన సమాచారం ఆధారంగా, జగ్గంపేట సీఐ కిర్లంపూడి ఎస్.ఐ సిబ్బంది మరియు మధ్యవర్తులు కలిసి ప్రత్యేక బృందంగా ఏర్పడి, ఎన్. హెచ్ -16 రోడ్, బూరుగుపూడి నుండి జగ్గంపేట పోవు మార్గ మధ్యలో రామవరం గ్రామం స్టోన్ నెంబర్ 869 ,చెన్నై 680 కి మీ,కోల్ కత్తా 1020 మైల్ స్టోన్ వద్ద 8.55 గంటలకు పట్టుకున్నారు. అతను తన తమ్ముడు కుళ్ళ నాగేశ్వరరావుతో కలిసి పాత కక్షల కారణంగా కాకర అప్పారావును ఐరన్ రాడ్‌తో దాడి చేసి చంపినట్టు స్వఛ్ఛందంగా ఒప్పుకున్నాడు. నిందితుడి చెబుతున్న ప్రకారం 2024లో జరిగిన గొడవలో అదే సామాజిక వర్గానికి చెందిన కాకర అప్పారావు తనపై దాడి చేసి గాయపరిచిన విషయం మీద పాత కక్ష కొనసాగుతుండేది. 5.12.2025 రాత్రి, అంబేద్కర్ బొమ్మ వద్ద అప్పారావు ఒంటరిగా కనిపించడంతో, తమ్ముడితో కలిసి అక్కడకు వెళ్లి కాకర అప్పారావుతో వాగ్వాదం జరిగిన సమయంలో ఇద్దరు ఆ ప్రక్కనే ఉన్న (టెంట్ హౌస్) వేర్వేరు ఐరన్ రాడ్లతో అప్పారావుపై దాడి చేసి అక్కడికక్కడే చంపి,రాడ్లను అక్కడే వదిలి పరారయ్యారు. ఈ కేసు లో కుళ్ళ నాగేశ్వరరావు కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చేయడం జరిగింది. ఈ ఆపరేషన్‌ను సీఐ జగ్గంపేట,ఎస్.ఐ కిర్లంపూడి ఆధ్వర్యంలో సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు.

# నరేంద్రపట్నంలో వైసీపీ కోటి సంతకాల సేకరణ



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 8..** మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యుడు, జగ్గంపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం,రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్, తోట శ్రీ రాంజీ ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చెయ్యడాన్ని వ్యతిరేకిస్తూ జగ్గంపేట మండలం నరేంద్రపట్నం గ్రామంలో వైవీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా నరేంద్రపట్నం వైసీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని, పేద, బడుగు బలహీన వర్గాలకు, విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారుతుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారికి నచ్చిన వారికి దోచి పెట్టే విధంగా జీవోలు ఉంటున్నాయని ఇలాంటి విధానాలను మానుకోవాలని మాను కునేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటలు చేస్తూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నాయి.

# కాకినాడ పోలీసులకు 39 ఫిర్యాదులు



**కాకినాడ (మనసులో మాట), డిసెంబరు 8:** కాకినాడ జిల్లాలో ప్రజల సమస్యలకు త్వరితగతిన న్యాయం అందించేందుకు పోలీసులు పూర్తి కట్టుబాటుతో పనిచేస్తున్నారని జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, ఐపీఎస్ తెలిపారు. సోమవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో ఎస్పీ బిందు మాధవ్ స్వయంగా ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ఈ వేదిక ద్వారా మొత్తం 39 ఫిర్యాదులు అందగా, వాటిలో ప్రధానంగా: భూ తగాదాలు: 11, కుటుంబ కలహాలు: 11లి ఇతర విభాగాలకు చెందినవి: 17గా గుర్తించారు. ఈ సందర్భంగా ఎస్పీ జి.బిందు మాధవ్, ఐపీఎస్ సంబంధిత పోలీసు అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఫిర్యాదు దారులకు 7 రోజులలోపు విచారణ పూర్తిచేసి, తగిన పరిష్కారం చూపాలి. చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలన్నారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని," కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు రాజీ లేకుండా కృషి చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి డిఎస్పీ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే

# చర్యలు తప్పవు : ఎస్పీ

### -పలు నేరాల్లో నిందితులకు పోలీసు అధికారుల కౌన్సెలింగ్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 8:** తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో గల రౌడీ షీటర్లకు, గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్ లకు సంబంధిత ఎస్ హెచ్ఓ ల ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అందరూ సత్ ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి కేసుల్లో ఇన్ వాల్వ్ అయినా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అటువంటి వారిపై సీరియస్ యాక్షన్ తీసుకుంటామన్నారు. పీడీ యాక్టు అమలు చేస్తామని హెచ్చరించారు. ఎవరూ కూడా గంజాయి సేవించడం గాని విక్రయించడం గానీ చేయరాదని, గంజాయి వివిధ మానసిక, శారీరక ప్రభావాలను కలిగి ఉంటుందని వివరించారు వీటిలో మానసిక స్థితి, సమయ భావం, ఏకాగ్రత, స్వల్పకాలిక జ్ఞాపకశక్తి బలహీనపడటం జరుగుతుందని, బలహీనమైన శరీర కదలిక ఉంటాయని, అందువల్ల మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని, శిక్షలు కఠినంగా ఉంటాయని ఎస్పీ డీ నరసింహ కిశోర్ హెచ్చరించారు.



## జే కొత్తూరు దుర్గమ్మ కు

# ఇత్తడి మకర తోరణం బహుకరణ

**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 8..** జే కొత్తూరు గ్రామదేవత, కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారి విగ్రహం వెనకాల మకర తోరణం ఏర్పాటు చేసేందుకు గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన తేలు రామకృష్ణ రాజేశ్వరి దంపతులు వారి కుమారులు సత్య నగేష్, గణేశ్వరరావు 30 వేల రూపాయలతో 18 కేజీల ఇత్తడి మకర తోరణం తయారు చేయించి అమ్మవారికి అందించారు. ఈ మకర తోరణాన్ని అమ్మవారి జాతర మహోత్సవం రోజున జగ్గంపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి రఘునాథరావు చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులు జే కొత్తూరు గ్రామ పెద్దల సమక్షంలో అమ్మవారికి అలంకరించామని కొత్తూరు ఆలయ కమిటీ చైర్మన్ నకిరెడ్డి శివ తెలియజేశారు.

## పీజీఆర్ఎస్‌కు

# మూడు అర్జీలు



**రామచంద్రపురం (మనసులోమాట) డిశంబరు 08..** స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ మీకోసం కార్యక్రమానికి మూడు అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో డి అఖిల వెల్లడించారు. అక్రమ చెరువులను తొలగించాలని, మ్యూటేషన్‌కు కొరకు ఒకటి, భూమిఅక్రమలను తొలగించాలని మరొకటి అర్జీలు అందించినట్లు తెలిపారు. కాగా ఆయా సమస్యల పరిష్కారానికి వివిధ శాఖలకు సిఫార్సు చేసినట్లు ఆర్డీవో తెలిపారు.

## గట్టుమీద దుర్గమ్మ ఆలయం వద్ద

# భారీ అన్న సమారాధన

# పోటెత్తిన భక్తులు

### సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు వల్లీ దేవి దంపతులు సౌజన్యంతో



**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 8 :** మండల కేంద్రమైన గోకవరంలో భక్తుల కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా, రైతుల పాలిట కల్పవల్లిగా పూజలు అందుకునే గట్టుమీద దుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద సోమవారం సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు వల్లీ దేవి దంపతులు నిర్వహించిన అన్న సమారాధనకు భక్తులు పోటెత్తారు. ఈ అన్న సమారాధనలో వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పాలంకి సాయిబాబా రమణకుమారి దంపతులు మాట్లాడుతూ ఆలయం నిర్మించిన నాటి నుంచి సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు వల్లీ దేవి దంపతులు ప్రతి సంవత్సరం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తు న్నారని తెలిపారు. అమ్మవారి జాతర కార్యక్రమంలో గోకవరం గ్రామం తో పాటు మండలంలో ఉన్న పలు గ్రామాల నుంచి అమ్మవారి దర్శనానికి భక్తులు వస్తున్నారన్నారు



## ఎన్.టి.అర్ విగ్రహం వద్ద

# ఉచిత అన్నా క్యాంటీన్ లో అన్నదానం

**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 8..** జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో దాతల సహకారంతో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ సోమవారం ఆర్థిక సహాయం అందించిన దాత జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామానికి చెందిన స్వర్గీయ మట్టేచలమయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు మట్టే శ్రీనివాస్, మట్టే సింగర పద్మరాజు,మట్టే శ్రీహర్షఆర్థిక సహాయంతో నిర్వహించిన ఉచిత అన్నా క్యాంటీన్ కు ముఖ్యఅతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ హాజరై అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా అన్నదాత మట్టేశ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో పేదల ఆకలి తీర్చేందుకే జగ్గంపేటలో దాతల సహకారంతో నాలుగున్నర సంవత్సరాలుగా ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నారని ఈ వారం ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ భవనం పూర్తయిందని అతిత్వరలోనే అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని అన్నారు. ఈ వారం మా నాన్న జ్ఞాపకార్థం మా సోదరులు అన్నదానం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, మండల టిడిపి అధ్యక్షుడు జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, మద్దాల సత్యనారాయణ, సత్యనారాయణ, సర్వసిద్ధి లక్ష్మణరావు, ముంద్రు ఎర్రబాబు, రాయి సాయి, వేములకొండ జోగారావు, పిలా మహేష్, బద్ది సురేష్, యల్లమిల్లి సీఎం, దాపర్తి సీతారామయ్య, మారిశెట్టి రాధా, నకిరెడ్డి సూర్యవతి, ఎండి కాజా, సేవా వెంకన్న బాబు, సలాపు చిన్న అప్పారావు, కానవ రెడ్డి నాగబాబు, కోడూరి రమేష్, బండారు నాని, మారిశెట్టి గంగ, నాగిరెడ్డి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నడక దారిలో చెత్త

### - చర్యలకు ఎస్.ఎఫ్.ఐ డిమాండ్





**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 8..** జగ్గంపేట గ్రామంలో ఉన్న ప్రభుత్వ హైస్కూల్ కు విద్యార్థిని విద్యార్థులు రోజు అధిక వాహనాలు వెళ్లే రాజమహేంద్రవరం మెయిన్ రోడ్ లో నడుస్తూ అనేక ప్రమాదాలకు గురయ్యేవారు ఈ విషయం తెలుసుకున్న ప్రధానోపాధ్యాయుడు టీ రంగారావు ఆ పాఠశాల పక్కన ప్రహరీ గోడ వెనకాల కాకినాడ రోడ్ లో గల బందుల దొడ్డి వీధి ఉండడంతో ఆ ప్రహరీ గోడ కొంతమేర పగులగొట్టించి ఆ వీధిలో నడిచి వెళ్లే విధంగా తయారు చేయించారు. ఈ దారి నుండి విద్యార్థిని విద్యార్థులు ఇంటి నుండి పాఠశాలకు పాఠశాల నుండి ఇంటికి చాలా సౌకర్యంగా వెళ్లేవారు కానీ ఆ వీధిలో నివసిస్తున్నటువంటి కొంతమంది ప్రజలు విద్యార్థులు నడిచి వెళ్లే దారిలో చెత్తను వ్యర్థాలను అధికంగా వేయడం వలన ఆ వెళ్లే దారి అధిక దుర్వాసనతో అత్యంత దారుణంగా తయారయ్యింది. దీని కారణంగా విద్యార్థులు ఆ దారి వదిలి ప్రమాదాలు జరిగే దారిలో వెళుతున్నారు. ఆ ప్రాంతంలో ఎస్.ఎఫ్.ఐ పర్యటించింది. ఈ సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జగ్గంపేట మండల అధ్యక్షుడుగా జి అరుణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎంతో సౌకర్యంగా వెళ్లే ఈ దారిలో ఇలాంటి వ్యర్థాలు చెత్త వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇక్కడ జగ్గంపేట పంచాయతీ హెచ్చరిక బోర్డు పెట్టాలని దాన్ని ఉల్లంఘించిన వారిపై కేసు నమోదు చేసి వారికి కఠిన చర్యలు విధించాలని విద్యార్థులకు ఎటువంటి అనారోగ్యం కలిగిన దానికి బాధ్యులు అక్కడ చెత్త వేసే వారిదే అని దీనిపై వెంటనే స్పందించాలని జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మరియు ఇవన్నీ ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ తరుపున డిమాండ్ చేయడం జరిగింది.

## కాకినాడ లోని 26 వ డివిజన్ ప్రజల సౌకర్యార్థం

# కమ్యూనిటీ భవనాన్ని నిర్మించండి..

### బిజెపి నాయకులు అడిషనల్ కమిషనర్ కు పిర్యాదు...





**కాకినాడ (మనసులో మాట )డిసెంబర్ 8..** కాకినాడ జగన్నాధపురం 26వ డివిజన్ లో 25 సంవత్సరాల క్రితం ప్రజల సౌకర్యాల కోసం కమ్యూనిటీ భవనాన్ని నిర్మించారు. అయితే గత వై ఎస్ ఆర్ పార్టీ ప్రభుత్వం లో గ్రామ సచివాలయానికి ఆ భవనాన్ని వాడుకునేవారని ఆ తరువాత రెండు సంవత్సరాల క్రితం నూతన భవనాన్ని నిర్మిద్దామని అప్పటి జగన్ ప్రభుత్వంలో కూల్చి వేశారని తెలిపారు. ఎన్డీఏ కుటమి ప్రభుత్వంలో నైనా 26వ డివిజన్ ప్రజల సౌకర్యాలు శుభకార్యాలు ప్రభుత్వ మీటింగులు పెట్టుకోవడానికి నూతన భవనాన్ని నిర్మించాలి, స్థలం ఖాళీగా ఉండటం వల్ల మందు బాబులు, ఆకతాయిల ఆగడాలు పెరిగిపోతున్నాయి వారు ఆవేదన వ్యక్తం చేసారు. కావున త్వరితి గతిన నూతన భవనాన్ని నిర్మించాలని 26వ డివిజన్ ప్రజల తరఫున జగ్నదపురం భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిపి అదనపు మున్సిపల్ కమిషనర్ కే టీ సుధాకర్ కి అర్జీ సోమవారం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాకినాడ జిల్లా కన్వీనర్ సంగాని సత్యం కర్రీ వీరేంద్ర ఓలేటి శ్రీను సింగిరిమల వీరబాబు పిసింగి ఆది విష్ణు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### కోలంకలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి సుభాష్



**కాజులూరు (మనసులో మాట) డిసెంబర్ 8..** దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా కాజులూరు మండలం కోలంక గ్రామంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి సుభాస్ శ్రీకారం చుట్టారు. గ్రామాల పరిశుభ్రత కోసం ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా మంజూరైన ఐదు ట్రాక్టర్లు, ట్రక్కులు మంత్రి ప్రారంభించి కోలంక దుగ్గుదుర్రు శీల మంజెరు కుయ్యేరు గ్రామాల సర్పంచులకు అందించారు.

**రూ. 85 లక్షలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**

కోలంక గ్రామంలో ఆర్ అండ్ బి పరిధిలో రూ. 85 లక్షల అంచనాతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి మంత్రి సుభాష్ శంకుస్థాపన చేశారు. అదే గ్రామంలో రూ.8 లక్షలతో నూతనంగా నిర్మించిన త్రాగునీరు పైపులైను, పంపు హౌస్ ,రూ. 2.80 లక్షలుతో ఏర్పాటుచేసిన త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్ ను మంత్రి సుభాష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు, డిప్యూటీ ఎంపీడీవో లు చక్రపాణి, ఎం సత్యనారాయణమూర్తి, ఆరడబ్ల్యూఎస్ ఏ ఈ పద్మరూప, కాజులూరు మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి జనసేన అధ్యక్షులు బొండా వెంకన్న, శీల సర్పంచ్ కోమలి వెంకటరమణ సెక్రటరీ లు ఎస్ చంద్రశేఖర్, సుబ్బారాయుడు ,హేమాదేవి, శ్రీనివాస్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పద్మ రూప, ఆర్ అండ్ బి ఏ ఈ ప్రసన్న, ఎలక్ట్రికల్ ఏఈ వీర్రెడ్డి, వనుం వీరబ్రహ్మం, దంతులూరి వంశీ, దాట్ల బుచ్చిబాబు, డీసీ లు విజయ గోపాల్ రాజు, లకాని కృష్ణ చైతన్య, పేపకాయల నారాయణరావు, బొండా రామకృష్ణ, కోలంక సొసైటీ అధ్యక్షుడు బండ వెంకట నరసింహనాయుడు స్థానిక కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేపట్నుంచి టెట్ పరీక్షలు

### - డీఈఓ వాసుదేవరావు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 8:** ఏపీ పాఠశాల విద్యా (అమరావతి) సంచాలకుడు ఉత్తర్వుల మేరకు తుర్పు గోదావరి జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఈ నెల 10 నుంచి 21 వరకూ పేపర్-1, పేపర్-2 లు నిర్వహించనున్నట్టు జిల్లా విద్యా శాఖ అధికారి కంది వాసుదేవరావు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. స్థానిక రాజీవ్ గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ (లూథర్ గిరి- పేపర్ మిల్లు దగ్గర) నిర్వహించ బడుతుందని డీఈఓ తెలిపారు. సెషన్ -1 ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సెషన్ -2 మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని ఆ ప్రకటన లో పేర్కొన్నారు. అభ్యర్థులంతా తమ హాల్ టికెట్ వెనుక ఇవ్వబడిన సూచనలను తప్పక అనుసరించి పరీక్షకు హాజరు అవ్వాలన్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష అక్టోబర్ - 2025 నిర్వహణ నిమిత్తం డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్ ఆఫీసర్లు నియమించ డమైనదని, పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు డీఈఓ కే వాసుదేవరావు ఆ ప్రకటనలో తెలిపారు.

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన

## అర్జీలను సంతృప్తికరంగా పరిష్కరించాలి...

### కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 08..** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలకు సంతృప్తికరమైన పరిష్కారాల అందించాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో నూతన జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, ట్రైనీ కలెక్టర్ మానీషా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్.శ్రీధర్, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, సీపీవో పీ.త్రినాథ్ తదితర అధికారుల కాకినాడ జిల్లా చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను, వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని జేసీ అపూర్వ భరత్.. అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డు లలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం, అన్నదాత సుఖీభవ పథకం వంటి అంశాలపై మొత్తం 482 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వినతులను సకాలంలో పరిష్కరించాలన్నారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల స్థితిని తెలుసుకోవాడానికి 1100 నెంబరుకి నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి హాజరు కాలేని అర్జీదారులు, తమ యొక్క అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జేసీ అపూర్వ భరత్ తెలిపారు. వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ నిర్ణయం పట్ల నిరసన

- వైసీపీ యువజన విభాగం రాజమండ్రి సిటీ అధ్యక్షుడు బిల్డర్ చిన్న ఆధ్వర్యంలో ఆందోళన
- రాజమండ్రి మెడికల్ కళాశాల వద్ద జగన్, భరత్ చిత్రపటాలకు పాలాభిషేకం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 8:** రాష్ట్రంలో వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేసేందుకు సిద్ధం అవుతున్న 'కూటమి' ప్రభుత్వ విధానాలకు నిరసనగా వైసీపీ యువజన విభాగం రాజమహేంద్రవరం నగర అధ్యక్షుడు బిల్డర్ చిన్న ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాల వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ, ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం బిల్డర్ చిన్న, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి రొక్కం త్రినాథ్ మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కొత్తగా 17 వైద్య కళాశాలలను తీసుకువచ్చారని అందులో రాజమహేంద్రవరం వైద్య కళాశాల ఒకటన్నారు. కళాశాల భవనాలు త్వరగా పూర్తయ్యేలా నాటి ఎంపీ మార్గాని భరత్ ఎంతో కృషి చేశారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వీటిని పీపీపీ పేరుతో గుత్తేదారులకు అప్పగించడానికి చేస్తున్న తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. పేద, బడుగు బలహీన వర్గాల వారి పిల్లలకు వైద్య విద్య అందాలన్న జగనన్న ఆశయానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తూట్లు పొడుస్తున్నారని మండిపడ్డారు. తమ ఆందోళనలో పాల్గొనేందుకు అనేకమంది ఆటో డ్రైవర్లు ఆటోలతో వచ్చారని, వారి పిల్లలకు వైద్య విద్య అందని ద్రాక్ష గా మారుతుందని అందరిలోనూ ఆందోళన వ్యక్తమవుతోందని బిల్డర్ చిన్న, రొక్కం త్రినాథ్ అన్నారు. "అయ్యా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు గారు... దయచేసి మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకుండా మీ అధి నాయకుడికి చెప్పి ఆపించండి" అని బిల్డర్ చిన్న విజ్ఞప్తి చేశారు. రాజమండ్రిలో ఎంతో మంది పేద విద్యార్థులు వైద్య విద్య చదవాలని ఆశతో ఎదురు చూస్తున్నారని, వారి ఆశలపై నీళ్ళు చల్లవద్దని కోరారు. అలాగే నగరంలో రోడ్లు ఎక్కడికక్కడ గోతులు పడి ఉన్నాయని, వాటిని తక్షణం పూడ్చాలని బిల్డర్ చిన్న, రొక్కం త్రినాథ్ డిమాండు చేశారు. కార్యక్రమంలో సప్పా ఆదినారాయణ, మునేశ్వరరావు, కటకం చిన్న, గుడివాడ అప్పారావు, ముప్పన శ్రీనివాస్, ఎస్సీ సెల్ దుర్గారావు, బూర కనక లింగేశ్వరరావు, కొమ్ముల దుర్గారావు, కంది రాఘవ, దూర్వాసుల సత్యనారాయణ, దువ్వాడ గౌరీ శంకర్, అజ్జరపు రామారావు, ఖాన్, కంది మురళి, విజయ్, శివ, శంఖం సత్తిరాజు, వంగల మహాలక్ష్మి, ధన, చంటి, సూర్యప్రకాష్, రొక్కం వంశీ, కట్ట వెంకటేష్, ఏ అరుణ, ఆటో యూనియన్ నాయకులు,100 ఆటోలతో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### సహకార సంఘాల లో ఉన్న దీర్ఘకాలిక సమస్యలను

## వెంటనే పరిష్కారం చేయండి

### - ఏలేశ్వరం లోని డి. సి. సి.బి ఎదుట సహకార సంఘ ఉద్యోగుల ఆందోళన





**ఏలేశ్వరం (మనసులో మాట) డిసెంబర్ 8..** ఏలేశ్వరం జిల్లా సహకార బ్యాంకు ( డి సి సి బి )వద్ద తమ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కోరుతూ సహకార సంఘ ఉద్యోగులు ఆందోళన కార్యక్రమం సోమవారం నిర్వహించారు . ఏలేశ్వరం, లింగంపర్తి, రాజవొమ్మంగి, అడ్డతీగల (ఎల్లవరం), ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని వారు నినాదాలు చేసారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏలేశ్వరం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ శాఖ బ్రాంచ్ మేనేజరు కే. రవి కృష్ణ కి అందజేశారు.తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారిచని యెడల ఉద్యమాన్ని తీవ్ర తరం చేస్తామని హెచ్చిరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జి. ఓ నెంబర్ 36 వెంటనే అమలు చేయాలని అన్నారు. 2019 -2024వేతన సవరణ వెంటనే చేపట్టాలని తెలిపారు.గ్రాడ్యుటీ యాక్ట్ ప్రకారం అమలు చేయాలని 2019 తరువాత చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని తెలిపారు. సొసైటీ లాభ నష్టాలతో సంబంధం లేకుండా జీతాలు ఇవ్వాలని సంఘాలకు షేరుదనం పై ఇవ్వాల్సిన 6 శాతం డివిడెంట్ వడ్డీని చెల్లించాలని ఈ సందర్భంగా మీడియా కి ద్వారా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల సీ. ఈ.ఓ లు, జ్యోతుల నాగ సత్య శ్రీనివాస్, ఉప్పలపు విజయ్ కుమార్ రాజు, జే గోపాల కృష్ణ, ఏ మణిరాజు, కో-ఆపరేటివ్ జిల్లా యూనియన్ అధ్యక్షులు కే. ఆదినారాయణ, సహచర సిబ్బంది పాల్గొన్నారు.

## వికాస్ సేవలు స్ఫూర్తిదాయకం

### -ఏపీ ఈపీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ సిద్దెల రాజబాబు ప్రశంస



**రాజమహేంద్రవరం, ( మనసులో మాట), డిసెంబరు 8:** వృద్ధులకు వికాస్ సంస్థ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని ఏపీ ఈపీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ సిద్దెల రాజబాబు ప్రశంసించారు. వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతి నెలా ఏడవ తేదీన క్రమం తప్పకుండా అందిస్తున్న వృద్ధాప్య పింఛన్ల కార్యక్రమం స్థానిక వీఎల్ పురం పార్కులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీజీఎం రాజబాబు ముఖ్య అతిథిగా పాల్గొని 150 మంది వృద్ధులకు రూ 200లు చొప్పున పింఛన్లు, వృద్ధులకు చీరలు, దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ వికాస్ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ యార్లగడ్డ ప్రభాకర్ తన జీతంలో కొంత శాతాన్ని వెచ్చించి ఆ మొత్తాన్ని వృద్ధులకు పింఛన్లుగా అందించడం అభినందనీయమన్నారు. వికాస్ సంస్థ మరిన్ని సేవలు అందించేందుకు వీలుగా అందరూ అన్ని స్థాయిల్లో తమ వంతు సహకారం అందించాలని కోరారు. వికాస్ దాదాపు 13 సంవత్సరాలుగా నిర్విరామంగా వృద్ధులకు పింఛన్లు, పేద విద్యార్థుల ఉపకార వేతనాలు అందించడం గొప్ప విషయం అన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ యార్లగడ్డ ప్రభాకర్ వృద్ధులకు చేస్తున్న సహాయం దైవానికి చేస్తున్న సేవగా అభివర్ణించారు. వికాస్ వ్యవస్థాపకుడు డాక్టర్ యార్లగడ్డ ప్రభాకర్ మాట్లాడుతూ ఈ నెల 17న వృద్ధుల సమక్షంలో క్రిస్మస్ వేడుక నిర్వహించనున్నా మని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థిని దీప్తి పుట్టిన రోజు వేడుకను వృద్ధుల సమక్షంలో నిర్వహించారు. ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. తొలుత పార్కులోని కందుకూరి వీరేశలింగం పంతులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గోదావరి స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గుబ్బల వెంకట రమణ,11వ డివిజన్ టీడీపీ ఇన్చార్జ్ కంటిపూడి రాజేంద్ర పాల్గొన్నారు.



### ఆరోగ్యకరమైన జీవన శైలితో

## దీర్ఘకాలిక రోగాల నివారణ

**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 8..** ఆరోగ్యకరమైన జీవనశైలి కారణంగా క్యాన్సర్, మధుమేహం, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులను నివారించవచ్చని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ సోమవారం పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వ్యాధుల అవగాహన దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గుండె జబ్బులు, పక్షవాతం , గుండెపోటు, మధుమేహం, క్యాన్సర్ ఇవన్నీ అంటువ్యాధులు కాదన్నారు. జీవనశైలి, జన్యువులు, పర్యావరణ కాలుష్యం, ధూమపానం, మద్యపానం, శారీరక శ్రమ లోపించడం, అనారోగ్య కరమైన ఆహారపు అలవాట్లు, కొవ్వు పదార్థాలను అధికంగా తీసుకోవడం వలన ఈ వ్యాధులు వస్తాయని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు ,బుద్ధరాజు సత్యనారాయణ రాజు,రాజా పాల్గొన్నారు.

### సీసీ కెమెరాల ఏర్పాటుతో

## చోరీలు నియంత్రణ



**కాజులూరు (మనసులో మాట) డిసెంబర్ 8..** చోరీల నియంతలకు సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడుతాయి అని గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ తెలిపారు సోమవారం మండలంలోని కోలంక గ్రామంలో స్థానిక వ్యాపారులతో సీసీ కెమెరాలు ఏర్పాటుపై ఎస్సై సమీక్షించారు ఈ సందర్భంగా స్థానిక వ్యాపారులతో మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల చోరీల నియంత్రణ జరుగుతుందని నేటి సమాజంలో చోరీలు, దొంగతనాలు సర్వసాధారణం కావడం ప్రజల్లో భయాన్ని, అసౌకర్యాన్ని కలిగిస్తోందనీ ముఖ్యంగా పట్టణాలు, పల్లెలలో రాత్రివేళల్లో ఇళ్లలో ఎవరూ లేని సమయాన్ని గమనించి దొంగలు మన ఆస్తిపై కన్నేయడం కొత్త విషయం కాదనీ ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల భద్రత కోసం పోలీసులు ఎంత కృషి చేసినా, ప్రజల సహకారం లేకుంటే పూర్తి ఫలితాలు అందడం కష్టం అన్నారు. ఇప్పుడున్న ఆధునిక యుగంలో నేరాలను నియంత్రించడానికి అత్యంత ప్రభావవంతమైన పరికరం సీసీ కెమెరా అని ఒక చిన్న కెమెరా ఉనికితోనే దొంగలో భయం కలిగించి, నేరాన్ని అరికట్టవచ్చని కేసు సంభవించినప్పటికీ, దానిని చేధించడానికి సీసీ ఫుటేజ్ పెద్ద ఆధారం అవుతుందన్నారు.మా కాజులూరు పరిధిలో గత కొన్ని నెలలుగా సీసీ కెమెరాల ఉపయోగం పెరగడంతో చోరీల సంఖ్య గణనీయంగా తగ్గడం గమనార్హం అన్నారు. సీసీ కెమెరా అమరిక వల్ల కలిగే లాభాల గురించి ప్రజలకు అవగాహన పెంచడం అత్యంత అవసరం అని గుర్తించాలన్నారు.ప్రతి ఇంటి ముందు, వ్యాపార కేంద్రాల్లో, వీధి మూలల్లో కనీసం ఒక కెమెరా ఉన్నా కూడా ఆ ప్రాంతం నేరగాళ్లకు సురక్షితం కాకుండా మారుతుందన్నారు.నేటి కెమెరాలు తక్కువ ఖర్చుతో మంచి నాణ్యత కలిగిన వీడియో అందించడం వల్ల సాధారణ కుటుంబం కూడా వీటిని అమర్చుకునే స్థితికి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి డిసి దాట్ల విజయ గోపాలరాజు సహకార సంఘ అధ్యక్షుడు బొండా నరసింహనాయుడు దానికి వ్యాపారులు వరద వెంకటనాగేశ్వరరావు గోనసత్యనారాయణ కంబాల వీరబాబు బొడ్డునారాయణ పచ్చి పులుసు లక్ష్మీనారాయణ జాన ప్రసాద్ దంతులూరి వంశీ స్థానిక యువకులు పాల్గొన్నారు.

### డెంగ్యూ కేసు నమోదుపై అప్రమత్తమైన

## వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది



**రామచంద్రపురం (మనసులో మాట) డిశంబరు 08..** పట్టణంలోని అంకం వారి వీధిలో ఒక మహిళకు డెంగ్యూ వ్యాధి సోకడంతో వైద్య ఆరోగ్యశాఖఅధికారులు సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఈ మేరకు సోమవారం డెంగ్యూ వ్యాధి కేసు నమోదైన ఇంటిని అంకం వారి వీధి పరిసర ప్రాంతాలను డిఎంఓ ఎన్. వెంకటేశ్వరరావు, ఎస్యుఓ లు వెంకటేశ్వరరావు, బి డి బిషీఫ్ లు పరిశీలించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో ఇంటింట సర్వే నిర్వహించి డెంగ్యూ వ్యాధి సోకకుండా కుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏమైనా డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే తక్షణమే స్థానిక ఏరియా ఆసుపత్రి, లేదా స్థానిక యుపి హెచ్ సి లు, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి లకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎఎన్ఎం రాయుడు సుధా రాణి, ఎంపి హెచ్ కామేశ్వరరావు, ఆశ వర్కర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# కనీస పెన్షన్ పెంచండి మహోప్రభో అంటూ

**- కేంద్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగ సంఘము ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం**

**- కేంద్ర ప్రభుత్వ విశ్రాంతి పెన్షనర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సత్తిరాజు**

**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 8..** కేంద్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులకు ఈపీఎస్ 95 పెన్షనర్లకు కనీస పెన్షన్ నెలకి తొమ్మిది వేలు పెంచాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 9, 10 తేదీల్లో ఢిల్లీలో జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి కాకినాడ నుండి పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వ విశ్రాంతి పెన్షనర్లు బయలుదేరి వెళ్లినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సత్తిరాజు సోమవారం తెలియజేశారు. ఢిల్లీలో డిసెంబర్ ఒకటో తేదీ నుండి జరుగుతున్న పార్లమెంటు సమావేశాలు సందర్భంగా పెన్షనర్ల సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టడానికి రాష్ట్రం నుండి వందమంది పెన్షనర్లు ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఈపీఎఫ్ పెన్షనర్స్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో డిసెంబర్ 9వ తేదీన ఢిల్లీలోని సుజిత్ భవన్ నందు జరిగే సదస్సు పాల్గొంటూ 10వ తేదీన జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో వీరందరు పాల్గొనుటకు ఆంధ్రప్రదేశ్ నుండి 100 మంది పెన్షనర్లు ఈ పోరాట కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు . ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సత్తిరాజు మాట్లాడుతూ గడిచిన 11 సంవత్సరాలుగా సిపిఎస్ పెన్షనర్లకు కనీస పెన్షన్ 9వేల రూపాయలు డి. ఏ తో కలిపి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అదే విధంగా 2014 సెప్టెంబర్ 1 వ తేది తర్వాత పదవి విరమణ చేసిన పెన్షనర్లకు అయ్యర్ పెన్షన్ అందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. 17.5లక్షల పెన్షనర్లు అయ్యర్ పెన్షన్ కోసం దరఖాస్తులు సమర్పిస్తే కేవలం 50 వేల మందికి మాత్రమే హాయ్యర్ పెన్షన్ అమలు జరిగిందన్నారు. కొందరు పెన్షనర్లకు డిమాండ్ నోటీసులు వచ్చి సకాలంలో డబ్బులు చెల్లించలేని వారికి మరొక అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇపిఎస్ పెన్షనర్లకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. సీనియర్ సిటిజన్లకు రైల్వేలో రాయితీలు పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పెన్షన్ వ్యాలిడేషన్ బిల్లు 2025ను రద్దు చేయాలని కోరారు. కేరళ పాండిచ్చేరి రాష్ట్రాల వలే ఈపీఎస్ పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే సామాజిక పెన్షన్ 4వేలు చెల్లించాలని ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కే. సుధాకర్ రావు ,కర్రీ బాబురావు, యు ఎస్ ఎన్ రెడ్డి, ఎస్ జె హుస్సేను ,పి. శ్రీనివాస రావు, జార్జ్ బర్న్ బస్, పున్నారావు ,బి. వి రావు మొదలైన వారు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలకు క్రీడా పరికరాలు అందజేసిన సుమిత్రా రావు దంపతులు





**కోటనందూరు (మనసులో మాట) డిసెంబర్ 8..** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు విద్యాదాత మళ్ల సుమిత్ర రావు, వరలక్ష్మి దంపతులు క్రీడా పరికరాలను అందజేశారు. కోటనందూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు దాడి కొండబాబు మాస్టారు ద్వారా స్కూల్ చైర్ పర్సన్ గింజాల దేవి, ప్రధానోపాధ్యాయురాలు కే సత్యవతి లకు అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాస్టారు మాట్లాడుతూ క్రీడా పరికరాలు విలువ సుమారు 7వేల రూపాయలు విలువగల క్యారమ్స్ బోర్డులు, చెస్ బోర్డులు, స్కేంబుల్ బోర్డు లు తదితర క్రీడా వస్తువులు అందజేసినట్లు తెలియజేశారు. దాతలు మళ్ల సుమిత్రా రావు, వరలక్ష్మీ దంపతులు ప్రతి సంవత్సరం కోటనందూరు, బొద్దవరం గ్రామాల్లో ఉన్న ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో నాలుగు, ఐదు, తొమ్మిది, పది తరగతులలో ప్రతిభ సాదించిన విద్యార్థులకు షీల్డ్, బహుమతులు అందిస్తున్నట్లు తెలియజేశారు. క్రీడా పరికరాలు అందించిన దంపతులకు విద్యా కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయురాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆంధ్రప్రదేశ్ లో క్వాయర్ పరిశ్రమ

# అభివృద్ధికి ప్రత్యేక చర్యలు - కలెక్టర్



**అమలాపురం ,(మనసులో మాట) డిసెంబరు 8:** జాతీయ క్వాయర్ పాలసీ, మరియు తమిళనాడు క్వా యర్ పాలసీ లపై క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఆంధ్ర ప్రదేశ్ కు అనువైన క్వాయర్ పాలసీ రూప కల్పన చేయ నున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. సోమవారం కలెక్టరేట్ నందు క్వాయర్ బోర్డు మరియు ఉద్యాన, పరిశ్రమల అధికారులు క్వాయర్ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి చర్చించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కోకో పిట్ క్వాయర్ ఫైబర్ జియో టెక్స్టైల్స్ డోరు మ్యాట్లు తయారీ తదితర ఉత్ప త్తులపై సమగ్రమైన అధ్యయనం చేయనున్నట్లు ఆయన తెలిపారు. క్వాయర్ పరిశ్రమల లో కలిగే లాభార్జన, ఉద్దేశాలు గ్యాప్ల విశ్లేషణ, నేషనల్ ఫైబర్ పాలసీ, మేజర్ పాలసీ ఇంటర్వెన్షన్స్, ఫైనాన్సింగ్ రిక్వైర్మెంట్ , ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం ద్వారా కలిగే ప్రయోజనాలు జీఎస్టీ రాయితీలు పలు అంశాలపై ప్రధానంగా చర్చించారు. క్వాయర్ పరిశ్రమల ఏర్పా టుకు గల సాధ్యసాధ్యా లను పరిగణనలో తీసుకొని వారం రోజుల్లో మరొక మారు సమావేశానికి సమగ్ర ప్రతిపాదనలతో సిద్ధం కావాలని ఆయన సూచిం చారు. ఆధారిత పరిశ్రమల స్థాపన గ్రామీణ ఉపాధి, పర్యావరణ సంరక్షణ, ఆర్థిక అభి వృద్ధికి దోహదపడు తుంద న్నారు ఆర్థిక ఉపాధి ప్రయోజనాలు కొబ్బరి ముడిసరుకు ద్వారా క్వాయర్ పిటి తయారీ పరిశ్రమలు స్థానిక ప్రజానీకానికి ఉపాధిని కల్పిస్తాయన్నారు, ముఖ్యంగా మహిళలకు, కోనసీమ జిల్లాల్లో క్లస్టర్ల ద్వారా స్వయం ఉపాధి పొందారన్నారు పర్యావరణ వ్యవసాయ ప్రయోజనాలు క్వాయర్ పిట్ మట్టి మార్పి డి నివారణకు, ఆర్గానిక్ ఎరువుగా (కోకోపీట్) ఉపయోగ పడుతుందనీ, కోకో పిట్ పర్యావరణ హితమైన ప్రత్యామ్నా యమన్నారు కొబ్బరి ఉత్పత్తులులో ఇంక్యుబే షన్ సెంటర్లతో సమన్వ యం చేస్తే ఎగుమతులు, మార్కెట్లు పెరగడంతోపా టు ఎం ఎస్ ఎం ఈ ఒక జిల్లా ఒక ఉత్పత్తి వంటి కీలక అంశాలలో క్వాయర్ పరిశ్రమలు ఎంతో ప్రాధా న్యతను సంతరించుకుం టాయన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, జిల్లా ఉద్యా న శాఖ అధికారి బి వి ర మణ, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ అరుణ, పెదమల్లు నాగ బాబు పెద్దిరెడ్డి గంగాధర్ రాణి శ్రీనివాస్ వర్మ, ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



**ఏలూరు,డిసెంబర్, 8 (మనసులో మాట)..** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డీఆర్డీఏ పీడీ ఆర్.విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం. ముక్కంటి, భాస్కర్, దేవకీదేవి, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్, సర్వే ఏడి అన్సారీ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ..

ఆయా శాఖల వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని ఆదేశించారు. పీజేఆర్ ఎస్ లో ప్రజల నుంచి అందిన అర్జీల పరిష్కార సరళిపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే సమస్యలకు క్షేత్ర స్థాయిలోనే పరిష్కార మార్గాలు చూపించి అర్జీలు రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. అందిన అర్జీలలో కొన్ని.. జంగారెడ్డిగూడెం మండలం పంగిడిగూడెంనకు చెందిన ప్రత్తి నాగమణి తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరారు. కామవరపుకోట మండలం కళ్లచెరువు గ్రామానికి చెందిన ఉప్పులూరి విజయ తన కుమార్తెకు విభిన్న ప్రతిభావంతుల పెన్షన్ నిలుపుదల చేసారని, తనకు న్యాయం చేయాలనీ కోరారు. ముదినేపల్లి మండలం వడలి గ్రామానికి చెందిన యార్లగడ్డ లక్ష్మి కనకదుర్గ తన అత్తింటివారు తనను మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నారని తనకు న్యాయం చేయాలనీ కోరారు. కుక్కునూరు కు చెందిన షేక్ సైదాబీ తన భర్త మరణించిన కారణంగా పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ని తనకు మంజూరు చేయాలనీ కోరారు. మండవల్లి మండలం ఇంగిలిపాక లంక గ్రామానికి చెందిన ఘంటసాల విషు తన స్థలం ను గ్రామంలోని కొందరు కబ్జా చేసి, ఇళ్ల నిర్మాణం చేసుకున్నారని, తన స్థలం ను తనకు ఇప్పించాల్సిందిగా కోరారు. ద్వారతిరుమల మండలం దొరసానిపాడు గ్రామానికి చెందిన రాయపాటి శ్రీనివాసరావు తన గ్రామంలోని రహదారి స్థలాన్ని కొందరు ఆక్రమించి అక్రమ కట్టడాలు కడుతున్నారని, ఆక్రమణలను తొలగించాలని కోరారు. సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సోమవారం జరిగిన పీజిఆర్ఎస్ కార్యక్రమంలో 363 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 10 న రైతు సమస్యలపై

# 18 న వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై సీపీఐ నిరసనలు

**- ఈ నెల 26 న జరిగే సీపీఐ శత వార్షికోత్సవాలను విజయవంతం చేయండి**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 8:** ఈ నెల 10 న రైతు సమస్యలు, 18న వైద్య కళాశాలల ప్రైవేటీకరణ పై సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలలో పార్టీ శ్రేణులు, రైతులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం స్థానిక అపరాల సెక్షన్ కార్యాలయంలో శాఖ సమావేశం హరినాథ్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తాటిపాక మధు మాట్లాడుతూ ఈ నెల 10న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని మార్కెట్ యార్డుల వద్ద నిరసనలు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా ఈ నెల 18న భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు.

ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను చంద్రబాబు నాయుడు తుంగలో తొక్కారని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక విలవిల్లాడిపోతున్నారని అన్నారు. వ్యవసాయం దండగ అని గతంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు నిజం చేస్తున్నారని మండిపడ్డారు. రైతాంగం కంట తడిపెట్టిన ఏ రాష్ట్రం కానీ, ఏ దేశం కానీ ప్రపంచంలో బాగుపడిన దాఖలాలు లేవని, గత వైసీపీ ప్రభుత్వం రైతాంగాన్ని విస్మరించిన కారణంగానే అధికారానికి దూరంగా పెట్టారన్నారు. కార్పొరేట్ వర్గాలకు మేలు చేసేందుకే పీపీపీ విధానం తీసుకొచ్చి పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్యం దూరం చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్లులేని పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు ఇప్పుడు విస్మరించారన్నారు. పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చే వరకు పోరాటం చేస్తామని చెప్పారు. ఈ నెల 26వ తేదీకి సీపీఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా గ్రామాల్లో, పట్టణాల్లో వార్డులో సీపీఐ పతాకాలను ఆవిష్కరించడం, నరేంద్రమోడీ అనుసరిస్తున్న కార్పోరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రతిన బూనుతూ భారీ స్థాయిలో ప్రదర్శనలు, సభలు, సమావేశాలు నిర్వహించబోతున్నట్టు తెలిపారు. 5 లక్షల మంది పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులతో జనవరి 18 న ఖమ్మంలో శత వార్షిక బహిరంగ సభ నిర్వహించోబతున్నట్టు తెలిపారు. తెలంగాణా సాయుధ పోరాటం దగ్గర నుంచి, నివేశన స్థలాల సాధన కోసం వీరోచితంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని గుర్తు చేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పీపీపీ పేరుతో ప్రైవేట్, కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పే ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండు చేశారు. మెడికల్ కాలేజీల వద్ద జరిగే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాంబాబు కోరారు.

ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి వీ కొండలరావు, సహాయ కార్యదర్శి, జట్ల సంఘం కార్యదర్శి సప్ప రమణ, అపరాల సెక్షన్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలంటూ జెసి కి వినతి



**ఏలూరు, డిసెంబర్, 8(మనసులో మాట)** దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ ను కలిసి ఏలూరు కృష్ణా కాలువకు అండర్ టన్నెల్ నిర్మాణం కారణంగా కృష్ణా కాలువకు నీరు నిలుపుదల కారణంగా త్రాగునీటి ఎద్దడి ఎదురయ్యే పరిస్థితి వస్తుందని, దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయవలసిందిగా కోరారు. ఏలూరు కృష్ణా కాలువకు 12 కి.మీ. వద్ద అండర్ టన్నెల్ నిర్మాణం నిమిత్తం రానున్న జనవరి, 1 వతేదీ నుండి జూన్ వరకు అనగా ఆరు నెలలపాటు నీరు విడుదల నిలిపి వేస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రకటించారని, దీని కారణంగా పెదపాడు, ఏలూరు మండలాల్లో ఇప్పటి నుండి కాబోయే వేసవి వరకు ప్రజలకు తీవ్ర త్రాగునీరు సమస్య ఏర్పడుతుందని, పోలవరం ప్రాజెక్ట్ కుడి ప్రధాన కాలువ నుండి నీటి సరఫరాకు ప్రత్యేక ఏర్పాటు చేయవలసిందిగా ఎమ్మెల్యే జేసీ ని కోరారు. ఈ మేరకు ఇరిగేషన్ శాఖ అధికారులను తగు సూచనలు జారీచేయవలసిందిగా చింతమనేని ప్రభాకర్ జాయింట్ కలెక్టర్ ని కోరారు. సదరు సమస్య పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.



## పాఠశాల రికార్డులు

# అప్‌డేట్ గా ఉండాలి..

**- ఎంఈఓ -2 రమా రజని**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 8:** ప్రధానోపాధ్యాయులు పాఠశాల రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని రాజమహేంద్రవరం అర్బన్ ఎంఈఓ -2 రమా రజని సూచించారు. స్థానిక బ్రాడీపేట నగర పాలక సంస్థ ప్రాథమిక పాఠశాలను సోమవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల ప్రగతిని, పాఠ్య పుస్తకాలను పరిశీలించారు. ప్రాథమిక స్థాయి విద్యార్థుల వర్క్ బుక్ లను ఎప్పటికప్పుడు కరెక్షన్ చేసి విద్యార్థుల తప్పులను వారికి తెలియపరచాలన్నారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు కూడా వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక అమలు కానున్నదని, ప్రతి ఒక్కరికి చదవడం, రాయడం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని సుహాన్ జెస్సి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమలాపురం, కాకినాడలో ప్రిన్సిపల్ జిల్లా కోర్టులు

# ఏర్పాటుకు కృషి చేస్తా

**- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దేవానంద్ -**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 8:** కాకినాడ, అమలాపురంలలో ప్రిన్సిపల్ జిల్లా కోర్టులు ఏర్పాటుకు కృషి చేస్తానని హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్ట్ పోలియో జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ హామీ ఇచ్చారు. జిల్లా పోర్టు పోలియో జడ్జిగా నియమితుడైన జస్టిస్ దేవానంద్ రాజమహేంద్రవరం నగరంలో పర్యటించిన సందర్భంగా ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐఎల్ఏ) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు టీ పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో ఐఎల్ఏ ప్రతినిధి బృందం ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఆయనను కలసి పలు సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం సమర్పించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 బార్ అసోసియేషన్లు, 65 కోర్టులలో ప్రతి రోజు 10 వేల మంది న్యాయవాదులు, సుమారు 50వేల మంది కక్షిదారులు వస్తూ ఉంటారని వివరించారు. అన్ని కోర్టుల ప్రాంగణాల్లో మౌలిక వసతులు కల్పించాలని, నూతన కోర్టు భవనాలకు నిధులు మంజూరు చేయాలని, మైనర్ రిపేర్లు చేపట్టాలని, కాకినాడలో డెట్ రికవరీ ట్రిబ్యునల్ (డీఆర్టీ) ఏర్పాటు చేయాలని, జిల్లా విభజన దృష్ట్యా అమలాపురం, కాకినాడలో ప్రిన్సిపల్ జిల్లా కోర్టులు ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జస్టిస్ దేవానంద్ ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ బృందానికి హామీ ఇచ్చారు. జస్టిస్ దేవానంద్ ను కలసిన వారిలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాజమండ్రి అధ్యక్షుడు కొత్తూరి ఆనంద కుమార్, గౌరవాధ్యక్షుడు పీ గణేశ్వరరావు, జిల్లా నాయకులు జేవీ రమణ, ప్రేమ్ నజీర్, కోలా శ్రీహర్రావు, బీ దొరబాబు, టీ ముఖేష్ తదితరులు ఉన్నారు.

# రాజమండ్రి జోన్ మాస్టర్ ఒరిటర్ పోటీలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 8:** రాజమహేంద్రవరం జోన్ వైడ్ గా పలు నారాయణ బ్రాంచ్ లు మాస్టర్ ఒరిటర్ పోటీలు రాజమండ్రి క్లస్టర్ ప్రిన్సిపాల్ ఆళ్ల నీరజ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ గౌరవ సలహాదారు నర్సిపల్లి హారిక, సైంటిస్ట్ హేమ హాజరయ్యారు. విద్యార్థులందరూ చక్కగా వారి శైలిలో ప్రతిభను ప్రదర్శించారు. చిన్న వయస్సు నుంచే ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడేలా నారాయణ విద్యా సంస్థలు ప్రత్యేక బృందంతో శిక్షణ ఇవ్వడం జరుగుతోందని క్లస్టర్ ప్రిన్సిపాల్ ఆళ్ల నీరజ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు ఆలీషా, శ్రీనివాస్ రెడ్డి, రాఘవేంద్ర, స్రవంతి, ఆర్ అండ్ డీ హెడ్స్ రవి, మోహిని, సుస్మిత, హెచ్ ఆర్ సుభద్ర, సాఫ్ట్ స్కిల్స్ హెడ్స్ షకీల్, రాధాకృష్ణ, దివ్య, కోఆర్డినేటర్లు గోపీ నాయుడు, మాధురి, హరిత, స్రవంతి, ప్రిన్సిపాల్స్ నందకుమార్, సునీత, శైలజ, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# అర్జీల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 8.. స్క్రబ్ టైఫస్ (స్క్రబ్ టైఫాస్ ) పురుగు(కీటకం) కుట్టడం వల్ల వ్యాపించే వ్యాధి వల్లప్రజలవ్వరు ఆందోళన చెందవద్దని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. స్క్రబ్ టైఫస్ (స్క్రబ్ టైఫాస్ ) పురుగు (కీటకం) కుట్టడం వల్ల వ్యాపించే వ్యాధి పై సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్యశాఖ అధికారుల తో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ (స్క్రబ్ టైఫాస్ ) పురుగు (కీటకం) కుట్టడం వల్ల వ్యాపించే వ్యాధికి ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించు కున్నట్లయితే అది పూర్తిగా నయం అవుతుందని, దీనిపై ఎవరు ఆందోళన చెందవద్దని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అన్నారు. స్క్రబ్ టైఫస్ (స్క్రబ్ టైఫాస్) పురుగు (కీటకం) కుట్టడం గమనించినట్లయితే సమీప ఆసుపత్రులకు వెళ్లి చికిత్స చేయించుకోవాలని ఆయన సూచించారు. స్క్రబ్ టైఫస్ ఇది వైరస్ కాదు, ఓరింటి సుత్సుగముషి అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది.

ఈ బ్యాక్టీరియా సోకిన చిన్న కీటకాలు (మైట్స్ లేదా చిగ్గర్స్) మనుషులను కుట్టడం ద్వారా వ్యాధి సంక్రమిస్తుంది. ముఖ్యంగా ఎలుకలు సంచరించే ప్రదేశాలలో ఉండే కీటకాలతో జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కీటకం పుట్టిన తరువాత మనిషిలో వచ్చేలక్షణాలుఈ విధంగా ఉంటాయన్నారు. తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, కీటకం కుట్టిన చోట నల్లటి మచ్చ (ఎసచర్ ) ఏర్పడటం ప్రధాన లక్షణం ఉంటే వెంటనే చికిత్స చేసుకోవాలని లేకుంటే ప్రమాదం సంభవిస్తుందని ఆయన హెచ్చరించారు. సకాలంలో గుర్తించి చికిత్స అందించకపోతే పరిస్థితి విషమించి ప్రాణాపాయం కలగవచ్చు కలెక్టర్ తెలిపారు. సరైన సమయంలో వైద్య సహాయం అందితే యాంటీబయాటిక్ మందులతో దీనిని నయం చేయవచ్చునని చెప్పారు. ఈ కీటకం కొట్టడం వల్ల వచ్చే వ్యాధిని తగిన జాగ్రత్తలుతీసుకొని పరిశుభ్రత పాటించాలన్నారు. ముఖ్యంగా పొదలు, గడ్డి ఉన్న ప్రదేశాలలో తిరిగేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఎలుకలు ఇంట్లోకి రాకుండా నిరోధించాలని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందాలన్నారు . చికిత్స కోసం స్థానిక ఆసుపత్రులు లేదా ఆరోగ్య కేంద్రాలను సంప్రదించండి. స్క్రబ్ టైఫస్ పురుగుపై వస్తున్న వదంతులు ఎవరు నమ్మవద్దని సరైన చికిత్స తీసుకుంటే త్వరితగతిన కోల్కుంటారని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో జె. నరసింహ నాయక్, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెంట్ లావణ్య కుమారి, ఇతర వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా లో విజన్ యాక్షన్ ప్లాన్ లక్ష్యాల పురోగతిపై సమీక్ష

### - కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 8.. విజన్ యాక్షన్ ప్లాన్ కు సంబంధించి నిర్దేశించిన కీ ఫర్ఫార్మెన్స్ ఇండికేటర్స్(కెపీఐ) వివిధ శాఖలకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్,జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, ట్రైనీ కలెక్టర్ మానీషా ఇతర శాఖల జిల్లాస్థాయి అధికారులతో విజన్ యాక్షన్ ప్లాన్ లక్ష్యాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో ఐదేళ్ల కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న మూడు రోజులలో జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, తమ శాఖలకు సంబంధించిన కీ ఫర్ఫార్మెన్స్ ఇండికేటర్స్(కెపీఐ) కింద నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా సక్రమంగా వివరాలు అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు, సీపీవో పీ. త్రినాథ్ ఇతర అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్‌లో 16,053 సూక్ష్మ పరిశ్రమలు

**- 1.28 లక్షల ఉద్యోగాలతో పాటుగా 614 కోట్లు రూపాయలు సబ్సిడీ...**

**- పార్లమెంట్‌లో ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నకు కేంద్రం సమాధానం**

**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 8..** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి అవకాశాల పెంపు, గ్రామీణ పట్టణ యువత స్వయం ఉపాధి అంశాలపై రాజ్యసభలో ఎంపీ సానా సతీష్ బాబు సోమవారం ప్రశ్నించారు. గత ఐదేళ్లలో ప్రధాన మంత్రి ఉపాధి సృష్టి కార్యక్రమం ( పి ఎం ఈ పి జి పథకం ) అమలు వివరాలను కేంద్రాన్ని ఆయన కోరారు. దీనికి రాజ్యసభలో స్పందించిన కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభా కరండ్లాజే (పి ఎం ఈ పి జి పి )ఒక కేంద్ర పథకం కావడంతో రాష్ట్రాల వారీగా బడ్జెట్ కేటాయింపులు ఉండవని, డిమాండ్ ఆధారంగా నిధులు విడుదల చేస్తామని తెలిపారు.

2020 నవంబర్ నుండి 2025 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌కు 614 కోట్ల రూపాయలు మార్జిన్ మనీ సబ్సిడీ విడుదల చేసినట్లు ఆమె వివరించారు. ఈ ఐదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 16,053 సూక్ష్మ పరిశ్రమలు స్థాపించబడ్డాయని, వాటి ద్వారా సుమారు 1.28 లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించ బడ్డాయని ఆమె చెప్పారు.

ఈ పథకం ద్వారా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు అధిక ప్రాధాన్యం లభించిందని, అలాగే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళా లబ్ధిదారులకు గణనీయమైన భాగస్వామ్యం ఉన్నట్లు మంత్రి స్పష్టం చేశారు. తయారీ రంగంతో పాటు సేవల రంగంలోనూ పెద్ద ఎత్తున యూనిట్లు ఏర్పడినట్లు తెలిపారు.

కాకినాడ జిల్లా విషయమై ప్రత్యేకంగా అడిగిన ప్రశ్నకు సమాధానంగా, 2022%-%23 ఆర్థిక సంవత్సరంలో కాకినాడ జిల్లా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 319 సూక్ష్మ పరిశ్రమలకు పి ఎం ఈ జి పి కింద సహాయం అందించామని, అవి తయారీ సేవల రంగాలకు సంబంధించినవని కేంద్ర మంత్రి వెల్లడించారు.

ఈ ప్రశ్న ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో యువత ఉపాధి, గ్రామీణ పారిశ్రామిక అభివృద్ధి, పారదర్శక పాలన పట్ల ఎంపీ సానా సతీష్ బాబు నిబద్ధత మరోసారి స్పష్టమైంది.

# వైద్యుల నిర్లక్ష్యానికి మరొక మహిళ బలి

**- సిటీ 1 వ వార్డు పంపాన జయంతి ప్రభుత్వ ఆసుపత్రిలో మరణం - పట్టించుకోని ఆసుపత్రి యంత్రాంగం**

**- స్థానిక ఎమ్మెల్యే ఏమి చేస్తున్నట్లు? -మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆగ్రహం**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 8:** నగరంలోని 1 వ వార్డు కు చెందిన పంపాన జయంతి ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరితే వైద్యుల నిర్లక్ష్యంతో ఆ మహిళ బిడ్డకు జన్మనిచ్చి మరణించిందని వైసీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ మార్గాని భరత్ వెళ్ళి ఆసుపత్రిలో వైద్య సిబ్బందిని ప్రశ్నించారు. అసలే బలహీనురాలు, పైగా నెలల గర్భవతి.. పురుడు పోయాలంటే ఆపరేషన్ తప్పనిసరి అని తెలిసి కూడా సరి అయినా వైద్య సదుపాయం అందించకుండా, అరుదైన బ్లడ్ గ్రూప్, రక్తం నిలువ కూడా సరైన సమయానికి అందకపోవడం వల్ల ఒక నిండు ప్రాణాన్ని వైద్యులు బలిగొన్నారని ఆరోపిస్తున్నారు. అసలు స్థానిక ఎమ్మెల్యే వున్నారా, ప్రజల ప్రాణాల పట్ల ఇంత ఉదాసీనత దేనికని వైసీపీ శ్రేణులు ప్రశ్నిస్తున్నారు. మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ జయంతి మరణంపై పూర్తిగా విచారణ జరిపించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని, లేకపోతే వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి ముప్పన ప్రభాకర్, నగర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ టీఎఫ్ జిల్లా అధ్యక్షుడుగా రేవు నాగేశ్వరరావుకు చిర్ల, పొన్నాడ అభినందనలు





**తాళ్లరేవు మనసులో మాట), డిసెంబరు 8:** డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్సీపీ టీచర్స్ ఫెడరేషన్ (వైఎస్ఆర్టిఎఫ్) అధ్యక్షుడుగా నీలపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు రేవు నాగేశ్వరరావు నియమితులైనట్లు పార్టీ మండల కన్వీనర్ కాదా గోవిందకుమార్ తెలిపారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం నుంచి ఉత్తర్వులు అందాయన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మండల నాయకులతో కలిసి సోమవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ముమ్మిడివరం నియోజకవర్గ వైఎస్సార్సీపీ కోఆర్డినేటర్ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ లను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావును నేతలు దుశ్శాలువాలతో సత్కరించి అభినందించారు. పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఆయన వెంట పార్టీ నాయకురాలు కాశి బాల ముని కుమారి, పార్టీ మండల కన్వీనర్ కాదా గోవిందకుమార్, మండల ఎస్సీసెల్ కన్వీనర్ దడాల జగదీశ్వరరావు, పోలేకుర్రు సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, నీలపాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా...

## 100 రోజులు 100 గ్రామాల పర్యటన కొనసాగుతుంది

**పల్నాడు, డిశంబర్ 8, (మనసులో మాట):** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా 100 రోజులు 100 గ్రామాల పర్యటన కొనసాగుతుందని పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ అన్నారు.పెదకూరపాడు మండలం లగడపాడులో ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు - 100 గ్రామాలు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.12 వరోజు గ్రామంలోని ప్రజల సమస్యలను స్వయంగా ఎమ్మెల్యే తెలుసుకున్నారు.త్వరితగతిన సమస్యలు పరిష్కారం అయ్యేలా పని చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా 100 రోజులు 100 గ్రామాల పర్యటన కొనసాగుతుందని తెలిపారు.



ప్రజలకు నుంచి వచ్చిన ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించేలా పని చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎండిఓ, మండల పార్టీ అధ్యక్షుడు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



### బాల్యవివాహాలు నిర్మూలనకు

# సమాజం ముందుకు రావాలి

### - కలెక్టర్ కీర్తి చేకూరి

**"బాల్యం చదువు - తగిన వయస్సు తర్వాతే పెళ్లి" సందేశంతో అవగాహనా కార్యక్రమాలు ప్రారంభం**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 8:** బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమాల భాగంగా జిల్లాలో బాల్యవివాహాల నివారణపై సమగ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో మహిళాభివృద్ధి–శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలు నవంబరు 7 నుంచి మార్చి 8 వరకు ప్రభావవంతంగా కొనసాగుతాయని చెప్పారు. "బాల్యం చదువుకు, అభివృద్ధికి సమయం%ౌ% పిల్లల జీవితాలను కోల్పోయే వివాహాలు కాదు" అని ఆమె స్పష్టం చేశారు. కనీస వివాహ వయస్సు అమ్మాయికి 18, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండకుండా వివాహం జరిపితే కఠిన శిక్షలు తప్పవని జాగ్రత్తపరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ పేదరికం, అవగాహన లోపం, కుటుంబ ఒత్తిళ్లు, సామాజిక దోషాలు, సాంకేతిక దుర్వినియోగం వంటి అనేక కారణాలతో బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు. బాల్య వివాహం అనేది చట్టరీత్యా నేరమే కాక, బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తును దెబ్బ తీసే తీవ్రమైన సామాజిక సమస్య అన్నారు. వీటిని అడ్డుకోకపోవడం అంటే మనం పిల్లల హక్కులను మనమే ఉల్లంఘించినట్లేనన్నారు. "ప్రతి కుటుంబం, ప్రతి గ్రామం, ప్రతి పాఠశాల%ౌ% కలిసి ముందుకు రావాలి. ఒక పిల్లవాడైనా బాల్యవివాహం నుంచి రక్షితుడైతే, అదే నిజమైన అభివృద్ధి" అని కలెక్టర్ పిలుపునిచ్చారు.

జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు, మండల, డివిజనల్, జిల్లా స్థాయిల్లో బాల్యవివాహ నిరోధక నిర్మూలన కమిటీలు ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. గ్రామ, వార్డు కమిటీలకు సర్పంచ్, కార్పొరేటర్ ఛైర్పర్సన్‌గా, మహిళా సంరక్షణ కార్యదర్శి సభ్య–కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. రెవెన్యూ, విద్య, పోలీసు, ఐసీడీఎస్ విభాగాలతో కలిపి మొత్తం 11 మంది సభ్యులు ఈ కమిటీలలో పనిచేస్తూ, ప్రతి నెల మొదటి, మూడవ శుక్రవారం సమావేశాలు నిర్వహిస్తారు. ఎక్కడైనా 18 సంవత్సరాలు నిండని బాలిక, బాలుడి పెళ్లి జరిగినట్లు సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ 100, అత్యవసర హెల్ప్‌లైన్ 112లకు తెలియజేయాలని సూచించారు. సమాచారాన్ని పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డీఆర్వో టీ సీతారామ మూర్తి, ఐసీడీఎస్ పీడీఓ టీ శ్రీదేవి, ఎస్డీసీ ఎస్ భాస్కర్ రెడ్డి, పీ భాగ్యలక్ష్మి, డీ ఎల్ డబ్ల్యూవో పీ వీణా దేవి తదితరులు పాల్గొన్నారు.

### లోక కళ్యాణార్థం కంబాల సమక్షంలో

# ఘనంగా లక్ష్మి గణపతి హోమం



**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 8:** సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు సమక్షంలో అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ లక్ష్మీ గణపతి హోమాన్ని, సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖ, సంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఏటా పాడి పంటలు బాగా పండాలని, అన్నదాతలు, వ్యాపారస్తులు, కార్మికులు, కర్షకులు, అన్ని రంగాల వారు, ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో ప్రతి నెల లోక కళ్యాణార్థం లక్ష్మి గణపతి హోమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయస్థానాలు ద్వారా న్యాయం పై నమ్మకం... పాఠదారుడికి విజయం

**రామా ఆప్టికల్స్ సీజ్ - కోర్టు ఉత్తర్వులతో సీళ్ళు తొలగింపు...**



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 8..** కాకినాడ మెయిన్ రోడ్డు లో దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న విడోస్ హోమ్ భవనంలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో 4 షాపులను అద్దెకు తీసుకుని వ్యాపారం చేస్తున్న పాఠదారుడు అద్దె బకాయిలు పెరగడంతో అనేకసార్లు నోటీసులు పంపించినా స్పందించక పోవడంతో ఇటీవల దేవాదాయ శాఖ అధికారులు షాపులను సీజ్ చేశారు. ఈ మేరకు చర్యలు దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలపై చేపట్టినట్లు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఫణీంద్ర కుమార్ సోమవారం తెలిపారు. నోటీసులు అందజేసిన తర్వాత కూడా బకాయి చెల్లింపులపై స్పష్టత రాకపోవడంతో చట్టపరమైన విధానంలో తాము షాపులను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. అయితే పాఠదారుడు న్యాయ స్థానాన్ని ఆశ్రయించగా కోర్టు మొత్తం వివరాలను పరిశీలించి విడుదల ఆర్డర్ జారీ చేసింది. న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు సోమవారం వారం పంచానామా పూర్తి చేసి, అధికారుల సమక్షంలో షాపుల సీళ్ళను తొలగించి తిరిగి పాఠదారుడికి అప్పగించారు.దీనితో పాఠదారుడికి ఊరట లభించడమే కాక, న్యాయం పట్ల నమ్మకం మరోసారి నిలదొక్కుకున్న ఉదాహరణగా ఈ ఘటన నిలిచింది. పరస్పర వివాదాలు ఉన్నప్పటికీ చట్టం ముందు అందరూ సమానమని, న్యాయం ఎప్పుడూ నిరూపితమైన వాస్తవాల ఆధారంగానే పని చేస్తుందని ఇది స్పష్టం చేస్తోంది. దేవాదాయ శాఖ చేపట్టిన చట్టపరమైన చర్యలు పాఠదారుడు కోర్టు మార్గంలో సాధించిన న్యాయం రెండూ కలిసి వ్యవస్థ పారదర్శకతను సూచిస్తున్నాయని స్థానికులు పేర్కొన్నారు.



## పీ గన్నవరం నియోజవర్గంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గిడ్డి

### నేటి నుండి వాడ వాడకు ఎమ్మెల్యే గిడ్డి కార్యక్రమం ప్రారంభించనున్నారు

**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 8:** ఎటువంటి రాజకీయ అనుభవం లేదు ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో పోలీస్ డిపార్ట్మెంట్లో ఉద్యోగి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజలకు ఎలా న్యాయం చేయాలి తన మనసులో భావాలు ప్రసంగాల రూపంలో మాట్లాడిన తీరుకు ఆయన ఆకర్షితుడై జనసేన పార్టీలో చేరారు. తన ఉద్యోగానికి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుని జనసేన పార్టీ తీర్థం పుచ్చుకుని 2024 ఎన్నికల్లో పీ గన్నవరం నియోజవర్గంలో జనసేన పార్టీ నుండి పోటీ చేసి ఏ ఎమ్మెల్యే సాధించనంత అత్యధిక మెజార్టీ సాధించారు. ఆయనే గిడ్డి సత్యనారాయణ .ఆయన స్వగ్రామం పీ గన్నవరం మండలం ఊడిమూడి లంక ఉద్యోగరీత్యా ఆయన హైదరాబాదులో ఉండేవారు. గిడ్డి సత్యనారాయణ ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నియోజకవర్గంలో కూటమి నాయకులతో ఆయనకు ఒక సవాల్ గామారది. అయినప్పటికీ తెదేపా, జనసేన బీజేపీ పార్టీల నాయకులను సమన్వయం చేసుకుంటూ పాలన మందుకు సాగిస్తూ రాష్ట్రంలోనే పి గన్నవరం నియోజవర్గంలో ఎలాంటి విభేదాలు లేకుండా కూటమి పార్టీను సమర్థవంతంగా నడుపుతున్న నాయకుడిగా ఆయన పేరు తెచ్చుకున్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన రెండేళ్లలో నియోజకవర్గంలో 180 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు. అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ ఐదు కోట్ల రూపాయలు ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక భరోసా నింపడంలో ఆయన అత్యధిక నిధులు తీసుకొచ్చిన ఎమ్మెల్యే గా నియోజవర్గంలో పేరు తెచ్చుకున్నారు. అంతే కాకుండా అవినీతికి తావు లేకుండా అభివృద్ధి పనులలో అవినీతికి తావు లేకుండా ముందుకు తీసుకెళ్లే ఏకైక ఎమ్మెల్యేగా ఇప్పటికే ఆయనకు అధిష్టానం లో మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ రెండేళ్ల కాలంలో నియోజవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లో ఏదైనా అభివృద్ధి పనులు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు లాంటి కార్యక్రమానికి వచ్చి ఆ సందర్భాన్ని బట్టి మాట్లాడేవారు. అన్ని గ్రామాల్లో పర్యటించి చిట్టచివరి గ్రామంలో కూడా అభివృద్ధి చేయాలనే ఒక వినూత్న ఆలోచన ఆయనకు వచ్చింది. వచ్చిన ఆలోచనకు ఏమాత్రం జాప్యం లేకుండా వెంటనే దాన్ని ఆచరణలో పెట్టారు. అదే 'వాడ వాడకు ఎమ్మెల్యే గిడ్డి' కార్యక్రమం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గ్రామాల్లో చిట్టచివరి సమస్యను పరిష్కారించే మార్గాలు చూపే విధంగా అధికారుల సమక్షంలో వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా ఈ కార్యక్రమం జరుగుతుంద న్నారు .ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో అయినవిల్లి మండలంలో పొట్టిలంక గ్రామం నుండి మంగళవారం ప్రారంభిస్తున్నారు . రోజుకు మూడు గ్రామాలు చొప్పున వారానికి మూడు రోజుల పాటు ఏడు వారాలు అయినవిల్లి మండలంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికారులు మండలంలో వివిధ శాఖల అధికారులు హాజరవుతారన్నారు. ఈ అవకాశాన్ని మొత్తం నియోజవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా ముగిసిన హనుమత్ వ్రతం



**కపిలేశ్వరపురం (మనసులో మాట) డిసెంబర్ 8..** కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లి గ్రామం లో వేంచేసి యున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం లో హనుమత్ వ్రతం సోమవారం తో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన జరిగింది. 4వ, తేదీన హనుమత్ వ్రతం ప్రారంభం సందర్భంగా కోరుమిల్లి బసవ రాజు చెరువు వద్ద,చిన్న కోరుమిల్లి లాకుల వద్ద కొలువైన హనుమాన్ ఆలయాలు వద్ద అయిదు రోజులు గా విశేష పూజలు, భజనలు తో ఆత్యాత్మిక వాతావరణం నెలకొంది.అనంతరం ఈ నెల 7వ, తేదీన లాకులు వద్ద, ఈ రోజు సోమవారం కోరుమిల్లి చెరువు వద్ద గల హనుమాన్ ఆలయం వద్ద బారీ ఎత్తున అన్నసమారాధన నిర్వహించారు. ఈ అన్నసమారాధన కు కోరుమిల్లి దాని పరిసర గ్రామాలు నుండి మహిళలు తో సహా వేలాదిగా భక్తులు తరలి వచ్చి అన్నప్రసాదం స్వీకరించారు. ప్రతీ యేటా మార్గశిర మాసం పౌర్ణమి నాడు వచ్చే హనుమాన్ వ్రతాన్ని కోరుమిల్లి గ్రామంలో కొలువైన హనుమాన్ ఆలయాలు వద్ద గ్రామస్తులు సహకారం తో భక్తి శ్రద్ధలు తో జరుపుకుంటామని నిర్వాహకులు తెలిపారు.

# కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో 213 అర్జీలు స్వీకరణ

- అవగాహన పెంపు ద్వారా సమస్యలకు శాశ్వత పరిష్కారం
- క్షేత్ర స్థాయిలో పీజీఆర్ఎస్ నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించాలి - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 8:** రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 213 అర్జీలు స్వీకరించినట్టు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. రెవెన్యూ, సర్వే సంబంధిత అర్జీలు అత్యధికంగా వచ్చాయన్నారు. ప్రజలు క్షేత్ర స్థాయిలో అర్జీలు సమర్పించేందుకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రీవెన్స్‌లో అందిన అర్జీలను శాఖాధిపతులు పర్యవేక్షణలో పెండింగ్ లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ విషయంలో రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టి సారించారు. తేమ శాతం పేరిట రైతులకు నష్టం కలగకుండా పరిశీలించాలని సూచించారు. యూరియా సరఫరా పుష్కలంగా అందుబాటులో ఉన్నందున రైతులకు సరైన సమాచారం ఇవ్వాలని రైతు సంక్షేమంపై అధికారులు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో అందిన ప్రజా అర్జీలను వేగంగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు హాస్టళ్లను ప్రత్యక్షంగా పరిశీలించి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆహార – పౌర సరఫరాలు, పోలీసు హెూం వంటి శాఖలకి చెందిన అర్జీలు ఎక్కువగా వస్తున్నట్లు తెలిపారు. భూసంబంధిత సమస్యలు, రేషన్ సరఫరా, రోడ్లు, శానిటేషన్ వంటి అంశాలపై ప్రజలు ఎక్కువగా ఫిర్యాదులు చేశారని, ఆయా శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డీఆర్వో టీ సీతారామ మూర్తి, ఎస్డీసీ ఎస్ భాస్కర్ రెడ్డి, పీ భాగ్యలక్ష్మీ, సీపీఓ జాయింట్ డైరెక్టర్ ఎల్ అప్పల కొండ, డీఎస్పీ విద్య తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో డిస్ట్రిక్ట్ లెవల్ పారా ఒలింపిక్స్ క్రీడలు

### ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద



**పల్నాడు, డిశంబర్ 8,(మనసులో మాట):** పల్నాడు జిల్లాలోని నరసరావుపేటలో శంకర భారతిపురం జడ్‌పీహెచ్ఎస్ స్కూల్‌లో డిస్ట్రిక్ట్ లెవల్ వన్‌డే స్పోర్ట్స్ పారా ఒలింపిక్స్ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, సమగ్ర శిక్ష వికలాంగుల పారా ఒలింపిక్స్ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి దాదాపు 300 మంది వికలాంగ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ సమాజంలో మానసిక వికలాంగులు ఎక్కువ శాతం ఉన్నారని అన్నారు. వారి కన్నా శారీరక వికలాంగులు చాలా ఉన్నతులు అని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో భవిత సెంటర్ల ప్రాధాన్యతను వివరిస్తూ ఇవి వికలాంగుల అభివృద్ధికి కీలకమని తెలిపారు.భవిత సెంటర్ల ద్వారా వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ,ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి.ఉమ్మడి కూటమి ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ ఫలాలు ఎంతో ముఖ్యమైనవి అని ఆయన వివరించారు. జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 6,000 మంది వికలాంగ విద్యార్థులు ఉన్నారని తెలిపారు.28 మండలాల్లో భవిత సెంటర్లు ఉన్నాయని, వీటి ద్వారా వికలాంగులకు అవసరమైన సేవలు అందిస్తున్నామని చెప్పారు.
తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎస్ఎస్ఎన్ కళాశాల కమిటీ అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పారా ఒలింపిక్స్ క్రీడాకారులకు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే క్రీడా ప్రాంగణాన్ని ఎస్ఎస్ఎన్ కళాశాలలో జరుపుకునేందుకు అనుమతి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

### గొల్లప్రోలు లో చర్చ్ మూసివేత వివాదంపై

# 40 ఏళ్ల కి ప్రార్ధనకు భంగం - క్రైస్తవ సంఘాల ఆందోళన తీవ్రం

- మతసామ్రాస్యానికి భంగం కలిగే ప్రమాదం పొంచి ఉంది..
- గొల్లప్రోలు లో లా అండ్ ఆర్డర్ అదుపు తప్పే ప్రమాదం...



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 8..** పిఠాపురం నియోజకవర్గనికి చెందిన గొల్లప్రోలు గ్రామంలోని కొత్తపేటలో సుమారు నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతూ వస్తున్న క్రైస్తవ ప్రార్థనా మందిరం చుట్టూ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆదివారం ప్రార్థన జరుగుతున్న సమయంలోనే కొందరు స్థానికులు, వారిలో విశ్వహిందు పరిషత్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నాయకులు కూడా ఉన్నారని క్రైస్తవ సంఘాలకు చెందిన ప్రతినిధులు ఆరోపించారు. వారు అకస్మాత్తుగా ప్రార్థనా మందిరంలోకి ప్రవేశించి భయభ్రాంతులకు గురిచేసే విధంగా దౌర్జన్యానికి పాల్పడ్డారని సంఘ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటన అనంతరం పరిస్థితిని సర్దుబాటు చేసే ప్రయత్నం జరగకముందే, పోలీసులు, రెవిన్యూ అధికారులు ముందస్తు నోటీసులు లేకుండానే చర్చ్‌కు తాళాలు వేసి మూసివేసినట్లు ఆరోపణలు రావడం స్థానిక క్రైస్తవ సమాజం తీవ్ర ఆవేదనకు గురయ్యేలా చేసింది. చర్చ్ గుమ్మానికి ప్రభుత్వ నోటీసులు అతికించి అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారని సంఘం స్థానిక మీడియా కి తెలిపింది. ఈ ఘటన మూలంగా గ్రామంలో ఆందోళన వాతావరణం నెలకొనగా, దశాబ్దాలుగా సామరస్యంగా జీవిస్తున్న రెండు వర్గాల మధ్య అనుమానాలు, విభేదాలు పెరిగే పరిస్థితులు ఏర్పడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవ సంఘాలు తమ దేవుడ్ని ఆరాధనా చేసుకొనే హక్కును ప్రభుత్వ అధికారులు రక్షించండి అంటూ సోమవారం జిల్లాలోని అన్ని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు కలసి జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ వ్యథను వివరించారు.
ముందస్తు సూచనలు లేకుండా ప్రార్థనా మందిరాన్ని మూసివేయడం చట్టపరంగా తప్పు అయినా దాదాపు 40 ఏళ్లుగా సాగుతున్న ప్రార్థనలను నిలిపివేయడం మతపరమైన స్వేచ్ఛకు భంగం కలిగిందని వారు జిల్లా కలెక్టర్ కు వివరించారు కలెక్టర్ వారి సమస్యను శ్రద్ధగా విని, విషయంపై పూర్తి స్థాయిలో విచారణ చేసి రెండు వర్గాలూ హాజరయ్యే శాంతి కమిటీ నిర్వహించి సమస్యను శాంతియుతంగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాన్ ముసలే, స్థానిక సంఘం సేవకులు ఇశ్రాయేలు, రాజుబాబు, ప్రభు కుమార్, మాదేపల్లి చిన్నా తదితరులు ఉన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 265 అర్జీలు



**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 8:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పూర్తిగా విచారించి అర్జీదారులకు వంద శాతం పరి ష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు చేరువగా సుపరి పాలన లక్ష్యంగా మండల డివిజన్ జిల్లా స్థాయిలలో ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక కార్యక్రమాలు అధికారులతో కలసి నిర్వహించాలన్నారు. ఈ కార్యక్ర మం లో మొత్తం 265 అర్జీలు వచ్చాయన్నారు. వీటిని నిర్దేశ గడుపులోగా త్వరితగతిన పరిష్కరి%శీ%చాలని జిల్లా కలెక్టర్ ఆయాశాఖల అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో వివిధ స్థాయిలలో పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్నా మని చెప్పారు. అత్యంత పారదర్శకంగా, జవాబు దారీతనంతో కార్యక్రమా లను నిర్వహిస్తున్నామ న్నారు. అర్జీదారుల పట్ల సంయమనం ఓర్పుతో వ్యవహరించి సావధానంగా సమస్యలను వినాలన్నారు ఫిర్యాదుల ఆడిటింగ్ నక్రమంగా పూర్తి చేయా లని, నమస్య పరిష్కార అధికారి (గ్రీవెన్స్ రెడ్రెస్సల్ అథారిటీ) స్వయం గా ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు. అర్జీ దారుల నుంచి వచ్చిన ప్రతి ఫీడ్ బ్యాక్ ను నిశితంగా పరిశీలించి సంబంధిత అధికారికి సూచనలు ఇవ్వాలన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి ప్రసంగిస్తూ అర్జీదారులతో సంబంధిత అధికారి మర్యాదగా ప్రవర్తించాలని, ఎండా ర్స్మెంట్ తప్పకుండా ఇవ్వాలని చెప్పారు. వ్య వహారశైలి, పరిష్కార విధానం సరిగ్గా లేవన్న అభిప్రాయం అర్జీదారుల నుంచి ఎట్టిపరిస్థితుల్లోనూ రాకూడదని అసమె స్పష్టం చేశారు. రీఓపెన్ చేసిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా దృష్టిసారించి, త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. వివిధ అంశాలకు సంబంధించిన అర్జీల పరిష్కారంలో సం తృప్త స్థాయిని పెంచా లన్నారు. విజన్ ఆంధ్రప్ర దేశ్కు సంబంధించి నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక యూనిట్ క్రియాశీలతకు సమిష్టిగా కృషిచేయాల న్నారు. స్వర్ణాంధ్ర విజన్తో పాటు కీలక ప్రగతి సూచి కలపై కూడా దృష్టి సారించా లని సూచించారు. అర్జీల న్నింటిని క్షుణంగా పరిశీ లించి గడువులోగా పరి ష్కరించాలని ఆమె ఆదే శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె మాధవి, డ్వామా పిడి ఎస్ మధుసూదన్, సమగ్ర శిక్ష ఏ పి సి జి మమ్మీ, డి ఎల్ డి వో రాజేశ్వరరావు, జిల్లా అధి కారులు, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



### డిమాండ్ల పరిష్కారం కోరుతూ

# సహకార ఉద్యోగుల ఆందోళన

**తాళ్ళరేవు (మనసులో మాట), డిసెంబరు 8:** సహకార ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జేఏసీ) ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. తాళ్ళరేవు డిసిసిబి బ్యాంకు వద్ద శనివారం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తూ విధులకు హాజరయ్యారు. అలాగే 8న రాష్ట్రవ్యాప్తంగా అన్ని డి.సి.సి.బి బ్రాంచీల ఎదుట సహకార సంఘాల ఉద్యోగులతో ధర్నా, 16న రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లా సహకార కార్యాలయాల వద్ద ధర్నా, వినతి పత్రాలు అందిస్తాం అన్నారు. 22న రాష్ట్రంలో ఉన్న అన్ని డి.సి.సి.బి ప్రధాన కార్యాలయాల వద్ద ధర్నా, వినతి పత్రం అందించడం. 29న రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాల ఉద్యోగులతో విజయవాడ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా, ఉన్నతాధికార్లకు వినతి పత్రం అందించడం, జనవరి5 నుండి 26 జిల్లాలు పూర్తి అయ్యే వరకు విజయవాడ ధర్నా చౌక్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుందని కార్యాచరణ ప్రకటించారు. ప్రధానంగా జి.ఓ నెం. 36 వెంటనే అమలు చేయాలి, 2019, 2024 వేతన సవరణ వెంటనే చేయాలి, గ్రాట్యుటీ యాక్టు ప్రకారం అమలు చేయాలి, డ్యూలో పెట్టిన జీతాలను రద్దు చేయాలి, ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 62 సంవత్సరాలకు పెంచాలి, 2019 తరువాత చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి, సంఘాలకు షేరు ధనంపై ఇవ్వవలసిన 6 శాతం డివిడెంట్, వడ్డీ చెల్లించాలి, సొసైటీ లాభ, నష్టాలతో సంబంధం లేకుండా జీతాలు ఇవ్వాలి తదితర డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. కోరంగి తాళ్ళరేవు, కోలంక, పల్లిపాలెం, మంజేరు, లచ్చిపాలెం పిఎసిఎస్ ల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

### కోరంగి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన

# కాకినాడ డి.ఎస్.పి దేవరాజ్ పాటిల్



**తాళ్లరేవు (మనసులో మాట), డిసెంబరు 8:** మండల పరిధిలోని కోరంగి పోలీస్ స్టేషన్లో కాకినాడ డీఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లో విభాగాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ మేరకు గత ఏడాదికాలంగా నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాకినాడ రూరల్ సీఐ చైతన్య కృష్ణ, కోరంగి ఎస్ఐ పి. సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

## రాజుపాలెంలో ఎస్సీల మహాజన సభ మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులకు ఘన స్వాగతం



**అనపర్తి (మనసులో మాట) డిసెంబరు 8:** పెదపూడి మండలం రాజుపాలెం లంక గ్రామంలో, సత్యా కళ్యాణమండపంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమితులైన సుందరంపల్లి వీరభద్రరావు, అభినందన సభ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు అధ్యక్షతన సభజరిగిన సభకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులకు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు.

# గోకవరంలో కాకినాడ వాసి మృతి



**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 8 :** గోకవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సోమవారం కాకినాడ వాసి మృతి చెందిన సంఘటన పై గోకవరం పోలీసులు కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించి పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాకినాడ జగన్నాథపురం కి చెందిన డొక్కాడ శివ శంకర్ (55) కొన్ని రోజులుగా గోకవరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఉంటున్నట్లు స్థానికులు తెలిపారు. సోమవారం ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్ గేట్ లోనికి బస్సులు వెళ్లే మార్గం వద్ద గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు అందిన సమాచారం మేరకు గోకవరం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చనిపోయిన వ్యక్తి కాకినాడ జగన్నాథపురం కి చెందిన డొక్కాడ శివ శంకర్ గుర్తించారు అన్నారు.



రామకార్యానికి

# 'కోటి' అడుగులు

### రాములోరి కళ్యాణానికి కోటి తలంబ్రాలు

**గోకవరం (మనసులో మాట), డిసెంబర్ 8:** రాములోరి కళ్యాణం కోసం కోటి, గోటి తలంబ్రాల మహా యజ్ఞానికి శ్రీకారం చుట్టారు. భద్రాచల, ఒంటిమిట్ట శ్రీరామనవమి కల్యాణ వేడుకల కోసం నిర్వహించే 'కోటి గోటి తలంబ్రాల' మహాయజ్ఞానికి గోకవరం మండలం అచ్యుతాపురంలో సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా భక్తులు వానర సేన వేషధారణలో రామనామ స్మరణ చేస్తూ స్వయంగా వరి కోత కోసి, కుప్ప వేశారు. అనంతరం ఆ వరి కుప్ప పై శ్రీరాముడు, సీత వేషధారణలో ఉన్న ప్రతిమలను ఉంచి భక్తిశ్రద్ధలతో హారతులు ఇచ్చారు. కోటి వడ్లను గోటితో ఒలిచి ఆ తలంబ్రాలను భద్రాచలం, ఒంటిమిట్ట, అయోధ్యలోని రాములోరి కళ్యాణాలకు పంపుతామని నిర్వాహకులు తెలిపారు.

### వాడపల్లి వెంకన్న అన్నదాన పథకానికి

# రూ.30వేలు విరాళం



**కొత్తపేట (మనసులో మాట) నవంబర్ 8..** కోనసీమ తిరుమల గా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ అన్నదాన పథకానికి, ఆచంట మండలం కరుగోరుమిల్లి గ్రామానికి చెందిన కంఠంశెట్టి సత్య కృష్ణ, జోషిత నాగ వెంకట, కుటుంబ సభ్యులు కుటుంబ సభ్యులు రూ. 30వేలు 116 విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు కు అందజేశారు. దాతలకు ఆలయ ఇంచార్జ్ శ్రీనివాస్ స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి చిత్రపటం అందజేశారు. అనంతరం సహాయ కమిషనర్ మాట్లాడుతూ రూ నాలుగు లక్షల 60, వేలు ఆలయ ని కి సోమవారం ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

# నేటి నుండి జగన్మోహిని కేశవ స్వామి, వేణుగోపాలస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు



**కొత్తపేట (మనసులో మాట) నవంబర్ 8..** జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం నుండి మూడు రోజులపాటు పవిత్రోత్సవాలు జరుగునని ఆలయ ఈఓ,భాగవతల వెంకట రమణమూర్తి తెలిపారు. భక్తులకు గర్భ లయ ప్రవేశం ఉన్న ఆలయమని ఐదు బుధవారంలు ఐదు దర్శనములతో భక్తులకు కోరిన కోరికలు తీరుతాయని నమ్మకమని తెలిపారు.

# పదో తరగతి పరీక్ష ఫీజు గడువు పెంపు

**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 8:** పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపునకు పాఠశాల విద్యాశాఖ గడువు పొడిగించినట్టు జిల్లా విద్యా శాఖాధికారి సలీం బాషా తెలిపారు. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఆలస్య రుసుంతో ఈనెల 15వ తేదీ వరకు అవకాశం ఇవ్వగా, తాజాగా ఈనెల 18 వరకు పెంచారు. ఆలస్య రుసుం లేకుండా ఈనెల 9వ తేదీ వరకు, రూ.50 ఆలస్య రుసుంతో 12వ తేదీ, రూ.200 ఫైన్‌తో ఈనెల 15, రూ.500 ఆలస్య రుసుంతో 18వ తేదీ వరకు అవకాశం డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీం బాషా వెల్లడించారు.

# స్టార్టప్ ఐడియాలకు వేదిక రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

### రాజమహేంద్రవరం "స్పార్క్" ప్రోగ్రామ్ పోస్టర్ ఆవిష్కరణ - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 8:** బొమ్మూరులోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకు "స్పార్క్" పేరిట స్టార్టప్ ఐడియాలు ఉన్న ఔత్సాహిక వ్యాపారవేత్తల కోసం మూడు రోజుల ప్రోగ్రామ్ నిర్వహించబనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ ప్రోగ్రామ్‌ను ప్రారంభ దశ ఫౌండర్లు, ఇన్నోవేటర్లు, విద్యార్థులు, స్టార్టప్‌లపై ఆసక్తి ఉన్నవారిని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ మూడు రోజుల ప్రోగ్రామ్‌లో మొదటి రోజు బొమ్మూరు లోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో, రెండవ రోజు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, రాజమహేంద్రవరం లో, మూడవ రోజు ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ లో నిర్వహించబడుతుందని ఆర్టీఐహెచ్ డైరెక్టర్ జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తెలిపారు. వినూత్న ఆలోచనతో ఉన్న అంకుర సంస్థల ఉనికి – సామర్థ్యం గల బిజినెస్ కాన్సెప్ట్‌గా అభివృద్ధి చేసుకోవడానికి ఈ ప్రోగ్రామ్ చక్కటి అవకాశమని, పాల్గొనేవారికి హబ్ ద్వారా మద్దతు అందించడం జరుగుతుందని ఆర్టీఐహెచ్ హబ్ నోడల్ ఆఫీసర్ టీవీ సూర్యప్రకాశ్ తెలిపారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా యువతలో వ్యాపార నైపుణ్యాలు వృద్ధి చెందుతాయన్నారు. ఈ ప్రోగ్రామ్‌కు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ రాజమహేంద్రవరం డైరెక్టర్, జేసీ వై మేఘ స్వరూప్ , నోడల్ ఆఫీసర్ సూర్య ప్రకాష్ తో పాటు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు, శారీరక దారుఢ్యం

### విద్యార్థులకు రూ.66 వేల క్రీడా పరికరాలు అందజేసిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం (మనసులోమాట) డిసెంబర్ 8..** క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం తో పాటు , ఉజ్వల భవిష్యత్తు పొందవచ్చని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు ఉన్నత పాఠశాల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసనశెట్టి సుభాష్ చేతుల మీదుగా రూ. 66 వేల విలువైన క్రీడా పరికరాలు అందజేశారు. కాకినాడ రోటరీ క్లబ్ చైర్మన్ తడాల వీర వెంకట సత్యనారాయణ (బుజ్జి), మహేష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన ఈ క్రీడా పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. కూటమి ప్రభుత్వం చదువుతోపాటు , క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తడాల బుజ్జి, ఎంఈఓ వీరెడ్డి , రోటరీ క్లబ్ సభ్యులు బ్లూ స్టార్ రాజా, ముమ్మిడి సత్యనారాయణ, అంకూరి సురానా, డాక్టర్ రేణుక, ఉడుముడి సర్పంచ్ కోటిపల్లి సుబ్బారావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, శివాలయం టెంపుల్ చైర్మన్ గణేష్ శర్మ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, టేకుమూడి సత్యనారాయణ , అన్నయ్య పేట గ్రామ టిడిపి అధ్యక్షుడు మంగా కోటేశ్వరరావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేరళ తరహా టూరిజంల కోనసీమ అభివృద్ధి చెందాలి

### పర్యాటక కేంద్రాలు, ఆధ్యాత్మిక కేద్రాల అభివృద్ధి - నభూతో నభవిష్యతి అన్నట్లుగా సంక్రాంతి సంబరాలు

### డ్రాగన్ పడవ పోటీల బ్రోచర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట (మనసులో మాట )నవంబర్ 8..** కేరళ తరహాలో కోనసీమ కూడా టూరిజం పరంగా అభివృద్ధి చెందాలని, అందుకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. లొల్ల లాకుల వద్ద సోమవారం సంక్రాంతికి నిర్వహించనున్న డ్రాగన్ పడవల పోటీలు, ఈత పోటీలకు సంబంధించిన బ్రోచర్,పోస్టర్, లోగోల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఆర్డీవో పి శ్రీకర్, కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్,వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు,ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లొల్ల లాకుల వద్ద ఆత్రేయపురం తాడిపూడి వంతెన వద్ద గత సంవత్సరం కంటే మిన్నగా డ్రాగన్ పడవల పోటీలు,ఈత పోటీలు, రంగవల్లుల పోటీలు, గాలిపటాల పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ డ్రాగన్ పడవల పోటీలు నభూతో న భవిష్యత్తు అన్నట్లుగా జరగనున్నాయని తెలిపారు. ఇందుకోసం కంపెనీని సైతం రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరం జరిగిన డ్రాగన్ పడవల పోటీలు,ఈత పోటీలు అందరినీ ఆకర్షించాయని, పర్యాటకులను ఆకట్టుకున్నాయన్నారు. వాటిని మించేలా ఈ ఏడాది జాతీయస్థాయిలో డ్రాగన్ పడవల పోటీలు జరపాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. సంక్రాంతి పండుగ ముందే వచ్చిందా అన్న రీతిలో, ఈ ప్రాంతం అంతా టూరిజం పరంగా అభివృద్ధి చెందే విధంగా వాడపల్లి వెంకన్న కొలువుదీరిన ఈ ప్రాంతంలో సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పేరిట పెద్ద ఎత్తున నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు అందించడానికి ఆలోచన చేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్ కూడా ప్రత్యేకంగా శ్రద్ధ పెడుతున్నారన్నారు. ప్రభుత్వం, స్పాన్సర్స్ సహకారంతో స్థానికంగా ప్రసిద్ధి పొందిన ఆత్రేయపురం పూతరేకులు, మామిడి తాండ్ర, బొబ్బట్లు కండ్రిగ కోవా, నార్కెడ్ మిల్లి పచ్చళ్ళు మొదలైన వాటితో ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు జరుగుతుందన్నారు. వాటన్నిటికీ విస్తృతమైన మార్కెటింగ్ లభించడానికి దోహదం చేస్తుందన్నారు. ఈ ప్రాంతం టూరిజం పరంగా కేరళ తరహాలో అభివృద్ధి చెందడానికి ఈ డ్రాగన్ పడవల పోటీలు దోహదం చేస్తాయని తెలియజేశారు. అనంతరం బ్రోచర్, లోగోలను ఆవిష్కరించి, పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్,బి,డి,ఈ, రాజేంద్రప్రసాద్, ఆర్టీసీ డిపో మేనేజర్ వై వి వి ఆన్ కుమార్,హెడ్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగుమళ్ళ శ్రీనివాస్,కెనాల్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె వెంకటేశ్వరరావు,సిఐ విద్యాసాగర్, ఆత్రేయపురం ఎమ్మార్వో టీఆర్ రాజేశ్వరరావు, ఎస్సై రాము, ఎఫ్డిఓ డేవిడ్ రాజు,ముళ్ళపూడి భాస్కరరావు, మాజీ ఎంపీపీ పిఎస్ రాజు, కాయల జగన్నాథం, కుసంపూడి రామకృష్ణంరాజు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనపర్తి నియోజకవర్గంలో చెరువులపై ఇంతకు ముందు ఎన్నడూ లేనంత స్థాయిలో మట్టి దోపిడీ

### బిక్కవోలు మండలం రంగాపురం గ్రామం - కూడుమూళ్ల చెరువులో భారీ యంత్రాలతో అక్రమంగా మట్టి తవ్వకాలు

### చోద్యం చూస్తున్న అధికారులు - ఫిర్యాదులు చేసిన చర్యలు శూన్యం



**అనపర్తి( మనసులో మాట) డిసెంబర్ 8:** అక్రమ తవ్వకాలను ప్రత్యక్షంగా అడ్డుకుని నిలదీసిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఇదేవిధంగా గతంలో కూడా నల్లమిల్లి జగన్నాధ సాగర చెరువు, బిక్కవోలు లింగాల చెరువులో మట్టి దోపిడీ 3,000 క్యూబిక్ మీటర్లకే అనుమతి 30,000 క్యూబిక్ మీటర్ల వరకు దోచుకున్న మట్టి మాఫియా నడుస్తుందని, ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల మధ్యే తరలింపుకు నిబంధన – కానీ 24 గంటలు నిరంతర దోపిడి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి – లేనిపక్షంలో ఇక్కడి నుంచి కదిలేది లేదని అధికారులకి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి హుకుం జారీ చేశారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీలను సీజ్ చెయ్యాలని బిక్కవోలు ఎస్సైకి లిఖితపూర్వక ఫిర్యాదుచేసారు. అనపర్తి నియోజకవర్గంలో, అక్రమ సంపద మత్తులో మునిగిపోయిన బీజేపీ శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, చెరువులను వ్యక్తిగత ఏటీఎంల మార్చుకున్నారని, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. బిక్కవోలు మండలం రంగాపురం గ్రామంలోని కూడుమూళ్ల చెరువులో భారీ యంత్రాలను దింపి అడ్డదారిన మట్టిని తవ్వి, కోట్ల రూపాయలు దోచుకుంటున్నారనే సమాచారంతో మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి స్వయంగా చెరువు వద్దకి చేరుకుని, మట్టిని తరలిస్తున్న, భారీ వాహనాలను అడ్డుకుని నిలదీశారు. మేము ఆరోపణలు చేయడం కాదు, ఆధారాలతో నిరూపిస్తున్నాం డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ అక్రమ మట్టి తవ్వకాలు ఒక్క రోజు ఘటన కాదని, వరుసగా జరుగుతున్న మట్టి దోపిడీలో అధికారులు నిశ్శబ్దంగా, నిర్లక్ష్యంగా చూస్తున్నారని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు చెరువు మట్టి తోలుకొని వ్యవసాయ భూములను అభివృద్ధి చేసుకునేందుకు మాత్రమే అనుమతి ఉంది. అది కూడా క్యూబిక్ మీటర్ కు రూపాయి వంతున చెల్లించి చెరువు మట్టిని తరలించుకోవచ్చు. కానీ దానికి విరుద్ధంగా స్థానిక శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తన సంపద సృష్టిలో భాగంగా, చెరువు మట్టిని దర్జాగా ప్రైవేట్ లేఔట్ లకు తరలిస్తున్నారు. పొలాలకు కాకుండా ఇతర ప్రయోజనాలకు చెరువులు, వాగులు, కుంటల్లోని మట్టిని తరలించాలంటే క్యూబిక్ మీటర్ కు రూ.190 చొప్పున చెల్లించాలనే నిబంధన ఉంది. అయితే రైతుల పొలాలకు తరలించేలా అనుమతులు పొంది యథేచ్ఛగా, తన సంపద సృష్టి కోసం రామకృష్ణారెడ్డి, ఈ మట్టిని ప్రైవేట్ లేఔట్ లకు, వాణిజ్య అ వ స ర ా ల కు తరలిస్తున్నారు. భారీ వాహనాలతో మట్టిని తరలిస్తుండంతో, చెరువుల్లో భారీ గుంతలు ఏర్పడుతున్నాయి, గ్రామ ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. వేలకు పైగా లారీలతో మట్టి తరలింపులు జరుగుతున్నాయని, చెరువులను కాపాడే యుద్ధం ఇక్కడితో ఆగదని, ఇలాంటి అక్రమాలపై పడే ప్రతి నీడను బయటపెట్టే వరకుతన పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.





# నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకి ఆదేశం


**పిఠాపురం,( మనసులో మాట) డిసెంబరు 8:** పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ, ఎండపల్లి గ్రామాలలో రబీ సీజన్ కు సంబంధించి ఆకుమడులు సిద్ధం చేసుకుంటున్నా రైతులను గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్టు చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి నీటి లభ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. డెల్టా పరిధిలో వంతులు వారీగా నీటిని సక్రమంగా వినియోగించుకోవడంపై రైతులకు పలు సూచనలు అందించారు. మాధవపురం, కొత్తపల్లి, కొమరగిరి గ్రామాలకి చెందిన పలువురు రైతులు తమ ప్రాంతాలలో నీటి సరఫరాను పెంచాల్సిందిగా చైర్మన్ ను కోరారు. రైతులు విజ్ఞత పై స్పందించిన సునీల్ కుమార్ సంబంధిత నీటి సంఘం అధ్యక్షులతో తక్షణమే చర్చించారు. రబీ పంటకి ఎటువంటి నీటి ఎద్దడి తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఇరిగేషన్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చిత్రడా న నీటి సంఘం అధ్యక్షుడు బసవ సత్తిబాబు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, చిత్రాడ జనసేన నాయకులు దేశీనీడి సతీష్,ఎండపల్లి నీటి సంఘం సభ్యుడు, జనసేన నాయకుడు గుండ్రజగ్గారావు నాయకులు మాత్స శ్రీనివాసరావు, గుండ్ర కిషోర్, గుండ్ర బాబ్జి, రైతు లు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 43 అర్జీలు




**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 8 :** పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ పాడా కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమం యధావిధిగా జరిగింది. ప్రజా సమస్యల వేదిక కార్యక్రమంలో భాగంగా పాడా ఇంచార్జ్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు పాల్గొని ప్రజల నుండి అర్జీలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 43 అర్జీలు అందాయన్నారు. వాటిని సంబంధిత శాఖ అధికారులకు పరిష్కారం నిమిత్తం ఆదేశించినట్లు తెలిపారు. అర్జీదారులు కొత్తగా అర్జీలను నమోదు చేసుకునేందుకు, వాటి యొక్క స్థితి సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు డబల్ వన్ డబల్ జీరో (1100) కు నేరుగా కాల్ చేయవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ మూడు మండలాల ఎంపీడీవోలు,తహసీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి జనసేన పార్టీలోకి భారీ చేరికలు



**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 8:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లాలో పీ గన్నవరం నియోజవర్గంలో మామిడికుదురు, అంబాజీపేట మండలాల నుండి వైఎస్ఆర్సిపికి చెందిన నాయకులు కార్యకర్తలు భారీగా జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం పీ గన్నవరం జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సమక్షంలో వైఎస్ఆర్సిపి కి చెందిన నాయకులు కార్యకర్తలకు జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు ప్రముఖ మేధావులు స్ఫూర్తితో జనసేన పార్టీ ఆవిర్భవించిందని ఆ పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలు ప్రజలు పట్ల ఆయన నిబద్ధతతో చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఈరోజు ఇంత భారీ ఎత్తున జనసేన పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి ముందుకు వచ్చారని ఎమ్మెల్యే కొనియాడారు. వచ్చే 2029 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని దాదాపుగా వైఎస్ఆర్సిపి మూతపడే అవకాశం ఉందన్నారు. కులాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉండే పార్టీ జనసేన పార్టీయని, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎటువంటి అభివృద్ధికి నోచుకోని గిరిజన తండా ప్రాంతాల్లో కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించి రహదారులు నిర్మించారని గిరిజన తండా ప్రజలకు జీవనోపాధి కల్పించే విధంగా అధికారులతో సమాలోచన చేసి ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### సెలవు రోజుల్లో కూడా పదో తరగతి విద్యార్థులకు

# మధ్యాహ్న భోజన పథకం అమలు

**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 8:** సెలవు రోజుల్లో సైతం పదో తరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలకు పాఠశాల విద్య ఎండీ ఎం విభాగం రాష్ట్ర ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్టు జిల్లా డీ ఈ ఓ షేక్ సలీం బాషా తెలిపారు. 2026 మార్చి లో జరిగే టెన్త్ పరీక్షలకు హాజరు కానున్న ప్రభుత్వ పాఠశాల ల విద్యార్థులకు సెలవు రోజుల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయనున్నట్టు తెలిపారు. జిల్లా లో 240 ప్రభుత్వ పాఠశాలల్లో 12,716 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వర్తిస్తుందన్నారు. ఈ నెల 10 వ తేది నుండి రెండో శనివారం, ఆదివారం సహా సాధారణ సెలవు రోజుల్లోనూ అమలు చేయనున్నట్టు తెలిపారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## అల్లూరి జిల్లా ఏజెన్సీ ఆణిముత్యం

- కరాటే పోటీల్లో బ్లాక్ బెల్ట్ ప్రథమ స్థానంలో సాయి అనన్య
- సినీ హీరో సుమన్ చేతిలో మీదుగా బహుమతి ప్రధానం



**ఎటపాక( మనసులో మాట), డిసెంబరు 8:** మండల పరిధిలోని తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. తెలంగాణ పరిధిలోని ఖమ్మం జిల్లా కేంద్రంలో సుమన్ చోట కాన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థులు సాయి అనన్య బ్లాక్ బెల్ట్, రోహిత్ సిల్వర్ బెల్ట్, దీప్తి బ్రౌన్ బెల్టులు కైవసం చేసుకున్నట్టు తెలిపారు. ఎటపాక మండలానికి చెందిన ఏజెన్సీ ఆణిముత్యం ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందిన పు నుగుపాటి సాయి అనన్య శ్రీ ఆదిత్య స్కూల్లో విద్యార్థి అవ అవడడం చాలా గర్వంగా ఉందనిచాలా గర్వంగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ అన్నారు. ఈ బహుమతిని సినీ హీరో సుమన్ చేతులు మీదుగా బహుమతులు అందుకున్నట్టు చెప్పారు. అల్లూరి జిల్లా నుంచి బ్లాక్ బెల్ట్ సాధించిన మొదటి విద్యార్థిగా సాయి అనన్య నిలిచిందని కోచ్ ముత్తు తేజ తెలిపారు. విద్యార్థుల ప్రతిభకు తల్లిదండ్రులు, మండలంలో పలువురు ప్రశంసల వర్షం కురిపించారు. పాఠశాలలో విద్యార్థులకు స్వీయ రక్షణ కోసం గత పదేళ్లపైగా శిక్షణ ఇస్తున్నామని వెంకట్ తెలిపారు. ఇటీవల సొసైటీలో మహిళలు, బాలికలు, విద్యార్థినుల పై దాడులు పెరిగాయన్నారు. ఇందుకోసం ప్రత్యేక చర్యలు తీసుకొని కరాటే శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.

## మద్యం కేసులో దొరికిన జోగి రమేష్ కు బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు

### టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం ధ్వజం ?

**కొత్తపేట. మనసులో మాట నవంబర్ 8..** మాజీ మంత్రి, వైసిపి నాయకుడు జోగి రమేశ్ మద్యం అవినీతి కేసులో అడ్డంగా దొరికిపోయి రిమాండ్‌కు వెళ్లిన నేపథ్యంలో, ఆయనను సమర్థిస్తున్న వైసీపీ నాయకులకు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం సవాలు విసిరారు.

జోగి రమేశ్ చేసిన తప్పును కులానికి ఆపాదించి మాట్లాడటం సిగ్గు చేటని ఆయన మండిపడ్డారు.? మీడియాతో మాట్లాడుతూ, జోగి రమేశ్ మద్యం అవినీతి కుంభకోణంలో అడ్డంగా దొరికిపోయి రిమాండ్‌కు వెళ్లిన సంగతి రాష్ట్రంలో అందరికీ తెలుసు. ఇప్పుడు ఆ విషయాన్ని కొంతమంది వైసీపీ నాయకులు కులాన్ని అడ్డుపెట్టుకుని మాట్లాడుతున్నారు. తప్పు చేసి ఆధారాలతో దొరికిపోయిన వ్యక్తి జోగి రమేశ్. కేవలం బీసీ కులంలో పుట్టినంత మాత్రాన వారిని రిమాండ్‌కు పంపించి శిక్షించడం సమంజసం కాదు అనడం కులానికి ఏమాత్రం సంబంధం లేదు.

బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు జోగి రమేష్ కు లేదు, బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని రెడ్డి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. జోగి రమేశ్ జగన్‌మోహన్ రెడ్డి క్యాబినెట్‌లో ఉండగా బీసీల మీద అనేక అత్యాచారాలు, అఘాయిత్యాలు జరిగినా ఏనాడైనా బీసీల గురించి ఆలోచించాడా స్పందించాడా?" అని నిలదీశారు. సిగ్గు లేకుండా మద్యం కుంభకోణంలో అడ్డంగా దొరికిపోయి జైలుకు వెళితే, వైసీపీ నాయకులు బీసీల గురించి మాట్లాడుతున్నారు. బీసీలతో పోలుస్తున్నారు. జోగి రమేశ్ బీసీలకు చేసింది ఏమిటి? వైసీపీ నాయకులు సూటిగా చెప్పాలి,అని సవాల్ విసిరారు.

**డిబేట్‌కు రండి, మేము సిద్ధం:**


టీడీపీ అధికారంలోకి వచ్చాక బీసీలకు ఏం న్యాయం చేస్తుందో చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. "మేము తెలుగుదేశం పార్టీలో ఉండి బీసీలకు జరుగుతున్న అన్యాయాలను ఏ విధంగా వ్యతిరేకించాం, అధికారంలోకి వచ్చాక ఆ బీసీలకు ఏం న్యాయం చేస్తున్నాం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాం. డిబేట్‌కి ఎవరైనా వస్తే రండి, మేము సిద్ధంగా ఉన్నాం,అని ఆయన వైసీపీ నాయకత్వానికి సవాలు విసిరారు.

# కొబ్బరి ధర పతనం...

## ఆందోళన లో రైతులు

### గతంలో వెయ్యి కాయలు రూ.25 వేలు - నేడు రూ.10వేలకు పడిపోయిన ధర

### - ధర పెరుగుతుందని నిల్వ ఉంచిన వ్యాపారులు



**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 8:** ఎపుడూ లేని విధంగా ఈసారి కొబ్బరి ధర బంగారం రేటు వలే రోజు రోజుకు పెరిగిపోయింది.

దీంతో కొబ్బరి రైతులకు కాసుల వర్షం కురిపించింది. ఒక్కసారిగా కొబ్బరికాయ రేటు వెయ్యి కాయలు 25 వేల రూపాయలు పైగానే ధర పలకడంతో అటు రైతులు ఒక్కసారిగా తమ ఆనందం వ్యక్తం చేశారు. ధర పెరగడంతో వ్యాపారుల్లో కూడా తమ వ్యాపారం బాగా బాగుందని వారు కూడా సంతోషపడ్డారు. ఈ ధర సుమారు 4 నెలలు ఉన్నది. అయితే ఇటీవల మరలా ఒకేసారి కొబ్బరి ధర దిగి వచ్చింది. ప్రస్తుతం వెయ్యి కాయల ధర పది వేల రూపాయలు మాత్రమే ఉండటంతో రైతుల్లో మరలా అసహనం నెలకొంది. ఇప్పటి వరకు కొబ్బరి ధర పెరగడంతో వ్యాపారులు కూడా తమకు తగ్గ స్థాయిలో కొబ్బరి కాయలను లక్షల్లో నిల్వ పెట్టారు. అయితే ఒకే సారి ధర పతనం కావడంతో వ్యాపారస్తుల్లో ఆందోళన నెలకొంది. ఒకే సారి కొబ్బరి ధర ఇలా పతనం కావడం ఎపుడూ లేదని కొంత మంది వ్యాపారులు, రైతులు అం టున్నారు. అయితే ప్రస్తుతం ఎటువంటి పండుగలు కూడా లేకపోవడంతో కొబ్బరి ధర పడిపోవడానికి కారణమని, అలాగే కర్ణాటక, తమిళనాడు వంటి రాష్ట్రాల నుంచి కొబ్బరి ఎగుమతి ఎక్కువ ఉన్న కారణంగా ధర పతనమైందని మరికొంత మంది చెబుతున్నారు. ఏదేమైనప్పటికి కొబ్బరి ధర విషయంలో నాలుగు నెలల ఆనందం ఒక్కసారిగా ఆవిరైంది. ధర పెరిగితేనే నష్టాల నుంచి గట్టెక్కుతామని వ్యాపారులు అంటున్నారు. కొబ్బరి ధర మరింత తగ్గుతుందా.. పెరుగుతుందా అన్నది వేచి చూడాల్సిందే.

# భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ



**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 8:** విద్యార్థి ఉద్యమాల రథసారధి భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు సోమవారం స్థానిక పిఠాపురం ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈనెల డిసెంబర్ 12, 13, 14 తేదీలలో తిరుపతిలో నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభల్లో విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దు,శ్రీకాంత్ లు కోరారు. ఈ సందర్భంగా సిద్దు,శ్రీకాంత్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక విద్యా సమస్యలు ఉన్నాయని ఈ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం వల్ల చాలామంది విద్యార్థులు నష్టపోయారని అన్నారు. అలాగే జీవో నెంబర్ 77 రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వెయ్యాలని, మెడికల్ విద్యార్థులకు గవర్నమెంట్ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపాలని, హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మెస్ అండ్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలన్నారు. నిరుద్యోగ యువతలకు ఉద్యోగాలు కల్పించాలని ఇంకా మరెన్నో సమస్యలు మీద రేపు జరగబోయే రాష్ట్ర మహాసభల్లో జిల్లాల వారీగా చర్చలు జరిపి విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అలాగే విద్యా సమస్యలపైన ఒక నివేదిక తీసుకువచ్చి ఈ కేంద్ర ప్రభుత్వంపై అలాగే రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విద్యా సమస్యల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ ఎప్పుడు పోరాడుతుందన్నారు. ఈ రాష్ట్ర మహాసభలను విద్యార్థులందరూ ఐక్యంగా కలిసి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు వడ్డీ కాసులు ,పిఠాపురం మండల నాయకులు జాన్, రాము, సాయి లక్ష్మి, సిరి, తదితర విద్యార్థులు పాల్గొన్నారు

### ఏసుక్రీస్తు ప్రపంచానికి అందించిన

# ప్రేమ దయా కరుణావంటి

### శాంతి సందేశాలు ప్రతీ ఒక్కరూ అంది పుచ్చుకోవాలి - ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ..



**ఏలేశ్వరం (మనసులో మాట) డిసెంబర్ 8..** ఏలేశ్వరం మండలం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల ఐక్య క్రిస్మస్ వేడుక కి ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రపంచానికి అందించిన ప్రేమ, దయ, కరుణ వంటి శాంతి సందేశాలు ప్రతీ ఒక్కరూ అందిపుచ్చు కోవాలి. యేసు క్రీస్తు బోధనలను ఆచరిస్తూ సమాజంలో శాంతి సౌభ్రావతత్వం ఐక్యమత్యం ప్రజలల్లో చిగురించాలని ఆమె ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. తన భర్త రాజా జీసస్ భక్తుడిగా సమాజానికి ఎంతో సేవ చేసిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేసారు. ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలందరికీ జీసస్ ఆశీర్వాదాలు కలగాలని అనుదిన ప్రార్ధన లో దైవజనులు అందరూ తమ ప్రార్ధనలో పెట్టమని ఆమె అభ్యర్థించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం లోని క్రైస్తవ సోదరులకు ఎల్లప్పుడూ తాను తన వెనుక ఉన్నా నాయకులు ఎప్పుడు అండగా ఉంటామనే హామీఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ భరోసా ఇచ్చారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి, క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కూటమి నిర్ణయానికి వ్యతిరేకంగా

# 50 వేల మంది మద్దతు

- ప్రజలలో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది - వంగా గీత విశ్వనాథ్
- పేదోడి ఆరోగ్యాన్ని ప్రైవేటుపరం చేస్తే చూస్తూ ఊరుకోం అంటూ కూటమి ప్రభుత్వంపై మండిపడ్డ వంగా గీత



**పిఠాపురం,(మనసులో మాట) డిసెంబరు8:** వైద్య కళాశాల ప్రైవేటీకరణ పై వైసీపీ చేస్తున్న పోరు తుది దశకు చేరుకుందని వంగా గీత విశ్వనాథ్ తెలిపారు. సోమవారం పిఠాపురం పట్టణంలో గల వైసీపీ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేసే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. వైసీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వైసీపీ శ్రేణులు నిర్వహించారన్నారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా పిఠాపురంలో పెద్ద ఎత్తున ప్రజల నుండి మద్దతు లభించిందన్నారు. 50వేల మంది ప్రజలు వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయొద్దంటూ సంతకాలు స్వచ్ఛందంగా చేశారన్నారు. ప్రజలు అందించిన మద్దతు పత్రాలను పదో తేదీ బుధవారం నాడు పిఠాపురం వైసీపీ కార్యాలయం నుండి జిల్లా వైసీపీ కార్యాలయాలకు తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు. పదో తేదీన వైసీపీ శ్రేణులంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిఠాపురం పట్టణ అధ్యక్షుడు రావుల మాధవరావు,

గొల్లప్రోలు జడ్పిటిసి ఉలవకాయల లోవరాజు, నాయకులు కొత్తం దత్తుడు, కౌన్సిలర్ బొజ్జ పెద్దకాపు. మొగిలి అయ్యారావు, పిఠాపురం మండల అధ్యక్షుడు అడపా రఘు, మొహినుద్దీన్ పట్టణ మహిళా అధ్యక్షురాలు సోమరౌతు లలిత, కౌన్సిలర్ లంక వెంకటలక్ష్మి,వి ఎస్ రెడ్డి వర్ధినిటి శ్రీను. బోనసుల శివ శ్యామలరావు, పెద్దింటి మసిన్ రెడ్డి,వజ్రపు బాబి, ఆనాల సుదర్శన్, దాసం వెంకటేష్,గ్రంధి గణేష్, వజ్రపు బాబి, జోవహార్ అలీ, పితాని కాశి తదితరులు పాల్గొన్నారు



## చిన్నారులు అప్రమత్తంగా ఉండాలి

**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 8:** బాలికలు ఎంతో అప్రమత్తం గా ఉండాలని జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు మరియు రమాబాయ్ అంబేద్కర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ పుణ్యవంతుల రజని బాలికల అవగాహన సదస్సు లో సోమవారం పాల్గొని మాట్లాడేరు. ముమ్మిడివరం మండలం అనాతవరం ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఎలా ఉండాలో అవగాహన కల్పించారు. పాఠశాలలోనూ బయట జరుగుతున్న ప్రతి విషయాన్ని తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల పట్ల ముఖ్యంగా ఆడపిల్లలపట్ల తీసుకుంటున్న జాగ్రత్తల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులపై దాడులకు పాల్పడుతున్న వారిలో ఎక్కువ శాతం పరిచయస్తులు, బంధువులే ఉండటం అత్యంత భయంకరమైన అంశమన్నారు. పిల్లల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని తమ వాంఛ తీర్చుకునే వారు ఎక్కువై పోయారన్నారు. విద్యార్థినీలకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని వారికి గుడ్ టచ్, బాడ్ టచ్ లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో అనాతవరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, సంఘ సభ్యులు జంగా తనూజ. కోరుకొండ రవి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం





**పిఠాపురం,(మనసులో మాట) డిసెంబరు 8:** ఉప్పాడ మత్స్యకారులకు జీవనోపాధి అభివృద్ధి చెందడానికి మత్స్యకార జీవన ఉపాధి శిక్షణ యాత్ర ఎంతో ఉపయోగపడుతుందని డిసిసిబి చైర్మన్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు) తెలిపారు. సోమవారం పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ ప్రాంత మత్స్యకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలతో కేరళ మండపం పుదుచ్చేరి కొచ్చిన్ ప్రాంతాల్లో ఉన్న సముద్ర నాచముక్కలు, సముద్ర క్రేజ్ కల్చర్, కృత్రిమ రిఫ్యులపై అవగాహన కార్యక్రమం తీసుకెళ్లడానికి ఉదయం 6 గంటలకు 2 బస్సులను జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు,మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబులు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామిబాబు మాట్లాడుతూ సముద్రపుసంపద మీద ఆధారపడే మత్స్యకారులందరికీ రాబోయే రోజుల్లో వారి మత్స్య సంపద, జీవనోపాధి పెంపొందించడానికి కేరళ, మండపం లో ఉన్న అత్యాధునిక సదుపాయాలను వీక్షించి వారి ఆ పద్ధతిని ఇక్కడ ప్రవేశపెట్టినట్లయితే జీవన ఉపాధికి మెరుగుపడుతుందని తద్వారా కుటుంబాలందరూ సంతోషంగా జీవిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం మాజీ శాసనసభ్యులు ఫైమన్ కమిటీ సభ్యులు పెండెం దొరబాబు,ఒదురి కిషోర్, మత్స్యశాఖ అధికారులు, జనసేన నాయకులు ఉప్పాడ సర్పంచ్ ఉమ్మిడి జాన్,నక్క మణికంఠబాబు, గంట విజయకుమార్,పల్లెటి బాపన్నదొర,మత్స్యకారులు తదితరులు పాల్గున్నారు.

## మహిళా కళాశాల లో రక్త పింజరిపాము



**ముమ్మిడివరం(మనసులో మాట)డిసెంబరు 8:** ముమ్మిడివరం రఘుపతి వెంకటరత్నం మహిళా డిగ్రీ కళాశాల స్టోర్ రూమ్ లో రక్త పింజర పాము సోమవారం కనిపించడంతో కాలేజీ యాజమాన్యం భయాందోళనకు గురయ్యారు భీమనపల్లి గ్రామానికి చెందిన స్నేక్ క్యాచర్ గణేష్ వర్మకు ఫోన్ చేయడంతో వర్మ వచ్చి చాకచక్యంగా ఈ రక్తపింజర పామును డబ్బాలో బంధించి సురక్షితమైన ప్రాంతానికి తీసుకొని వెళ్లారు. చలి కాలంలో ఎక్కువ గా పాములు వెచ్చదనం కోసం బయటకు వస్తాయని అలా కనిపించిన పాములను చంపకుండా తనకు సమాచారం ఇస్తే వెంటనే వచ్చి పామును అటవీ ప్రాంతం లో వదిలిపెడతానని వర్మ తెలిపారు

## ఆదర్శప్రాయుడు అప్పారావు మాస్టారు



**జగ్గంపేట(మనసులోమాట) డిసెంబరు 8..** పాఠశాల విద్యాభివృద్ధిలోనూ, సత్యసాయి సేవా సంస్థలలోనూ విశిష్టమైన సేవలు అందించిన అప్పారావు మాస్టారు నేటి యువతరానికి ఆదర్శప్రాయుడని సత్యసాయిసేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ గోవిందరాజులు అన్నారు. సోమవారం జగ్గంపేట టీచర్స్ కాలనీలో శ్రీ సత్యసాయి బాలవికాస్ గురువు, విశ్రాంత ఉపాధ్యాయుడు మండపాక అప్పారావు మాస్టారు సంస్మరణ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. అంకితభావంతోను, చిత్తశుద్ధితో రామవరం, జొన్నాడ, బూరుగుపూడి గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది, బాలవికాస్ గురువుగా నైతిక విలువలు నేర్పిన అప్పారావు మాస్టారు సేవలు ఎప్పుడూ మరువలేమని, నేటి సమాజానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు బులుసు వెంకటేశ్వర్లు, తుని సబ్ జోన్ కన్వీనర్ తుమ్మలపల్లి జోగేంద్రనాధ్, కాకినాడ జిల్లా మహిళా సేవాదళ్ సమన్వయకర్త తుమ్మలపల్లి చిట్టి కామేశ్వరి(కుమారి), రామవరం సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గట్టిమ్ సుబ్బారావు, సబ్ జోన్ కన్వీనర్ కే.జయబాబు, రాజమహేంద్రవరం సబ్ జోన్ కన్వీనర్ కూసు సుబ్రహ్మణ్యం, బాల్యమిత్రుడు కే. సన్యాసిరావు, సుబ్బారావు మాస్టారు, కోటపాడు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కందర్ప వెంకట అమర్నాథ్, తూర్పుగోదావరి జిల్లా విద్యా విభాగ సమన్వయకర్త ఎల్. శ్రీనివాసరాజు, మాస్టారు కుమారులు వీరేంద్రబాబు, హరిబాబు, కుమార్తె మంగామణి, కుటుంబ సభ్యులు,

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప



# ధర్మవరం 38వ వార్డు టిప్పు సుల్తాన్ మిత్రబృందం బీజేపీలో చేరిక



**ధర్మవరం డిసెంబర్ 8 (మనసులో మాట)..** పట్టణం 38వ వార్డుకు చెందిన టిప్పు సుల్తాన్, వారి స్నేహితులు, సన్నిహితులు, మిత్రబృందం భారతీయ జనతా పార్టీ ధర్మవరం నేత జమీర్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్న సభలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో హరీష్ బాబు మాట్లాడుతూ హరీష్ బాబు టిప్పు సుల్తాన్ వారి స్నేహితులు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి దిశ, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వం, రాష్ట్రంలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సేవా ధోరణితో ప్రేరణ పొంది పార్టీలోకి చేరడం ఆనందదాయకం అని తెలిపారు. పార్టీ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని తెలిపారు. పార్టీలో చేరిన వారికి బిజెపి ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, మైనార్టీ నాయకులు జమీర్, నబీరసూల్, చిన్న లింగమయ్య, వడ్డే శినా, బోయ నరసింహులు, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### కాలభైరవ స్వామి జన్మాష్టమి వేడుకలను

## విజయవంతం చేయండి..

### పూజారి ధనుంజయ ఆచారి, భక్త బృందం

**ధర్మవరం డిసెంబర్ 8 (మనసులో మాట)..** పట్టణంలోని చక్రవర్తి టాకీస్ దగ్గర గల (భైరవ నగర్) కాలభైరవ స్వామి ఆలయంలో ఈనెల 12వ తేదీన స్వామి వారి జన్మాష్టమి (మహా భైరవాష్టమి) వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు పూజారి ధనుంజయ్ ఆచారి, భక్తబృందం వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వివిధ ప్రత్యేక పూజలతో పాటు అన్న ప్రసాద వితరణ (అన్నదానం) కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుగంధ ద్రవ్యములచే అభిషేకము, అఖండ దివ్య జ్యోతి ప్రవేశము, విశేష అర్చనలు పూజలు నిర్వహిస్తామన్నారు. అనంతరం సాయంత్రం రుద్ర భైరవ అలంకార దర్శనం భక్తాదుల కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తదుపరి శ్రీ గోదా రంగనాథ మహిళా మండలి వారిచే కోలాట ప్రదర్శన కార్యక్రమం కూడా ఉంటుందని తెలిపారు. అనంతరం సాయంత్రం స్వామి వారిని గ్రామ ఉత్సవములో పట్టణ పురవీధులలో ఊరేగించబడునని తెలిపారు. ఈ ఊరేగింపులో గురువ నాగభూషణం బృందం చే గురవయ్యల నాట్యం, వీర నాగప్ప నాయుడు బృందం చే ఉరుముల వాయిద్యం ఉంటుందని తెలిపారు. ఆలయంలో ప్రతిరోజు పూజా కార్యక్రమాలతో పాటు అమావాస్య రోజున ప్రత్యేక పూజలు, అష్టమి రోజున పూజలు, కంకర ధారణ లాంటి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున కాలభైరవ స్వామి జన్మాష్టమి వేడుకలకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

### ఇకపై సెలవుల్లో కూడా

## మధ్యాహ్న భోజనం అమలు..

### మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్




**ధర్మవరం డిసెంబర్ 8 (మనసులో మాట)** పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఒక మంచి శుభవార్త తెలిపిందని, ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో నోరు రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మార్చి నెల వరకు సెలవు రోజుల్లో కూడా మధ్యాహ్న భోజనం అమలు పరుస్తున్నారని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ – 1. రాజేశ్వరి దేవి, ఎం ఈ ఓ – 2 గోపాల్ నాయక్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సెలవు రోజుల్లో స్పెషల్ క్లాసులకు హాజరయ్యే టెన్త్ విద్యార్థులకు రోజు వారీ మెనూ ప్రకారం మిడ్ డే మీల్స్ అందించాలని ఆయా పాఠశాల హెడ్మాస్టర్ లనుజిల్లా డీఈవో కిష్టప్ప ఆదేశాల మేరకు ఆదేశించడం జరిగిందన్నారు.

పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు దృష్టిలో పెట్టుకొని ప్రతినెలా రెండవ శనివారం, ఆదివారం ప్రత్యేక క్లాసులకు హాజరు కావాలన్నారు. పేరెంట్స్ టీచర్ మీటింగ్ లో అధికారులు సీఎం చంద్రబాబు నాయుడికి నివేదించిన సందర్భంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం శుభదాయకమన్నారు. నివేదించారు. కాగా ప్రభుత్వ నిర్ణయంపై డీఈవో, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేయడం జరిగిందన్నారు.

# అటల్ బిహారీ వాజ్పేయి

## ప్రజాస్వామ్య విలువల పరిరక్షకుడు..

### - నియోజకవర్గ ఇన్చార్జ్, మంత్రి హరీష్ బాబు



**ధర్మవరం డిసెంబర్ 8 (మనసులో మాట)** అటల్ బిహారీ వాజ్పేయి ప్రజాస్వామ్య విలువల పరిరక్షకుడు అని ధర్మవరం నియోజకవర్గం మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి వేడుకల సందర్భంగా మాట్లాడుతూ వాజ్పాయ్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణములో ఈనెల 11వ తేదీన ఏర్పాటు చేయబోయే విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు విజయవంతం చేయాలని తెలిపారు. మన ధర్మవరం తో పాటు రాష్ట్రంలోని 25 జిల్లాలలో వాజ్పేయి విగ్రహాల ఆవిష్కరణకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్ట వేడుకకు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, రాష్ట్రంలోని ఎంపీలు ఎమ్మెల్యే, బిజెపి విభాగాల ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, తాడిమర్రి మండలాల అధ్యక్షులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత

### ఫ్లోర్ బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం పొందిన బిఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలు.. హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మి, పీఈటి. లక్ష్మీనారాయణ



**ధర్మవరం డిసెంబర్ 8 (మనసులో మాట,)** పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బిఎస్సార్ మునిసిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఈనెల ఆరవ ఏడవ తేదీలలో నరసరావుపేట లోని కేశానిపల్లిలో జరిగిన ఫ్లోర్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం (స్టేట్ సెకండ్), రజత పతకం కైవసం చేసుకోవడం జరిగిందని పాఠశాల హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మి, ఉమ్మడి జిల్లాల ఫ్లోర్ బాల్ క్రీడల జిల్లా కార్యదర్శి, పాఠశాల పిఈటి లక్ష్మీనారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో జిల్లా స్థాయిలలో మంచి ర్యాంకులను సాధిస్తున్నామని తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి ఫ్లోర్ బాల్ పోటీలు నరసరావుపేటలోని దేశాని పల్లెలో గల ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. మొత్తం పాఠశాల తరపున ఈ ఫ్లోర్ బాల్ పోటీల్లో పదిమంది విద్యార్థినీలు పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఇందులో ఎనిమిదవ తరగతి విద్యార్థి నీలు హేమశ్రీ, అప్స అంజయ్, రోహిణి, 9వ తరగతి విద్యార్థినీలు కీర్తి, పావని, సహస్ర రెడ్డి ,ఈశ్వరి, గౌతమి, పదవ తరగతి విద్యార్థినిలు ఉషశ్రీ, శ్రీదేవి తమ ప్రతిభను ఘనపరిచి మా పాఠశాలకు జిల్లాకు రాష్ట్రానికి మంచి గుర్తింపు తో పాటు పేరు ప్రతిష్టలు తేవడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఇంతటి విజయం సాధించడం పట్ల హెడ్మాస్టరు జ్యోతిలక్ష్మి, పీఈటి లక్ష్మీనారాయణ, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు ప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థులు, పాఠశాల కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాణి పాకం గుడి చైర్మన్ మణి నాయుడును కలసి సన్మానించిన పలమనేరు టిడిపి నాయకులు



**పలమనేరు డిసెంబర్ 8( మనసులో మాట) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం వరసిద్ధి వినాయక ఆలయ పాలకమండలి చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన మణి నాయుడును, మరియు పూతలపట్టు ఎమ్మెల్యే శ్రీ మురళి మోహన్ ను మర్యాద పూర్వకంగా కలసిన పలమనేరు టీడీపీ నాయకులు కురబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సుబ్రమణ్యం గౌడు. జిల్లా మైనార్టీ ప్రెసిడెంట్ ఖాజా పీర్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, గంగవరం టీడీపీ అధ్యక్షుడు సోమశేఖర్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ నదీమ్, మీరందరూ కలిసి వారికి శాలువా కప్పి పూల బొకే అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.





# వైఎస్ఆర్ టిఎఫ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా ఎన్. సోమచంద్రారెడ్డి

**పలమనేరు డిసెంబర్ 8( మనసులో మాట):** వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా పలమనేరు పట్టణానికి చెందిన ఎన్. సోమచంద్రారెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే అనేక విభాగాలకు అనేక హోదాలలో నియమించిన పార్టీ తాజాగా ఉపాధ్యాయ విభాగం జిల్లా అధ్యక్షులుగా సోమచంద్రారెడ్డిని పలమనేరు నియోజకవర్గం ఉపాధ్యాయ విభాగం అధ్యక్షులుగా బి.గోవిందరెడ్డిని, ఉద్యోగ,పెన్షనర్ ల విభాగం అధ్యక్షులుగా కె.నాగభూషణంలను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మాపై నమ్మకం ఈ పదవులలో నియమించిన రాష్ట్ర పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి,పలమనేరు ఇంచార్జీ వెంకటేగౌడా లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.అలాగే ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ ల సమస్యలు పరిష్కారం కోసం జరిగే పోరాటాలలో భాగ స్వాములవుతామన్నారు. విద్యారంగం అస్తవ్యస్తంగా తయారయ్యిందని, ఉపాధ్యాయులు పెన్షనర్ లు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరింపజేయాలన్నారు. చరిత్రలో ఎప్పుడూలేని విధంగా ఒకటిన్నర సంవత్సరాలుగా గ్రాట్యుటీ చెల్లించలేదని,వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రత్యేక పశు వైద్య శిబిరం




పలమనేరు డిసెంబర్ 8( మనసులో మాట): మదర్ తెరిసా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఆధ్వర్యంలో ఏడు రోజుల్లో భాగంగా సోమవారం ఉదయం ప్రారంభమైంది. గంగవరం మండలంలోని మేలుమాయి గ్రామంలో 200కు పైగా పశువులకు భూటాక్ స్ప్రే చేయబడినది. లేగ దూడలకు డి వార్మింగ్ మందులు వెటర్నరీ డాక్టర్ శ్రీ వాణి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన రావు, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దేవేందర్ రెడ్డి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


ఉత్సాహవంతులైన విలేకరులకు, నిరుద్యోగులకు.. కంచర్ల మీడియా గ్రూప్ అభయం
KANCHARLA MEDIA GROUP
BEYOND MEDIA INTO HEARTS
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మరియు డిజిటల్ మీడియాలో సరికొత్త సంచలనం
"కంచర్ల మీడియా"
అద్భుత ఉద్యోగ అవకాశం
సంబంధిత ఉద్యోగాలు
మార్కెటింగ్ టీమ్ లీడర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, జిల్లా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, స్ట్రింగర్స్/ రూరల్ రిపోర్టర్స్, సర్క్యులేషన్ ఇంచార్జ్లు, డిటిపి ఆపరేటర్స్, సబ్ ఎడిటర్స్, డెస్క్ ఇంచార్జ్లు, యాడ్ డిజైనర్స్, కంటెంట్ రైటర్స్, యాంకర్స్/ న్యూస్ ప్రెజెంటర్స్, ప్రోగ్రామ్ మేనేజర్లు, వీడియో ఎడిటర్స్, వీడియో గ్రాఫర్స్ అకౌంటెంట్, రిసెప్షనిస్ట్, ఆఫీస్ బాయ్స్
టీమ్ లీడర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్/ ప్రమోటర్స్ మరియు రిపోర్టర్స్ అత్యవసరంగా కావలెను.
అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత
కొత్తవారికి అవకాశం
స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
జీతం రూ.10,000/- నుండి రూ.40,000/- లు వరకు
కంచర్ల మీడియా గ్రూపులో అవకాశం... మీ భవిష్యత్తుకు భరోసా..
నేరుగా సంప్రదించండి
విశాఖపట్నం : 81257 15809
విజయవాడ : 77805 44489
వేదిక & ఇంటర్వ్యూ తేదీ :
కంచర్ల మీడియా గ్రూప్ | విశాఖపట్నం - విజయవాడ - తిరుపతి - హైదరాబాద్ 0891-4540746
Email 1 :admin@kancharlatv.com, Email 2 : marketing.kancharlamedia@gmail.com, Email 3 : kancharlavijayawada@gmail.com
KANCHARLA TV NEWS | YUPKAR TV | మనసులో మాట | SSLS creations | KANCHARLA MEDIA

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
మంగళవారం 9 డిసెంబర్ 2025


# ఆమ్రపాలికి హైకోర్టులో చుక్కెదురు

- క్యాట్ ఉత్తర్వులపై హైకోర్టు స్టే




హైదరాబాద్, డిసెంబర్ 8 (మనసులో మాట):

ఐఏఎస్ అధికారి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలికి సూచించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చింది. వాటిని ఆమె క్యాట్‌లో సవాలు చేశారు. దీంతో ఆమ్రపాలిని తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీలు చేసింది. ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని డీవోపీటీ వాదించింది. హరికిరణ్ రిజర్వ్ కేటగిరీ కాబట్టి ఆయనతో ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదని వివరించింది. ఈ క్రమంలో క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.


హల్లో సీఎం గారు.. | సీఎం రేవంత్‌కు ఆహ్వానం పలికిన రోబో

# తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్

TELANGANA RISING GLOBAL SUM

రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ మా లక్ష్యం



## దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది ఆశయం

- గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలు
- క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్ అమలు
- అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములు
- పెట్టుబడులకు తెలంగాణ అన్ని విధాలుగా అనుకూలం
- 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 8 (మనసులో మాట):

తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ అంటూ రాష్ట్ర ఎదుగుదలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు నిచ్చారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేదే తమ ఆశయమన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పారిశ్రామిక వేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమిని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది తమ ఆశయమన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం మాకుంది. అందరి సహకారంతో మా లక్ష్యాన్ని అందుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో తెలంగాణ భవిష్యత్ విజన్‌ను స్పష్టంగా వివరించారు. దేశ భవిష్యత్ కోసం రాజ్యాంగ సభ ఏర్పాటు చేసి భారత రాజ్యాంగ నిర్మాతల దృష్టిని గౌరవించడం చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ అభివృద్ధి మార్గదర్శకాలని ఆయన అన్నారు. విడిపోయిన తర్వాత ప్రజా పోరాటంతో సాధించిన ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ 2014లో సోనియా గాంధీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో భారత పటంలో చోటు చేసుకుందని గుర్తు చేశారు. గత దశాబ్దంలో రాష్ట్రం అత్యధిక అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటుతో 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్'ను సిద్ధం చేసినట్లు సీఎం వెల్లడించారు. ఈ డాక్యుమెంట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా రూపొందించబడిందని, నీతి ఆయోగ్, నిపుణుల సూచనలు ప్రధాన పాత్ర పోషించాయని చెప్పారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగడం ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నా.. దేశ జిడిపిలో 5 శాతం వాటా సాధించిన తెలంగాణ 2047 నాటికి దాన్ని 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. రాష్ట్ర అభివృద్ధి కోసం మొదటిసారి క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్ల అభివృద్ధి మోడల్‌ను అమలు చేస్తున్నామన్నారు. చైనా గ్వాంగ్‌డాంగ్ మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని.. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాల పోటీ స్థాయికి తెలంగాణను తీసుకెళ్లే ప్రణాళిక ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు కీలక భాగస్వాములని.. వారికి ఈ సందర్భంగా ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం అన్నారు. కష్టం అయితే వెంటనే చేయండి.. అసాధ్యమైతే డెడ్‌లైన్ పెంచుతాం అని సందేశం ఇచ్చారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించాం. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నాం. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ వేశారని వివరించారు. అలాగే తాము సైతం తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నా మన్నారు. తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. రానున్న పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి.. 2047లో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని.. నాటికి మనం ఏం సాధించామో చెప్పాలని నిపుణులను కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్-2047 దార్శనికతకు బీజం పడిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం.. ప్రజల మద్దతు కోరుతామన్నారు. భవిష్యత్తు కోసం మన కలలు నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నామన్నారు. అందుకు అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నామన్నారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు రావడం మన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులతోపాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులకు సీఎం రేవంత్ ధన్యవాదాలు చెప్పారు. ఈ సమ్మిట్‌లో మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. మంచి సానుకూల వాతావరణం కూడా ఉందన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న రాష్ట్రాన్ని.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని తాము సంకల్పించామని చెప్పారు. దేశంలో తెలంగాణ దాదాపు 2.9శాతం జనాభా కలిగి ఉందని గుర్తు చేశారు. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5శాతం వాటాను అందిస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి భారత దేశ జీడీపీలో 10 శాతం వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా తెలంగాణను మూడు భాగాలుగా విభజించి.. ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశిరచు కున్నామని వివరించారు. ఇలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే మొట్టమొదటిదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకోసం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ మోడల్స్ నిర్దేశించామని చెప్పారు. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్-డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. చైనాలోనే ఈ ప్రావిన్స్ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని తెలిపారు. 20 ఏళ్లలో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులతోపాటు వృద్ధి రేటు సాధించారని వివరించారు. తెలంగాణలో సైతం తాము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నామని చెప్పారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి తామేంతో ప్రేరణ పొందామన్నారు. ప్రస్తుతం ఆయా దేశాలతో తాము పోటీ పడాలనుకుంటున్నామని తెలిపారు. ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు.. కానీ ఆ విజన్‌ను సాధించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తమ టీమ్‌కు తాను చెప్పేదొక్కటేనన్నారు. కష్టంగా ఉంటే..వెంటనే చేపడుదాం. అసాధ్యం అని అనుకుంటే.. వారికి కొంత గడువు ఇస్తానని పేర్కొన్నారు. ఇవాళ తాను నిన్నటి కంటే ఎక్కువ విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నానన్నారు. నిన్నటిది ఒక కల, ఒక ప్రణాళిక? ఇవాళ మీరందరూ తమతో చేరారని.. ఈ ప్రయాణంలో భాగస్వాములుగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. మీ అందరి మద్దతుతో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా విశ్వసిస్తున్నానన్నారు. ఈ తెలంగాణ రైజింగ్ నిరంతర పక్రియ..అంటూ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తూ.. తన ప్రసంగాన్ని ముగించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం అనంతరం ఈ సమ్మిట్ ప్రారంభ వేడుకలు ముగిశాయి. ఆనంతరం వివిధ రంగాలపై సదస్సులు ప్రారంభమైనాయి. సెమీకండక్టర్ రంగంపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. విద్యా రంగంలో గ్లోబల్ సెంటర్‌గా తెలంగాణ చర్చ గోష్టిలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.

# అట్టహాసంగా గ్లోబల్ సమ్మిట్

- ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్ష




హైదరాబాద్, డిసెంబర్ 8 (మనసులో మాట):

నెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా ప్రారంభమైంది. సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. సోమవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ వర్మ మాట్లాడుతూ.. తెలంగాణ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం దోహదపడుతోందని గవర్నర్ పేర్కొన్నారు. సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, దేశ విదేశాల నుంచి వచ్చిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు పాల్గొన్నారు. పెట్టుబడులు, ఉపాధి, ఇన్నోవేషన్ ప్రధాన లక్ష్యంగా 27 అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సదస్సును ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ...నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముందుకెళ్తోందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడించారు. వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్ కొనసాగుతోందన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో స్థిరమైన, పారదర్శకమైన ప్రభుత్వం ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వివరించారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని నోబెల్ అవార్డు గ్రహీత కైలాశ్ సత్యార్థి తెలిపారు. తెలం గాణ ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోందని ఆయన పేర్కొ న్నారు. తెలంగాణలో 20 లక్షల మంది రైతులకు ప్రభు త్వం రుణమాఫీ చేసిందని చెప్పారు. మహిళలు ఉచితం గా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని గుర్తు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. సంస్కృతి,కళలు, టెక్నాలజీ,పరిశ్రమల హబ్‌గా తెలంగాణ ఉందన్నారు. ఐకమత్యంతోపాటు శాంతియుత పరిస్థితులతోనే అభివృద్ధి సాధ్యమని కైలాశ్ సత్యార్థి వివరించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం ప్రారంభమైంది. ఈ సమ్మిట్ మంగళవారంతో ముగియనుంది. ఈ సమ్మిట్‌కు సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు కేంద్ర మంత్రులు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తోపాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు, అతిథులు ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు. దేశ, విదేశీ ప్రముఖులు ఈ సమ్మిట్‌కు హాజరయిన నేపథ్యంలో భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు.

# రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు

## అంచనాకు మించి ఒప్పందాలు

హైదరాబాద్,డిసెంబర్8 : 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'ను సమిట్‌లో అంచనాకు మించి తెలంగాణ ప్రభుత్వం వివిధ కంపెనీలు, సంస్థలతో ఎంవోయులు చేసుకుంది. సోవ-ంవారం ఒక్క రోజే రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలను రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంది. ఒక్క పవర్ సెక్టార్ లోనే రెండు లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూ కుదిరింది. ఈ ఓ కీలక ఒప్పందం కుదిరింది. ఫ్యూచర్‌సిటీలో కొత్త జూ పార్క్ ఏర్పాటుకు గుజరాత్‌లోని వన్యప్రాణుల పునరావస కేంద్రం వంతారా యాజమాన్యం ముందుకొచ్చింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో వంతారా బృందం ఎంవోయూ కుదుర్చుకుంది. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మంగళవారం ఐటీ , వినోదం సెక్టార్ లో కూడా తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూ చేసుకోనుంది. తొలిరోజు జరిగిన సమ్మిట్ కు రెండు వందల మంది విదేశి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమ్మిట్ కు దేశ ,విదేశాల నుంచి నాలుగు వేల మంది హాజరవుతారని అంచనా. తెలంగాణ రాష్ట్రం మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాల న్నదే తమ ఆశయమని సిఎం స్పష్టం చేశారు. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఇదిలావుంటే ఆసియా దేశాలకు చెందిన 2 కీలక కంపెనీలతో ఒప్పందాలు జరిగినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించారు. సింగపూర్‌నకు చెందిన ఏజీఐడీసీ కంపెనీ రూ.70వేల కోట్లతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. ఈ సంస్థ ఏఐ ఆధారిత డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తుందన్నారు. వియత్నాంకు చెందిన విన్ గ్రూప్‌తో రూ.27వేల కోట్ల ఒప్పందం జరిగిందన్నారు. ఈ సంస్థ రాష్ట్రంలో సోలార్‌ప్లాంట్లు, ఈవీ, ఎనర్జీ స్టోరేజీ ఏర్పాటుచేయనుంది. ఆసియా దేశాలతో ఆర్థిక భాగస్వామ్యంపై గ్లోబల్ సమ్మిట్‌లో చర్చ జరిగింది. ఈ చర్చలో సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం ప్రతినిధులు పాల్గొన్నారు. విన్‌గ్రూప్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ ఏర్పాటు చేయనుందని మంత్రి ఉత్తమ్ వివరించారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటివాటిపై దృష్టి సారిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. మరోవైపు ఫ్యూచర్ సిటీ ప్రాంగణంలో ఒలెక్ట్రా ఎలక్ట్రికల్ కారును సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు.




# చెరువు శిఖంలో 5 ఎకరాల కబ్జాకు విముక్తి

## ఫిర్యాదులు రావడంతో రంగంలోకి దిగిన హైడ్రా

**హైదరాబాద్, డిసెంబర్ 8:** హైదరాబాద్ మహానగరంలోని మియాపూర్‌లో భారీ స్థాయి భూకబ్జాలను అడ్డుకుని ప్రభుత్వ ఆస్తిని హైడ్రా కాపాడింది. సుమారు రూ.600 కోట్ల విలువ గల 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి పూర్తిగా స్వాధీనం చేసింది. ఈ కబ్జాలు మియాపూర్ ముక్తామహబూబ్ కుంటకు ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 44/5లోని కుంట భూభాగంలో ఈ కబ్జా చేసుకుంది. కబ్జా చేయడానికి కబ్జాదారులు దానిని 44/4 సర్వే నెంబర్‌గా చూపించి అక్రమ మార్పులు చేసినట్లు హైడ్రా దర్యాప్తులో బయటపడింది. కుంట కట్టపై దాదాపు 200 మీటర్ల మేర 18 షెడ్లను ఏర్పాటు చేసి నెలకు 50 వేల చొప్పున అద్దె వసూలు చేస్తున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. అదేకాకుండా ఖాళీ స్థలాన్ని ప్రైవేట్ బస్సు పార్కింగ్ కోసం ఉపయోగించి నెలకు 8 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు హైడ్రా అధికారుల దర్యాప్తులో బయటపడింది. కబ్జాదారుల వద్ద భూమికి సంబంధించిన ఏ పత్రాలు లేవని నిర్ధారించడంతో హైడ్రా క్షణమే చర్యలకు దిగింది. అక్రమంగా నిర్మించిన అన్ని షెడ్లను తొలగించి, భూభాగం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆస్తిని రక్షించింది. కూన సత్యం గౌడ్, బండారి అశోక్ ముదిరాజ్ ఈ కబ్జాలకు ప్రధాన కారకులు అని హైడ్రా గుర్తించింది. వీరి వెనుక కొన్ని బడా బాబుల మద్దతు ఉన్నట్టు కూడా అధికారులు అనుమానిస్తున్నారు.

# కామధేనువుగా కూకట్‌పల్లి

## అభివృద్ధిలో మాత్రం వెనకపడేశారు: కవిత



**హైదరాబాద్, డిసెంబర్ 8:** హైదరాబాద్‌కు కూకట్‌పల్లి కొందరికి కామధేనువుగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. సోమవారం కూకట్‌పల్లిలో పర్యటించిన కవిత... వై జంక్షన్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లా పర్యటనలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో తమ పర్యటన సాగుతోందన్నారు. ఇక్కడ 2 వేల కోట్ల రూపాయల విలువైన భూములను ప్రభుత్వం అమ్మిందని... కానీ కూకట్‌పల్లి నియోజకవర్గం కోసం కనీసం రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ అని గొప్పగా పెడుతున్నారని.. కానీ కూకట్‌పల్లిలో కనీస వసతులు లేవన్నారు. ఇక్కడ ఒక్క స్టేడియం కూడా లేదని విమర్శించారు. అసలు హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ అని ఎలా చెబుతున్నారని ప్రశ్నించారు. జేఎన్టీయూ మెట్రో స్టేషన్ వద్ద విపరీతమైన ట్రాఫిక్ సమస్య ఉందన్నారు. కూకట్‌పల్లి అంటే ఒక మిని ఇండియా మాదిరిగా ఉందన్నారు. కానీ ఇక్కడ పేదవాళ్లు రెంట్‌కు ఇళ్లు తీసుకునే పరిస్థితి కూడా లేదని చెప్పుకొచ్చారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే వచ్చి ఓట్లు అడుగుతున్నారని.. ఓట్లు లేనప్పుడు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకోవటం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. పాలక పక్షం పట్టించుకోవటం లేదని.. ప్రతిపక్షం అడగటం లేదన్నారు. అందుకే జాగృతి బాధ్యతను భుజాన వేసుకొని ప్రశ్నిస్తోందని తెలిపారు. కూకట్‌పల్లిలో భూములు అమ్మడే కాదు.. ఇక్కడ అభివృద్ధిపై కాంగ్రెస్ శ్రద్ధ పెట్టాలని కవిత డిమాండ్ చేశారు.

# వ్యక్తిగత హక్కులకు భంగం

## ఢిల్లీ హైకోర్టులో ఎన్టీఆర్ పిటిషన్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 8:** ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ తన వ్యక్తిగత హక్కులకు రక్షణ కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కామర్స్ సైట్స్, సోషల్ మీడియా వేదికల్లో కంటెంట్.. ఎన్టీఆర్ వ్యక్తిగత హక్కులను ఉల్లంఘించేలా ఉందని న్యాయవాది సాయి దీపక్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరా కీలక ఆదేశాలు జారీ చేశారు. జూనియర్ ఎన్టీఆర్ పిటిషన్‌ను ఐటీ నిబంధనలు -2021 కింద ఈ-కామర్స్ వేదికలు, సోషల్ మీడియా కంపెనీలు ఫిర్యాదుగా పరిగణించాలని పేర్కొన్నారు. మూడు రోజులలోపు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి విచారణను డిసెంబర్ 22కు వాయిదా వేశారు. గతంలో ప్రముఖ నటులు నాగార్జున, బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్, ఐశ్వర్యరాయ్ తదితరులు కూడా ఇదే విధమైన రక్షణను కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తమ ఫొటోలు, పేర్లు, వీడియోలను అనుమతి లేకుండా ఇతరులు వినియోగించరాదని కోర్టు ద్వారా ఆదేశాలు పొందారు. తాజాగా జూనియర్ ఎన్టీఆర్ కూడా ఇదే తరహా రక్షణ కోరుతూ కోర్టును ఆశ్రయించారు. వాణిజ్య అంశాల్లో కూడా తన వ్యక్తిగత హక్కులను ఉల్లంఘించరాదని పిటిషన్‌ను దాఖలు చేశారు. సోషల్ మీడియా వినియోగం విస్తృతమైన నేటి జమానాలో పెడ పోకడలు మితిమీరిన విషయం తెలిసిందే. సెలబ్రిటీలపై ట్రోలింగ్ విపరీతంగా పెరిగిపోయింది. ప్రముఖుల ఫొటోలు, పేర్లు, ఇతర వివరాలతో కొందరు సోషల్ మీడియాలో ఇష్టారీతిన పోస్టులు పెడుతున్నారు. ఏఐని వినియోగిస్తూ కొత్త సమస్యలను సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో సెలబ్రిటీలు న్యాయపరమైన రక్షణలు కోరుతూ కోర్టులను ఆశ్రయిస్తున్నారు.వ్యక్తిగత హక్కులకు భంగం కలిగేలా ఉన్న అభ్యంతరకర పోస్టులు తొలగించాలని ముందుగా సోషల్‌మీడియా వేదికలను సంప్రదించాలని జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ ఈ సందర్భంగా సూచించారు. ఆ తర్వాతే న్యాయస్థానం వద్దకు రావాలని అన్నారు.

# రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్

- అబద్ధాలే ఆయన శ్వాసగా పాలన
- రేవంత్‌ది ప్రైవేట్ లిమిటెడ్ పాలన
- దోపిడీ తప్ప పారదర్శకత ఏదీ
- రెండేళ్ల పాలనపై బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, డిసెంబర్ 8:** రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ పాలనలో రెండేళు ్లగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళ్లు కూడా పత్తా లేరు. ఆ దరఖాస్తులను పట్టించుకున్న నాథుడే లేడు. మేనిఫెస్టోలోని మొదటి కార్యక్రమం, రేవంత్ రెడ్డి మొదటి మాటే తుస్సుమంది. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. పొద్దుగాల బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు.. మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన గొడుగు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది.. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చి దిద్దితే, రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు. కేసీఆర్ ప్రతి ఊరికి పల్లె దవాఖానాలు, పెద్ద పెద్ద ప్రభుత్వ హాస్పిటళ్లు కడితే, రేవంత్ రెడ్డి ప్రతి ఊరికి ఒక బారు, పబ్ పెట్టుకోమని చెప్తున్నాడు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూర్ఖుడు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కల్యాణలక్ష్మి చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టింది. అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు. ÷నాన్స్‌లో బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు. వ్యవస్థీకృత అవినీతికి కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత వహించాలి. రెండేండ్లలో నువ్వు జర్నలిస్టులకు చేసింది ఏందన్నారు. . ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా' అని హరీశ్ రావు దుయ్యబట్టారు.

# గ్లోబల్ సమ్మిట్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు

## ఆవిష్కరణలకు వేదిక కావాలని ఆకాంక్ష



**అమరావతి, డిసెంబర్ 8:** తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఏపి సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సమ్మిట్ దృష్ట్యా ట్విట్టర్ వేదికగా సీఎం చంద్రబాబు పోస్టు పెట్టారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సదస్సు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, పురోగతికి, ఆవిష్కరణలకు వేదిక కావాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం నుంచి రెండు రోజులపాటు అత్యంత వైభవంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్వహిస్తోంది. అయితే, 3 రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అమరావతి నివాసంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసిన విషయం తెలిసిందే. సందర్భంగా గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. తాను తప్పకుండా వస్తానని సీఎం చంద్రబాబు చెప్పారని కోమటిరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు హాజరు కావాల్సిఉన్నా, ముందస్తు షెడ్యూల్ కారణంగా రాలేక పోయారు. హైదరాబాద్ ఫ్యూచర్‌సిటీ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండు రోజుల పాటు ఘనంగా జరగనుంది. ఇందుకోసం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సమ్మిట్‌కు 44 దేశాల నుంచి 154 మంది అతిథులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆహ్వానించింది. గ్లోబల్ సమ్మిట్‌లో వివిధ అంశాలపై 27 సెషన్లలో చర్చలు జరగనున్నాయి. గ్లోబల్ సమ్మిట్‌కు ఆరు వేలమంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఓఆర్ఆర్ ఎగ్జిట్ గేటు నుంచి సమ్మిట్ వేదిక వరకు పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు చేస్తున్నారు. అతిథుల భద్రత దృష్ట్యా పోలీసులు ప్రత్యేక భద్రత చర్యలు చేపట్టారు. ఈ సమ్మిట్ ద్వారా తెలంగాణకు ఎంతో విలువైన పెట్టుబడులు వస్తాయని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది.

# కొనసాగుతున్న బాంబు హెచ్చరికలు

## శంషాబాద్ వచ్చే విమానాలకు వరుస బెదిరింపులు



**హైదరాబాద్, డిసెంబర్ 8:** హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చే విమానాలకు బాంబు బెదిరింపుల పరంపర కొనసాగుతున్నది. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌కు వస్తున్న రెండు విమానాలకు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మరో మూడు విమానాలకు బెరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో ఎయిర్‌పోర్ట్ సిబ్బంది, పోలీసులు అలర్ట్ అయ్యారు. తనిఖీలు చేపట్టారు. సోమవారం ఉదయం కేరళలోని కన్నూర్ నుంచి వచ్చిన ఇండిగో ఎయిర్ లైన్స్, ఫ్రాంక్‌ఫర్ట్-హైదరాబాద్ లుఫ్తాన్సా ఎయిర్ లైన్స్, లండన్-హైదరాబాద్ బ్రిటిష్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో శంషా బాద్ విమా నాశ్ర యంలో వీటిని సురక్షితంగా ల్యాండింగ్ చేశారు. అనతరం బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. విమానాలకు ఐసోలేషన్‌కు తరలించారు. దీనికి సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉన్నది.

# బెంగుళూరుతో పోటీ పడుతున్న హైదరాబాద్

## తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో డీకే ప్రశంసలు

**హైదరాబాద్, డిసెంబర్ 8:** అభివృద్ధి, పెట్టుబడుల విషయంలో హైదరాబాద్ బెంగళూరు నగరం పోటీపడుతోందని కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. ఈ రెండు మహానగరాలూ ప్రపంచంతో పోటీపడుతున్నాయన్నారు. ఫ్యూచర్‌సిటీలో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో ఆయన ప్రసంగించారు. తర్వాత తరానికి ఏం కావాలో ఈ ప్రభుత్వం ఆలోచించిందని అన్నారు. తెలంగాణ, సౌత్ ఇండియా అభివృద్ధికి కర్ణాటక సహకరిస్తుందన్నారు. దేశ ఐటీ ఎగుమతుల్లో బెంగళూరు 40 శాతం కలిగి ఉంది. చిన్న రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ కూడా గొప్ప వాటా కలిగి ఉంది. కాలిఫోర్నియా వంటి నగరాల్లో 13 లక్షల భారత ఇంజినీర్లు పని చేస్తున్నారని శివకుమార్ తెలిపారు.



# హైదరాబాద్ దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 8 (మనసులో మాట):**

హైదరాబాద్ కేవలం ఓ రాష్ట్రానికి రాజధాని నగరం కాదు.. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం లాంటిదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఐటీ హబ్‌గా, ఇన్నొవేషన్ కారిడార్‌గా, ఫార్మాసూటికల్ క్యాపిటల్‌గా, ఏరోస్పేస్ టెక్నాలజీ సెంటర్‌గా వర్ధిల్లుతోంది. ఈ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని మరింత పెంచేందుకు అందరమూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా వెలుగొందాలని తరచూ ప్రధాని మోదీ పిలుపునిస్తూ ఉంటారు. అయితే రాష్ట్రాల సహకారంతోనే ఈ కల సాకారమవుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఘనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనేక విషయాలపై మాట్లాడారు. హైదరాబాద్ నగరం అంటేనే సాంకేతికతతో సంప్రదాయం, శాస్త్ర పరిజ్ఞానంతో ఆధ్యాత్మికత, వారసత్వ సంపదతో సృజనాత్మకత కలగలిసి ఉంటాయని అన్నారు. తెలంగాణ ఏర్పడిన 2014లోనే మార్పు, పారదర్శకత నినాదంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచంలోనే శక్తిమంతమైన దేశంగా భారత్ అవతరించింది. పేదరిక నిర్మూలన, డిజిటల్ సాధికారత, వడివడిగా మౌలికవసతుల కల్పన, రైతుల సంక్షేమం, స్టార్టప్స్ కు ప్రోత్సాహం ఇలా అన్ని రంగాల్లో ముమ్ముందుకు సాగిపోతోందన్నారు. పరిశ్రమలను, స్టార్టప్స్ ను, టాలెంట్ ను, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలి. రాష్ట్రాల మధ్య సుహృద్భావ పోటీతోనే ప్రమాణాలు పెరగడంతో పాటు సంస్కరణలకు వీలు కలుగుతుందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియచేశారు. 2014 నుంచి 25 వరకు 748.78 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు దశాబ్దంతో పోలిస్తే ఏకంగా 143 శాతం వృద్ధి నమోదు కావడం విశేషం. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి రహిత పాలన పెరిగింది. దీంతో పెట్టబడిదారుల్లో నమ్మకం పెరిగింది. భారత్‌ను పెట్టుబడులకు సురక్షితమైన దేశంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులు భావిస్తున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్', 'మేకిన్ ఇండియా' ద్వారా భారత్ మొబైల్ ఫోన్ల తయారీ రంగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా అవతరించింది. 2014లో రెండు యూనిట్లు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 300 యూనిట్లకు పెరిగింది. రక్షణ రంగం ఎగుమతులు 2013-14లో రూ.686 కోట్లు ఉండగా, ఇప్పుడు 34 రెట్లు పెరిగి ఏకంగా రూ.23,622 కోట్లకు ఎగబాకాయి. ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు 2014లో 74 ఉండగా, ఇప్పుడు అది రెట్టింపై 160కి పెరిగాయి. రైల్వే క్యాపిటల్ పెట్టుబడులు, మెట్రో నెట్ వర్క్ భారీగా పెరిగాయి. గత పదేళ్లలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్ కు మధ్య వారధిగా, పెద్దన్న పాత్ర పోషిస్తోందని వివరించారు. రూ.521 కోట్లతో కాజీపేటలో రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తొలి దశ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. రామగుండంలో రూ.11 వేల కోట్లతో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల కొత్త థర్మల్ పవర్ ప్లాంటు నిర్మించాం. మరో 2400 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్లు నిర్మించేందుకు ఎన్టీపీసీ సిద్ధంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు. వరంగల్‌లో పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్కు ద్వారా లక్ష మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి. రూ.2300 కోట్లతో జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ ను అభివృద్ధి చేస్తున్నాం. ఎయిమ్స్ బీబీనగర్, ఐఐటీ హైదరాబాద్, డీఆర్ డీవో, హెచ్ఏఎల్, బీడీఎల్, మిదాని వంటి ప్రతిష్టాత్మకమైన సంస్థలు హైదరాబాద్ లో ఉన్నాయి. ఇవన్నీ కూడా తెలంగాణను దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు.

# భద్రతా వలయంలో ఫ్యూచర్ సిటీ

- గ్లోబల్ సమ్మిట్ ప్రారంభం
- నేడు కూడా ట్రాఫిక్ మళ్లింపు




**హైదరాబాద్, డిసెంబర్ 8 (మనసులో మాట):**

తెలంగాణ రైజింగ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భారత్ ఫ్యూచర్ సిటీలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న గ్లోబర్ సమ్మిట్ ప్రారంభమయ్యింది. ఈ సదస్సుకు 44 దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం మధ్యాహ్నం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో సమ్మిట్ వేదిక అయిన ఫ్యూచర్ సిటీలోని మీర్‌ఖాన్‌పేట పూర్తిగా భద్రతా వలయంలో వెళ్లింది. దేశ, విదేశాలకు చెందిన ఫార్చ్యూన్ 500 కంపెనీల ప్రతినిధులు, ముఖ్యమంత్రులు, మంత్రులు, దిగ్గజ పారిశ్రామిక కంపెనీల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు కానుండటంతో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. దీంతో మీర్‌ఖాన్‌పేట వచ్చే మార్గాల్లో సోమ, మంగళవారాల్లో ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు. ఈ నేపథ్యంలో వాహనదారులు, సాధారణ ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు. ప్రధానంగా హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారి (ఎన్‌హెచ్–765)లో వీడియోకాన్ జంక్షన్ నుంచి తుక్కుగూడ, నెహ్రూ ఔటర్ రోటరీ (ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబర్–14), హర్షాగూడ, మహేశ్వరం గేట్, కొత్తూర్ క్రాస్ రోడ్స్, పవర్ గ్రిడ్ జంక్షన్ మార్గంలో ట్రాఫిక్‌ను మళ్లిస్తారు. కొత్తూర్ క్రాస్ రోడ్స్ నుంచి పెద్ద గోల్కొండ, ఓఆర్ఆర్ ఎగ్జిట్–15 మధ్య ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయి. ఔటర్ నుంచి ఎన్‌హెచ్–765 మీదుగా వచ్చే భారీ వాహనాలు తుక్కుగూడ ఔటర్ (ఎగ్జిట్ నంబర్–14) వద్ద కాకుండా పెద్ద గోల్కొండ, ఓఆర్ఆర్ (ఎగ్జిట్15) వద్ద మళ్లింపులు తీసుకోవాలని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, కమ్యూనికేషన్స్, ఇంటెలిజెన్స్, బెటాలియన్స్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఏఆర్, స్పెషల్ పార్టీ తదితర విభాగాల నుంచి మొత్తం 6 వేల మంది సిబ్బందిని మోహరించా మని, వీరంతా రెండ్రోజులపాటు బందోబస్తు విధుల్లో ఉంటారని ప్రకటించారు. మొత్తం ఆరు అంచెల భద్రత నడుమ ఈ కార్యక్రమం జరుగుతుందని, సమ్మిట్ ప్రధాన వేదిక వద్ద ముగ్గురు అడిషనల్ డీజీలు, ఐదుగురు ఐజీపీలు, 10 మంది ఐపీఎస్‌లు, 170 మంది యువ పోలీస్ అధికారులు, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సాంకేతికతలో నిపుణులైన డీసీపీ స్థాయి సిబ్బంది భద్రతను పర్యవేక్షిస్తారని వివరించారు. పార్కింగ్ మేనేజ్‌మెంట్‌కు డీసీపీ స్థాయి అధికారులను నియమించామని, సభాప్రాంగణానికి వచ్చే వీవీఐపీల భద్రత కోసం స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్, ఈవెంట్ సెక్యూరిటీ టీమ్‌లు ఉంటాయని తెలిపారు. వేదికతోపాటు వీవీఐపీలు వచ్చే మార్గాలు, పారింగ్ జోన్లలో 115 నైట్–విజన్, పీటీజెడ్ కెమెరాలు అమర్చామని, ఇవి ప్రధాన కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమై ఉంటాయని పేర్కొన్నారు. టాఫిక్, భద్రత, సభా ప్రాంగణాన్ని పర్యవేక్షించేందుకు 10 డ్రోన్ బృందాలను మోహరించినట్టు తెలిపారు.

# 'మహిళా ఆధారిత అభివృద్ధి'లో తెలంగాణే గ్లోబల్ మోడల్

**2047 నాటికి 90 శాతం మహిళా శ్రామిక భాగస్వామ్యమే లక్ష్యం**

**దేశంలోనే అత్యంత శక్తివంతమైన మహిళా నెట్‌వర్క్ మన సొంతం**

**గ్లోబల్ సమ్మిట్‌లో ప్రత్యేక ఆకర్షణగా 'ఇందిరా మహిళా శక్తి' స్టాల్**

**తెలంగాణ ఆడబిడ్డల విజయాలను చూసి విదేశీ ప్రతినిధుల ఆశ్చర్యం**

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025లో మంత్రి సీతక్క**



**హైదరాబాద్, డిసెంబర్ 8 (మనసులో మాట):**

"మహిళా ఆధారిత ఆవిష్కరణలతో తెలంగాణ సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. 65 లక్షల మంది సభ్యులతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన మహిళా నెట్‌వర్క్‌ను నిర్మించుకున్నాం. గ్రామీణ, పట్టణ ఆర్థిక వ్యవస్థలను స్వయంగా నడిపించే స్థాయికి మన అక్కచెల్లెళ్లు ఎదిగారు. 'మహిళా ఆధారిత అభివృద్ధి' లో తెలంగాణ ఇప్పుడు ఒక గ్లోబల్ మోడల్" అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఉద్ఘాటించారు. హైదరాబాద్ వేదికగా జరుగుతున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025'లో మంత్రి సీతక్క కీలక ప్రసంగం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో మహిళల పాత్రను, భవిష్యత్ ప్రణాళికలను ఆమె ప్రపంచ వేదికపై ఆవిష్కరించారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడేలా.. ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యంపై మంత్రి ఆసక్తికర గణాంకాలను వెల్లడించారు. "అభివృద్ధి చెందిన దేశాల్లో జీడీపీ కి మహిళలు 40 శాతం వరకు దోహదం చేస్తున్నారు. కానీ భారతదేశంలో ఇది ఇప్పటికీ 20 శాతానికి కూడా చేరలేదు." "ఈ అసమానతను రూపుమాపడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. ప్రస్తుతం రాష్ట్రంలో 52 శాతంగా ఉన్న మహిళా శ్రామిక భాగస్వామ్యాన్ని, 2047 నాటికి 90 శాతానికి పెంచాలని సంకల్పించాం. ప్రజా ప్రభుత్వం కచ్చితంగా దీన్ని సాకారం చేస్తుంది." 'ఇందిరా మహిళా శక్తి' స్టాల్‌కు విశేష స్పందన సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన "ఇందిరా మహిళా శక్తి" స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ మహిళలు సాధిస్తున్న విజయాలకు అద్దం పట్టేలా ఇక్కడ ఏర్పాటు చేసిన మోడల్స్, ఉత్పత్తులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆర్టీసీ బస్సుల నిర్వహణ, సోలార్ పవర్ ప్లాంట్లు, క్యాంటీన్లు, ఇతర వ్యాపారాల్లో మహిళలు రాణిస్తున్న తీరును చూసి పలువురు విదేశీ ప్రతినిధులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మహిళా సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు 'భేష్' అంటూ కితాబిచ్చారు. తెలంగాణ ఆడబిడ్డల విజయగాథలు తమకు స్ఫూర్తినిచ్చాయని కొనియాడారు.



# రేవంత్ సర్కార్ 'విజన్' అద్భుతం

**కారుణ్యంతో కూడిన నాయకత్వం అవసరం**

**అభివృద్ధి ఫలాలు చివరి వ్యక్తికి అందాలి: కైలాష్ సత్యార్థి**

**రైతులు, మహిళలు, పిల్లల కోసం రేవంత్ ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రశంసలు**

**అసమానతలు లేని అభివృద్ధే నిజమైన గెలుపు**

**హైదరాబాద్, డిసెంబర్ 8 (మనసులో మాట):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025'లో నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై, వారు రూపొందించిన విజన్–2047పై ప్రశంసల జల్లు కురిపించారు. ప్రభుత్వ పనితీరు భేష్ రైతులు, మహిళలు, పిల్లలు, ఇతర అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్ రెడ్డి, ఆయన ప్రభుత్వం చేస్తున్న విశేషమైన కృషిని సత్యార్థి కొనియాడారు. ప్రభుత్వం నిర్దేశించుకున్న సాహసోపేతమైన 'విజన్–2047'కు తన పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. సమ్మిళిత వృద్ధే ముఖ్యం ఆర్థికాభివృద్ధి అనేది కేవలం అంకెలకు పరిమితం కాకూడదని, దాని ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అందాలని సత్యార్థి ఉద్ఘాటించారు. "అభివృద్ధి ఎప్పుడూ సమ్మిళితంగా, సుస్థిరంగా ఉండాలి. అప్పుడే దానికి నిజమైన అర్థం. లేదంటే ఆ అభివృద్ధి అసమానతలను పెంచి, సామాజిక ఐక్యతను దెబ్బతీసే ప్రమాదం ఉంది" అని హెచ్చరించారు. కారుణ్యం అంటే దయ కాదు.. అది ఒక శక్తి ప్రస్తుత తరుణంలో 'కారుణ్యంతో కూడిన నాయకత్వం' అత్యంత ఆవశ్యకమని ఆయన స్పష్టం చేశారు. "కారుణ్యం అంటే దయ చూపడం మాత్రమే కాదు. అది న్యాయం, సమానత్వం, శాంతి, సుస్థిరత వైపు నడిపించే ఒక శక్తివంతమైన క్రియాశీలక బలం. కారుణ్యంతో కూడిన నాయకులే అట్టడుగు వర్గాలను పైకి తీసుకువచ్చే వ్యవస్థలను సృష్టిస్తారు. అభివృద్ధిని అందరికీ పంచగలుగుతారు" అని కైలాష్ సత్యార్థి పేర్కొన్నారు. కాగా, హైదరాబాద్ వేదికగా జరిగిన ఈ సమ్మిట్‌కు 42 దేశాల నుంచి దాదాపు 2,500 మందికి పైగా వివిధ రంగాల ప్రముఖులు, నాయకులు హాజరయ్యారు.

# విశ్వవిద్యా కేంద్రంగా తెలంగాణ

- విద్య, వైద్యమే మన వెన్నముక
- 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధనలో ఈ రెండు రంగాలే కీలకం
- నర్సింగ్ విద్యార్థులకు జర్మన్, జపనీస్ భాషల్లో శిక్షణ.. విదేశాల్లో ఉద్యోగాలే లక్ష్యం
- పుస్తక జ్ఞానం చాలదు.. నైపుణ్యంతో కూడిన విద్యే అవసరం
- గ్లోబల్ సమ్మిట్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి

**హైదరాబాద్, డిసెంబర్ 8 (మనసులో మాట):**

తెలంగాణను ప్రపంచ విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ అంతిమ లక్ష్యమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్–2047' విజన్‌లో భాగంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడంలో వైద్య, విద్యారంగాలే వెన్నముకగా నిలుస్తాయని ఆయన ఉద్ఘాటించారు. గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా 'తెలంగాణ యాజ్ ఏ గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్' అనే అంశంపై జరిగిన చర్చా వేదికలో మంత్రి కీలక ప్రసంగం చేశారు. బాలికా విద్యకు పెద్దపీట.. విదేశాల్లో ఉద్యోగాలు పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చే అమ్మాయిల ఆర్థిక స్వావలంబనకు నర్సింగ్ విద్య ఎంతో దోహదపడుతుందని మంత్రి తెలిపారు. "మా ఆడబిడ్డల కలలను సాకారం చేసేందుకే గతేడాది కొత్తగా 16 నర్సింగ్ కళాశాలలను ప్రారంభించాం." "కేవలం డిగ్రీలు ఇవ్వడమే కాదు, వారికి అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగాలు కల్పించడమే మా లక్ష్యం. ఇందుకోసం నర్సింగ్ విద్యార్థులకు జర్మన్, జపనీస్, ఇంగ్లిష్ భాషల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. తద్వారా వారు విదేశాల్లోనూ రాణించేలా తీర్చిదిద్దుతున్నాం" అని మంత్రి వివరించారు. పుస్తక జ్ఞానం చాలదు.. స్కిల్స్ కావాలి ప్రస్తుత ప్రపంచంలో కేవలం పుస్తక జ్ఞానం ఉంటే సరిపోదని, నైపుణ్యాభివృద్ధి ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ మిళితమైన విద్య అవసరమని మంత్రి పేర్కొన్నారు. సామాన్యుడి ఆశయ సాధనకు విద్యే ప్రధాన ఆయుధమని, అందరికీ నాణ్యమైన విద్యను అందించడమే తమ ధ్యేయమన్నారు. విద్యా రంగంలో తెలంగాణ హవా రాష్ట్రంలో విద్యా రంగం గణనీయమైన అభివృద్ధి సాధించిందని మంత్రి గణాంకాలతో సహా వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 47 విశ్వవిద్యాలయాలు, 1,951 ఉన్నత విద్యా సంస్థలు ఉన్నాయి. దేశంలోనే అత్యధిక కళాశాల సాంద్రత కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణది రెండో స్థానం. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో లో తెలంగాణ దేశంలోని టాప్–5లో నిలిచింది. 'యంగ్ ఇండియా' విజన్.. కీలక సంస్కరణలు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను మంత్రి వెల్లడించారు. సామాజిక అసమానతలను తొలగించేందుకు 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ఏర్పాటు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ'. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఆస్ట్రియాకు చెందిన 'ఆల్వా' సంస్థతో కలిసి డ్యుయల్ అప్రెంటిస్‌షిప్ ప్రోగ్రామ్. అంతర్జాతీయ సమాజానికి పిలుపు 2047 నాటికి ప్రతి పౌరుడిని నైపుణ్యవంతుడిగా తీర్చిదిద్దే యజ్ఞంలో అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఇదే వేదికపై సీనియర్ నాయకులు కేశవరావును ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. "నేను చదువుకుని రాజకీయాల్లోకి వచ్చే సమయానికి కేశవరావు గారు విద్యాశాఖ మంత్రిగా ఉండేవారు. ఇప్పుడు ఆయనతో కలిసి విద్యా రంగానికి సంబంధించిన చర్చలో పాల్గొనడం సంతోషంగా ఉంది" అని ఆత్మీయంగా పేర్కొన్నారు.



# ఫ్యూచర్ సిటీ ఆలోచన అభినందనీయం

**ట్రంప్ మీడియా టెక్నాలజీస్ భారీ పెట్టుబడులు**

**సీఐఐ మాజీ చైర్మన్ దినేశ్ వెల్లడి**

**హైదరాబాద్, డిసెంబర్ 8 (మనసులో మాట):**



ఫ్యూచర్ సిటీ పేరుతో కొత్త నగరం ఆలోచన అభినందనీయమని సీఐఐ మాజీ చైర్మన్ దినేశ్ అన్నారు. తెలంగాణ ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ఉందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలను ఒకే వేదికపైకి రప్పించడం గొప్ప విషయమని, తెలంగాణ విజన్‌లో భాగస్వాముల య్యేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆదిలావుంటే తెలంగాణలో ట్రంప్ మీడియా టెక్నాలజీస్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఫ్యూచర్‌సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సమిట్ వేదికగా సంస్థ డైరెక్టర్ ఎరిక్ ఈ మేరకు ప్రకటించారు. వచ్చే పదేళ్లలో రూ.లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ విజన్‌ను ఈ సమిట్ ప్రతిబింబిస్తోందని అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఎండీ కరణ్ అదానీ అన్నారు. తెలంగాణలో ఇప్పటికే అదానీ గ్రూప్ పెట్టుబడులు పెట్టిందని చెప్పారు. గ్రీన్ డేటా సెంటర్స్, రెన్యువబుల్ ఎనర్జీలో ఇప్పటికే పెట్టుబడులు పెడుతున్నాం. సిమెంట్ రంగంలో కూడా అదానీ గ్రూప్ పెట్టుబడులు పెడుతోంది. డిఫెన్స్, ఏరోస్పేస్ పార్క్‌ను ఏర్పాటు చేసింది. దేశంలో తొలిసారిగా యూఏవీ టెక్నాలజీ హైదరాబాద్‌లో రూపొందిస్తున్నాం. హైదరాబాద్‌లో తయారయ్యే యూఏవీలను సైన్యానికి అందిస్తాం. ప్రపంచమార్కెట్‌లోనూ విక్రయిస్తాం. రూ.25వేల కోట్లతో 48 మెగావాట్ల గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తాం. లాజిస్టిక్స్‌లో రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిపేందుకు అదానీ గ్రూప్ ప్రయత్నిస్తోంది. రూ.4వేల కోట్లతో రహదారి సౌకర్యాలు కల్పించనున్నాం. రాష్ట్రంలో జిల్లాలను కలిపే రహదారులను అదానీ గ్రూప్ నిర్మిస్తోంది. రూ.2వేల కోట్లతో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసిందని కరణ్ అదానీ పేర్కొన్నారు.

# అందరూ కలిసి వస్తే ఫ్యూచర్ సిటీ అద్భుతం

**నటుడు నాగార్జున వ్యాఖ్యలు**



**హైదరాబాద్, డిసెంబర్ 8 (మనసులో మాట):**

గ్లోబల్ సమ్మిట్‌లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, అక్కినేని నాగార్జున సమ్మిట్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిద్దరూ ఒకే కారులో అక్కడికి వచ్చారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025 ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు భట్టి విక్రమార్క, నాగార్జున. సల్మాన్ ఖాన్ తదితరులు కూడా హాజరయ్యారు. అనంతరం మీడియాతో నాగార్జున మాట్లాడారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. 50 ఏళ్లుగా హైదరాబాద్‌లో ఉంటున్నామని.. ఇక్కడ వాతావరణం బాగుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో అన్నపూర్ణ స్టూడియో ఉందని.. ఫ్యూచర్ సిటీలో మరో స్టూడియో నిర్మాణానికి బాలీవుడ్ ప్రముఖులు కలిసి ముందుకు రావడం మంచి పరిణామమని చెప్పుకొచ్చారు. అందరూ కలిసి వస్తే ప్రపంచ వ్యాప్త ఫెసిలిటీస్‌తో పెద్ద నిర్మాణం చేయవచ్చని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న ఫ్యూచర్ సిటీ ఆలోచన బాగుందని నటుడు నాగార్జున ప్రశంసించారు. పెట్టుబడులు, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఈ సదస్సు జరగుతోంది. వివిధ రంగాల ప్రతినిధుల బృందాలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సదస్సు ప్రాంగణంలో తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహం ఆవిష్కరించారు. సీఎం వెంట మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నారు. ఈ సదస్సుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, నటుడు నాగార్జున హాజరయ్యారు. ఈ సమ్మిట్‌లో వివిధ అంశాలపై 27 సెషన్లలో చర్చలు జరగనున్నాయి.

# గ్లోబల్ సమ్మిట్‌లో రోబో ప్రత్యేక ప్రత్యేక కర్షణ

**సీఎం రేవంత్‌కు ఆహ్వానం పలికిన రోబో**



**హైదరాబాద్, డిసెంబర్ 8 (మనసులో మాట):**

భారత్ ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025 ప్రారంభమైంది. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే ఈ గ్లోబల్ సమ్మిట్‌లో రోబో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వచ్చిన అతిథులకు స్వాగతం పలకడంతో పాటు గ్లోబల్ సమ్మిట్ లక్ష్యాలను అందరికీ వివరిస్తోంది రోబో. ఇక గ్లోబల్ సమ్మిట్‌కు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా రోబో హాయ్ అంటూ పలకరించింది. తిరిగి ముఖ్యమంత్రి కూడా రోబోకు హాయ్ చెబుతూ ముందుకు సాగారు. గ్లోబల్ సమ్మిట్‌లో ఈ రోబో అందరినీ ఆకట్టుకుంటోంది. అలాగే గ్లోబల్ సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం పరిశీలించారు. ముఖ్యమంత్రితో సినీ నటుడు నాగార్జున కూడా ఉన్నారు. అతను ప్రత్యేక ఆకర్శణగా నిలిచారు. గ్లోబల్ సమ్మిట్ ఆరంభ వేడుకలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ రంగాలకు చెందిన దేశ, విదేశాల ప్రముఖులు హాజరయ్యారు. తెలంగాణ రైజింగ్‌పై ప్రత్యేకంగా రూపొందించిన సాంగ్‌ను వేదికపై ప్రదర్శించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# యువతిని హత్య చేసిన దుండగుడు

**పెళ్లికి ఒప్పుకోలేదన్న కసితో కిరాతకంగా హత్య**

**హైదరాబాద్, డిసెంబర్ 8 (మనసులో మాట):**



హైదరాబాద్ ముషీరాబాద్‌లో దారుణం చోటుచేసుకుంది. పెళ్లికి ఒప్పుకోవడం లేదని ఓ యువతిని ఆమె తల్లి ముందే దుర్మార్గుడు కిరాతకంగా హత్య చేసి పారిపోయాడు. వారాసిగూడ పోలీసుస్టేషన్ పరిధిలో ఓ ఇంటర్ విద్యార్థిని (18) దారుణ హత్యకు గురైంది. మేనమామ వరసయ్యే యువకుడు యువతి తల్లి కళ్లముందే కత్తితో ఆమె గొంతు కోసి హత్య చేశాడు. ఈ దారుణానికి పాల్పడిన యువకుడు.. ఘటనాస్థలి లోనే కత్తి, సెల్‌ఫోన్ వదిలేసి పరారయ్యాడు. సమాచారం అందుకున్న వారాసిగూడ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఇటీవల ఆ ఇద్దరు యువతీయువకులకు పెద్దలు పెళ్లి నిశ్చయించారు. ఆ తర్వాత వారి మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. తన మాట లెక్కచేయట్లేదని కోసం పెంచుకున్న యువకుడు.. మాట్లాడతానంటూ ఇంటికి వచ్చి.. ఆమె తల్లి ముందే గొంతుకోసి పరారయ్యాడు. క్లూస్ టీం, పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

# హెల్మెట్ లేకుంటే కఠిన చర్యలు

**మీ వెనుక కుటుంబం ఉందని మరువద్దు**

**పెద్దపల్లిలో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్**

**నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదు: ఏసీపీ శ్రీనివాస్**




**పెద్దపల్లి, డిసెంబర్ 08 (మనసులో మాట):**

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన పూర్తి పత్రాలు వెంట ఉంచుకోవాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని పెద్దపల్లి ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని అయ్యప్ప జంక్షన్ వద్ద ట్రాఫిక్ పోలీసులు వాహనాలపై విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు విధించారు. హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ తదితర పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ వాహనదారులకు అవగాహన కల్పిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "హెల్మెట్ ధరించడం అనేది పోలీసుల కోసం కాదు.. అది మీ ప్రాణ రక్షణ కోసమే. మీ కోసం ఇంటి వద్ద మీ కుటుంబం ఎదురుచూస్తుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి." "రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఇకపై ఇలాంటి స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగుతాయి." "ప్రతి వాహనానికి తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ ఉండాలి. నిబంధనలు మీరని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం." అని ఏసీపీ స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ సీఐ అనిల్, ఎస్ఐ సహదేవ్ సింగ్ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోర్టుకు హాజరైన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

**రైతుల పక్షాన పోరాడితే కేసులు పెడతారా?**

**కాంగ్రెస్ పాలనలో అన్నదాతల కష్టాలపై ఆనాడే గళమెత్తాం**

**కేసు విచారణ నిమిత్తం పరిగి కోర్టుకు వచ్చిన బీఆర్ఎస్ నేతలు**



**పరిగి, డిసెంబర్ 08 (మనసులో మాట):**

రైతుల సంక్షేమం కోసం, యూరియా కొరతపై ప్రభుత్వంపై పోరాడినందుకు నమోదైన కేసులో వికారాబాద్ జిల్లా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సోమవారం పరిగి కోర్టుకు హాజరయ్యారు. రైతుల కోసమే ఆనాడు ధర్నా.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్గీయులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో యూరియా కోసం రైతులు పడ్డ ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావన్నారు. ఎరువుల కోసం అన్నదాతలు రోజుల తరబడి క్యూ లైన్లలో నిలబడలేక అసహనంతో రోడ్డెక్కిన పరిస్థితి నెలకొందని గుర్తుచేశారు. ఆ సమయంలో రైతులకు అండగా నిలిచి, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి నాడు భారీ ధర్నా నిర్వహించారు. కోర్టు మెట్లెక్కిన నేతలు ప్రజా సమస్యలపై ధర్నా నిర్వహించినందుకు గాను పోలీసులు అప్పట్లో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి విచారణలో భాగంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పరిగి కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరయ్యారు. రైతుల కోసం చేసిన పోరాటానికి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గేది లేదని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

# సాధారణ ప్రసవాలనే ప్రోత్సహించాలి

**గర్భిణీలకు 3, 4వ చెకప్ పెద్దాసుపత్రిలోనే చేయించాలి**

**30 ఏళ్లు దాటిన వారికి బీపీ, షుగర్ పరీక్షలు తప్పనిసరి**

**పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో డాక్టర్ రవి రాథోడ్**

**గూడూరు/మహబూబాబాద్, డిసెంబర్ 08 (మనసులో మాట):**

గర్భిణీలకు సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని, అనవసరమైన సిజేరియన్ శస్త్రచికిత్సలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ఆదేశించారు. సోమవారం గూడూరు మండలంలోని తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తో పాటు బొల్లపల్లి, తీగలవేణి సబ్ సెంటర్లను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో రికార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. గర్భిణీలను 12 వారాల్లోపు తప్పనిసరిగా నమోదు చేయాలి. మొదటి రెండు వైద్య పరీక్షలు పీహెచ్‌సీ వైద్యాధికారితో చేయించాలి. తదుపరి 3వ, 4వ చెకప్‌లను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేయించుకునేలా చూడాలి. తద్వారా వారికి స్కానింగ్, స్త్రీ వైద్య నిపుణుల సేవలు అందుతాయి. డీఎంహెచ్‌వో సూచించారు.

# గ్లోబల్ సమ్మిట్‌లో 'హైడ్రా' హైలైట్

- ఆకట్టుకుంటున్న డీఆర్ఎఫ్ సేవలు
- వరద రహిత నగరంగా హైదరాబాద్.. హైడ్రా పనితీరుకు ప్రశంసలు
- అమీర్‌పేట, ప్యాట్నీలో ముంపు కష్టాలకు చెక్
- స్టాల్‌ను సందర్శించిన కమిషనర్ ఏవీ రంగనాథ్.. నిపుణులతో చర్చలు
- వీడియోలు, బ్రోచర్లను ఆసక్తిగా పరిశీలించిన సందర్శకులు




**హైదరాబాద్, డిసెంబర్ 8 (మనసులో మాట):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్‌లో వివిధ ప్రభుత్వ విభాగాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా 'హైడ్రా' స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సేవలు, వరద నివారణకు హైడ్రా తీసుకున్న చర్యలను తెలుసుకునేందుకు సందర్శకులు, ప్రతినిధులు ఆసక్తి కనబరుస్తున్నారు. వరద రహిత నగరంగా తీర్చిదిద్దాం.. వాతావరణ మార్పుల కారణంగా నగరాల్లో క్లౌడ్ బరస్ట్‌లు సంభవిస్తూ, ఒక్కోసారి 15 నుంచి 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవుతోంది. దేశంలోని అనేక నగరాలు ఇలాంటి వర్షాలకు అతలాకుతలం అవుతుండగా, హైదరాబాద్ మాత్రం సురక్షితంగా బయటపడటం వెనుక హైడ్రా కృషి ఎంతో ఉందని అధికారులు వివరిస్తున్నారు. వర్షాలను అంచనా వేయడం, వరద ముప్పు ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల మొదటి ఏడాదే హైడ్రా సత్ఫలితాలను సాధించింది. పూడుకుపోయిన నాలాల్లో మట్టిని తొలగించడం, ఆక్రమణలను కూల్చివేసి నాలాలను విస్తరించడం వల్ల అమీర్‌పేట, సికింద్రాబాద్ ప్యాట్నీ వంటి సమస్యాత్మక ప్రాంతాల్లో లక్షలాది మందికి ముంపు తిప్పలు తప్పాయి. రాత్రి, పగలు అనే తేడా లేకుండా డీఆర్ఎఫ్ బృందాలు చేసిన సేవలను సందర్శకులు కొనియాడుతున్నారు. నిపుణులతో కమిషనర్ చర్చలు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్వయంగా స్టాల్‌ను సందర్శించారు. అక్కడికి వచ్చిన వివిధ రంగాల నిపుణులు, ప్రతినిధులతో ఆయన చర్చించారు. సమస్యల పరిష్కారంలో వారి నుంచి సలహాలు, సూచనలను స్వీకరించారు. చెరువుల రక్షణే పర్యావరణానికి రక్ష నగర భద్రతను వివరిస్తూ హైడ్రా రూపొందించిన వీడియో ప్రదర్శన, బ్రోచర్లు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. చెరువులు, నాలాల పునరుద్ధరణ, పార్కులు కబ్జా కాకుండా హైడ్రా తీసుకుంటున్న చర్యలపై పలువురు ఆరా తీశారు. పర్యావరణ పరిరక్షణకు, మెరుగైన జీవనానికి హైడ్రా చేస్తున్న పనులు దోహదపడతాయని ప్రశంసించారు.

# పోలింగ్ సామాగ్రి అప్పగించేదాకా మీదే బాధ్యత

- ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి
- కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- నేడు, 12న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం
- అవగాహన లేకుంటే ఇబ్బందులే.. ఆర్వోలకు దిశానిర్దేశం
- కౌంటింగ్ విషయంలో తొందరపాటు వద్దు.. ప్రతి ఓటూ కీలకమే



**పెద్దపల్లి, డిసెంబర్ 08 (మనసులో మాట):**

పంచాయతీ ఎన్నికల విధుల్లో రిటర్నింగ్ అధికారులు (ఆర్వో) అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, పోలింగ్ ముగిసిన తర్వాత సామాగ్రిని ఎంపీడీవో కార్యాలయంలో భద్రపరిచే వరకు పూర్తి బాధ్యత వారిదేనని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నరసింహారెడ్డితో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఆర్వోలతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకోవాలి ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది కోసం డిసెంబర్ 9న (నేడు) రెండో విడత, డిసెంబర్ 12న మూడో విడత పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి మండల ఎంపీడీవో కార్యాలయంలోని ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఆర్వోలు సర్పంచ్, వార్డు సభ్యుల బ్యాలెట్ పేపర్లతో సిద్ధంగా ఉండాలని, ఫారం-14, ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ కాపీలను సరిచూసి సిబ్బందికి ఓటు వేసే అవకాశం కల్పించాలని సూచించారు. (మొదటి విడతలో సుమారు 68 పోస్టల్ బ్యాలెట్లు వచ్చాయని తెలిపారు).

నిబంధనలపై పట్టు ఉండాలి ఎన్నికల నిర్వహణ, నిబంధనలపై ఆర్వోలకు పూర్తి అవగాహన ఉండాలని, లేనిపక్షంలో కింది స్థాయి సిబ్బంది నుంచి పని రాబట్టుకోవడం కష్టమవుతుందని కలెక్టర్ హెచ్చరించారు. పోలింగ్ బృందాలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు, అక్కడి నుంచి పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా ఫాలో-అప్ చేయాలి. పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది స్టేషన్ వద్ద ఉండాలి. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ చర్యలు చేపట్టాలి. కౌంటింగ్, ఉపసర్పంచ్ ఎంపిక కౌంటింగ్ ప్రక్రియ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుందని కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ విషయంలో తొందరపాటు వద్దని, నిదానంగా, జాగ్రత్తగా చేయాలని, ప్రతి ఓటు చాలా కీలకమని గుర్తుచేశారు. ఫలితాలు వెలువడిన వెంటనే ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాలని, ఇందుకోసం 50 శాతానికి మించి వార్డు సభ్యులు ఉండేలా ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి శారద తదితరులు పాల్గొన్నారు.

# మా బిడ్డలను రక్షించండి

**మాలి తీవ్రవాదుల చెరలో తెలుగు యువకులు**

**బతుకుదెరువు కోసం వెళ్తే బందీలుగా మారిన వైనం**

**15 రోజులైనా దొరకని ఆచూకీ.. కన్నీరుమున్నీరవుతున్న కుటుంబాలు**

**కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను వేడుకున్న బాధితులు**

**విదేశాంగ శాఖతో మాట్లాడి రప్పిస్తామని మంత్రి భరోసా**



**కరీంనగర్, డిసెంబర్ 08 (మనసులో మాట):**

పొట్టచేత పట్టుకుని బతుకుదెరువు కోసం ఆఫ్రికా దేశానికి వెళ్లిన ఇద్దరు తెలుగు యువకులు తీవ్రవాదుల చేతిలో బందీలుగా మారారు. 15 రోజులు గడుస్తున్నా వారి ఆచూకీ తెలియకపోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. మాలి దేశంలో కిడ్నాప్‌కు గురైన నల్లమాసు ప్రవీణ్ రెడ్డి, కుమారాకుల రామచంద్రలను సురక్షితంగా విడిపించాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులు ఆదివారం కరీంనగర్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అసలేం జరిగింది? యాదాద్రి భువనగిరి జిల్లా బండ సోమారం గ్రామానికి చెందిన ప్రవీణ్ రెడ్డి, ఏపీలోని కర్నూలు జిల్లాకు చెందిన రామచంద్ర మాలి దేశంలోని 'రూబీ కంపెనీ'లో ఏడాది కాలంగా పనిచేస్తున్నారు. గత నెల (నవంబర్) 23న అక్కడి జేఎన్ఐఎం అనే తీవ్రవాద సంస్థ సభ్యులు వీరిద్దరినీ కిడ్నాప్ చేశారు. పక్షం రోజులు దాటినా మాలి ప్రభుత్వం నుంచి గానీ, కంపెనీ నుంచి గానీ తమకు ఎటువంటి సమాచారం అందలేదని ప్రవీణ్ తండ్రి జంగయ్య, సహోద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పనులు చేసుకునే వాళ్లం.. మాకేం తెలియదు "మేమంతా వ్యవసాయ పనులు, కూలీ పనులు చేసుకుని బతికేవాళ్ళం. మా పిల్లలను ఎందుకు ఎత్తుకెళ్లారో కూడా తెలియడం లేదు. 15 రోజులుగా నరకం అనుభవిస్తున్నాం. దయచేసి ఆ దేశ ప్రభుత్వంతో మాట్లాడి మా బిడ్డలను మాకు దక్కేలా చేయండి" అని బాధితుల కుటుంబ సభ్యులు మంత్రి ముందు బోరున విలపించారు. వెంటనే స్పందించిన బండి సంజయ్ బాధితుల ఆవేదనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందించారు. వెంటనే భారత విదేశాంగ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. మాలి ప్రభుత్వంతో అత్యవసరంగా సంప్రదింపులు జరపాలని, కిడ్నాపర్ల చెరలో ఉన్న తెలుగు వాసులను సురక్షితంగా విడిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రవీణ్, రామచంద్రలను క్షేమంగా రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని, అధైర్యపడవద్దని ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.



# రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్

**రాజులను చేసిన ఘనత కేసీఆర్‌దే**

**అమలు కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేశారు**

**రెండేళ్లయినా ఒక్క అభివృద్ధి పని కాలేదు.. ఓట్లడిగే నైతిక హక్కు లేదు**

**గణపురం మండల ప్రచారంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ధ్వజం**

**గణపురం, డిసెంబర్ 08 (మనసులో మాట):**

అమలు కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచిందని, సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకుని వారిని రాజులుగా చేసిన ఘనత కేవలం కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం గణపురం మండలంలోని సురాయిపల్లి, ఉప్పరపల్లి, సోలీపూర్, అప్పారెడ్డి పల్లె, సల్కలాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు (కమలమ్మ, బాలరాజు, పద్మశ్రీ, వీరయ్య, గిరమ్మ) తరఫున ఆయన విస్తృతంగా పర్యటించి, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాయమాటలు చెప్పను.. చేసి చూపిస్తా ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. "నేను కాంగ్రెస్ నాయకుల్లాగా బోగస్ మాటలు చెప్పి దాటవేసే మనిషిని కాదు. మాట ఇస్తే కచ్చితంగా చేసి చూపిస్తా. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే రాబోయే రోజుల్లో గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తా" అని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్నా, గ్రామాల్లో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని ఆయన విమర్శించారు. రైతులకు రక్ష.. బీఆర్ఎస్ రైతాంగానికి బీఆర్ఎస్ చేసిన సేవలను ఆయన గుర్తుచేశారు. "24 గంటల ఉచిత విద్యుత్, సాగు-తాగు నీళ్లు, సకాలంలో పెట్టుబడి సాయం, ఎరువుల కొరత లేకుండా యూరియా సరఫరా, కల్లాల్లోనే ధాన్యం కొనుగోలు చేసి రైతులను కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వమే" అని కొనియాడారు. ఓట్లడిగే హక్కు ఎక్కడిది? 420 హామీలు, ఆరు గ్యారంటీలు అమలు చేయలేని కాంగ్రెస్ నాయకులకు ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెబితేనే, వారు ఇచ్చిన హామీలను అమలు చేస్తారని పిలుపునిచ్చారు. మాయమాటలు చెప్పి మోసం చేసిన వారిని నిలదీయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్, బాలిశ్వర్ రెడ్డి, పురేందర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలు విస్తృతంగా అందించాలి



- ఇమ్యూనైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలి
- ఎన్సీడీ స్క్రీనింగ్ పరీక్షలను పూర్తిచేసి అవసరమైన చికిత్స అందించాలి
- సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేలా అవసరమైన చర్యలు
- ఆసుపత్రిలో ప్రసవాలు పెరిగేలా చర్యలు
- ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వైద్యారోగ్య శాఖ పనితీరుపై సమీక్ష

**సిరిసిల్ల:** ప్రభుత్వ వైద్య సేవలపై విస్తృతంగా అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. వైద్య ఆరోగ్య శాఖ పని తీరుపై జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇన్‌చార్జి కలెక్టర్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణుల ఏఎన్సీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణుల్లో పోషక లోపాలను, అనేమియా నివారణ తొలగించే దిశగా ఐరన్ మందులు, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ, ప్రసవాలు అధికంగా జరిగే విధంగా వైద్య సిబ్బంది ప్రణాళికాబద్ధంగా పని చేయాలని తెలిపారు. ఇమ్యూనైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని, 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. టీబీ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే చికిత్స అందించి నయం చేయవచ్చని, టీబీ విస్మరిస్తే మరొకరికి సోకే ప్రమాదం ఉందని , టీబీ లక్షణాలు గల వారిని గుర్తించేందుకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు సంయుక్తంగా ప్రత్యేక కార్యాచరణ పని చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎన్సీడీ స్క్రీనింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసి అవసరమైన వారికి చికిత్స అందించాలని, క్యాన్సర్ పరీక్షలు చేసి తదుపరి చికిత్స అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి రజిత, జీ జీహెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, ఇన్‌చార్జి డీసీ హెచ్ ఎస్ రవీందర్, ప్రోగ్రాం ఆఫీసర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే



- సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బీగితే
- ప్రజల నుంచి 18 ఫిర్యాదుల స్వీకరణ

**సిరిసిల్ల:** ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరుగుతుందని ఎస్పీ మహేశ్ బీగితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో అర్జీదారుల నుంచి 18 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారమయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని చెప్పారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.


# పోలింగ్ రోజు పబ్లిక్ హాలిడే

**ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**సిరిసిల్ల:** జిల్లాలో గ్రామ పంచాయితీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాల్లో ముందు రోజు అలాగే పోలింగ్ రోజున విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు స్థానిక సెలవులు ప్రకటించినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ నెల 11 న మొదటి విడత, 14 న రెండవ విడత, 17 న మూడవ విడత ఎన్నికల నిర్వహణ ఉన్నందున రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ నిర్వహించే కేంద్రాల్లో ముందు రోజు అలాగే పోలింగ్ రోజు జిల్లాలోని విద్యాసంస్థలు, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయాలకు స్థానిక సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. మొదటి విడత ఎన్నికల నిర్వహణ కోసం 10.12.2025(బుధవారం), 11.12.2025 (గురువారం) స్థానిక సెలవులు, రెండో విడత ఎన్నికల నిర్వహణ కోసం 13.12.2025 (రెండో శనివారం), 14.12.2025 (ఆదివారం) సాధారణ సెలవులు, మూడవ విడత ఎన్నికల నిర్వహణ కోసం 16.12.2025 (మంగళవారం), 17.12.2025 (బుధవారం) స్థానిక సెలవులు ప్రకటించారు. చట్ట ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ రోజున సెలవు వర్తిస్తుందని ఇన్‌చార్జి కలెక్టర్ పేర్కొన్నారు.









# కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసిన ఎన్నికల పరిశీలకులు

**సిరిసిల్ల:** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ ను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీడియా సెంటర్ లో సంబంధిత రిజిస్టర్లు పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల రిజిస్టర్ పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. అధికారుల వెంట కంట్రోల్ రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ కార్యాలయంలో పరిశీలించిన జిల్లా వ్యయ పరిశీలకులు



**ఎల్లారెడ్డిపేట:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎంపీడీఓ, గ్రామ పంచాయతీ కార్యాలయాలను జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ, వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలను పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నవీన్, భారతి, ఎంపీడీఓ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



# చంపేస్తామని ట్రాన్స్ జెండర్ అభ్యర్థికి బెదిరింపులు

**జైనూర్:** జైనూర్ మండలం కేంద్రం మార్లవాయిలో సర్పంచ్ పోటీ నడుస్తున్న నేపథ్యంలో తనను చంపేస్తామని ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడుతున్నారని ట్రాన్స్‌జెండర్ అభ్యర్థి ఆరోపించారు. తాను సర్పంచ్‌గా పోటీ చేస్తున్న విషయాన్ని భరించలేకే ఈ చర్యలకు దిగుతున్నారని తెలిపారు. తమను చంపేస్తామని, పోటీలో నుంచి తప్పుకోవాలని హెచ్చరిస్తూ గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ కాల్స్ చేస్తున్నారని వాపోయారు. ఈ ఘటనపై జైనూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. చట్టపరంగా చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రశాంత వాతావరణం భంగం చెందకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

# శాంతి భద్రత కోసమే ఫ్లాగ్ మార్చ్

**తాండూర్:** గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకే శాంతి భద్రత కోసమే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అన్నారు. సోమవారం తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుభద్ర కాలనీ, బుధవారం అంగడి బజార్, రాజీవ్ నగర్ కాలనీ, ఐబీ అండర్ బ్రిడ్జి మేజర్ తాండూర్ గ్రామపంచాయతీ తో పాటు తదితర గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అధికారులు, సిబ్బందితో కలిసి ముఖ్యమైన రహదారులు, గ్రామాల్లోని వాడల్లో పోలీసు బృందాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారనే నమ్మకం, చట్టం, శాంతి భద్రతపై భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అక్రమాలు, డబ్బు పంపిణీలు, బెదిరింపులు, ఓటర్లపై ఒత్తిడి వంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో శాంతి భద్రత కాపాడేందుకు ప్రత్యేకంగా ఫ్లాగ్ మార్చ్, పెట్రోలింగ్ చేస్తున్నట్టు తెలిపారు. ఓటు విలువైందని, ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కు వినియోగించుకోవడానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి ప్రలోబాలకు, బెదిరింపులకి లోను కాకుండా చూడడమే పోలీసుల లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో తాండూర్ సీఐ దేవయ్య, తాండూర్ తహశీల్దార్ జోత్స్న, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎస్సై కిరణ్ కుమార్, మాదారం ఎస్సై సౌజన్య, కన్నెపల్లి ఎస్సై భాస్కర్ రావు, భీమిని ఎస్సై విజయ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి ఏకగ్రీవ వార్డు సభ్యులు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్**



**వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన పలువురు నాయకులు, ఇటీవల ఏకగ్రీవమైన వార్డు సభ్యులు మహేశ్, సంపత్ సుమారు 25 మందితో కలిసి సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు కేటాయించిన గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. తనకు చేయి తిరిగిన వారిని గెలిపిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. రుద్రవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు.



సీతాఫలమండీ ఉప్పలమ్మ దేవాలయంలో మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బొగ్గుల కృష్ణ, బీఆర్ఎస్ సమన్వయకర్త రాజ సుందర్, నేతలు పాల్గొన్నారు.

- సికింద్రాబాద్

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తున్న ఓట్ చోరీ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నేతలు వేములవాడ పట్టణంలోని సుభాష్‌నగర్ 169వ బూత్‌లో సోమవారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మోసాలను ప్రజలకు వివరించినట్లు చెప్పారు.

- వేములవాడ

# పోస్టల్ బ్యాలెట్ కేంద్రం తనిఖీ

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు పరిశీలించిన ఇన్‌చార్జి కలెక్టర్




**వేములవాడ రూరల్/కోనరావుపేట:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను ఇన్‌చార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో కల్పించిన వసతులపై ఆరా తీసి, అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్, కౌంటింగ్ కు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, వసతుల తీరును అడిగి తెలుసుకున్నారు. వేములవాడ అర్బన్ ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలో కల్పించిన సౌకర్యాలు, ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి ఇన్‌చార్జి కలెక్టర్ తెలుసుకున్నారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ధాన్యం నిలువలు పరిశీలించి, సేకరణ, తరలింపు గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ట్యాబ్ ఎంట్రీ, తదితర అంశాలపై ఆరా తీశారు. ఇన్‌చార్జి కలెక్టర్ వెంట వేములవాడ ఆర్డీఓ రాధాబాయి, తహసీల్దార్ విజయ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓలు శ్రీనివాస్, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

### కోనరావుపేటలో అదనపు కలెక్టర్



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కోనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సోమవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను సందర్శించారు. అక్కడి నుంచి నేరుగా తహసీల్ కార్యాలయానికి చేరుకొని భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులపై ఆరా తీశారు. అనంతరం మల్కపేట, కోనరావుపేట, నిజామాబాద్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లు, తరలింపు తదితర అంశాలపై ఆరా తీశారు. ఆమె వెంట పరిశీలనలో తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలు పట్టకుండా కబ్జాలు

- ప్రభుత్వ భూమని కొల్లగొడుతున్నారు
- హైడ్రా ప్రజావాణికి 41 ఫిర్యాదులు



**హైదరాబాద్:** 'తప్పుడు సర్వే నెంబర్లతో కబ్జాలు చేస్తున్నారు. తప్పుడు పత్రాలు సృష్టిస్తున్నారు. ఖాళీ భూమి కనిపిస్తే చాలు కబ్జాదారులు వాలిపోతున్నారు. పాత్రదారులుగా సామాన్యులను ప్రవేశపెట్టి సూత్రదారులుగా రూ. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కొల్లగొట్టేస్తున్నారు. ఒక ఎకరం కబ్జా చేస్తే రూ.వంద కోట్లకు పైమాటే. ఇలాంటి తరుణంలో రూ.పదుల కోట్లు వెచ్చించి ఆ స్థలాలను సొంతం చేసుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు' అని హైడ్రా ప్రజావాణి ఫిర్యాదుల్లో పలువురు పేర్కొన్నారు. దేశ విభజన సమయంలో వెళ్లిపోయిన వారి భూములు ఎక్కడ ఉన్నయో తెలుసుకుని కబ్జాలకు పాల్పడుతున్నారు. రెవెన్యూ సరిహద్దుల్లో సర్వే నంబర్ల ఓవర్‌ల్యాపింగ్, అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూములు ఇలా దేనినీ వదలకుండా కొన్నాళ్లపాటు సామాన్యులతో గుడిసెలు వేయించి.. తర్వాత బడాబాబులు రంగంలోకి దిగి కాజేస్తున్నారంటూ హైడ్రా ప్రజావాణిలో పలువురు ఫిర్యాదు చేస్తున్నారు. ఉప్పల్‌లో మూడున్నర ఎకరాల భూమి ఇలా కబ్జాకు గురైందని పేర్కొన్నారు. జీడిమెట్ల ఫాక్స్ సాగర్ నుంచి వెన్నెల చెరువుకు వెళ్లే 12 మీటర్ల వరద కాలువను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు చేశారు. ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణికి 41 ఫిర్యాదులందాయి. ఈ ఫిర్యాదులను హైడ్రా అడిషనల్ డైరెక్టర్ శ్రీ వర్ల పాపయ్య గారు పరిశీలించి పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు.

### ఫిర్యాదులు ఇలా...

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ ఖల్సాలోని సర్వే నెం.644, 645లో ఆరు ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. ఇందులో రెండున్నర ఎకరాల భూమి మెట్రోకు కేటాయించారు. మిగిలిన భూమిలో ఎకరన్నర వరకూ స్థానిక వ్యక్తులు ఆక్రమించి వాహన పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు. ఈ పార్కింగ్ దందాను అడ్డుకుని.. మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేయాలని స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సర్వే నంబరు 645లో జీహెచ్ఎంసీ అనుమతితో మూడు సెల్లార్లతో ఏడంతస్తుల భవనం కూడా నిర్మాణం అవుతోందని.. ఇదంతా చట్టవిరుద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని కోరారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం, మణికొండ పరిధిలోని ముష్కిన్ చెరువుకు వెంటనే ఎఫ్‌టీఎల్ నిర్ధారించాలని స్థానికులు హైడ్రా ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కాకపోవడంతోపై భాగంలో ఎవరికి వారు కబ్జాలకు పాల్పడి నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. సర్వే నెం. 255, 256, 257 పరిధిలో ఉన్న ఈ చెరువు పర్యావరణ పరిరక్షణకు కీలకమైనదని, కానీ ఇటీవల చెరువు నేలను లెవెలింగ్ చేయడం, నిర్మాణాలు చేపట్టడం వంటి చర్యలు తీవ్రంగా పెరిగిపోయాయని వారు తెలిపారు. చెరువు విస్తీర్ణం తగ్గడం, వర్షాకాలంలో వరదలు వచ్చే అవకాశం పెరగడం, జీవవైవిధ్యం దెబ్బతినడం, నీటి నాణ్యత పడిపోవడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని నివాసులు వాపోయారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏరియాలోని చిన్న కమల ప్రాంతంలో నాలా ఆక్రమణలు జరుగుతున్నాయని హనుమాన్ టెంపుల్ వెల్ఫేర్ అండ్ యూత్ అసోసియేషన్ సభ్యులు హైడ్రా ప్రజావాణి లో ఫిర్యాదు చేసారు. తిరుమలగిరి వార్డు నెం. 7లో ఉన్న నాలాను కొంతమంది పూర్తి స్థాయిలో ఆక్రమించుకొని తమ ప్రాపర్టీగా చెబుతున్నారని ఆరోపించారు. ప్లాట్ నెంబర్ 1, సర్వే నెం.17 సమీపంలో ఉన్న ఈ నాలా సాఫీగా సాగేదని ఆక్రమణలతో వరద తమ ప్రాంతాలను ముంచెత్తుతోందని వాపోయారు. నాలామీదే దుకాణాన్ని నడుపుతున్నారని.. గతంలో దీనిని తొలగించగా.. మళ్లీ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దగ్గర్లో ఆలయం ఉండడం వల్ల భక్తులకు కూడా ఇబ్బందిగా పరిణమించిందని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మియాపూర్‌లోని బీహెచ్ఈఎల్ హెచ్ఐజీ ఫేజ్ %-%2, ఉషోదయ ఎన్క్లేవ్ ప్రాంతంలో ఉన్న జీహెచ్ఎంసీ పార్క్ ఆక్రమణకు గురవుతోందని ఎగ్జిక్యూటివ్స్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు చేశారు. నందనం ట్రీ పార్క్ (పశ్చిమ భాగం)ను గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించి, పార్క్ సరిహద్దులలో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టారు. ప్రజల వినియోగం కోసం కేటాయించిన పార్క్ ని చట్టవిరుద్ధంగా స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వారు పేర్కొన్నారు. హైడ్రా వెంటనే జోక్యం చేసుకుని అక్రమ నిర్మాణాలను ఆపి పార్క్ భూమిని రక్షించాలని విజ్ఞప్తి చేశారు.

# పల్లిమక్తను అభివృద్ధి చేసి చూపిస్తా

## జిన్న అనూష అనిల్ కుమార్






**కోనరావుపేట:** పల్లిమక్త గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి జిన్న అనూష అన్నారు. కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామ సర్పంచ్‌గా జిన్న అనూష అనిల్ కుమార్ సోమవారం ఇంటింటికీ తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ప్రజలంతా ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జిన్న అనూష అనిల్ కుమార్‌లు మీడియాతో మాట్లాడుతూ.. ఉప సర్పంచ్‌గా ఉన్న సమయంలో గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి కృషి చేశానని గుర్తుచేశారు. ప్రజలంతా ఆలోచించి పల్లిమక్త గ్రామ సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలిపిస్తే ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేవిధంగా ప్రణాళికతో ముందుకెళ్తామని చెప్పారు.

# జీహెచ్ఎంసీ కార్మికులకు స్వెటర్ల అందజేత

- సామాజిక బాధ్యతతో ముందుకొచ్చిన యువ ఎలక్ట్రిషన్ అభి
- కార్మికులతో పాటు ఆయా కాలనీల ప్రజల ప్రశంస



**ఖైరతాబాద్:** నగరంలో చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల శ్రమను గుర్తించి వారిని సాంత్వన పరచే విధంగా సామాజిక సేవా కార్యక్రమం ఫిలింనగర్‌లో నిర్వహించారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ భగీరథ విగ్రహం సమీపంలో జరిగిన ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు శీతాకాలంలో పనికి వచ్చే స్వెటర్లు (గరం కోట్లు) పంపిణీ చేశారు. భగత్‌సింగ్ కాలనీకి చెందిన యువ ఎలక్ట్రిషన్ అభి స్వచ్ఛందంగా, తన సొంత నిధులతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు రావడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. పట్టణ పరిశుభ్రత కోసం ప్రతిరోజూ తెల్లవారుజామునే డ్యూటీలోకి దిగే పారిశుద్ధ్య కార్మికులు వేడిబట్టల కొరతతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించిన అభి, వారిని ప్రత్యక్షంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సామాజిక బాధ్యతతో ముందుకొచ్చిన అతడి నిర్ణయాన్ని స్థానికులతో పాటు కాదు, కార్మికులు కూడా ప్రశంసలతో నింపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగ్ రావు మాట్లాడుతూ 'పట్టణ పరిశుభ్రతకు హృదయం వంటి వారు పారిశుద్ధ్య కార్మికులు. వారి కష్టాన్ని గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమాలు ముందుకు రావడం సమాజానికి మంచి సందేశం ఇస్తుంది. అభి చేసిన ఈ సేవ మరింత మంది యువతకు ఆదర్శంగా నిలుస్తుంది' అని పేర్కొన్నారు. అభి మానవతా దృక్పథాన్ని కొనియాడుతూ ఇతర నాయకులు కూడా ఆయనను అభినందించారు. ప్రభుత్వానికి సంబంధం లేకుండా, వ్యక్తిగతంగా సంపాదిత నిధులతో ఇలాంటి సహాయం చేయడం గమనార్హమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు ఆయన ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా బస్తీల నాయకులు, సాగర (ఉప్పర) సంఘం ప్రతినిధులతో పాటు మహేందర్, గుంటి నగేశ్ సాగర్, ఎస్పీ శ్రీను సాగర్, ఆవుల రాజన్న సాగర్, మోడల సహదేవ సాగర్, మోడల తిరుపతయ్య సాగర్, దయ్యాల దాసు, గుంటి మురళి సాగర్, జీ. వెంకట రాములు సాగర్, సీ. వెంకటయ్య సాగర్, కే. వెంకటేశ్ సాగర్, రామ్మూర్తి సాగర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ఐసీసీ, బీసీసీఐకి జియో హాట్‌స్టార్ షాక్

## స్ట్రీమింగ్ పార్ట్‌నర్ బాధ్యతల నుంచి నిష్క్రమణ

క్రికెట్ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్. మరికొద్ది రోజుల్లో జరగనున్న టీ20 ప్రపంచకప్ 2026కి ముందు ఇంటర్నేషనల్ క్రికెట్ మండలి (ఐసీసీ)తో పాటు భారతీయ క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)కు షాక్ తగిలింది. ఇప్పటి వరకు టీమ్ఇండియా మ్యాచ్‌లకు స్ట్రీమింగ్ పార్ట్‌నర్‌గా ఉన్న జియోహాట్‌స్టార్.. ఇప్పుడు ఆ బాధ్యతల నుంచి తప్పుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రాబోయే T20 ప్రపంచ కప్ 2026కి ముందు జియోహాట్‌స్టార్ తన ఐసీసీ ఇండియా బ్రాడ్‌కాస్టింగ్ హక్కుల ఒప్పందం నుంచి ముందుగానే వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీంతో టీ20 వరల్డ్ కప్ కోసం ఐసీసీ ఇప్పుడు కొత్త భాగస్వాములను వెతకాల్సి ఉంది. తాజా వెలువడిన ఓ మీడియా నివేదిక ప్రకారం.. టీమ్ఇండియా మ్యాచ్‌లకు బ్రాడ్‌కాస్టింగ్ పార్ట్‌నర్‌గా ఉన్న జియోహాట్‌స్టార్.. భారీ ఆర్థిక నష్టాల కారణంగా నాలుగేళ్ల హక్కు ఒప్పందాలను మరో రెండేళ్ల ఉండగానే పక్కకి తప్పుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ విషయాన్ని జియో హాట్‌స్టార్ ఐసీసీకి తెలియజేసిందట. దీనికి ప్రత్యామ్నాయంగా కొన్ని బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీలను సంప్రదించినా వాటి నుంచి ఎలాంటి స్పందన రాలేదని తెలుస్తోంది. దీంతో 2026-29 ఏడాదికి భారతదేశ మీడియా హక్కుల కోసం ఐసీసీ కొత్త బిడ్డింగ్ సైకిల్‌ను ప్రారంభించిందని, దాదాపు 2.4 బిలియన్ డాలర్ల కోసం చూస్తుందని నివేదిక పేర్కొంది. ఈ హక్కుల కోసం సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియోలను ఓటీటీ వేదికలను స్ట్రీమింగ్ భాగస్వామిగా సంప్రదించినట్లు సమాచారం. కానీ, ఐసీసీ పెట్టిన భాగస్వామ్య ఖర్చు కారణంగా ఆయా ఓటీటీ సంస్థలు వెనుకాడుతున్నాయని తెలుస్తోంది. ఇదే నిజమైతే..ఇప్పుడీ వార్త ఐసీసీని ఇబ్బందుల్లోకి నెట్టినట్లే. ఎందుకంటే రాబోయే టీ20 ప్రపంచ కప్‌కు ఇంకా మూడు నెలల సమయం మాత్రమే ఉంది. అయితే ఈ విషయంపై అత్యున్నత క్రికెట్ బోర్డు లేదా జియోస్టార్ అధికారికంగా ఏమీ ప్రకటించలేదు. కొద్దిరోజుల్లో ప్రారంభం కానున్న భారత్ , దక్షిణాఫ్రికా టీ20 సిరీస్‌ను బ్రాడ్‌కాస్టింగ్ చేసేందుకు జియో హాట్‌స్టార్ సిద్ధమవుతోంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ముందుగా ఆడిన లీగ్ మ్యాచ్‌ల ఫలితాల ద్వారా ఒక్కో గ్రూప్ నుంచి మొదటి రెండు జట్లు తదుపరి రౌండ్‌కు చేరుకుంటాయి. ఆ రౌండ్ తర్వాత సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

# నేటి నుంచే భారత్, దక్షిణాఫ్రికా టీ20 సిరీస్

## తొలి టీ20 మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి
## శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్యా రీఎంట్రీ..
## కుల్దీప్ యాదవ్‌పై వేటు పడే అవకాశం?

దక్షిణాఫ్రికా టీమ్ ప్రస్తుతం భారత పర్యటనలో ఉంది. టెస్టు సిరీస్‌ను దక్షిణాఫ్రికా క్లీన్ స్వీప్ చేసుకోగా వన్డే సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది. ఇక 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ మంగళవారం, డిసెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. ఇందునలో ఎవరు విన్ అవుతారోనని క్రికెట్ ఫ్యాన్స్ అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో బ్యాటింగ్ చేస్తుండగా శుభ్‌మన్ గిల్ గాయపడ్డాడు. కేవలం మూడు బంతులు మాత్రమే ఎదుర్కొన్న గిల్ కి మెడ పట్టేయడంతో.. అతడు మైదానాన్ని వీడాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో గిల్ బ్యాటింగ్‌కు దిగలేదు. ఈ క్రమంలో రెండో టెస్టుతో పాటు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు దూరం అయ్యాడు. అయితే ఇప్పుడు పూర్తి ఫిట్‌నెస్ సాధించడంతో టీ20 సిరీస్‌కు ఎంపిక అయ్యాడు. ఇప్పటి వరకు భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య 31 టీ20 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో భారత్ 18 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా.. 12 మ్యాచ్‌ల్లో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. ఇక స్వదేశంలో భారత్ 5 మ్యాచ్‌ల్లో గెలవగా.. దక్షిణాఫ్రికా 4 మ్యాచ్‌ల్లో గెలిచింది. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ ముందు జరుగుతున్న ఈ సిరీస్ ఇరు జట్లకు కీలకంగా మారింది. టీ20ల్లో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా.. అదే దూకుడు కనబర్చాలని భావిస్తుండగా.. డిఫెండింగ్ ఛాంపియన్‌కు దిమ్మతిరిగే షాకివ్వాలని సౌతాఫ్రికా పట్టుదలతో ఉంది. దాంతో ఈ తొలి టీ20 మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గాయాలతో భారత జట్టుకు దూరమైన టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా రీఎంట్రీ ఇచ్చారు. కటక్ టీ20తో మైదానంలోకి అడుగుపెట్టనున్నారు. ఈ ఇద్దరి రాకతో టీమిండియా బలం పెరగ్గా.. టీమ్ కాంబినేషన్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.మెడ నొప్పితో సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌తో పాటు టీ20 సిరీస్‌కు దూరమైన శుభ్‌మన్ గిల్.. అభిషేక్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేసే అవకాశం ఉంది. దేశవాళీ క్రికెట్ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ప్రస్తుతం అతను సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. సూర్యకుమార్ యాదవ్ మూడో స్థానంలో ఆడనుండగా.. హైదరాబాద్ స్టార్ తిలక్ వర్మ నాలుగో స్థానంలో బరిలోకి దిగనున్నాడు. గత కొంత కాలంగా పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న సూర్యకుమార్ యాదవ్‌కు ఈ సిరీస్ కీలకంగా మారనుంది. అతనిపై విమర్శలు తగ్గాలంటే బ్యాట్ ఝులిపించాల్సిందే.పేస్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే ఆడనుండగా.. అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ స్పిన్నర్లుగా ఆడనున్నారు. వికెట్ కీపర్‌గా సంజూ శాంసన్‌కు అవకాశం దక్కనుంది. హిట్టర్ గురించి ఆలోచిస్తే జితేష్ శర్మ తుది జట్టులోకి వస్తాడు. స్పెషలిస్ట్ పేస్ బౌలర్‌గా బుమ్రా ఆడనున్నాడు. ఒకవేళ అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించాలనుకుంటే కుల్దీప్ యాదవ్‌పై వేటు పడుతుంది. సౌతాఫ్రికాతో మూడో వన్డేలో కుల్దీప్ యాదవ్ మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చాడు. కానీ టీమ్ కాంబినేషన్‌లో భాగంగా అతను బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి.

టీ20 సిరీస్‌లోని మ్యాచ్‌లు టీవీలో స్టార్ స్పోర్ట్స్ ఛానెల్లో ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. ఇక ఆన్‌లైన్, మొబైల్ ఫోన్‌లలో జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానున్నాయి. జియో సిమ్ వినియోగదారులు ప్రత్యేక రిచార్జ్ ప్లాన్స్ కలిగి ఉంటే.. వారికి జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా వస్తుంది. హాట్ స్టార్ సబ్‌స్క్రిప్షన్ ఉన్నవారు మ్యాచ్‌లను ఉచితంగా చూడొచ్చు.




**భారత్ తుది జట్టు(అంచనా)**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ/సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్/అర్ష్‌దీప్ సింగ్

**భారత టీ20 టీమ్**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ,సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్.

**టీ20 సిరీస్ షెడ్యూల్ ఇదే..**

1. తొలి టీ20-డిసెంబర్ 9న (కటక్)
2. రెండవ టీ20-డిసెంబర్ 11న (ముల్లాన్‌పూర్)
3. మూడవ టీ20-డిసెంబర్ 14న (ధర్మశాల)
4. నాలుగవ టీ20-డిసెంబర్ 17న (లక్నో)
5. ఐదవ టీ20-డిసెంబర్ 19న (అహ్మదాబాద్)




# జో రూట్ ఖాతాలో చెత్త రికార్డ్

క్రికెట్‌లో రికార్డులు రెండు రకాలుగా ఉంటాయి. కొన్ని గర్వంగా చెప్పుకునేవి అయితే, మరికొన్ని ఎప్పుడెప్పుడు చెరిగిపోతాయా అనిపించే చెత్త రికార్డులు. ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ ఇప్పుడు అలాంటి ఒక దారుణమైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై జరుగుతున్న యాషెస్ సిరీస్‌లో భాగంగా గబ్బా వేదికగా జరిగిన రెండో టెస్టులో ఇంగ్లాండ్ జట్టు చిత్తుగా ఓడిపోయింది. ఈ ఓటమితో జో రూట్ ప్రపంచ క్రికెట్?లో ఒక చెత్త రికార్డును నెలకొల్పాడు. దీంతో భారత దిగ్గజం కపిల్ దేవ్ పేరిట ఉన్న ఈ చెత్త రికార్డును రూట్ అధిగమించాడు.గబ్బా టెస్ట్ జో రూట్?కు వ్యక్తిగతంగా చాలా స్పెషల్ అనే చెప్పాలి. ఎందుకంటే ఆస్ట్రేలియాలో అతనికి ఇదే టెస్టుల్లో తొలి సెంచరీ. ఈ డే/నైట్ టెస్టులో ఇంగ్లాండ్ తరఫున అద్భుతమైన పోరాట పటిమ కనబరిచిన రూట్ 138 పరుగులు చేశాడు. కానీ అతని సెంచరీ బూడిదలో పోసిన పన్నీరులా మారింది. స్టీవ్ స్మిత్ నాయకత్వంలోని ఆస్ట్రేలియా ఈ మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఫలితంగా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రూట్ శ్రమ వృథా అయ్యింది.ఈ ఓటమితో ఆస్ట్రేలియా గడ్డపై ఒక్క మ్యాచ్ కూడా నెగ్గకుండా అత్యధిక టెస్టులు ఆడిన ప్లేయర్‌గా రూట్ చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. ఇప్పటివరకు జో రూట్ ఆస్ట్రేలియాలో 16 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. కానీ విచిత్రం ఏంటంటే ఇందులో ఒక్కటంటే ఒక్క మ్యాచ్‌లో కూడా ఇంగ్లాండ్ గెలవలేదు. దీంతో విదేశీ గడ్డపై ఒక్క గెలుపు లేకుండా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా రూట్ చెత్తరికార్డుల్లోకెక్కాడు. 148 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి.ఇంతకుముందు ఈ చెత్త రికార్డు భారత దిగ్గజం కపిల్ దేవ్ పేరిట ఉండేది. కపిల్ దేవ్ తన 16 ఏళ్ల కెరీర్‌లో పాకిస్థాన్ గడ్డపై 15 టెస్ట్ మ్యాచ్‌లు ఆడారు. కానీ దురదృష్టవశాత్తు అక్కడ ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా గెలవలేకపోయాడు. అందులో 10 డ్రాలు ఉండగా, 5 ఓటములు ఉన్నాయి. ఇన్నాళ్లకు జో రూట్ 16 మ్యాచ్‌లతో కపిల్ దేవ్ రికార్డును (15 మ్యాచ్ లు) దాటేశాడు.కాగా, రూట్ తర్వాత ఆస్ట్రేలియా గడ్డపై ఒక్క విజయం నమోదు చేయకుండా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్ న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ డేనియల్ వెటోరి. అతడు 12 మ్యాచ్‌లు ఆడినా ఒక్క టెస్టులోనూ నెగ్గలేదు. ఆ తర్వాత ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ (11 మ్యాచ్ లు), డేవిడ్ మలన్ (10) ఉన్నారు. జో రూట్ ఆడిన ఈ 16 మ్యాచ్‌ల్లో ఇంగ్లాండ్ ఏకంగా 14 సార్లు ఓడిపోవడం గమనార్హం. 2013 నుంచి ఇంగ్లాండ్ యాషెస్ కోసం ఆస్ట్రేలియా వెళ్లిన ప్రతిసారీ జో రూట్ జట్టులో ఉన్నాడు. కానీ ఫలితం మాత్రం మారడం లేదు. చివరిసారిగా ఇంగ్లాండ్ జట్టు ఆస్ట్రేలియాలో 2011 సిడ్నీ టెస్టులో గెలిచింది.

# నెట్స్‌లో స్మృతి మంధాన బ్యాటింగ్ ప్రాక్టీస్

టీమిండియా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన తన వ్యక్తిగత జీవితంలో జరిగిన ఒక ఊహించని పరిణామాన్ని పక్కనపెట్టి, దేశం కోసం తిరిగి మైదానంలోకి దిగారు. సంగీత దర్శకుడు పలాష్ ముచ్చల్‌తో జరగాల్సిన తన వివాహం రద్దయినట్లు ప్రకటించిన మరుసటి రోజే ఆమె క్రికెట్ ప్రాక్టీస్ మొదలుపెట్టి అందరినీ ఆశ్చర్యపరిచింది. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్‌ల వివాహం నవంబర్ 23న జరగాల్సి ఉండగా, స్మృతి తండ్రి అనారోగ్యం కారణంగా వాయిదా పడింది. అయితే, తాజాగా ఈ పెళ్లి పూర్తిగా రద్దయినట్లు స్మృతి సోషల్ మీడియా ద్వారా ధృవీకరించిన సంగతి తెలిసిందే. "నా పెళ్లి ఆగిపోయింది. ఈ విషయాన్ని ఇక్కడితో ముగించాలనుకుంటున్నాను. దయచేసి మా కుటుంబాల ప్రైవసీని గౌరవించండి" అని ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో కోరారు. ఈ వ్యక్తిగత బాధ నుంచి తేరుకోవడానికి సమయం తీసుకోకుండా, స్మృతి వెంటనే తన కర్తవ్యానికి ప్రాధాన్యత ఇచ్చారు. డిసెంబర్ 21 నుంచి శ్రీలంకతో ప్రారంభం కానున్న 5 మ్యాచ్‌ల టి20 సిరీస్ కోసం ఆమె నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తూ కనిపించింది."నన్ను నడిపించేది దేశమే. అత్యున్నత స్థాయిలో నా దేశానికి ప్రాతినిధ్యం వహించడమే నాకు ముఖ్యం. సాధ్యమైనంత కాలం భారత్ తరపున ఆడి ట్రోఫీలు గెలవడమే నా లక్ష్యం," అని స్మృతి తన అంకితభావాన్ని చాటుకుంది.వ్యక్తిగత జీవితంలో క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పటికీ, ఆటపై ఆమెకున్న నిబద్ధతను చూసి అభిమానులు, క్రికెట్ వర్గాలు ఆమెను ప్రశంసిస్తున్నాయి.



# శాంసన్ కంటే శుభ్‌మన్ గిల్ సరైనవాడు

## భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్




సౌతాఫ్రికాతో ఐదు టీ20ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. మంగళవారం కటక్ వేదికగా జరిగే తొలి టీ20 మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్ కోసం టీమిండియా అన్ని విధాల సన్నదమైంది. గాయంతో జట్టుకు దూరమైన టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా రీఎంట్రీ ఇచ్చారు.ఈ మ్యాచ్ నేపథ్యంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పాల్గొన్నాడు. జట్టు బ్యాటింగ్ ఆర్డర్‌లో ప్రయోగాలు కొనసాగుతాయని స్పష్టం చేశాడు. ఓపెనింగ్ స్థానానికి సంజూ శాంసన్ కంటే శుభ్‌మన్ గిల్ సరైనవాడని అభిప్రాయపడ్డాడు. జట్టు బ్యాటింగ్ ఆర్డర్‌లో ఓపెనింగ్ జోడీ తప్పా.. ఏ స్థానాలు ఆటగాళ్లకు స్థిరంగా ఉండవని తెలిపాడు.'ఈ సిరీస్‌లోనూ బ్యాటింగ్ ఆర్డర్‌లో ప్రయోగాలు జరుగుతాయి. మూడో స్థానం నుంచి ఆరో బ్యాటర్ వరకు ఆటగాళు మారుతూనే ఉంటారు. ఓపెనర్లు తప్పా మరే ఆటగాడికి స్థిరమైన బ్యాటింగ్ పొజిషన్ ఉండదు. మా జట్టులో ఏ స్థానంలోనైనా రాణించగలిగే ప్రతిభావంతులు ఉన్నారు. జట్టు నిండా ప్రతిభావంతమైన ఆటగాళ్లు ఉండటంతో తుది జట్టు ఎంపిక తలనొప్పిగా మారింది. తొలి టీ20లో తిలక్ వర్మ ఆరో స్థానంలో ఆడవచ్చు. శివమ్ దూబే మూడో స్థానంలో బరిలోకి దిగవచ్చు. మా జట్టు విధానం ఇదే.ప్రస్తుతం మా టీమ్ చాలా బలంగా ఉంది. సంజూ శాంసన్ విషయానికొస్తే.. అతను ఓపెనర్‌గా పరుగులు చేశాడు. కానీ అతని కంటే ముందు గిల్ ఓపెనర్‌గా ఆడాడు. కాబట్టి ఓపెనర్‌గా శుభ్‌మన్ గిల్ ప్రాధాన్యత ఇస్తాం. అందుకు గిల్ పూర్తి అర్హుడు. సంజూ శాంసన్‌కు మేం చాలా అవకాశాలు ఇచ్చాం. అతను ఏ స్థానంలోనైనా ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడు. సంజూ వంటి ఆటగాళ్ల వల్ల కెప్టెన్‌గా నా పని మరింత సులువు అవుతుంది. ఓపెనింగ్ చేయడంతో పాటు మిడిలార్డర్‌లో ఆడగలిగే సామర్థ్యం ఉన్న ఆటగాళ్లు జట్టులో ఉండటం మా జట్టు బలం.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ ముందు జరుగుతున్న ఈ సిరీస్ ఇరు జట్లకు కీలకంగా మారింది. టీ20ల్లో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా.. అదే దూకుడు కనబర్చాలని భావిస్తుండగా.. డిఫెండింగ్ ఛాంపియన్‌కు దిమ్మతిరిగే షాకివ్వాలని సౌతాఫ్రికా పట్టుదలతో ఉంది. దాంతో ఈ తొలి టీ20 మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



# 20 నిమిషాల పాటు వెంకీ సందడి

## దర్శకుడు అనిల్ రావిపూడి


టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం మన శంకర వర ప్రసాద్ గారు. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెంకటేశ్ కామియో రోల్ చేస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీలో వెంకీ, చిరు పాటకు సంబంధించిన వార్తతో సినిమాపై అంచనాలు పెరిగి పోతున్నాయి. ఈ చిత్రంలో వెంకటేశ్ ఎంతసేపు కనిపించబోతున్నాడనే దానిపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని షేర్ చేశాడు అనిల్ రావిపూడి. వెంకటేశ్ ఇందులో సుమారు 20 నిమిషాలు కనిపిస్తాడని చెప్పాడు. అంతేకాదు క్లైమాక్స్‌లో చిరంజీవి, వెంకటేశ్ మధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఎంటర్‌టైనింగ్‌గా సాగుతాయని క్లారిటీ ఇచ్చేశాడు. ఈ కామెంట్స్‌తో మూవీ లవర్స్‌కు ఫుల్ మీల్స్ వినోదాన్ని గ్యారంటీ అని చెప్పకనే చెబుతున్నాడు అనిల్ రావిపూడి. ఇప్పటికే మన శంకర వర ప్రసాద్ గారు నుంచి రిలీజ్ చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతుండగా.. శశిరేఖ సాంగ్ కూడా మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రంలో వీటీవీ గణెశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్, రేవంత్ భీమల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వెంకటేశ్ ఎక్స్‌టెండెడ్ క్యామియో పాత్ర మరింత హైలైట్ కానుందని తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి వెల్లడించారు. ఓ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడిన అనిల్ రావిపూడి, వెంకటేష్ పాత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుందని, కేవలం గెస్ట్ అప్పియరెన్స్ మాత్రమే కాకుండా 20 నిమిషాలపాటు ప్రేక్షకులను పూర్తిగా ఎంటర్‌టైన్ చేస్తాడని స్పష్టంచేశారు. ఇటీవల వెంకటేష్ ఒక పాట షూట్ కూడా పూర్తి చేశారు. వెంకీ ఎంట్రీతో సినిమా హాస్యభరిత వాతావరణం మరింత పెరిగేలా ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరు స్టార్లు కలిసి కనిపించడం చాలా అరుదుగా జరిగే విషయం కావడంతో, ఈ కాంబినేషన్ స్క్రీన్‌పై సూపర్ ఎనర్జీ క్రియేట్ చేయనుంది. చాలా రోజుల తర్వాత మళ్లీ పూర్తిస్థాయి కామెడీ సినిమాతో వస్తున్నందుకు చిరంజీవి కూడా ఉత్సాహంగా కనిపిస్తున్నారు. చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల, సాహు గారపాటి సంయుక్తంగా ఈ భారీ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.




# అఖండ 2కు తొలగిన అడ్డంకులు

## 12న విడుదలకు మార్గం సుగమం: తమ్మారెడ్డి వ్యాఖ్య

బాలకృష్ణ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తోన్న చిత్రం 'అఖండ 2' ఆర్థిక వ్యవహారల కారణంగా వల్ల చివరి నిమిషంలో వాయిదా పడింది. ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు వస్తుందా అని అందరూ ఆసక్తిగా ఉన్నారు. తాజాగా ఈ సినిమా ఇష్యూ క్లియర్ అయిందని టాలీవుడ్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. డిసెంబర్ 12న 'అఖండ 2' విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. ఈ సంవత్సరంలో 'హరిహరవీరమల్లు', 'అఖండ 2' విడుదల విషయంలో ఇబ్బందులు వచ్చాయి. నిర్మాతలకు గతంలో ఉన్న ఆర్థికపరమైన కమిట్‌మెంట్‌ల కారణంగా ఇవి తలెత్తాయి. 'హరిహర వీరమల్లు' ఇష్యూ క్లియర్ కాగానే విడుదలైంది. ఇప్పుడు 'అఖండ 2' ఇష్యూ కూడా క్లియర్ అయింది. నా అంచనా ప్రకారం డిసెంబర్ 12న విడుదలయ్యే అవకాశం ఉంది. అందరూ దీనికోసం ఎదురుచూస్తున్నారు కాబట్టి సాధ్యమైనంత త్వరగా విడుదల చేస్తారు' అని అన్నారు. 'సినిమా విడుదల ఆలస్యమైనంత మాత్రాన దాని ఫలితంపై ప్రభావం పడదు. దానికి వచ్చే ఓపెనింగ్స్ అలానే ఉంటాయి. కాకపోతే ముందు చెప్పిన తేదీకే విడుదలైతే ఆ రోజు కోసం అందరూ సిద్ధంగా ఉంటారు కాబట్టి రెవెన్యూ విషయంలో కొంచెం వ్యత్యాసం ఉంటుందంతే. రూ.3 నుంచి రూ.4 కోట్లు తేడా రావొచ్చంతే. పెద్ద సినిమాలు బాగున్నా, బాలేకపోయినా వాటికి వచ్చే రెవెన్యూ మొదటి మూడు రోజుల్లోనే వచ్చేస్తుందని తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. డిసెంబర్ 12న ఈ సినిమా విడుదల కానున్నట్లు వార్తలు జోరందుకోవడంతో.. పలు ప్రాంతాల్లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. ఓవర్సీస్‌లోనూ 'అఖండ 2' విడుదల కానున్న విషయం తెలిసిందే. తాజాగా ఆస్ట్రేలియాలో ఈ సినిమా బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. దీంతో మేకర్స్ ఈ తేదీని త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు అభిమానులు భావిస్తున్నారు.



# భర్త మహాశయులకు విజ్ఞప్తినుంచిమరో పాట

టాలీవుడ్ యాక్టర్ రవితేజ ప్రస్తుతం కిశోర్ తిరుమల దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ చిత్రం భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే నయా టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, ఖిలాడి ఫేం డింపుల్ హయతి ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ సాంగ్ విడుదల చేయగా మ్యూజిక్ లవర్స్ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా సెకండ్ సింగిల్ అద్దం ముందు అప్‌డేట్ అందించారు. రవితేజ, డింపుల్ హయతి కాంబోలో రానున్న ఈ సాంగ్ ప్రోమోను డిసెంబర్ 10న సాయంత్రం 6:03 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. రవితేజ, డింపుల్ హయతి సూపర్ కూల్ ట్రాక్‌తో సాంగ్ విజువల్స్ ఉండబోతున్నట్టు తాజా లుక్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2026 సంక్రాంతి కానుకగా విడుదల కానుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ పక్కా ఫ్యామిలీ టచ్‌తో రవితేజ సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ హింట్ ఇచ్చేస్తుంది. టైటిల్ గ్లింప్స్‌లో భక్త మహాశయులకు విజ్ఞప్తి.. ఇవాళ 10 : 30 నిమిషాలకు స్వామి వారి కళ్యాణం. అనంతరం ప్రసాద వితరణ జరుగుతుందంటూ.. పంతులు వాయిస్ ఓవర్‌తో సాగే మాటలతో షురూ అయింది గ్లింప్స్. అనంతరం ఈ అనౌన్స్‌మెంట్ మనలో చాలా మంది చాలా సార్లు వినుంటాం. ఇప్పుడు నాకిది ఎందుకు గుర్తొచ్చిందంటే నా జీవితంలో ఉన్న ఇద్దరు ఆడవాళ్లు నన్ను రెండు ప్రశ్నలు అడిగారు. సమాధానం కోసం చాలా ఆలోచించాను. గూగుల్, ఏఐ, జెమినీ, చాట్ జీపీటీ ఇలా అన్నింటిని అడిగాను. వాటికి పెళ్లి కాకపోవడం వల్ల నన్ను ఇంకా అయోమయానికి గురిచేశాయి అంటూ రవితేజ వాయస్ ఓవర్‌తో సాగుతున్న వీడియో సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.

# మలయాళ నటుడు దిలీప్ నిర్దోషి

## కిడ్నాప్, లైంగిక దాడి కేసులో తీర్పు వెలువరించిన ఎర్నాకులం కోర్టు

కేరళలో సంచలనం సృష్టించిన లైంగిక వేధింపుల కేసులో కేరళ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఓ నటి అపహరణ, అత్యాచారం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ మలయాళ నటుడు దిలీప్ ను నిర్దోషిగా తేల్చింది. ఈ మేరకు ఎర్నాకులం కోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. 2017లో మలయాళ నటి కిడ్నాప్ కేసు సంచలనం రేపింది. కారులో ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు నటుడు దిలీప్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో పోలీసులు నటుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు దిలీప్‌ను అరెస్ట్ కూడా చేశారు. అయితే బెయిల్‌పై అతడు రిలీజ్ అయ్యారు. ఇక ఎనిమిదేళ్లపాటూ సాగిన ఈ కేసులో కోర్టు నేడు సంచలన తీర్పు వెలువరించింది. ఆరోపణలపై తగిన ఆధారాలు చూపించలేకపోయిన కారణం చేత ఎర్నాకులం సెషన్స్ కోర్టు దిలీప్‌ను నిర్దోషిగా తేల్చింది. ఈ మేరకు సోమవారం ఉదయం తీర్పు వెలువరించింది. దిలీప్ సహా ముగ్గురిని నిర్దోషులుగా విడుదల చేసింది. ఇక అత్యాచారం, కుట్ర కేసులో మరో ఆరుగురిని దోషులుగా తేల్చింది.

# కుదిరితే రుక్మిణి.. లేదంటే భాగ్య శ్రీ..!

టాలీవుడ్ లో కొత్త భామల సందడి కనిపిస్తుంది. మొన్నటిదాకా స్టార్స్ గా ఉన్న హీరోయిన్స్ కాస్త వెనక్కి తగ్గగా అందరి చూపు ఈ కొత్త హీరోయిన్స్ వైపు మళ్లింది. అందులో ముఖ్యంగా ఒక ఇద్దరి హీరోయిన్స్ గురించి సోషల్ మీడియాలో రెగ్యులర్ డిస్కషన్ జరుగుతుంది. ఇంతకీ ఎవరా ఇద్దరు అంటే ఒకరు భాగ్య శ్రీ బోర్స్ కాగా.. మరొకరు రుక్మిణి వసంత్. ఈ అందాల భామల ఇద్దరు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్నారు. కాంతారా చాప్టర్ 1 తో రుక్మిణి సౌత్ లో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. అది చాలదు అన్నట్టుగా అమ్మడు ఎన్ టీ ఆర్ నెక్స్ట్ సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది. తారక్ తో సినిమా అంటే టాలీవుడ్ లో స్టార్ రేంజ్ దక్కినట్టే లెక్క. రుక్మిణికి తెలుగు యూత్ లో ఉన్న ఫాలోయింగ్ చూసి దర్శక నిర్మాతలంతా ఆమె కోసం క్యూ కడుతున్నట్టు తెలుస్తుంది. రుక్మిణి కూడా టాలీవుడ్ లో తన సత్తా చాటేందుకు రెడీ అవుతుంది. ఇక భాగ్య శ్రీ బోర్స్ కూడా తెలుగు యువత మనసులు గెలిచింది. రీసెంట్ గా రాం తో ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాతో మెప్పించింది అమ్మడు. కెరీర్ లో ఒక్క సాలిడ్ హిట్ పడితే మాత్రం భాగ్య శ్రీకి తిరుగు ఉండదు. అందుకే నెక్స్ట్ పాన్ ఇండియా సినిమాలనే టార్గెట్ చేసుకుందని తెలుస్తుంది. భాగ్య శ్రీ ఖాతాలో ఒక భారీ హిట్ పడితే మాత్రం సౌత్ లో ఆమె టాప్ రేంజ్ కి వెళ్లే ఛాన్స్ ఉందని చెప్పొచు. రుక్మిణి వసంత్, భాగ్య శ్రీ బోర్స్ ఎవరి బలాలు వారివి. కాకపోతే రుక్మిణి గ్లామర్ కన్నా తన నటనతో ఎక్కువ ఇంపాక్ట్ చూపిస్తుంది. ఐతే భాగ్య శ్రీ నుంచి ఆడియన్స్ గ్లామర్ షో కూడా ఆశిస్తున్నారు. అమ్మడు కూడా అందుకు రెడీ అన్నట్టుగానే ఉంది. తొలి సినిమా మిస్టర్ బచ్చన్ లోనే భాగ్య శ్రీ గ్లామర్ ఎటాక్ ఆడియన్స్ ని ఫిదా చేసింది.సో ఈ ఇద్దరు హీరోయిన్స్ కూడా తెలుగులో వరుస సినిమాలు చేసి ప్రేక్షకులను ఇంప్రెస్ చేయాలని కోరుతున్నారు. భాగ్య శ్రీ నెక్స్ట్ అఖిల్ తో లెనిన్ సినిమా చేస్తుంది. రుక్మిణి వసంత్ ఎన్టీఆర్ తో డ్రాగన్ చేస్తుండగా ఆ నెక్స్ట్ కూడా స్టార్ సినిమాలు డిస్కషన్ జరుగుతున్నట్టు తెలుస్తుంది. రుక్మిణి ఆల్రెడీ స్టార్స్ తో నటిస్తుంది కాబట్టి భాగ్య శ్రీతో పోలిస్తే కాస్త అడ్వాన్స్ గా ఉంది. ఐతే భాగ్య శ్రీ గ్లామర్ షో మాత్రం ఆడియన్స్ ని తెగ డిస్టర్బ్ చేస్తుంది. అమ్మడి ఖాతలో ఒక్క సూపర్ హిట్ పడినా భాగ్య శ్రీ రేంజ్ మారిపోతుందని చెప్పొచ్చు.



CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861